సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+6+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 8.00

సంపుటి: 18
సంచిక: 270

ఆదివారం   21-12-2025

'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండుగ రోజు'

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ప్రజల హితం కోసం
మీ నిజాయితీ, నిబద్ధత
ఆప్యాయతతో కూడిన అంకితభావం
వెలకట్టలేనివి

ప్రజల కోసం
మీ తపన, ఆలోచన
ఇతరులకు అందని స్థాయి

**మీరు ఆయురారోగ్యాలతో
నిండు నూరేళ్లు జీవించి
ప్రజలకు సేవలందించాలని
దేవుడిని ప్రార్థిస్తూ...**

## జననేత, మాజీ ముఖ్యమంత్రి

# శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి

# జన్మదిన శుభాకాంక్షలు

**ఆలూరు సాంబశివారెడ్డి**
వైయస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
ఎన్ఆర్ఐ వింగ్ గ్లోబల్ కోఆర్డినేటర్

**ఆర్. రమేష్ యాదవ్, ఎంఎల్సి**
బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు

**టి.జె.ఆర్. సుధాకర్ బాబు**
ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు (మాజీ ఎమ్మెల్యే)

**వి. ఖాదర్ బాషా**
మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు

**చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి**
ఐటీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**కడప రత్నాకర్**
యూఎస్ఏ

**చింతా ప్రదీప్**
జనరల్ సెక్రటరీ
(ఎన్ఆర్ఐ అఫైర్స్ & యూకే కన్వీనర్)

**కార్తీక్ యల్లాప్రగడ**
నేషనల్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్
& యూరోప్ కన్వీనర్

**శివ అన్నపురెడ్డి**
కన్వీనర్ – యూఎస్ఏ

**దువ్వూరు మురళీకృష్ణా రెడ్డి**
కన్వీనర్ – సింగపూర్

**విక్రమ్ రెడ్డి పెట్లూరు**
కన్వీనర్ – దక్షిణ ఆఫ్రికా

**మర్రి కృష్ణా రెడ్డి**
కన్వీనర్ విక్టోరియా (ఆస్ట్రేలియా)

**శ్రీకృష్ణా రెడ్డి గరిస**
దక్షిణ ఆఫ్రికా

**నరసింహ రెడ్డి కల్లా**
దక్షిణ ఆఫ్రికా

**రాంప్రసాద్ రెడ్డి లంకా**
యూఎస్ఏ



**శ్రీధర్ రెడ్డి కొర్సపాటి**
యూఎస్ఏ

**దేశాయి కృష్ణ సుమన్ రెడ్డి**
నల్లమాడ, పుట్టపర్తి

**మిట్టపల్లె భాస్కర్ రెడ్డి**
తంబళ్ల పల్లి (మాజీ టూరిజం డైరెక్టర్)

**జూటూరు రాయల్ రెడ్డి**
యూఎస్ఏ

**సురేష్ రెడ్డి మైలం**
యూఎస్ఏ

**భూమిరెడ్డి పెద్ది రెడ్డి**
యూఎస్ఏ

సత్యమేవ జయతే

# సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+6+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 18 | సంచిక: 270

SUNDAY Special

ఆదివారం 21-12-2025

### నొప్పి షాకే..

అది చెంపపై షాక్ కొట్టినట్టు వచ్చే నొప్పి.. అలా అది రోజులో 10- 15 సార్లు పదేపదే వస్తూ బాధిస్తూ ఉంటే.. ఒకసారి ఊహిస్తే ఆ బాధ ఎంత భయంకరంగా ఉంటుందో అర్థమవుతుంది. దీని పేరు ట్రైజెమినల్ న్యూరాల్జియా.

- వివరాలు హెల్త్ పేజీలో..



### భారత జట్టు ప్రకటన

ఫిబ్రవరి-మార్చిలో జరిగే టి20 ప్రపంచకప్‌లో పాల్గొనే 15 మంది సభ్యుల భారత జట్టును సెలక్టర్లు ప్రకటించారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా...శుబ్‌మన్ గిల్‌కు ఈ టీమ్‌లో చోటు దక్కలేదు.

- వివరాలు స్పోర్ట్స్‌లో..

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



### మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

పశ్చిమబెంగాల్‌లో మహా జంగిల్‌రాజ్ ప్రభుత్వం రాజ్యమేలుతోందంటూ ప్రధాని మోదీ తృణమూల్ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు.

వివరాలు 6లో ▸



### ఏఐ, చాట్‌జీపీటీ వాడకం ప్రమాదం

ఏఐ, చాట్‌జీపీటీ వాడకం ప్రమాదకరమని కేంద్రం పేర్కొంది. ఈ రెండింటినీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వాడొద్దని సూచించింది.

వివరాలు 6లో ▸

### ఇమ్రాన్‌కు 17 ఏళ్ల జైలు

తోషాఖానా అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీలకు 17 ఏళ్ల జైలు శిక్ష పడింది.

వివరాలు 6లో ▸

### గుడ్డు సురక్షితమే

గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందంటూ వ్యాప్తిలో ఉన్న వదంతులను భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ ఖండించింది.

వివరాలు 6లో ▸

## న్యూస్‌రీల్

### నేడు పల్స్ పోలియో

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 54.08 లక్షల మంది 5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 98.99 లక్షల డోస్‌లు సిద్ధం చేశామన్నారు.

వివరాలు 2లో ▸

### రఘురామ 420: పీవీ సునీల్

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు '420' అని, మూడు బ్యాంకుల నుంచి రూ.945 కోట్లు లూటీ చేశారని సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఆయనపై సీబీఐ ఐపీసీ సెక్షన్ 420(చీటింగ్), నేరపూరిత కుట్రతోపాటు 120బీ (కుట్ర) కింద కేసు నమోదు చేసిందని చెప్పారు.

వివరాలు 2లో ▸

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

| | | | | |
|---|---|---|---|---|
| 12 గుడ్ల రిటైల్ ధర ₹96 | ఫారం దగ్గర లైవ్ బర్డ్ | 138 | డ్రెస్డ్ స్కిన్‌తో | 239 |
| | రిటైల్ లైవ్ బర్డ్ | 165 | స్కిన్ లెస్ | 272 |

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

# రోడ్డెక్కితే బాదుడే

## రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.30 వేల కోట్ల భారం

### రోడ్డుపైకి వచ్చేవారివే కాదు.. ఇంట్లో కూర్చున్నవారి జేబులూ ఖాళీ



రెండు వరుసల రోడ్డు కిలోమీటర్‌కు రూ.10 కోట్లు ఖర్చు

కాంట్రాక్టర్లు ఖర్చు చేసేది రూ.7,761 కోట్లు.. కానీ, అంతకు రెట్టింపు చెల్లింపు

2లో

- హైబ్రిడ్ యాన్యుటీలో చంద్రబాబు కొత్త దోపిడీ ప్రాజెక్టు
- సెస్‌లు, టోల్ రూపంలో మొత్తం ఖర్చు ప్రజల నుంచే వసూలు
- వ్యయంలో ప్రభుత్వ వాటా 40 శాతం, యాన్యుటీ డెవలపర్‌ది 60 శాతం
- తొలి 2 దశల్లో 600 కి.మీ. చొప్పన, మూడో దశలో 300 కి.మీ. రోడ్ల నిర్మాణం
- కాంట్రాక్టర్‌కు వడ్డీతో సహా వాయిదాల్లో చెల్లించేది రూ.15,326 కోట్లు
- అసలు రూ.7,761 కోట్లు, వాయిదాలు, వడ్డీ రూ.7,565 కోట్లు
- వివిధ సెస్‌ల రూపంలో రూ.24,368 కోట్లు, టోల్ కింద వాహనదారుల నుంచి రూ.6 వేల కోట్లు వసూలు
- వాణిజ్య కార్యకలాపాలకు ఆర్‌అండ్‌బీ భూములు, ఆస్తులు ప్రైవేట్‌కు లీజు
- ఇందుకోసం కన్సల్టెంట్ నియామకానికి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు

# అదో చరిత్ర..

లోపలి పేజీల్లో..

### వైఎస్ జగన్ పాలనను గుర్తు చేసుకుంటున్న జనం

విప్లవాత్మక నిర్ణయాలతో మారిన ఊళ్లు

కొత్త మెడికల్ కాలేజీలతో వైద్య విద్య కల సాకారం

నవరత్న పథకాలతో సొంతకాళ్లపై నిలబడ్డ అక్కచెల్లెమ్మలు

విద్య, వైద్యం, వ్యవసాయం, సుపరిపాలనకు చిహ్నం అంటున్న జనం

ప్రభుత్వ ఉద్యోగాల్లో

## నైతికతకూ చోటివ్వాలి

నేటి పాలనకు చదువుల ప్రతిభ ఒక్కటే చాలదు

పీఎస్సీల జాతీయ సదస్సులో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

- వివరాలు 3లో

## సాయం.. పరిహారం.. శఠగోపం



ధరల పతనంతో నష్టపోయిన ఉల్లి రైతుల నెత్తిన కుచ్చుటోపీ

ఆదుకుంటామంటూ చంద్రబాబు ప్రభుత్వం దొంగ నాటకాలు

3లో

## హామీలు తుంచి.. మగ్గాలు ముంచి..

7లో

2014లో ఇచ్చిన వాగ్దానాలూ అమలు చేయని చంద్రబాబు

2024 ఎన్నికల మేనిఫెస్టో పైనా మరోసారి దగా

## జగనన్నకు కృతజ్ఞతలు

మా సొంత ఊరైన బందరు వైద్య కళాశాలలో నాకు ఎంబీబీఎస్ ఫ్రీ సీటు వచ్చింది. ఇప్పుడు ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన ప్రభుత్వ వైద్య కళాశాలల వల్లే నా కల నెరవేరింది. మా ఇంట్లో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి. బయట సీటు వస్తే హాస్టల్ ఫీజులు భరించడం మా కుటుంబానికి ఎంతో భారం. ఇప్పుడు సొంత ఊరిలోనే ఎంబీబీఎస్ చదువుతున్నా. ఇంటి నుంచే రోజూ కాలేజీకి వెళ్లి వస్తున్నా. జగనన్న మా ఊళ్లో కాలేజీ కట్టి ఉండకపోతే నా కల నెరవేరేది కాదు.

- వక్కలగడ్డ ఎదు నందిని

# ఇది జగనన్న ఇచ్చిన సీటు

## వైద్య విద్య కల సాకారం చేసుకున్న నాయీబ్రాహ్మణుడి కుమార్తె

## వైఎస్ జగన్ కొత్త కాలేజీ కట్టడం వల్లే పేద తల్లిదండ్రుల కల సాకారం

మాకు ఇద్దరు పిల్లలు. కుమారుడు జయతేజ్, కుమార్తె ఎదు నందిని. మా ఊరు బందరులో శ్రీ సాయిరాఘవేంద్ర హెయిర్ అండ్ బ్యూటీకేర్ సెంటర్ (సెలూన్) నిర్వహిస్తూ జీవిస్తున్నాను. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి మా కుటుంబానిది. మా అమ్మాయి నందిని మచిలీపట్నం మెడికల్ కళాశాలలో రెండో సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతోంది. జగన్ కొత్తగా మెడికల్ కళాశాలలు కట్టకపోతే మా అమ్మాయికి మచిలీపట్నంలోనే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చేది కాదు. మాది బయట ప్రైవేటు కళాశాలలో, హాస్టల్‌లో డబ్బులు కట్టి చదివించే స్థితి కాదు. ఫ్రీ సీటు రావటంతో ఆనందంగా కూతుర్ని చదివించుకుంటున్నాం. సొంత ఊరిలో ప్రశాంతంగా పైసా ఖర్చు లేకుండా మా అమ్మాయి కాలేజీలో చదువుకుంటోంది. వేరే చోటుకు పంపాలంటే వెళ్లటం, రావటం గురించి ఆందోళన ఉండేది. ఇప్పుడు ఆ బాధ లేదు. కేవలం రూ.15 వేలు మాత్రమే ఫీజు కట్టాను. వేరే చోట అయితే హాస్టల్‌లో ఉంచాలంటే లక్షలు ఖర్చు అయ్యేవి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయటం వల్లే మా కల నెరవేరింది. ఆయనకు కృతజ్ఞతలు. హ్యాపీ బర్త్‌డే టు జగనన్న.

- వక్కలగడ్డ నాగేంద్రరావు, నాగమాధవి దంపతులు

- సాక్షి ప్రతినిధి, విజయవాడ

మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కళాశాల

## క్లుప్తంగా...

### నేడు రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో

**సాక్షి, అమరావతి:** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్ శనివారం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 54.08 లక్షల మంది 5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 98.99 లక్షల డోస్‌లు సిద్ధం చేశామన్నారు. ఈనెల 21 నుంచి 23 వరకు ట్రాన్సిట్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తాయని చెప్పారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 38,267 బూత్‌లలో ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. పలు కారణాలతో వేయించుకోలేని చిన్నారులను 22, 23 తేదీల్లో ప్రత్యేక బృందాలు ఇంటింటికీ వెళ్లి పరిశీలిస్తారన్నారు.

### అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**పెద్దకడబూరు:** అప్పుల బాధతో ఓ రైతు కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలంలో శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. నందవరం మండలం ముగతి గ్రామానికి చెందిన గొల్ల ఈరన్న(40) కొన్నేళ్లుగా పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంటలు సరిగా పండక, గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలయ్యాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై శుక్రవారం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయాడు. ఆత్మహత్య చేసుకుంటానని శనివారం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. కుటుంబీకులు, గ్రామస్తులు ఈరన్న కోసం గాలించారు. హనుమాపురం గ్రామ కొండల్లో పురుగుమందు తాగి కొనఊపిరితో ఉన్న ఈరన్నను గుర్తించారు. ఆస్పత్రికి తరలిస్తుండగా కోడుమూరు సమీపంలో ఈరన్న మృతి చెందాడు.

### రాష్ట్రంలో మరో మూడు స్క్రబ్ టైఫస్ కేసులు

**కాణిపాకం, పెళ్లకూరు:** చిత్తూరు జిల్లా ఐరాల మండలంలో శనివారం రెండు స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయి. ఇద్దరు వ్యక్తులు తీవ్ర జ్వరంతో పరీక్షలు చేయించుకోగా స్క్రబ్ టైఫస్‌గా నిర్ధారణ అయినట్లు వైద్య అధికారులు తెలిపారు. అలాగే, తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని యడపూడికి చెందిన ఓ వ్యక్తికి స్క్రబ్ టైఫస్ సోకింది.

# రోడ్డెక్కితే బాదుడే..!

**రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.30 వేల కోట్ల భారం**

**రోడ్డుపైకి వచ్చేవారివే కాదు.. ఇంట్లో కూర్చున్నవారి జేబులూ ఖాళీ**

పేరు... హైబ్రిడ్ యాన్యుటీ! తీరు... ప్రజాధనం లూటీ! ఇదీ చంద్రబాబు ప్రభుత్వం కొత్త దోపిడీ ప్రాజెక్టు..! ఈ విధానంలో రోడ్ల నిర్మాణం ద్వారా ఖజానా నుంచి కాంట్రాక్టర్లకు భారీగా సమర్పించేందుకు సిద్ధమైంది. అవసరమైన నిధులను పెట్రోల్, డీజిల్‌తో పాటు మోటారు వాహనాల పన్ను, గనులు, ఖనిజాలపై సెస్ రూపంలో, రహదారులు-భవనాల శాఖ భూములు, ఆస్తులను వ్యాపారం కోసం ప్రైవేట్‌కు లీజుకు ఇవ్వడం ద్వారా సమకూర్చనుంది. అంతటితో ఆగకుండా టోల్ చార్జీల పేరుతో వాహనదారుల నుంచి ముక్కుపిండి భారీగా వసూలు చేయనుంది. దారుణం ఏమంటే... రోడ్డుపైకి వచ్చిన ప్రజలనే కాదు ఇంట్లో ఉన్నవారి జేబులనూ బాబు సర్కారు ఖాళీ చేయనుంది. అంటే, కాంట్రాక్టర్‌కు దండిగా ఆదాయం...! రాష్ట్ర ఖజానాపై భారీగా భారం అన్నమాట...! అదేంటో చూడండి...

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో హైబ్రిడ్ యాన్యుటీ పద్ధతిలో మూడు దశల్లో 1,500 కిలోమీటర్ల మేర రెండు వరుసల రహదారులను నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రభుత్వం తలపెట్టింది. ఇందులోభాగంగా కి.మీ.కు రూ.10 కోట్లకు పైగా (రూ.15,326 కోట్లు) వ్యయం చేస్తూ... తొలి రెండు దశల్లో 600 కి.మీ. చొప్పున, మూడో దశల్లో 300 కి.మీ. మేర మూడేళ్లలో నిర్మాణం చేపట్టనుంది. కాగా, ప్రాజెక్టు ఖర్చులో 40 శాతం నిధులను ప్రభుత్వం సమకూర్చుతుంది. మిగతా 60 శాతంను కాంట్రాక్టు సంస్థ భరిస్తుంది. ప్రాజెక్టు కాల వ్యవధి 19 ఏళ్లు కాగా.. మూడేళ్లలో నిర్మాణం పూర్తవుతుంది. అనంతరం సంబంధిత సంస్థకు 16 ఏళ్ల పాటు ప్రభుత్వం అసలు, వడ్డీ కడుతుంది.

### భూసేకరణ, పునరావాసం ప్రభుత్వ బాధ్యతే..

1,500 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ, పునరావాసం, కేపిటల్ గ్రాంట్ కింద రూ.4 వేల కోట్లు వ్యయం చేయనుంది. ఈ మొత్తాన్ని బ్యాంకుల నుంచి అప్పు రూపంలో సమీకరిస్తుంది.

ఇక యాన్యుటీ కాంట్రాక్టర్ రూ.7,761 కోట్లు ఖర్చు చేయనున్నారు. దీనికిగాను 16 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అసలు (రూ.7,761 కోట్లు)తో పాటు బ్యాంకు వడ్డీ రూపంలో మరో రూ.7,565 కోట్లు చెల్లించనుంది. మొత్తం రూ.15,326 కోట్లు నిర్మాణ సంస్థకు ధారపోయనున్నారు. ఏడాదికి యాన్యుటీ, రుణ వడ్డీ కింద రూ.960 కోట్లు చెల్లించనుంది. అంటే, కాంట్రాక్టర్ వ్యయం చేసినదానికి ప్రభుత్వం రెట్టింపు చెల్లిస్తుంది.

### మొత్తం వ్యయం ప్రజల నుంచే గుంజుడు

1,500 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి అయ్యే మొత్తం వ్యయాన్ని వివిధ సెస్‌లు, టోల్ రూపంలో 16 ఏళ్లలో ప్రజల నుంచి గుంజేలా చంద్రబాబు ప్రభుత్వం ప్రణాళికలు వేసింది. అదెలాగంటే... పెట్రోల్, డీజిల్‌పై రూపాయి చొప్పున సెస్ విధించడం ద్వారా రూ.732 కోట్లు, గనులు-ఖనిజాలపై పది శాతం సెస్ వేసి రూ.441 కోట్లు, మోటారు వాహనాలపై పది శాతం సెస్ బాదుడుతో రూ.350 కోట్లు రాబట్టనున్నారు. ఇవన్నీ కలిపితే ఏడాదికి రూ.1,523 కోట్లు. ఇలా ఓపక్క వివిధ సెస్‌ల రూపంలో భారీగా ప్రజల నుంచి డబ్బులు గుంజుతూనే, మరోపక్క రోడ్డెక్కేవారిపై టోల్ బాదుడు కొనసాగించనున్నారు. రోడ్లు పూర్తవగానే కాంట్రాక్టు సంస్థకు టోల్‌గేట్లు పెట్టి చార్జీలు వసూలు చేసుకునే వెసులుబాటు ఇవ్వనున్నారు. దీనిద్వారా ఏటా రూ.375 కోట్ల ఆదాయం రానున్నట్లు పేర్కొన్నారు. ఈ మొత్తం 16 ఏళ్లకు చూస్తే రూ.6 వేల కోట్లు కానుంది. ప్రైవేట్ డెవలపర్ రాయితీ కాలంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టు రూపొందించడం, నిర్మించడం, ఫైనాన్సింగ్ బాధ్యత తీసుకుంటారు. అంటే, వసూలు చేసిన టోల్ మొత్తం నిర్మాణ సంస్థకు వెళ్తుంది. ఇవేకాక పోర్ట్ కార్గో, ఆస్తుల రిజిస్ట్రేషన్లపైనా సెస్‌లు వేయనున్నారు. రహదారులు-భవనాల శాఖ భూములు, ఆస్తులను వాణిజ్య అవసరాలకు ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులకు దీర్ఘకాలిక లీజుకు ఇస్తారు. ఇందుకోసం కన్సల్టెంట్ నియామకానికి ఆర్థిక శాఖకు ఆర్‌అండ్‌బీ శాఖ ప్రతిపాదనలు పంపింది. రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.30 వేల కోట్ల భారం పడనుందివెరసి... హైబ్రిడ్ యాన్యుటీలో ఇటు ప్రజల జేబులకు చిల్లు.. అటు ఖజానాపై భారీ భారం.. డెవలపర్‌కు ఇబ్బడిముబ్బడి ఆదాయం..! ఇదీ ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త దోపిడీ స్కెచ్.

# రఘురామ ఒక 420.. కఠిన శిక్ష గ్యారెంటీ!

- రఘురామకృష్ణరాజుపై సీబీఐ కేసు
- మూడు బ్యాంకుల నుంచి రూ.945 కోట్లు లూటీ
- ఆయనపై ఇంకా నమోదు కావాల్సిన కేసులున్నాయి
- వాటి ఆధారాలు నా దగ్గర ఉన్నాయి
- సోషల్ మీడియాలో ఐపీఎస్ సునీల్‌కుమార్ సంచలన విషయాలు
- సెల్ఫీ వీడియోతోపాటు కేసు ఎఫ్ఐఆర్ కాపీలు ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్టు

**సాక్షి, అమరావతి:** డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు ఓ '420' అని, మూడు బ్యాంకుల నుంచి రూ.945 కోట్లు లూటీ చేశారని సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ తీవ్రంగా విమర్శించారు. దీనిపై ఆయనపై సీబీఐ ఐపీసీ సెక్షన్ 420 (చీటింగ్), నేరపూరిత కుట్రతోపాటు 120బీ (కుట్ర) కింద కేసు నమోదు చేసిందని చెప్పారు. ఈ కేసులో ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని పేర్కొన్నారు. గౌరవ ప్రదమైన డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉన్న వ్యక్తి ఈ కేసులో జైలుకు వెళితే మన రాష్ట్ర పరువు ఏమవుతుందని ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా సీనియర్ ఐపీఎస్ ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. సెల్ఫీ వీడియోతోపాటు సీబీఐ కేసు ఎఫ్ఐఆర్ కాపీలు ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సునీల్ కుమార్ పేర్కొన్న అంశాలు క్లుప్తంగా.. 'బాధ్యత కలిగిన సీనియర్ అధికారిగా, డీజీపీ ర్యాంకులో ఉన్న ప్రభుత్వ అధికారిగా ఎలాంటి ఆధారం లేకుండా ఏది పడితే అది మాట్లాడను. నా దగ్గర పూర్తిగా సాక్ష్యాధారాలు ఉన్నాయి. సీబీఐ పెట్టిన కేసుకు సంబంధించి 20 పేజీల ఎఫ్ఐఆర్ డాక్యుమెంట్‌ను ఫేస్‌బుక్, ఎక్స్‌లో పోస్ట్ చేశాను. మీరు మొత్తం అందులో చూడొచ్చు. ఈ కేసు ఖచ్చితంగా రుజువు అవుతుంది. ఆ కేసులో ఉన్నవారందరికీ కఠిన కారాగార శిక్ష పడుతుంది. ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, పీఎన్‌బీల నుంచి లూటీ చేసిన ప్రజల డబ్బు అది. సీబీఐ కేసు పెట్టిన తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లి ఆయన స్టే తెచ్చుకున్నారు. ఆ స్టే వల్లే ఇన్ని రోజులు అరెస్టు కాకుండా ఉన్నారు. ఇటీవలే స్టేను సుప్రీంకోర్టు ఎత్తేసింది. ఇవాళో.. రేపో ఆయన అరెస్టు కాక తప్పదు. ఇంకా ఆయనపై నమోదు కావాల్సిన అనేక కేసులున్నాయి. అవి వివిధ దశల్లో ఉన్నాయి. వాటి తాలూకా డాక్యుమెంట్లు కూడా నా దగ్గర ఉన్నాయి. వాటన్నింటిని కూడా నేను ఫాలోఅప్ చేస్తాను. కేసులు పెట్టకపోతే ఇందుకు సంబంధించి రిట్ పిటిషన్‌లు వేస్తాను. కేసులు సజావుగా జరుగుతున్నవీ లేనిదీ చూస్తుంటాను. ఆ కేసుల్లో నేను కూడా అవసరమైతే ఇంప్లీడ్ అవుతాను. ఆయన ఇప్పుడు గౌరవ ప్రదమైన ఉపసభాపతి స్థానంలో ఉన్నారు. ఆ పొజిషన్‌లో ఉన్న వ్యక్తి అరెస్టయితే మన రాష్ట్ర పరువు ఏం కావాలి? పెద్ద ఆర్థిక నేరగాడు కీలకమైన ఉపసభాపతిగా ఉన్నప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా వస్తాయి? రాష్ట్రం ఎలా అభివృద్ధి అవుతుంది?' అని సునీల్ కుమార్ ప్రశ్నించారు. అందువల్ల తక్షణం ఆయనను ఉపసభాపతి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# పోలీసుల కోసం ఏపీఓఎల్ఐఎస్ యాప్

**సాక్షి, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పోలీస్ సిబ్బందికి వేగవంతమైన సేవలు అందించేలా రూపొందించిన ఏపీఓఎల్ఐఎస్(ఆటోమేటెడ్ పోలీస్ ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) యాప్‌ను డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా శనివారం ప్రారంభించారు. డీజీపీ కార్యాలయంలో తొలుత ఒక పోలీస్ ఉద్యోగి కుమార్తె వివాహానికి రూ.3 లక్షలు మంజూరు చేసి కొత్త వ్యవస్థ ద్వారా తక్షణ చెల్లింపులను ప్రారంభించారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ.. గతంలో మాన్యువల్ పద్ధతిలో పోలీసుల సంక్షేమ రుణాల మంజూరు, పంపిణీకి మూడు నెలల సమయం పట్టేదన్నారు. ఇప్పుడు తెచ్చిన యాప్ ద్వారా వారం రోజుల్లోనే ఉద్యోగి సమర్పించిన పత్రాలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. ఏపీఓఎల్ఐఎస్ యాప్ ద్వారా డీజీపీ కార్యాలయం, యూనిట్ కార్యాలయాలు, బెటాలియన్లు, ప్రత్యేక యూనిట్లు, వాటి అనుబంధ కార్యాలయాల్లో పరిపాలనా విధులను వేగవంతం చేయవచ్చన్నారు. భవిష్యత్‌లో కేంద్రీకృత సేవలు పూర్తి కాగిత రహితంగా డిజిటల్ మోడల్‌లో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డీజీ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఐజీ(టెక్నికల్) సీహెచ్ శ్రీకాంత్, ఐజీ(వెల్ఫేర్, స్పోర్ట్స్) అన్బురాజన్ పాల్గొన్నారు.

# చేతులు కాలాక.. పప్పులపై గొప్పలా?

**అంతా అమ్ముకున్న తర్వాత కొనుగోళ్లా?**

- పప్పుదినుసులు కొనుగోలు చేస్తామన్న అచ్చెన్న
- తమ కృషి ఫలితంగానే కేంద్రం అంగీకరించిందని వెల్లడి
- ఇప్పటికే 90 శాతానికి పైగా రైతులు పంటలు అమ్మేసుకున్నారు
- అంతా అయిపోయిన తర్వాత కేంద్రాలు తెరిచి లాభమేమిటంటున్న కర్షకులు

**సాక్షి, అమరావతి:** ఖరీఫ్ సీజన్ ముగిసి దాదాపు రెండున్నర నెలలు గడిచింది. రైతులు తాము పండించిన పంటలో దాదాపు 90 శాతానికిపైగా పప్పుదినుసుల పంటలను మార్కెట్‌లో మద్దతు ధరలేక పోవడంతో ఇప్పటికే తెగనమ్ముకున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అంతా అయిపోయేక కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపిందంటూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా ప్రకటనలు చేయడం పట్ల రైతులు మండిపడుతున్నారు. పంట కోతకు వచ్చే వేళ..మార్కెట్‌లో ధరలు పతనమైన వేళ...కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. అలాంటిది అంతా అయిపోయిన తర్వాత ఇప్పుడు కొనుగోలు కేంద్రాలు తెరిచి ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తాము రాసిన లేఖకు స్పందిస్తూ కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందిస్తూ రాష్ట్రంలో మద్దతు ధర దక్కని కందులు, మినుములు, పెసలు కొనుగోలు సంసిద్ధత వ్యక్తం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం ఓ ప్రకటన జారీ చేశారు. మద్దతు ధరకు 1,16,900 టన్నుల కందులు, 903 టన్నుల పెసలు, 28,440 టన్నుల మినుములను ధరల మద్దతు పథకం (పీఎస్ఎస్)కింద మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. వాస్తవానికి రాష్ట్రంలో పెసలు పంట దాదాపు 90 శాతం రైతులు తెగనమ్ముకున్నారు. చేతులు కాల్చుకున్నారు. మినుము, కందులు కూడా దాదాపు 60–70 శాతం అమ్మకాలు పూర్తయ్యాయి. ఈ సమయంలో కొనుగోలుకు కేంద్రం ఏర్పాటుకు సర్కారు ముందుకొచ్చిందని ప్రకటించడం వలన రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని మండిపడుతున్నారు.

### మద్దతు ధర దక్కక రైతులు విలవిల

వాస్తవానికి ఈ మూడు పంటలే కాదు.. ఈ సీజన్‌లో దాదాపు అపరాలు, మొక్కజొన్న, చిరుధాన్యాలకు మద్దతు ధర దక్కక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. శనగకు మద్దతు ధర రూ.5875 కాగా, మార్కెట్‌లో ఎర్ర శనగకు రూ.5వేలు కాబూలీ శనగకు రూ.5400కు మించి పలకడం లేదు. సజ్జకు మద్దతు ధర క్వింటాకు రూ.2775 కాగా, మార్కెట్‌లో 1600 నుంచి రూ.1800కు కొనుగోలు చేస్తున్నారు. మొక్కజొన్న మద్దతు ధర రూ.2400 కాగా, మార్కెట్‌లో రూ.1800కు మించి దక్కడం లేదు. పెసలు మద్దతు ధర రూ.8558 కాగా, మార్కెట్‌లో రూ.5వేల నుంచి రూ.5200కు మించి కొనడం లేదు. కందులకు కనీస మద్దతు ధర రూ.8వేలు కాగా, మార్కెట్‌లో రూ.6500కు మించి కొనడం లేదు. మినుము పంటకు మద్దతు ధర రూ.7550 కాగా, మార్కెట్‌లో రూ.6400కు మించి లభించడం లేదు. పొరుగునున్న తెలంగాణ రాష్ట్రం దాదాపు 50 రోజుల క్రితమే కొనుగోలు కేంద్రాలు తెరిచి మొక్కజొన్నతో పాటు అపరాలు కొనుగోలు చేస్తుంటే.. ఏపీలో మాత్రం కొనుగోలు కేంద్రాల ఊసెత్తలేదు. రైతులు, రైతు సంఘాలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, కేంద్రానికి లేఖలు రాసామంటూ తప్పించుకోవడం తప్ప ధరల స్థిరీకరణ నిధి ద్వారా కొనుగోలు దిశగా అడుగులు వేసిన దాఖలాలు లేవు.

### పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్రం ఆమోదం: మంత్రి అచ్చెన్న

ఖరీఫ్ 2025–26 సీజన్‌కు సంబంధించి పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్రం అంగీకరించిందని వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తాము రాసిన లేఖకు స్పందించి కేంద్ర వ్యవసాయ – రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ మేరకు తమ అంగీకారం తెలిపారన్నారు. ధరల మద్దతు పథకం (పీఎస్ఎస్) కింద కనీస మద్దతు ధరకు రైతుల నుంచి కందులు, మినుము, పెసలు కొనుగోలు చేస్తుందన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో పప్పు దినుసులు పండించిన రైతులకు గణనీయమైన మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

# చెన్నై వ్యాపారవేత్తకు కుచ్చుటోపీ

- ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టిన రూ.2.11 కోట్లను లాగేసిన కేటుగాళ్లు
- వల పన్ని పట్టుకున్న చెన్నై పోలీసులు

**అన్నానగర్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లా నటిస్తూ చెన్నై వ్యాపారవేత్త నుంచి రూ.2.11 కోట్లు కొట్టేసిన నిందితుణ్ని చెన్నై పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. చెన్నైలోని అడయార్‌కు చెందిన వ్యాపారవేత్త, క్రికెట్ కోచ్ అయిన టి.ఎ.శేఖర్ (69) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్న వీడియోను ఓ వెబ్‌సైట్‌లో చూశారు. అందులో నిర్దిష్ట ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో పెట్టుబడి పెడితే.. మీరు ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చని చెప్పారు. ఈ మాటలు నమ్మిన శేఖర్ ఒక ప్రత్యేకమైన ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో రూ.2.11 కోట్లు పెట్టుబడి పెట్టాడు. అయితే అతనికి ఎలాంటి లాభం రాకపోగా.. మళ్లీ పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేయడంతో అనుమానం వచ్చిన శేఖర్ చెన్నై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల సలహా మేరకు వ్యాపారవేత్త శేఖర్ తన వద్ద రూ.25 లక్షల నగదును తానే స్వయంగా తెచ్చిస్తానని ముఠాకు చెప్పడంతో అడయార్‌లోని కస్తూరిబాయి నగర్‌కు వచ్చిన ముఠా సభ్యుణ్ని పట్టుకున్నారు. విచారణలో పట్టుబడిన వ్యక్తి తన పేరు రాహుల్‌రాజ్ పురోహిత్ అని, తన తండ్రి పృథ్వీరాజ్ పురోహిత్ (41) డబ్బు తేవాలని తనను పంపించాడని చెప్పాడు. వెంటనే పోలీసుల బృందం పృథ్వీరాజ్ పురోహిత్‌ను సైతం అరెస్టు చేశారు. ఇతను చెన్నై సౌకార్‌పేటలో బొమ్మల దుకాణం నిర్వహించడంతో పాటు ముంబై నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఆన్‌లైన్ మోసాల ముఠాకు ఏజెంట్‌గా కూడా వ్యవహరిస్తున్నట్లు తేలింది. ముంబై ముఠాను అరెస్టు చేసేందుకు పోలీసుల బృందం ఆపరేషన్ ప్రారంభించింది.

# రాష్ట్రంలో స్కూళ్ల తలరాత మారింది

**అభివృద్ధిపథం వైపు దూసుకెళ్లిన తల్లెంవారిపల్లె**

**అధునాతన సౌకర్యాలతో హైస్కూల్ ఏర్పాటు**

**సచివాలయం, విద్యుత్ సబ్‌స్టేషన్, రహదారుల నిర్మాణం**

**ఇదంతా వైఎస్ జగన్ పాలన వల్లేనని గ్రామస్తుల కితాబు**

**ఇలా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల రూపురేఖలు మార్చిన వైఎస్ జగన్**

**అన్నమయ్య జిల్లా** ఓబులవారిపల్లె మండలం గాదెల పంచాయతీ పరిధిలోని తల్లెంవారిపల్లె అటవీ శివారు గ్రామం. 500 ఇళ్లున్న ఈ గ్రామం గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చే దాకా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ప్రభుత్వ భవనం అంటూ ఒక్కటీ ఉండేది కాదు. 2019లో వైఎస్ జగన్ ప్రభుత్వం రాగానే ఆ ఊరు రూపురేఖలు ఒక్కసారిగా మారిపోయాయి. అభివృద్ధి పనులు పరుగులు తీశాయి. గ్రామంలోకి అడుగు పెట్టగానే గ్రామ సచివాలయ భవనం అందంగా కనిపిస్తుంది. దానికి కొంచెం దూరంలో సకల సౌకర్యాలతో నాడు–నేడు కింద కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా హైస్కూల్ ఏర్పాటు అయ్యింది. నగరాలు, పట్టణాల్లో ఉండే స్కూళ్లను మరిపిస్తూ రూపు దిద్దుకున్న ఈ స్కూల్లో ఇప్పుడు తల్లెంవారిపల్లెతో పాటు గాదెల పంచాయతీలోని ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, అరుంధతివాడ, కొత్తపల్లి అరుంధతివాడ, కొత్తపల్లి దళితవాడలతో పాటు జీవీ పురం, నూకనపల్లె, కిష్టంపల్లె గ్రామాల నుంచి పిల్లలు వచ్చి చదువుకుంటున్నారు. పాములేరు వంకపై పాఠశాల రక్షణ గోడ సైతం నిర్మించారు. అన్నదాతలను అన్ని విషయాల్లో చేయి పట్టుకుని నడిపించే రైతు భరోసా కేంద్రం వెలిసింది. చుట్టుపక్క గ్రామాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటైంది. తల్లెంవారిపల్లె–కొత్తపల్లె, జీవీపురం–తల్లెంవారిపల్లె గ్రామాలకు సిమెంట్ రోడ్లు నిర్మించారు. ఇలా తక్కువ సమయంలో గ్రామం అభివృద్ధిపథంలో దూసుకెళ్లింది. ఎంతలో ఎంత మార్పు.. అని గ్రామస్తులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను గుర్తు చేసుకుంటున్నారు.

- ఓబులవారిపల్లె

# జగనన్న వల్లే మా అమ్మాయి డాక్టర్

## జగనన్న పుట్టినరోజుకు మాకే బహుమతి ఇచ్చారు

నేను ఇప్పుడు ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాను. ప్రైవేటు కళాశాలలో సీటు వస్తే చదివించే స్తోమత మా కుటుంబానికి లేదు. తక్కువ కాలేజీలు ఉన్నందున ప్రభుత్వ కాలేజీలో సీటు రావాలంటే చాలా కష్టం. అందునా మాకు దగ్గరగా ఉండే కళాశాలలో సీటు రావాలంటే ఇంకా కష్టం. జగనన్న కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మించబట్టే నాలాంటి విద్యార్థులు ఎంతో మంది ఇవాళ ఎంబీబీఎస్ చదువుతున్నారు. హ్యాట్సాఫ్ జగనన్నా..

\- పీతల హారిక

## విజయనగరం కాలేజీ ఏర్పాటుతోనే ఎంబీబీఎస్ సీటు

## కొత్త కాలేజీల ఏర్పాటు వల్లే మా కల సాకారం

నేను విజయనగరం జిల్లా సంగివలసకు చెందిన చిరు వ్యాపారిని. మాకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె హారికను అందరూ డాక్టర్ అని పిలవాలని మా కోరిక. ఆమె తెల్ల కోటు వేసుకుని తిరుగుతుంటే చూడాలన్నది మా కల. అయితే మా ఆర్థిక స్తోమత ఆ కలకు అడ్డంకి అని బాధ పడుతుండేవాళ్లం. ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు వస్తే తప్ప మా కల నెరవేదని తెలుసు. ఆ తరుణంలో ఆ దేవుడు.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూపంలో వచ్చి మా కోరికను తీర్చాడు. మా అమ్మాయి కోసమే విజయనగరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్మించాడు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలోనే సీటు రావాలని మా అమ్మాయి కష్టపడి చదివింది. తొలి కౌన్సెలింగ్‌లో ప్రైవేట్ కాలేజ్‌లో అడ్మిషన్ వచ్చింది. ఇక ఆశలు వదిలేసుకున్నాం. అయితే ఇదే ఏడాది విజయనగరంలో కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం కావడంతో రెండో కౌన్సెలింగ్‌లో ఇక్కడే సీటు వచ్చింది. మా కుమార్తె ఇప్పుడు ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం చదువుతోంది. కొత్తగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకపోతే.. మాలాంటి వారి పరిస్థితి ఏంటని తలుచుకుంటేనే భయమేస్తోంది. ఇంకో రెండేళ్లలో డాక్టర్ పట్టా పుచ్చుకుంటుంది. ఈ క్రెడిట్ జగనన్నకే దక్కుతుంది. హ్యాపీ బర్త్‌డే జగనన్నా..

\- పీతల వెంకట అప్పారావు, శ్రీదేవి దంపతులు

\- సాక్షి, విశాఖపట్నం

విజయనగరం ప్రభుత్వ మెడికల్ కళాశాల

## క్లుప్తంగా...

### దళిత, బహుజన శక్తులు ఐక్యం కావాలి

ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు

భవానీపురం (విజయవాడ పశ్చిమ): దళిత, బహుజనులు ఐక్యం కావాలని మాజీ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు సూచించారు. విజయవాడలోని వించిపేట సీఎస్ఐ చర్చి ఆవరణలో ఏపీడీజేఏ అధ్యక్షుడు కంకిపాటి అనిల్ కుమార్ అధ్యక్షతన శనివారం దళిత, బహుజన శక్తుల ఐక్యసదస్సు జరిగింది. ముఖ్యవక్తగా పాల్గొన్న శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. ఏలూరు, ప్రకాశం జిల్లాల్లో దళితులపై దాడులు చేసిన నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పాపులర్ షూమార్ట్ గ్రూప్ సంస్థల చైర్మన్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు, దళిత నాయకులు కండెల విజయకుమార్, కరుణానిధి, జాన్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### డబ్బుల్లేకే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

జనసేన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి

ద్వారకా తిరుమల: డబ్బులేని కారణంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నామని, అంతేకాని ప్రభుత్వ ఆస్తిని ఎవరికీ ధారాదత్తం చేయట్లేదని ప్రభుత్వ విప్, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడారు. పీపీపీ విధానం కేంద్రం 2003లో ప్రవేశపెట్టిన బీవోటి సిస్టమ్‌లా అని, అంటే రోడ్డు వేసుకుని ఏడేళ్లు టోల్ వసూలు చేసుకునే విధానం వంటిదన్నారు.

### 26 వరకు సీపీఐ శత వార్షికోత్సవాలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

సాక్షి, అమరావతి: చారిత్రక భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) వందేళ్ల సంబరాలు అంబరాన్ని తాకాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శనివారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 26వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా సీపీఐ శత వార్షికోత్సవం ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం, అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సీపీఐ అలుపెరుగని పోరాటాలు చేస్తోందన్నారు. సీపీఐ వందేళ్ల ఉద్యమ ప్రస్థానంలో రాజ్యాంగ రక్షణ, లౌకిక రాజ్య పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పార్టీ శత వసంతాల ముగింపు సందర్భంగా ప్రతి పార్టీ శాఖలో 100 జెండాలు ఎగరేసి, 100 మొక్కలు నాటాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# సాయం.. పరిహారం.. శఠగోపం

**ధరల పతనంతో నష్టపోయిన ఉల్లి రైతుల నెత్తిన కుచ్చుటోపీ**

**ఆదుకుంటామంటూ చంద్రబాబు ప్రభుత్వం దొంగ నాటకాలు**

- కిలో రూ.12 చొప్పున కొనుగోలు చేస్తామంటూ హంగామా
- ఎకరాకు రూ.20 వేల ఆర్థిక సాయం పైనా గొప్పగా ప్రకటన
- 31,530 మందికి రూ.120 కోట్లు ఇస్తామని వెల్లడి
- అధిక వర్షాలతో 20 వేల ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు అంచనా
- 6,222 మందికి రూ.8.21 కోట్ల పంట నష్టపరిహారం ఎగవేత
- 4 నెలలైనా ఉల్లి రైతుల ఊసెత్తని చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఎవరినైనా ఏమార్చడంలో సీఎం చంద్రబాబును మించినవాళ్లు ఉండరు. గద్దెనెక్కింది మొదలు రైతులను ఉద్ధరిస్తున్నట్లు ప్రకటించే ఆయన.. ఈ ఏడాది మిరప, మామిడి రైతుల మాదిరిగానే ఉల్లి రైతులను కూడా మోసగించారు. ఈ క్రమంలో క్వింటాకు రూ.1,200 మద్దతు ధర ప్రకటన నుంచి ఎకరాకు రూ.20 వేల సాయం వరకు అన్నివిధాలా దగా చేసి ముంచేశారు. ఖరీఫ్‌లో ధరల పతనంతో తొలుత నష్టపోయింది ఉల్లి రైతులే..! కిలో రూపాయికి కూడా కొనేవారు లేక తీవ్ర నష్టాలు చవిచూశారు. వీరిని ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. అధిక వర్షాలకు నాణ్యత దెబ్బతినడంతో పాటు మహారాష్ట్ర ఉల్లి పెద్దఎత్తున మార్కెట్‌కు రావడం, పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు ఎగుమతులు లేకపోవడంతో ఉల్లి ధరలు పతనం అవుతున్నాయని అధికారులు ముందుగా హెచ్చరించినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు.

### వైఎస్సార్‌సీపీ ఉద్యమంతో...

దెబ్బతింటున్న ఉల్లి రైతులకు వైఎస్సార్‌సీపీ బాసటగా నిలవడంతో ఆగస్టు చివరి వారంలో చంద్రబాబు సర్కారు మద్దతు ధర, కొనుగోళ్ల పేరిట హంగామా చేసింది. ఎకరాకు రూ.లక్షన్నర పెట్టుబడి చొప్పున క్వింటా ఉత్పత్తి ఖర్చు రూ.1,750 అవుతున్నందున మద్దతు ధర క్వింటా రూ.2 వేలు ప్రకటించాలని రైతులు డిమాండ్ చేశారు. కానీ, వారి ఆవేదనను పట్టించుకోకుండా క్వింటా రూ.1,200కు కొంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 29న ప్రారంభించిన కొనుగోళ్లను మూణ్నాళ్ల ముచ్చటగా మార్చింది. నాలుగు రోజులు తిరక్కుండానే ఎలాంటి ప్రకటన చేయకుండానే మూసివేసింది.

### నిలువునా దగా

అధికారిక లెక్కల ప్రకారం ఖరీఫ్ సీజన్‌లో లక్షన్నర ఎకరాల్లో ఉల్లి సాగైంది. కర్నూలు, వైఎస్సార్ కడప జిల్లాల్లో 31,530 మంది రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున రూ.120 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు ప్రతిపాదించి నాలుగు నెలలైనా ఆర్థిక శాఖ అనుమతి లభించలేదు. ఈ కాలంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై నాలుగైదుసార్లు మొక్కుబడిగా సమీక్షలు చేసి వదిలేశారు. క్వింటా రూ.1,200 చొప్పున 1,272 మంది రైతుల నుంచి నేరుగా 6,977 టన్నులు, మార్కెట్, మద్దతు ధరల మధ్య వ్యత్యాసం రూపంలో ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ (పీడీపీ) స్కీమ్ కింద 9,917 టన్నులు సేకరించినట్టు ప్రకటించారు. 4,076 మంది రైతులకు రూ.18 కోట్లు జమ చేయాల్సి ఉండగా.. రూ.10 కోట్లు ఎగ్గొట్టారు. మరోవైపు అధిక వర్షాలతో 21 వేల ఎకరాల్లో ఉల్లి దెబ్బతిన్నట్లు లెక్క తేల్చారు. ఈ మేరకు 6,222 మందికి రూ.8.21 కోట్ల పంట నష్ట పరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) చెల్లించాల్సి ఉండగా దానికీ అతీగతి లేదు.

### ఇదో నాటకం

మార్కెట్‌లో జోక్యం చేసుకుని ఉల్లి కొనడం వలన ఉపయోగం లేదంటూనే మార్కెట్, మద్దతు ధర మధ్య వ్యత్యాసం మొత్తం రైతుల ఖాతాలో జమ చేస్తామని నమ్మబలికారు. ధరల పతనం అయితే రైతులను ఆదుకునేందుకు ఇదొక్కటే పరిష్కార మార్గం కాదంటూ కబుర్లు చెప్పారు. సెప్టెంబర్ 20న ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని గొప్పలు పోయారు. వాస్తవానికి క్వింటా రూ.1,200 చొప్పున కొని ఉంటే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.326 కోట్ల భారం పడుతుందన్న ఆలోచనతో ఎకరాకు రూ.20 వేల సాయం ప్రకటనతోనే సరిపెట్టారు. కనీసం అదయినా వెంటనే చెల్లించారా? అంటే అదీ లేదు.

## ఆధునికత, ఆధ్యాత్మికతల సమ్మేళనమే మన నాగరికతకు బలం

**శాంతి సరోవర్ సంస్థ 21వ వార్షికోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

సాక్షి, హైదరాబాద్: ఆధునికత, ఆధ్యాత్మికతల సమ్మేళనమే మన నాగరికతకు అతిపెద్ద బలమని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో నిర్వహించిన 'భారతదేశ శాశ్వత జ్ఞానం: శాంతి, ప్రగతికి మార్గాలు' అంశంపై జరిగిన సదస్సును ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. సమాజం అనేక మార్పులకు లోనవుతోందని, ఈ మార్పులతో పాటు మనమూ మానసిక ఆరోగ్య సమస్యలు, సామాజిక సంఘర్షణలు, పర్యావరణ అసమతుల్యత, మానవీయ విలువల క్షీణత వంటి అనేక తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ తరుణంలో ఈ సదస్సు కోసం ఎంచుకున్న అంశం చాలా సందర్భోచితంగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భౌతిక అభివృద్ధి మాత్రమే సంతోషాన్ని, శాంతిని తీసుకురాలేదని, అంతర్గత స్థిరత్వం, భావోద్వేగ మేధస్సు, విలువలతో కూడిన జీవన విధానం అత్యంత అవసరమన్నారు. సత్యం, అహింస, శాంతియుత సహజీవనం అనే సందేశాన్ని భారతీయ పురాతన ఋషి సంప్రదాయం మనకు ఇచ్చిందన్నారు. దశాబ్దాలుగా బ్రహ్మకుమారీస్ సంస్థ భారతీయ విలువలను వివిధ దేశాలకు విస్తరింపజేయడంపై రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలలో శాంతి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా ఈ సంస్థ సమాజం నైతిక, భావోద్వేగ నిర్మాణాన్ని బలోపేతం చేస్తోందని ఆమె కొనియాడారు. కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాల్లో నైతికతకూ చోటివ్వాలి

**పీఎస్సీల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్**

సాక్షి, హైదరాబాద్: అధికారులు, ఉద్యోగుల ఎంపిక ప్రక్రియలో నైతికతకూ ప్రాధాన్యం ఇవ్వాలని.. ఈ దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కృషి చేయాలని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సూచించారు. నేటి పాలనకు కేవలం చదువుల ప్రతిభ ఒక్కటే చాలదన్నారు. నైతికంగా నిర్ణయం తీసుకునే శక్తి, భావోద్వేగ మేధస్సు, నాయకత్వ లక్షణాలు, టీమ్‌వర్క్ చేయించే సత్తా తప్పనిసరి అన్నారు. అలాంటి వారే దేశ సేవలో ముందు వరుసలోకి వస్తారని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ల రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ శనివారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. వికసిత భారత్–2047 లక్ష్యాలను సాధించాలంటే పరిపాలన నాణ్యతతోపాటు పాలనను నడిపించే వ్యక్తుల నాణ్యత కూడా కీలకమన్నారు. దేశ పాలనా వ్యవస్థల నాణ్యత, సమగ్రత, సమర్థతను తీర్చిదిద్దడంలో పీఎస్సీల పాత్ర కీలకమని చెప్పారు. అర్హత, నిష్పక్షపాత ధోరణి, నైతికత కలిగిన అధికారులను ఎంపిక చేయాల్సిన బాధ్యత పీఎస్సీలపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన స్వతంత్రత వల్లే పీఎస్సీలు ప్రతిభ, న్యాయం, పారదర్శకతలను కాపాడగలుగుతున్నాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పీఎస్సీలు నిష్పక్షపాత నియామకాల ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని.. పరిపాలనా స్థిరత్వాన్ని నిలబెట్టాయని ప్రశంసించారు. డిజిటల్ గవర్నెన్స్, మౌలికవసతుల అభివృద్ధి వంటి జాతీయ ప్రాధాన్యాల అమలు అధికారుల సమర్థత, నైతిక విలువలపైనే ఆధారపడి ఉంటుందన్నారు. చిన్నపాటి అవకతవకలు కూడా సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తాయని, పరీక్షల్లో అక్రమాలను ఉపేక్షించొద్దని ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు.

# జగనన్నకు జేజేలు

**రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు పుట్టిన రోజు వేడుకలు**

- కేక్‌లు కట్ చేసిన నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు
- పలుచోట్ల రక్తదానం, అన్నదానం, వైద్యశిబిరాల నిర్వహణ

శ్రీకాళహస్తిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ర్యాలీ

సాక్షి, అమరావతి, సాక్షి, నెట్‌వర్క్: ఈ నెల 21న వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా శనివారం ముందస్తు వేడుకలు నిర్వహించాయి. పలుచోట్ల రక్తదాన, వైద్య శిబిరాలు నిర్వహించి సేవా సందేశాన్ని చాటాయి. అనంతపురంలోని అంబేడ్కర్ నగర్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎస్కే యూనివర్సిటీలో వైఎస్సార్ సీపీ యువజన, విద్యార్థి విభాగాల నేతలు వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గాజువాక, పాడేరు, అనకాపల్లిసహా పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్‌తో పాటు చీరల పంపిణీ, రక్తదాన, వైద్య శిబిరాలు నిర్వహించారు. పాడేరులో అరకు ఎంపీ డాక్టర్ గుమ్మా తనూజరాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణ మహిళా అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ దర్శి విజయశ్రీ ఆధ్వర్యంలో వైఎస్ జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పాల్గొన్నారు. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. చిత్తూరు జిల్లా నగరి మండలంలోని సుందరమ్మ కండ్రిగ గ్రామంలో చీరలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా విభాగం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. తిరువూరు ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పలు కళాశాలల విద్యార్థులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలు 200 మందికి పైగా రక్తదానం చేశారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు శిబిరాన్ని ప్రారంభించారు. బెంగళూరు వైఎస్సార్‌సీపీ ఐటీ విభాగం మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించింది. బెంగళూరు నగర శివార్లలోని చేతన క్రికెట్ గ్రౌండ్స్‌లో ప్రారంభమైన ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వందలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌పై రూపొందించిన పాటలకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు ఆడిపాడారు. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరం ఫిక్లింగ్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన వైఎస్ జగన్ ముందస్తు జన్మదిన వేడుకల్లో ఆయా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎన్నారైలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**జనం ఎల్లప్పుడూ వైఎస్ జగన్ వెంటే..: వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల**

అధికారంలో ఉన్నా లేకపోయినా జనం ఎప్పుడూ వైఎస్ జగన్ వెంటే ఉంటారని.. ప్రజలకు మేలు చేయాలన్న ఆయన సంకల్పమే ఇందుకు కారణమని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. కుంచనపల్లిలో శనివారం జరిగిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన పాల్గొని భారీ కేక్ కట్ చేశారు. వైఎస్ జగన్ హయాంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఫ్లెక్సీల ప్రదర్శనను ఆయన ఈ సందర్భంగా తిలకించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు దొంతిరెడ్డి వేమారెడ్డి, అన్నాబత్తుని శివకుమార్, అంబటి మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.

కొత్తరేపు పోలవరంలో యువకుల రక్తదానం

### 40 వేల చదరపు అడుగుల భారీ ఫ్లెక్సీ

రాజమహేంద్రవరం: తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్‌సీపీ శ్రేణులు గోదావరి నది మధ్యలోని బ్రిడ్జి లంక వద్ద వినూత్నంగా ముందస్తు వేడుకలు నిర్వహించారు. 40 వేల చదరపు అడుగుల భారీ ఫ్లెక్సీతో పాటు.. బోట్లపై చేరిన అభిమానులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కంటే వినయ్‌తేజ ఆధ్వర్యంలో చేపట్టగా, జక్కంపూడి రాజా పాల్గొని అభినందించారు.

## ఉచిత పంటల బీమాతో అప్పుల ఊబి నుంచి బయటకు..

నా పేరు సలాది నరసింహమూర్తి. మాది కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నీలపల్లి గ్రామం. నాకు రెండు ఎకరాల పొలం ఉంది. నాకు భార్య ఆదిలక్ష్మి, కుమారులు శేష శ్రీనివాస్, సుధీర్‌కుమార్ ఉన్నారు. 2016, 2018లో వరుసగా సంభవించిన తుపానుల కారణంగా మా పొలంలో పంట కోసే పరిస్థితి లేకుండాపోయింది. అదేవిధంగా నాటి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల అప్పులపాలై ఆర్థికంగా చితికిపోయాను. చివరికి ఎడ్ల బండిని తోలుకుంటూ కుటుంబాన్ని పోషించాల్సి వచ్చింది. అప్పుల భారం ఎక్కువకావడంతో ఉన్న రెండు ఎకరాల భూమి అమ్మకానికి పెట్టాను. అయితే 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు రాయితీపై అందించడంతో ఉపశమనం కలిగింది. నేను పండించిన పంటను కూడా ఆర్బీకేలోనే మద్దతు ధరకే కొనుగోలు చేయడంతో ఆర్థికంగా మేలు జరిగింది. రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున అందాయి. ఇక ముఖ్యంగా ప్రభుత్వమే పంటల బీమా ప్రీమియం చెల్లించడంతో 2021లో తుపాను వచ్చినప్పుడు ఒకేసారి రూ.1.20లక్షల బీమా సొమ్ము నా ఖాతాలో జమైంది. దీంతో అప్పులు తీర్చుకున్నాను. పొలం అమ్మకం ఆలోచనను విరమించుకుని ఆనందంగా జీవిస్తున్నాము. కానీ, కూటమి ప్రభుత్వం వచ్చాక బీమా దూరమైంది. వ్యవసాయానికి భరోసా కరువైంది.

\- తాళ్లరేవు

## నాడు ఎప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బులు అప్పుడే..

నా పేరు మార్కపూడి పుల్లారావు. మాది ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం కె.పొన్నవరం గ్రామం. నాకు ఎకరన్నర పొలం ఉంది. ఏటా నా సొంత పొలంతోపాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని వరి, మిర్చి సాగు చేస్తున్నాను. నా భార్య, ఇద్దరు కుమారులు, కోడళ్లు, మనవళ్లు, మనవరాళ్లతో కలిసి ఉంటున్నాం. ఎన్నడూ లేనివిధంగా వైఎస్ జగన్ హయాంలో రైతులకు కష్టం తెలియకుండా ప్రతి దశలోనూ ఆదుకున్నారు. ఏటా రైతు భరోసా కింద రూ.13,500 చొప్పున నా ఖాతాలో జమ చేశారు. 2022లో మిర్చి భారీగా దెబ్బతిని అప్పులపాలైపోయాను. ఆ సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఎకరానికి రూ.49,500 చొప్పున... రెండు ఎకరాలకు రూ.99,000లను అదే సీజన్‌లో నా బ్యాంక్ ఖాతాలో జమ చేసి ఆదుకున్నారు. 2023లో తుపానుకు వరి పంట దెబ్బతింటే ఎకరానికి రూ.10 వేలు చొప్పున రెండున్నర ఎకరాలకు రూ.25 వేలను వారం రోజుల్లో జమచేసి మమ్మల్ని కష్టాల నుంచి గట్టెక్కించారు. 2022లో వడ్డీ లేని రుణం రూ.లక్ష అందించారు. ఆర్బీకేల ద్వారా సాగుకు అండగా నిలిచారు. ఇలా రాష్ట్రంలో రైతులందరినీ ఆదుకున్న మీకు పుట్టిన రోజు శుభాకాంక్షలు. కాగా, చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద ఏటా రూ.20వేలు ఇస్తానని, రెండేళ్లకు రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా, రూ.10 వేలు మాత్రమే ఇచ్చి రూ.30 వేలు ఎగ్గొట్టారు.

అన్నిటి కన్నా మిన్నగా నీ హృదయమును కాపాడుకొనుము.
జీవ ప్రవాహములు దాని నుండే బయలుదేరును.

– క్రైస్తవ ధర్మం



## గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** శు.పాడ్యమి ఉ.8.11 వరకు తదుపరి విదియ, **నక్షత్రం:** పూర్వాషాఢ రా.3.08 వరకు, తదుపరి ఉత్తరాషాఢ,
**వర్జ్యం:** ప.11.34 నుండి 1.15 వరకు,
**దుర్ముహూర్తం:** సా.3.57 నుండి 4.44 వరకు, **అమృత ఘడియలు:** రా.9.54 నుండి 11.38 వరకు

సూర్యోదయం : 6.28
సూర్యాస్తమయం : 5.26
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

జావేద్ అఖ్తర్ (కవి, రచయిత)

## రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఊహించని ఒక ప్రశ్న పూలదండలా వచ్చి మెడలో పడినప్పుడు విజ్ఞులైనవారు ఆ దండను ఒడుపుగా విడిపించుకోగలగాలి. కానీ, ఆ ఒడుపు–విడుపు నాకు ఈ జన్మకు వశమయ్యేవి కావనుకుంటాను!

నవంబర్ నెలాఖరులో భువనేశ్వర్ వెళ్లినప్పుడు, లిటరరీ ఫెస్టివల్‌లో ఒక యువతి లేచి నిలబడి, నన్నిలా అడిగారు: "అఖ్తర్‌జీ! ముఖవస్త్ర ధారణ స్త్రీ శక్తిని తక్కువ చేసి చూపిస్తుందా?" అని!

దండను ఒడుపుగా విడిపించుకోవటం అంటే... ఎవరినీ నొప్పించకుండా జవాబివ్వటం! అది సాధ్యం కాకనే నాకేది సక్రమంగా అనిపిస్తుందో అదే చెబుతాను.

"ఏ మతం ప్రాశస్త్యమైనది అఖ్తర్‌జీ?" అని అడుగుతుంటారా... "ఏదైతేనేం మతాలన్నీ ఆదిమ జాతి గుహలే" అంటాన్నేను. అప్పుడు ఆ ప్రశ్న అడిగినవారు, అడగనివారు... ఇద్దరూ కూడా, విలవిల్లాడిపోతారు!

లాహోర్ వెళ్లినప్పుడు, ఉర్దూ కవి ఫైజ్ ఫెస్టివల్‌లో ఒక్క విసురున నా పైకి ఓ పూమాల వచ్చి పడింది. "అఖ్తర్‌జీ! మీరు భారతీయులను సమర్థించటం 'మనకు' గౌరవమేనా?" అని!

"వారిపై దాడి జరిగింది. దాడి జరిపిన వాళ్లు నార్వే నుండో, ఈజిప్టు నుండో రాలేదు. కనుక ఒక భారతీయుడు మీపై ఫిర్యాదు చేస్తే మీరు బాధపడకూడదు" అని అన్నాను. దిగ్గున లేచి వెళ్లిపోయారు కొందరు!



"అఖ్తర్‌జీ! మన దేశంలో మీరు గుర్తించిన గొప్పతనం ఏమిటి?"

ఈసారి ఈ పూదండ వేసిన వారు నా ప్రియాతిప్రియమైన భారతీయులు. అది కూడా ఒక లిటరరీ ఫెస్టివల్‌లోనే!

"నేను గుర్తించిన గొప్పతనం చెప్పమంటారా... ఈ దేశంలో మీరు ఏదైనా మాట్లాడటానికి అనుమతి ఉంది. అయితే మీరు బిగ్గరగా, స్పష్టంగా లేదా నిజాయతీగా మాట్లాడనంత వరకే" అన్నాను, నవ్వుతూ.

చప్పున కొన్ని ముఖాలు మసకబారాయి.

లిటరరీ ఫెస్టివల్స్‌లో ఉండే సౌలభ్యం ఏమిటంటే, అక్కడ ఎవరు ఎవరినైనా ఎలాంటి ప్రశ్ననైనా అడగొచ్చు. దౌత్య కార్యాలయ ప్రతినిధుల్లా బిర్ర బిగుసుకుని కూర్చోనక్కర్లేదు.

అన్ని మత ధర్మాలకూ పైన ఉండేది సాహిత్యం! మనసు నిర్భయంగా ఉండేది ఒక్క సాహితీ ఉత్సవాల్లోనే! అసందర్భమైన ప్రశ్న కూడా అక్కడ ఒకరు లేచి నిలబడి అడిగినప్పుడు అది అవసరమైన ప్రశ్నే అవుతుంది.

ఆ రోజున– "అఖ్తర్‌జీ! ముఖవస్త్ర ధారణ స్త్రీ శక్తిని తక్కువ చేసి చూపిస్తుందా?" అని నన్నడిగిన ఆ యువతికి నేను సమాధానం చెప్పేలోపే, ఆమె మరింత స్పష్టంగా అదే ప్రశ్నను మళ్లీ నా వైపు విసిరారు.

"అఖ్తర్‌జీ! మీరొక సందర్భంలో 'ముఖవస్త్రాన్ని ధరించని మహిళల మధ్య నేను పెరిగాను. వారంతా శక్తిమంతమైన మహిళలు' అని అన్నారు. అంటే, ముఖానికి వస్త్రాన్ని ధరించటం శక్తిహీనతకు చిహ్నం అంటారా?" అని అడిగారు ఆ యువతి.

"ధరించటం శక్తిహీనతకు చిహ్నం అని నేను అనటం లేదు. ధరించకపోవటంలో శక్తి ఉంటుందని మాత్రమే అంటున్నాను. వ్యక్తిగతంగా నేను ముఖవస్త్ర ధారణకు వ్యతిరేకం" అని చెప్పాను.

ముఖవస్త్రానికే కాదు, ఒక మహిళ ధరించి ఉన్న ముఖవస్త్రాన్ని ఎవరైనా అమర్యాదగా తాకటానికి కూడా నేను వ్యతిరేకం.

బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ని నేనిప్పుడు క్షమాపణ కోసం డిమాండ్ చేస్తున్నది కూడా ఇందుకే. ఒక వైద్యురాలికి నియామక పత్రం అందజేస్తూ, ఆమె ముఖానికి ఉన్న 'నఖాబ్'ను ఆయన అమర్యాదకరంగా తాకారు. అది తగని పని అంటాన్నేను.

"అప్పుడలా మాట్లాడారు కదా, ఇప్పుడిలా అంటున్నారేమిటి?" అని తాజాగా నా మెడలో భారీ గజమాల! ఏం చెబుతాను?

నేనొక విషయాన్ని వ్యతిరేకిస్తున్నప్పుడు, ఆ వ్యతిరేకిస్తున్న విషయానికి వ్యతిరేకంగా ఏదైనా ఒకటి జరిగితే, ఆ జరిగినదానిని నేను వ్యతిరేకించ కూడదనేముంది?!

# అనితర సాధ్యుడు

సందర్భం

భూమన కరుణాకర రెడ్డి

ధరిత్రిలో చరిత్ర సృష్టించేవాళ్ళు కొందరే ఉంటారు. వారి వల్ల కాలానికి ఓ గుర్తింపు వస్తుంది. కాలం కలకాలం వారిని గుర్తుంచుకుంటుంది. సమకాలీన భారత రాజకీయ చరిత్రలో పదహారేళ్ల క్రితం ఓ ఉత్తుంగ తరంగం ఎగిసింది. హిమాలయ శృంగ సమానమై నిలిచింది. ఆ తరంగం పేరే వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి. మన మాజీ ముఖ్యమంత్రి. ప్రజలు ముద్దుగా, గౌరవంగా, ఆత్మీయంగా పిలుచుకునేది 'జగన్' అని!

ఒక ఆశ్చర్యం, ఒక అద్భుతం, ఒక కఠోర శ్రమ, ఒక నిరంతర దీక్ష, ఒక పట్టుదల, ఒక ఆత్మీయం – జగన్. అలజడి, ఆందోళన, తిరుగుబాటు ఆయన తత్త్వం. బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు జగన్. ఓ 36 ఏళ్ల యువకుడు, రాజకీయ పసిబాలుడు సమాజపు అట్టడుగు దేశ రాజకీయ చరిత్రను తిరగరాయడం ఆశ్చర్యం. అది జగన్‌కే చెల్లింది. 125 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీని కదిపి, కుదిపి, ధిక్కరించి, ఛీత్కరించి తన అసామాన్య, అసాధారణ పోరాటంతో ఆ పార్టీ ఊపిరి తీసేసి రాష్ట్రంలో, దేశంలో లేకుండా చేయటం అన్నది మాటలు కాదు. మహామహులకు సాధ్యం కాని పని జగన్‌మోహన్ రెడ్డి చేయడం జగత్తు చూసి ముక్కున వేలేసుకుంది.

### ప్రియమైన వారసుడు

మహానేత, తెలుగు రాష్ట్ర ప్రజల భాగ్యవిధాత అయిన తండ్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి హఠాత్తుగా అందర్నీ వీడిపోతే... ఆ బాధ భరిస్తూ, ఆ అనంత శోకాన్ని ఎదలో మోస్తూ, తండ్రి ఆశయ సాధన కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం, జనం కోసం నిలబడిన ధీరోదాత్తుడు జగన్. తండ్రి ఆశయం కోసం జీవితాన్ని త్యాగం చేయటానికి ముందుకు వచ్చిన అసలు సిసలు యుద్ధవీరుడు. తండ్రి ఆస్తులకు కాదు, ఆశయాల కోసం నిలబడాలి అని ప్రజల పక్షం వహించి, లోకంలో ఆశయం కోసం ఎలా ఉండాలో పోరాటం చేసి చూపిన యోధుడు.

పరిస్థితులు అనుకూలించకపోయినా, ప్రత్యర్థులు ప్రతి క్షణం వెనక్కి లాగుతున్నా, ప్రజల కోసం అడుగులు వేసి కోట్లాది తెలుగు ప్రజల హృదయాలు గెలుచుకున్న వ్యక్తి జగన్. ఆయన పట్ల ప్రజలు అపార అభిమానం, నమ్మకం పెంచుకుంటున్న పరిస్థితిని పసిగట్టి జగన్‌ను అణిచివేయాలని ఎన్ని కుట్రలు పన్నారో అందరికీ తెలిసిందే.

మహానేత మరణాన్ని భరించలేక ఆంధ్ర రాష్ట్రం అల్లాడిపోయింది. దాదాపు 673 మంది ప్రజలు ఆత్మహత్య చేసుకున్నారు. తన తండ్రి కోసం తనువులు వీడిన ఆ కుటుంబాలను పలకరించాలని, పరామర్శించాలని జగన్ సంకల్పించారు. దానికి కాంగ్రెస్ అధిష్ఠానం అంగీకరించలేదు. ఆ

> ప్రతి పేద పిల్లవాడు చదువుకోవాలనీ, జీవన ప్రమాణం పెంచుకోవాలనీ ప్రభుత్వ పాఠశాలల్ని ఆధునీకరించాడు. ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టాడు. విద్యాబోధనలో సమూల మార్పులు తెచ్చాడు.

యువకుడు కదిలితే అతని వెంట కోట్లాది జనం నడుస్తారని వారికి తెలుసు. అది ఇష్టం లేక ఆ కుటుంబాలను ఒక చోటికి పిలిచి మాట్లాడమని ఆదేశించింది అప్పటి కాంగ్రెస్ అధిష్టానం. చెప్పుడు మాటలకు తలవొగ్గి జగన్‌మోహన్‌రెడ్డికి గిరి గీయాలి అని ప్రయత్నించింది సోనియా గాంధీ.

బాధిత కుటుంబాలను తన దగ్గరకు పిలిపించుకోవడం న్యాయం కాదనీ, తానే వారి దగ్గరికి వెళ్లి పలకరించడం భారతీయ ధర్మం, సంప్రదాయం అనీ ఆయన చెప్పినా అంగీకరించలేదు సోనియా గాంధీ.

అన్యాయాన్ని, అధర్మాన్ని అంగీకరించి తలవంచడం తెలియని జగన్, ఆమె మాట కాదన్నాడు. ఆ అభాగ్యుల చెంతకు తనే స్వయంగా వెళ్ళటానికి నిర్ణయించి అడుగు ముందుకు వేశాడు. అది అభిమాన జనప్రవాహంతో ఓదార్పు యాత్రగా మారింది. ఆ యువకుడిని, తమ ప్రియమైన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి కుమారుడిని చూసేందుకు, ఆయన మాటలు వినేందుకు, ప్రజా సముద్రం కదిలింది. జగన్ మాట్లాడుతూఉంటే, ఆప్యాయంగా పలకరిస్తూ ఉంటే, ఆదరంగా భుజంమీద చేయి వేస్తూ ఉంటే, చేయి ఊపి దగ్గరికి పిలుస్తూ ఉంటే, 'నేను ఉన్నాను' అని నమ్మకం ఇస్తూ ఉంటే, ఆంధ్ర ప్రజలు ఆప్యాయతతో పొంగిపోయారు. కాపాడే నేత కళ్ళ ముందు కనిపిస్తున్నాడని ఆనందపడ్డారు. అతడే తమ నాయకుడు, పరిపాలకుడు కావాలని నిర్ణయించుకున్నారు. తండ్రికి మారుగా తనయుడు తమ కష్టాలు తీరుస్తాడని త్రికరణ శుద్ధిగా నమ్మారు.

### అవిశ్రాంత యోధుడు

జగన్ పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణ చూసి, ప్రత్యర్థులకు, సోనియా గాంధీకి, చంద్రబాబుకు కన్ను కుట్టింది, వెన్ను జలదరించింది. అతని ముందు నిలబడలేమని అర్థమైంది. ఆనాడు అభిమన్యుడి మీదికి కుట్రతో ఉరికిన కురుమూకల మాదిరి ప్రత్యర్థులు సోనియాగాంధీ, చంద్రబాబు కుయుక్తులు పన్నారు, కుతంత్రాలు చేశారు. ప్రభుత్వంతో ఏమాత్రం సంబంధం లేకున్నా, పరిపాలనలో పాలుపంచుకోకున్నా సీబీఐని ఉసిగొల్పారు. దాని ఫలితం అనేకమైన అబద్ధపు కేసులు పెట్టి, జగన్‌మోహన్ రెడ్డిని అరెస్టు చేశారు. దాదాపు ఒకటిన్నర సంవత్సరం బెయిలు కూడా రాకుండా అక్రమ నిర్బంధం చేశారు. మానసికంగా కుంగదీయాలని అనేక ప్రయత్నాలు చేశారు.

నేడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం

అన్ని రోజుల పాటు జైలులో అనంత ఏకాంతంలో ఉన్నా జగన్ మనోబలం ఏ మాత్రం తగ్గలేదు. ప్రజలకు సేవ చేయాలన్న పట్టుదలలో వెనుకంజ వేయలేదు. తాత నుండి ఆత్మస్థైర్యం, తండ్రి నుండి మనోబలం, తల్లి నుండి సహనం సహజంగా అతనికి అబ్బిన గుణాలు. చెక్కుచెదరని అసాధారణ సాధనతో, మనో నిబ్బరం సడలని బలంతో మళ్లీ ప్రజల మధ్యకు వచ్చాడు. మరొకరైతే చెదిరి బెదిరి విలువలకు తిలోదకాలు ఇచ్చి, కాడె పారేసి కదలి వెళ్లిపోయేవారు. ఎన్ని దాడులు, ఎన్ని విమర్శలు, ఎన్ని అబద్ధాలు, ఎన్ని ప్రచారాలు, ఎంత వైషమ్యం, ఎంత విషం తమ పత్రికల ద్వారా, ఛానళ్ళ ద్వారా నిత్యం ప్రత్యర్థులు ప్రచారం చేస్తూనే ఉన్నారు. అసత్యాన్ని సత్యం అని చెబుతూనే ఉన్నారు. జగన్మోహనుడు ఏ మాత్రం జంక లేదు. ఏ మాత్రం తొణకలేదు. ఒక్కడుగా, ఒకే ఒక్కడుగా జనాన్ని నమ్మి కదన రంగంలోకి కొదమ సింహంలా ఉరికాడు. ఆత్మీయులను ఆదరిస్తూ 2014 ఎన్నికల రంగంలోకి ఏకాకిగా అడుగుపెట్టాడు. ప్రజలలో అదే ఆదరణ, అదే నమ్మకం.

అబద్ధం చెప్పలేను, మోసం చేయలేను, అధికారం కోసం నిలబెట్టుకోలేని హామీలు ఇవ్వలేను అని విలువలకై నిలబడ్డాడు. ప్రత్యర్థులు, చంద్రబాబు వరాల వర్షం కురిపించారు. అధికారం వస్తే చాలని అబద్ధాల కుప్పలు ప్రజల ముందు పోశారు. ఆనాడు రైతులకు రుణమాఫీ చేస్తాను అని ఒకే ఒక అబద్ధం జగన్ చెప్పి ఉంటే అధికారం దక్కేది. మోసం చేయను అని నిలబడినందుకు అధికారం కోల్పోవలసి వచ్చింది.

అయినా జగన్‌మోహన్ రెడ్డి ధైర్యం కోల్పోలేదు, ప్రజల పక్షాన నిలబడటం మానలేదు. ఆయనకు కావాల్సింది అధికారం కాదు, జన క్షేమం. చంద్రబాబు బృందం జగన్ మీద మరింత అసత్య ప్రచారాలు చేస్తూనే ఉంది. అయినా చంద్రబాబు ప్రభుత్వం మీద జగన్ పోరాటం ఏమాత్రం ఆపలేదు. ప్రతిపక్షంలో ఉండి, ప్రజల పక్షం నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంత యుద్ధం చేస్తూనే ఉన్నారు. తన శాసన సభ్యుల్ని నిస్సిగ్గుగా చంద్రబాబు కొనుగోలు చేస్తున్నా ధైర్యం కోల్పోలేదు. బడుగు, బలహీన వర్గాల కోసం, పేదల కోసం గళం ఎత్తుతూనే ఉన్నాడు.

### సహృదయ నాయకుడు

జనం కోసం జగన్ జరిపిన సుదీర్ఘ పాదయాత్ర మరొక చరిత్ర. తండ్రిలాగే తాను జనం మధ్యకు వెళ్లాలనీ, కష్టజీవుల కన్నీటి కథలు తెలుసుకోవాలనీ, రైతుల గోడు వినాలనీ, నిరుద్యోగుల, ఉద్యోగుల, ఆడపడుచుల బాధలు వినాలనీ, ఓదార్చాలనీ, ధైర్యం చెప్పాలనీ 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేశాడు జగన్. సెక్యూరిటీ వారు వద్దన్నా, ఆత్మీయులు ప్రేమగా వారించినా కాదని ప్రజల కోసం ఎండనకా, వాననకా అడుగులు వేశాడు. కాళ్ల బొబ్బలు ఎక్కాయి, హఠాత్తుగా ఆరోగ్యం సహకరించలేదు, హత్యా ప్రయత్నం జరిగింది, ప్రతీప శక్తులు హేళన చేశాయి.

ఏవీ ఆయన లెక్కలోకి తీసుకోలేదు. దీక్ష, పట్టుదల, పేదల పట్ల ప్రేమ, సేవ చేయాలన్న ఆశయం ఆయనను నడిపించాయి. ప్రతిరోజూ ఇరవై వేల మందిని కలుస్తూ, కన్నీళ్ల తుడుస్తూ, ధైర్యం ఇస్తూ కదిలాయి ఆయన పాదాలు. ఆ పాదస్పర్శకు నేలతల్లి పులకించింది. ఆయన మాటల ఓదార్పుకు జనంలో ఆశ చిగురించింది.

పేదలు, వృద్ధులు, రోగగ్రస్థులు, ఎందరో ఆయనకు గోడు వినిపించుకున్నారు. పుండ్లతో శరీరం కుళ్ళి రసి కారుతూ దగ్గరకు వెళ్ళటానికి జుగుప్స కలిగించే వారిని సైతం ఆలింగనం చేసుకొని అక్కున చేర్చుకున్న అమృత హృదయం జగన్ మోహన్ రెడ్డి గారిది. ముగ్గుబుట్ట వంటి తలా, ముడ తలు దేరిన దేహం, కాంతి లేని కళ్ళతో దీనంగా, హీనంగా, దైన్యాతిదైన్యంగా ఆదరణ కోసం, ఆత్మీయత కోసం, సహాయం కోసం, సానుభూతి కోసం ఎదురుచూస్తున్న నిర్భాగ్య సోదర సోదరీమణుల్ని ఆప్యాయంగా, ప్రేమగా, అత్యంత సన్నిహితంగా దగ్గరకు తీసుకున్న మొదటి, ఆఖరి రాజకీయ నాయకుడు నిస్సందేహంగా జగనే! అంతరంగంలో అపారమైన ప్రేమ, దయ, జాలి ఉంటే తప్ప అది సాధ్యపడదు.

అపూర్వమైన సంస్కారం ఆయనది. తనకన్నా చిన్నవారిని, నౌకర్లను, డ్రైవర్లను, సెక్యూరిటీ వారిని అందరినీ 'అన్నా' అని పిలిచే సహృదయత ఆయనది. ఎదుటివారికి ఆయన ఇచ్చే గౌరవం మరే రాజకీయ నాయకుడూ ఇవ్వడు.

పాదయాత్రతో మరింత ఎదిగాడు. ప్రజల మనసులలో నమ్మకం పెంచాడు. వారికి ఏం కావాలో, తనేం చేయాలో నిర్ణయించుకున్నాడు. పెత్తందారుల ప్రభుత్వం కాదు, పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్నాడు. నిర్ణయించుకుంటే అడుగు వెనక్కి వేయని తత్వం. చేయాలనుకున్నది చేసి తీరే పట్టుదల. కన్నీటి కథలకు, వెతలకు, కరిగిన ఆయన హృదయం తీసుకున్న కఠిన నిర్ణయం పేదల పక్షపాతం.

### ఒకే ఒక్కడు

2019 ఎన్నికలు వచ్చాయి. ఒక్కడే ఒకే దీక్షతో నారాయణ ధనుర్ముక్త బాణంలా జనంలోకి వచ్చాడు. పర్జన్య గర్జన్యం వంటి ఆయన వాక్కు హామీ అందరూ ఆదరించారు. 151 సీట్లతో ఎవరి అండా లేకుండా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడు. నేను అధికారిని కాను, సేవకుడిని అని ఆ క్షణమే చాటాడు. తను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలే తన శాసనాలనీ, తన మ్యానిఫెస్టో తన ఖురాను, బైబిలు, భగవద్గీత అనీ, కడుపు నిండని పేద తన దేవుడనీ నమ్మి పరిపాలన సాగించాడు.

తను ఇచ్చిన వాగ్దానాలలో దాదాపు అన్నిటినీ నెరవేర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి. పేదవాడు మూడు పూటలా భోజనం చేయడానికి ఆయన ప్రథమ ప్రాధాన్యమిచ్చాడు. వారి ఇంటి ముంగిటకే తీసుకువెళ్లి రేషన్ అందించాడు. గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని వారి ఇంటి పక్కన నిలిపాడు. వాలంటీర్లుగా లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాడు. వారి ద్వారా వృద్ధులు, వికలాంగులు, పేదలు, విధవలకు పెంచిన పెన్షన్లను ఇంటి వద్దకు తీసుకువెళ్లి అందజేశాడు. ఇలా చేసిన మొదటి ముఖ్యమంత్రి జగన్ కావడం మనందరి గర్వకారణం, అదృష్టం.

రెండు సంవత్సరాలు కరోనాతో దేశం స్తంభించిపోయింది. ఆర్థికపరంగా అన్ని వ్యవస్థలూ అతలాకుతలమయ్యాయి. కానీ ఆంధ్ర రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో ఏ ఒక్కరూ ఆకలితో ఏ నిరుపేదా ఆకలితో ఉండలేదు. అనేక పట్టణాలలో అభాగ్యులకు రెండు పూటలా ఆహార పొట్లాలు అందించాడు. అందరికీ వైద్యం అందింది. ఈనాటి పాలకులు, సనాతన ధర్మ రక్షణ పరులు ఇళ్లల్లో ముడుచుకుని మూలన పడుకుంటే ప్రజలకు చేరువగా జగన్ ఉన్నాడు.

ప్రమాదంలో మరణించిన వారికి దేశంలోనే మొదటి సారిగా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించిన మొదటి ముఖ్యమంత్రి జగనే. తండ్రి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత మెరుగుపరిచి మరిన్ని రోగాలకు ఆర్థిక సహాయం అందించి పేదలను ఆదుకున్న ఆరోగ్యదాత జగన్. పేదల కోసం ఇళ్ళ స్థలాలు ఇవ్వడమే కాకుండా, లక్షల ఇళ్లు నిర్మించాడు. పేద విద్యార్థులకు ఆర్థికసహాయం పథకం మరింత మెరుగు పరిచాడు.

ప్రతి పేద పిల్లవాడూ చదువుకోవాలనీ, తద్వారా జీవన ప్రమాణం పెంచుకోవాలనీ ప్రభుత్వ పాఠశాలల్ని వేల కోట్లతో ఆధునీకరించాడు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాడు. ఆంగ్ల మాధ్యమం పాఠశాలల్లో ప్రవేశపెట్టాడు. పిల్లలను స్కూల్‌కు పంపితే చాలు... ఆ తల్లుల అకౌంట్లలో ఏటా రూ. 15 వేలు వేళకు ఇస్తూ, 'అమ్మ ఒడి' అనే సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు ఆధునిక లాప్‌టాప్‌లు, ఆరోగ్యకరమైన ఆహారం, యూనిఫాం అందించి, పెను మార్పులు తీసుకురావడానికి కారణమయ్యాడు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చడానికి తల్లిదండ్రులు పోటీపడ్డారన్న మాట, కొన్ని పాఠశాలల్లో సీట్లు దొరకని మాట అక్షరాలా నిజం. ప్రజలు కొనియాడిన సత్యం.

### ధీరోదాత్తుడు

దేశం మొత్తం మీద అతి తక్కువ కోవిడ్ మరణాలు జరిగింది మన రాష్ట్రంలోనే అన్నది జగమెరిగిన విషయం. పేద ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం చేతిలోనే ఉండాలని 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుట్టారు. సీట్ల సంఖ్య పెంచాడు. హైందవ ధర్మ ప్రచారానికి, తిరుమల తిరుపతి దేవస్థానాల అభివృద్ధికి అపారమైన కృషి చేసింది జగనే. చంద్రబాబు పాలనలో జరిగిన అవినీతిని, అరాచకాలను నేడు వారు జగన్ ప్రభుత్వం మీద రుద్దుతున్నారు.

2024 ఎన్నికల్లో చంద్రబాబు, అతని కూటమి అనేక అబద్ధాలు ఆడాయి. జగన్ కన్నా ఎక్కువ పథకాలు ఇస్తామనీ, ఉచితాలు అందజేస్తామనీ, అసత్య ప్రచారాలు చేశాయి. ప్రజలను ఆశపెట్టాయి, భ్రమలు కల్పించాయి. సాధ్యం కాని హామీలు అమలు పరుస్తామని అరచి, మోసం చేసి ప్రజల నోళ్లు కొట్టి అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. నిజానికి జగన్ పథకాలకు పేర్లు మార్చి కొత్త పథకాలుగా ప్రచారం చేసుకున్నారు తప్ప మరేమీ కాదు. కొత్త పథకం ఒక్కటీ లేదు. ఇప్పుడు ఏమీ అమలపరచలేక దీనికి కారణం జగన్ అని ప్రచారం చేసుకుంటున్నాయి. గ్రాఫిక్ మాయాజాలంతో చిటికెల పందిళ్లు

> గతంలో ఓడిపోయిన చంద్రబాబు మూడేళ్లు మూలన ముక్కుతూ కూర్చుంటే – ప్రజల తీర్పును హుందాగా స్వీకరించిన జగన్ వెంటనే ప్రజల మధ్యకు వచ్చారు. ప్రజల గళంగా, బలంగా పోరాటం చేస్తున్నారు.

వేస్తున్నాయి. మూడు నెలలకే ప్రజలు అసలు నిజం గ్రహించారు. ఓ మహా నాయకుడిని మాయ మాటల వల్ల ఓడించి ఓడిపోయామని బాధపడుతున్నారు. అన్ని వర్గాల వారూ విలపిస్తున్నారు.

గతంలో ఓడిపోయిన చంద్రబాబు మూడు సంవత్సరాలు మూలన ముక్కుతూ కూర్చుంటే – ఓటమిని, ప్రజల తీర్పును, హుందాగా స్వీకరించిన జగన్ వెంటనే ప్రజల మధ్యకు వచ్చారు. ప్రజల కలంగా, గళంగా, బలంగా పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వ అసమర్థతను నిలదీస్తున్నారు, ప్రజలను మేల్కొల్పుతున్నారు.

ఐదు సంవత్సరాల పాలనలో రెండేళ్లు కరోనాకు పోయినా, అద్భుతాలు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి. ప్రజల హృదయాలలో, పేదల మనసులలో, సుస్థిర స్థానం సంపాదించుకున్న పాలకుడు. నేత అన్న పదానికి అర్థం చెప్పిన ప్రజా సేవకుడు. ఓటమికి కుంగని ధీరోదాత్తుడు. ప్రజా హృదయ గోవర్ధనమెత్తిన గోపాలుడు.

వక్రబుద్ధులు, కుట్రలు, కుతంత్రాలు ఎదిరించి జనుల కోసం స్థిరంగా నిలబడిన జననేత, అజేయుడు, అనితర సాధ్యుడు, సున్నిత మనస్కుడు, పేదల పక్షపాతి, ఆరోగ్య విద్యాదాత, ఆపన్నులకు వర ప్రదాత, సహాయానికి సహస్ర హస్తుడు, ఆంధ్రుల ఆరాధ్యుడు, భవిష్యత్ భాగ్యప్రదాత వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి. అలాంటి నాయకుడికి, ఆలోచనాపరుడికి అనుచరుడిగా ఉండటం, ఆయనతో కలిసి నడవడం నాకు ఇష్టం, ఆనందం, సంబరం... సమున్నత గర్వం.

వ్యాసకర్త టీటీడీ మాజీ ఛైర్మన్

# ఎదురుగాలికి ఎదురొడ్డి నిలిచి...

సందర్భం



మాకిరెడ్డి పురుషోత్తమ రెడ్డి

నేడు ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు. ప్రజా జీవితంలో ఉన్న ఒక నాయకుడి గురించి మాట్లాడుకోవడానికి ఇది సరైన రోజు. తెలుగు ప్రజలను అత్యంత ప్రభావితం చేస్తున్న రాజకీయ నేత ఆయన. వైఎస్సార్ రాజకీయ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన జగన్ అసాధారణ నాయకత్వ లక్షణాలు కలిగి, విలువల కోసం తపించే నేతగా తెలుగు ప్రజలను ప్రభావితం చేస్తున్నారు.

జగన్ రాజకీయంగా వేసిన తొలి అడుగు నుంచి 2019 ఎన్నికల్లో విజయం సాధించే వరకు ప్రతి అడుగు అనేక ఆటంకాలను అధిగమించింది. 2019 ఎన్నికల్లో విజయం సాధించే వరకు అసలు జగన్ రాజకీయాల్లో నిలబడగలడా అన్న అనుమానం కలిగే విధంగా ప్రతికూల పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఒక వైపు అధికార కాంగ్రెస్, రెండవ వైపు ప్రతిపక్ష తెలుగుదేశం – పేరుకు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్నా... జగన్ విషయంలో ఏకమైనాయి. అదెంతగా అంటే అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై అవిశ్వాసం తీర్మానం పెడితే విపక్ష స్థానంలో ఉన్న తెలుగుదేశం విప్ జారీ చేసి మరీ అధికార పార్టీకి అనుకూలంగా ఓటు వేసింది. ఈ పరిణామం బహుశా భారతదేశ రాజకీయాలలో అరుదైన ఘటన. అప్పుడే రాజకీయ ప్రవేశం చేసిన 'ప్రజా రాజ్యం' కూడా జగన్‌కు వ్యతిరేకంగా అధికార కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యింది. పార్టీగా ముందుకు సాగుతున్న దశలో 16 నెలలు జైలులో ఉండాల్సిన పరిస్థితి మరోవైపు దాపురించింది. ఒక్క రాజశేఖర్ రెడ్డి కుమారుడు అన్న అంశం తప్ప చుట్టూ అన్నీ ప్రతికూల పరిస్థితులే. వైఎస్సార్ సాధించి పెట్టిన వెలకట్టలేని 'ప్రజాభిమానం' అన్న ఆయుధాన్ని చేపట్టి 'ఏమైనా సరే నిలబడాల్సిందే, చావో రేవో తేల్చుకోవాల్సిందే' అని ఆయన చేసిన సుదీర్ఘ రాజకీయ పోరాటం తిరుగులేని నాయకుడిగా, జనం మెచ్చిన నేతగా ఆయన్ని మార్చింది.

◆ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీల అమలుకు ఉన్న పరిమితులు చెప్పడం రాజకీయాల్లో సహజం. కానీ జగన్ అందుకు భిన్నంగా తాను ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఓ వ్యవస్థనే సృష్టించారు.

నాడు జగన్‌పై నమోదు అయిన సీబీఐ కేసులను నిశితంగా పరిశీలిస్తే... ఆయన్ని వీలైనన్ని ఎక్కువ రోజులు జైలులో పెడితే పురిటిలోనే పార్టీ మట్టిగొట్టుకు పోతుందన్న వ్యూహం కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో మరో నాయకుడైతే ఏదో ఒక స్థాయిలో రాజీపడి ఉండేవారు. కానీ జగన్ మొండిగా ప్రజలను నమ్ముకుని ముందుకు సాగారు. అందు వల్లే ఆయన రాజకీయంగా హీరోగా, పోరాట యోధుడిగా మారారు. తొలి ఎన్నికల్లో సంపూర్ణ విజయం దక్కక పోయినా నిలదొక్కుకున్నారు. 2014 నుంచి 2019 ఎన్నికల్లో విజయం సాధించే వరకు పోరాటాలు విస్తృతంగా నిర్వహించారు. 'ప్రజా సంకల్ప యాత్ర'తో పార్టీని విజయం వైపు నడిపారు.

### ఎన్నికల హామీల అమలుకు విశ్వసనీయత

జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత తన మ్యానిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి అమలు చేశారు. అదే సమయంలో రాష్ట్ర విస్తృత ప్రయోజనాల ప్రాతిపదికన పరిపాలనా ప్రాథమ్యాలను నిర్ణయించుకున్నారు. ప్రజల ముంగిటకు పాలన తీసుకు వెళ్లడం కోసం గ్రామ 'సచివాలయ' వ్యవస్థను సృష్టించి 1.30 లక్షల శాశ్వత ఉద్యోగులు, 2.7 లక్షల వాలంటీర్లను నియమించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో సైతం విప్లవం తెచ్చారు. 'కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం, ఆఖరికి రాజకీయాలు చూడం... అర్హత ఉంటే చాలు ప్రతి పేదవాడికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు' అంటూ అందరినీ ఆదుకున్న చరిత్ర, సమానంగా ఆదరించిన ఘనత జగన్‌ది. ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చి అధికా రంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీల అమలుకు ఉన్న పరి మితులు చెప్పడం రాజకీయాల్లో సహజం. కానీ జగన్ అందుకు భిన్నంగా తాను ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఏకంగా ఓ వ్యవస్థనే సృష్టించారు. ప్రతి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను మరిచిపోవడం సాధారణమైన రోజుల్లో... జగన్ అందుకు భిన్నంగా 'గడప గడపకూ మీ ప్రభుత్వం' కార్యక్రమం పేరుతో ఇచ్చిన హామీలను నెరవేర్చిన సంగతిని ప్రజ లకు గుర్తు చేస్తూ... పాలన చేయడం ఒక సాహసం.

### అభివృద్ధి–దూరదృష్టి మేళవించిన విజనరీ

మెజారిటీ ప్రజలకు తమ అవసరాలు తీరడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఇంటి వద్దకు తీసుకుపోవడం ఒక గొప్ప ప్రయత్నం. అధికార వికేంద్రీకరణకు మంచి ఉదాహరణ. గ్రామ 'సచివాలయ వ్యవస్థ', 'ఆర్బీకే', 'విలేజ్ క్లినిక్‌లు', 'ఫ్యామిలీ డాక్టర్' వంటి అనేక వ్యవస్థలు గ్రామంలోనే అన్ని అవసరాలూ తీర్చేలా రూపొందాయి. 'నాడు–నేడు' పేరుతో ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకరించడం, పట్టణాలకే పరిమితం అయిన ఆంగ్ల బోధనను గ్రామీణ స్థాయికి తీసుకు రావడం ద్వారా... పేద మధ్యతరగతి విద్యార్థులకు కూడా క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను అందించారు. పోర్టులు, షిపింగ్ హార్బర్ల ఏర్పాటు; ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ పేరుతో 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వ సారథ్యంలో నెలకొల్పడం వంటివి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి బలమైన పునాదులు వేశాయి. కరోనా సమయంలో జనం అతలాకుతలం అవడానికి ఒక ముఖ్యమైన కారణం ఆధునిక వైద్యం ప్రధాన పట్టణాలకు పరిమితం కావడం. అందుకే ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, దానికి అనుబంధంగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వస్తే ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలందించ వచ్చని ఆయన భావించి, వాటి నిర్మాణం చేపట్టారు.

మొత్తంగా ఆయన వ్యవహార శైలిని పరిశీలిస్తే... ప్రజలకు ఏదో చేయాలి అన్న తపన, అందుకోసం ఎంత సాహసం చేయడానికైనా వెనుకాడనితనం కనిపిస్తుంది. ఈ వ్యవహార శైలితోనే తన తండ్రి రాజశేఖర్ రెడ్డికి తగ్గ వారసుడిగా తెలుగు ప్రజల మధ్య నిలబడ్డారు. ఆయన జన్మదినం సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

వ్యాసకర్త రాయలసీమ మేధావుల ఫోరమ్ సమన్వయ కర్త

### ఆ నిర్ణయం నాకు వరమైంది

రెండు విడతల కౌన్సెలింగ్‌లో నాకు దూర ప్రాంతంలో సీటు రావడంతో సొంతూళ్లో సీటు వస్తుందనే ఆశలు వదిలేసుకున్నా. అయితే అప్పటి సీఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయం నాకు కలిసి వచ్చింది. జిల్లాకొక మెడికల్ కాలేజీ నిర్ణయంతో మూడో విడతలో నాకు ఎంబీబీఎస్ సీటు వచ్చింది. ఇప్పుడు రెండో సంవత్సరం చదువుతున్నాను. నేను చిన్నతనంలో అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డాను. దీంతో మా తల్లిదండ్రులు కూడా ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఈ దృష్ట్యా నేను చంటి పిల్లల వైద్య నిపుణురాలు కావాలని లక్ష్యం పెట్టుకున్నాను. ఈ ప్రయాణంలో తొలి దశ ఎంబీబీఎస్ సీటు ఇంటికి చేరువలోనే రావడానికి కారణమైన వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు. - తన్మయి

# మా ఊళ్లోనే సీటు.. ఎంతో హ్యాపీ

## వైఎస్ జగన్ నిర్ణయంతో మా కల సాకారం | రాజమహేంద్రవరానికి మణిహారం

మా అమ్మాయి తన్మయి విద్యాభ్యాసమంతా రాజమహేంద్రవరంలోనే సాగింది. అమ్మాయికి డాక్టర్ అవ్వాలన్నది చిన్నప్పటి నుంచి కోరిక. తల్లిదండ్రులుగా అందుకు ఊతమివ్వడం మా కర్తవ్యం. ఆ దిశగా ఇంటర్ వరకు రాజమహేంద్రవరంలోనే విద్యాభ్యాసం సాగింది. ఇంటర్ తర్వాత ఎంబీబీఎస్ సీటు కూడా ఇక్కడే వస్తే బావుంటుందని ఆశ పడ్డాం. అయితే మొదటి విడత కౌన్సెలింగ్‌లో మచిలీపట్నం వైద్య కళాశాలలో సీటు వచ్చింది. రెండో విడత ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో లభించింది. ఇక రాజమహేంద్రవరంలో రాదని ఆశలు వదులుకున్నాం. ఆ తరుణంతో ఊహించని విధంగా రాజమహేంద్రవరం వైద్య కళాశాలలో సీటు ఖాయం అయింది. దీంతో మా కుటుంబం ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు ఒక వైద్య కళాశాల తీసుకురావాలనే సంకల్పం మా అమ్మాయికి కలిసి వచ్చింది. తద్వారా మా కల నిజమైంది. ఇప్పుడు రోజూ ఇంటి నుంచే కళాశాలకు వెళ్తోంది. ఇప్పుడు ఈ వైద్య కళాశాలలో 450 మంది మెడికోలు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. వైఎస్ జగన్ నగర నడిబొడ్డున ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాల ఏర్పాటు చేసి ఎంతో మంది పేద, మధ్యతరగతి పిల్లల కలలను నిజం చేశారు. హ్యాపీ బర్త్ డే టూ జగనన్నా.. - సుధాకర్, మేరీభాను సుజాత దంపతులు

రాజమహేంద్రవరం వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతోన్న తన్మయి

- సాక్షి ప్రతినిధి, కాకినాడ

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏర్పాటైన రాజమహేంద్రవరంలోని వైద్య కళాశాల

# యాప్స్‌తో ఫుడ్ పెరిగింది

ఫుడ్ డెలివరీ యాప్స్ రాకతో ప్రజల ఆహార అలవాట్లు, పరిశ్రమ రూపురేఖలు ప్రపంచ వ్యాప్తంగా మారిపోయాయి. కూర్చున్న చోటకే నిమిషాల్లో ఫుడ్ ప్రత్యక్షం అవుతోంది. కస్టమర్లు విభిన్న వంటకాలను ఆస్వాదించే అవకాశాలు పెరిగాయి. అటు రెస్టారెంట్ల వ్యాపారం.. బిర్యానీ తిన్నంత నిండుగా ఉంది. యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగయ్యాయి.

- రెండేళ్లలో రెండింతలైన ఆర్డర్ల విలువ
- కొత్త రుచులను పరిచయం చేసిన హోటళ్లు
- పరిధి పెరిగిందంటున్న రెస్టారెంట్ ఓనర్స్




### ఎన్సీఏఈఆర్ ఏం చెప్పిందంటే...

ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్ ద్వారా వెల్లువెత్తుతున్న ఆర్డర్ల విలువ రెండేళ్లలోనే రెండింతలైందని ఆర్థిక విధానాల మేధోమథన సంస్థ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనమిక్ రీసెర్చ్ (ఎన్సీఏఈఆర్) వెల్లడించింది. ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ప్రోసస్‌తో కలిసి ఎన్సీఏఈఆర్ రూపొందించిన నివేదిక ప్రకారం.. గతంతో పోలిస్తే ఫుడ్ డెలివరీ యాప్స్ కారణంగా హోటళ్లు సేవలు అందించే ప్రాంతం విస్తృతి పెరిగింది. వేలాది రెస్టారెంట్లు కస్టమర్ల మొబైల్ తెరపై ప్రత్యక్షం అవుతున్నాయి. కొత్త కొత్త వంటకాలు ఆఫర్ చేసే అవకాశం రెస్టారెంట్లకు కలిగింది. నూతన కస్టమర్లనూ అందిపుచ్చుకున్నాయి. అయితే అధిక కమీషన్ల కారణంగా ఈ ప్లాట్‌ఫామ్స్ నుంచి తప్పుకోవాలని కొన్ని హోటళ్లు భావిస్తుండడమూ కొసమెరుపు.

**రెండింతలైన విలువ..:** మన దేశంలో 2023–24లో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్ రూ.1.2 లక్షల కోట్ల విలువైన ఫుడ్‌ను కస్టమర్లకు చేర్చాయి. 2021–22లో ఇది రూ.61,271 కోట్లుగా నమోదైంది. ఈ రంగం భారత ఆర్థికవ్యవస్థ కంటే వేగంగా విస్తరిస్తోంది. తద్వారా శక్తివంతమైన ఆర్థిక చోదకంగా అవతరించింది. దీంతో జాతీయ ఉత్పత్తిలో ఈ రంగం వాటా 0.14 నుంచి 0.21 శాతానికి పెరిగింది. ఇతర సేవల రంగాలతో పోలిస్తే ఫుడ్ యాప్స్ మెరుగైన పనితీరు కనబరుస్తున్నాయి. ఫుడ్ డెలివరీ రంగం రెస్టారెంట్లు, వ్యవసాయం, రవాణా, సాంకేతికత విభాగాల్లో రెండింతల ఆర్థిక విలువను జోడిస్తోంది. ఫుడ్ యాప్స్‌లో రూ.10 లక్షల విలువైన ఆర్డర్లు కొత్తగా తోడైతే.. మొత్తం ఆర్థిక వ్యవస్థలో రూ.20.5 లక్షల విలువైన ఉత్పత్తి అదనంగా వచ్చి చేరుతోందని నివేదిక వెల్లడించింది.

**ఉపాధి జోరు..:** ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఉపాధి పొందుతున్నవారి సంఖ్య భారత్‌లో 2021–22లో 10.8 లక్షల నుంచి 2023–24లో 13.7 లక్షలకు చేరింది. ఈ రంగంలో కార్మికుల సంఖ్య ఏటా 12.3% అధికం అవుతోంది. ఇతర రంగాల్లో వార్షిక వృద్ధి 7.9% ఉంది. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్‌లో ఒకరికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తే.. విస్తృత ఆర్థిక వ్యవస్థలో 2.7 అదనపు ఉద్యోగాల సృష్టి జరుగుతోంది.

**రుచించని కమీషన్..:** ప్రతి ఆర్డర్‌పై ఫుడ్ యాప్స్ ప్రస్తుతం వసూలు చేస్తున్న కమీషన్ మూడింట ఒక వంతు రెస్టారెంట్ ఓనర్లకు రుచించడం లేదు. ఈ కమీషన్లు ఏటా పెరుగుతూ బిల్ విలువలో గణనీయమైన వాటాను ఆక్రమిస్తున్నాయి. ఆర్డర్ల పరిమాణం బలంగా ఉన్నా, సమకూరే నికర ఆదాయాలు తక్కువగా ఉంటున్నాయి. ఒక్కో ఆర్డర్‌పై కమీషన్ 2019లో 9.6% నుండి 2023లో 24.6%కి వచ్చి చేరింది. కమీషన్ల విషయంలో పెద్ద హోటళ్లకు ఈ యాప్స్‌తో బేరమాడుకునే శక్తి ఎక్కువ. కానీ చిన్న హోటళ్లకు ఆ అవకాశం తక్కువగా ఉండడంతో లాభాలపై ఒత్తిడి ఉంటోంది. పేలవమైన కస్టమర్ సర్వీస్, తగినంత లాభదాయకత లేకపోవడం కారణంగా ఫుడ్ డెలివరీ యాప్స్‌ను విడిచిపెట్టాలని భావిస్తున్నట్టు 35% మంది ఓనర్లు వెల్లడించారు.

**దేశంలో 28 నగరాల్లోని..:** ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్‌తో రెస్టారెంట్లు, ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని తెలుసుకునేందుకు దేశవ్యాప్తంగా 28 ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని 640 రెస్టారెంట్లను విశ్లేషించి ఈ నివేదిక రూపొందించారు. 2023లో ఈ ప్లాట్‌ఫామ్స్ గురించి ఎన్సీఏఈఆర్ విడుదల చేసిన నివేదికతో పోల్చారు.

- సాక్షి, స్పెషల్ డెస్క్

**ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్స్ రాకతో..**

ఫుడ్ యాప్స్‌తో తాము సేవలందిస్తున్న ప్రాంత పరిధి పెరిగిందన్న 59% రెస్టారెంట్లు.

| | | |
|---|---|---|
| నూతన వంటకాలను జోడించినట్టు 52.7% మంది ఓనర్లు తెలిపారు | కస్టమర్ల సంఖ్య దూసుకెళ్లిందని 50.4% మంది పేర్కొన్నారు. | 2019-23 మధ్య ఈ యాప్స్ ద్వారా రెస్టారెంట్ల ఆదాయ వాటా 22% నుంచి 29%కి చేరింది. |

**ఫుడ్ యాప్స్ విశేషాలు..**

| | |
|---|---|
| భారత్‌లో ఈ ఏడాది జూన్ నాటికి 19.4 కోట్ల మంది ఫుడ్ యాప్స్‌ను వినియోగిస్తున్నారు. | రెండేళ్ల క్రితం ఈ సంఖ్య 6 కోట్లు మాత్రమే. ఈ కాలంలో యూజర్లు మూడింతలు దాటారు. |
| ఫుడ్ డెలివరీ యాప్స్ వాడకంలో ప్రపంచంలో మన దేశానిదే పైచేయి. | మొత్తం ఫుడ్ యాప్స్ డౌన్‌లోడ్స్‌లో భారత్ వాటా ఏకంగా 43.79% ఉంది. |

# భూముల దోపిడీకి 'స్వర' ముసుగు

**కోట్లాది రూపాయల 20 ఎకరాలను కారుచౌకగా హోటల్‌కు అప్పగించే యత్నం**

**తద్వారా రూ.వేల కోట్లు దండుకునే కుట్ర**

**పైగా విలువైన ఎర్రచందనం చెట్ల నరికివేత**

**చంద్రబాబు ప్రభుత్వంపై భూమన ఆగ్రహం**

**తిరుపతి మంగళం:** టీటీడీకి సంబంధించిన రూ.వేల కోట్లు విలువ చేసే 20 ఎకరాల స్థలాన్ని కారుచౌకగా 'స్వర ' స్పా హోటల్‌కు ధారాదత్తం చేసి తద్వారా రూ. వేల కోట్లను దండుకునేందుకు చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలిపిరికి అత్యంత సమీపంలో హోటల్‌కు కేటాయించిన టీటీడీ స్థలాన్ని శనివారం పార్టీ నగర అధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆరే అజయ్‌కుమార్‌తో కలిసి భూమన మరోసారి పరిశీలించారు. నాలుగు రోజుల క్రితం ఆయన పరిశీలించిన టీటీడీ స్థలంలో తాజాగా అత్యంత విలువైన ఎర్రచందనంతో పాటు ఔషధ మొక్కలను పెద్ద ఎత్తున కూకటివేళ్లతో సహా పెకిలించి వేయడాన్ని చూసి ఆయన విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'గతంలో నేను వచ్చినప్పుడు ఇన్ని చెట్లను తొలగించలేదు. ఇప్పుడు నన్ను చూడగానే అక్కడ జేసీబీలతో పనిచేస్తున్న వారంతా పరుగులు పెట్టి వెళ్లిపోయారు. దీనికి తోడు విలువైన ఎర్రచందనం చెట్లను నరికివేయలేదని చూపించే ప్రయత్నంలో భాగంగా పాత నంబర్ చెట్లకు కొత్త నంబర్ వేయడం 420 పనులకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఎంతో విలువైన, పవిత్రమైన టీటీడీ స్థలాన్ని స్వర హోటల్‌కు ఇవ్వాల్సిన అవసరం ఏముంది?. ఈ హక్కు చంద్రబాబుకు ఎక్కడిది? కనీసం యూనివర్సిటీలు, పెద్ద ఆసుపత్రులు వంటివి నిర్మిస్తే ఉపయోగకరంగా ఉంటుంది. దేవుడి ఆస్తుల్ని కూడా అమ్మేయడానికి వెనకాడని దుర్మార్గమైన చంద్రబాబు సర్కారుపై ఇప్పటికే హిందు సంఘాలు, స్వామీజీలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తున్నారు. పీఠాధిపతులు సైతం దీనిపై నిరసన గళం విప్పకముందే స్వర హోటల్‌కు టీటీడీ స్థల కేటాయింపులను చంద్రబాబు రద్దు చేయాలి. లేనిపక్షంలో భక్తులు, ప్రజల నుంచి తీవ్ర తిరుగుబాటును ఎదుర్కొనాల్సి వస్తుంది'' అని భూమన హెచ్చరించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. టీటీడీ ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత పవన్‌కళ్యాణ్‌పై ఉందన్నారు. ఈ విషయంపై మౌనంగా ఉన్న ఆయన శ్రీవారి భక్తులకు, ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని భూమన డిమాండ్ చేశారు.

కొత్త నంబర్ వేసిన చెట్టును చూపిస్తున్న భూమన

# మల్లన్నను దర్శించుకున్న సీఈసీ

**శ్రీశైలం టెంపుల్:** శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం వేకువజామున మల్లన్న దర్శనార్థం ఆలయం వద్దకు వచ్చిన వారికి రాజగోపురం వద్ద దేవస్థాన ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జ్ఞానేష్‌కుమార్ దంపతులు రత్నగర్భ గణపతికి పూజలు నిర్వహించి, మల్లికార్జున స్వామివారి జ్యోతిర్లింగానికి మహామంగళహారతి, మంత్రపుష్పం, పంచామృతాలతో శత రుద్రాభిషేకం, బిల్వార్చన, మల్లికా పుష్పాలతో మహామంగళహారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని దర్శనం చేసుకున్నారు. అనంతరం నందీశ్వరస్వామిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు, అమ్మవారి ఆలయం వద్ద శ్రీచక్రం ముందు కుంకుమార్చన చేశారు. అనంతరం అమ్మవారి ఆలయం వద్దగల ఆశీర్వచన మండపంలో జ్ఞానేష్ కుమార్ దంపతులకు వేదపండితులు, అర్చకులు ఆశీర్వదించారు. ఈవో స్వామివారి శేషవస్త్రాలను, లడ్డూ ప్రసాదాలను, జ్ఞాపికను అందించి సత్కరించారు.

మల్లన్న దర్శనానికి వెళ్తున్న భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్‌కుమార్ దంపతులు

# విశాఖలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

**పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**ఏయూ క్యాంపస్ (విశాఖ):** పదవికి గౌరవం తెచ్చిన వ్యక్తుల కంటే పదవికి గౌరవం నేర్పిన వ్యక్తిగా వాజ్‌పేయి నిలుస్తారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విశాఖ బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. విశాఖను చూస్తే ఏదో తెలియని ఉత్సాహం వస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ..వాజ్‌పేయి విగ్రహం ఎంతోమందికి స్ఫూర్తి, ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, విశాఖ ఎంపీ ఎం.శ్రీ భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, గణబాబు, గంటా శ్రీనివాస రావు, విష్ణుకుమార్ రాజు మాట్లాడారు.

వాజ్‌పేయి విగ్రహావిష్కరణలో బండి సంజయ్

# అప్పన్నను దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి.విశ్వనాథన్ శనివారం దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని బేడామండపంలో ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో ఆయన పేరిట అర్చకులు అష్టోత్తరంపూజ నిర్వహించారు. ఏఈవో తిరుమలేశ్వర రావు స్వామివారి ప్రసాదం, శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు. – సింహాచలం

# శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ జడ్జి

తిరుమల శ్రీవారిని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుద్దాల చలపతిరావు శనివారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. – తిరుమల

# ఎస్వీయూలో అర్ధరాత్రి విద్యార్థినుల నిరసన

**దుస్తుల విషయంలో సెక్యూరిటీ గార్డుల అసభ్యకర వ్యాఖ్యలపై ధర్నా**

**తిరుపతి సిటీ:** చంద్రబాబు ప్రభుత్వంలో ఎస్వీయూలో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రతినిత్యం విద్యార్థులకు నరకం కనిపిస్తోంది. దీంతో శనివారం రాత్రి వర్సిటీలోని ఉమెన్స్ హాస్టల్‌లో విద్యార్థినులు వసతి గృహం ఎదుట నిరసనకు దిగారు. హాస్టల్‌లో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న వ్యక్తులు విద్యార్థినుల పట్ల దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ దుస్తుల్లో విద్యార్థులు వెళ్లేటప్పుడు అవమానంగా, అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని మండిపడ్డారు. అలాగే హాస్టల్‌లో మెస్ మెనూ మార్చమని ఫిర్యాదులు చేసిన వారిని టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి ఆడబిడ్డలు ధర్నా చేసినప్పటికీ అధికారులు రాకపోవడం ఎస్వీయూలో దారుణ పరిస్థితులకు అద్దం పడుతున్నాయన్నారు.

# వైద్య కళాశాలలపై బాబు ప్రభుత్వ వైఖరి ప్రమాదకరం

**సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు**

**సాక్షి, అమరావతి:** వైద్య కళాశాలల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న పీపీపీ విధానం అత్యంత ప్రమాదకరమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి రాఘవులు విజయవాడలో శనివారం మీడియాతో మాట్లాడారు. ఖర్చంతా ప్రభుత్వం వెచ్చించి వైద్యవిద్యను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారని, నిర్వహణ కూడా ప్రభుత్వమే చేపడుతుందని చెప్పడం మరింత విడ్డూరంగా ఉందన్నారు. ప్రైవేటీకరణ కుట్రలో భాగంగా పీపీపీ విధానం మొదటి మెట్టు అని, దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. అలాగే, కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన జీ రాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగం లేదని, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ దేశవ్యాప్త ఆందోళన చేపడతామని రాఘవులు స్పష్టం చేశారు. ఉపాధి చట్టం సవరణకు టీడీపీ మద్దతు ఇవ్వడం దారుణమని, సెలక్ట్ కమిటీకి పంపాలని వైఎస్సార్‌సీపీ కోరిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే అవసరం ఉన్న చోట పరిశ్రమలు పెట్టాలని, కార్పొరేట్లు కోరినచోట ప్రభుత్వం భూములు అప్పనంగా కట్టబెట్టడం సరికాదని రాఘవులు హితవు పలికారు.

# గణనాథుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

చిత్తూరు జిల్లా కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయక స్వామిని శనివారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉమ దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు ఆశీర్వదించి, స్వామి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. – కాణిపాకం

# నేతన్న కుటుంబానికి జగనన్న అండ

జగనన్న అందించిన సాయాన్ని తలచుకుని ఆనందం వ్యక్తం చేస్తున్న చేనేత కార్మికురాలు ఊట్ల సుబ్బలక్ష్మి

**నా పేరు ఊట్ల సుబ్బలక్ష్మి.** మాది శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం. నేను, నా భర్త ఊట్ల మల్లికార్జున చేనేతపైనే ఆధారపడి జీవించేవాళ్లం. మాకు ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు. అయితే 2015లో నా భర్త అప్పుల బాధ భరించలేక ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధర్మవరం వచ్చినప్పుడు మా కుటుంబాన్ని పరామర్శించి వ్యక్తిగతంగా రూ.లక్ష సాయం అందించారు. అధికారంలోకి వస్తే అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఆ మాట ప్రకారమే జగనన్న సీఎం కాగానే డిసెంబర్ 21న నేతన్న నేస్తం పథకం ప్రవేశపెట్టి ఒక్కో చేనేతకు ఏడాదికి రూ.24 వేలు అందించారు. అలాగే అప్పటి టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. జగనన్న సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా మా నలుగురు పిల్లలను ఉన్నత చదువులు చదివించా. నా పెద్ద కుమార్తె లావణ్య బీ.టెక్ పూర్తి చేసి సచివాలయ ఉద్యోగం సంపాదించింది. మరో ఇద్దరు ఆడపిల్లలు భావన పీజీ, బిందుమాధవి డిగ్రీ, కొడుకు మోహన్ డిప్లొమా పూర్తి చేశారు. నా భర్త మరణంతో వీధిన పడిన మా కుటుంబాన్ని జగనన్న చేయూత ఇచ్చి ఆదుకున్నారు. ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాం. జగనన్న సాయం అందకుంటే మా పరిస్థితి తలచుకుంటేనే భయమేస్తుంది. ఆయన పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు. – ధర్మవరం

# కరోనా అల్లకల్లోలం సృష్టించినా.. జగన్ 'చేయూత'

**కరోనా కష్టకాలంలో** ఎలా బతకాలిరా దేవుడా అని ఆలోచిస్తున్న మాబోటి కుటుంబాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'చేయూత' అందించారు. వైఎస్సార్ చేయూత పథకం వల్ల ఏటా రూ.18,500 చొప్పున అందింది. ఆ డబ్బుతోనే మా ఇంటిలో ఓ చిన్న కిరాణా దుకాణం పెట్టుకున్నా. స్వయం సహాయక సంఘంలో ఉండడంతో స్త్రీనిధి రుణం ద్వారా రూ.లక్ష, బ్యాంకు లింకేజీ ద్వారా రూ.లక్ష తీసుకుని పెట్టుబడి పెట్టాను. 'జగనన్న తోడు' ద్వారా వచ్చిన రూ.10వేలు వడ్డీ లేని రుణం కూడా మాకు వేన్నీళ్లకు చన్నీళ్లలా సాయపడింది. దీంతోపాటు వైఎస్ జగన్ అందించిన 'ఆసరా' ఎందరో పొదుపు సంఘాల సభ్యులను రుణ విముక్తుల్ని చేసింది. నా భర్త సూర్యనారాయణతో గ్రామంలోనే టెంట్‌హౌస్ పెట్టించి ఉపాధి పొందుతున్నాం. ఒక్క మాటలో చెప్పాలంటే జగనన్న హయాంలో నాలాంటి అక్కచెల్లెమ్మలు సంతోషంగా, ధైర్యంగా బతికారు. ఇదే మహిళా సాధికారతకు నిదర్శనం. కానీ 18 నెలలుగా మాకు ఆర్థికంగా ఉపయోగపడే ఒక్క సంక్షేమ పథకం అందలేదు.

– సిరిపురం జ్యోతి, లొద్దపుట్టి, ఇచ్ఛాపురం మండలం, శ్రీకాకుళం జిల్లా

జగనన్న ఇచ్చిన చేయూతతో కిరాణా దుకాణం నడుపుకుంటున్న సిరిపురం జ్యోతి

# గుడ్డు సురక్షితమే!

**క్యాన్సర్ వస్తుందనేందుకు ఆధారాల్లేవు • ఎఫ్ఎస్ఎస్ఏఐ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ:** గుడ్లు తింటే క్యాన్సర్ వస్తుందంటూ వ్యాప్తిలో ఉన్న వదంతులను భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ(ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఖండించింది. అవన్నీ ప్రజల్లో అనవసరంగా భయాందోళనలను రేకెత్తించే తప్పుదోవ పట్టించే, శాస్త్రీయంగా నిరూపితం కాని వార్తలని స్పష్టం చేసింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. దేశంలో లభ్యతలో ఉన్న గుడ్లు మానవ వినియోగానికి సురక్షితమైనవని తేల్చి చెప్పింది. గుడ్లలో ప్రమాదకరమైన రసాయనాలున్నాయంటూ వస్తున్న పుకార్లకు ఎటువంటి శాస్త్రీయ ప్రాతిపదిక లేదని తెలిపింది. భారత్‌లో విక్రయించే గుడ్లలో క్యాన్సర్‌ను కలిగించే నైట్రోఫురాన్ మెటబోలైట్స్(ఏవోజెడ్) ఉన్నాయంటూ మీడియాతోపాటు సామాజిక మాధ్యమ వేదికల్లో ఇటీవల వస్తున్న కథనాల నేపథ్యంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ ఈ మేరకు వివరణ ఇచ్చింది. ఆహార భద్రత, ప్రమాణాల (కలుషితాలు, విషపదార్థాలు, అవశేషాలు) నిబంధనలు-2011 ప్రకారం కోళ్ల పెంపకంతో పాటు గుడ్ల ఉత్పత్తి అన్ని దశల్లోనూ నైట్రోఫ్యూరాన్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని పేర్కొంది. ఒకవేళ అనుమతించిన దానికంటే తక్కువ స్థాయిలో స్వల్ప అవశేషాలు బయటపడినా ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘన కిందకు రాదు, అలాగే దీనివల్ల ఆరోగ్యానికి ఎటువంటి ముప్పు ఉండదని ప్రకటించింది. మన దేశంలో నియంత్రణలు అంతర్జాతీయ స్థాయికి అనుగుణంగా ఉన్నాయని కూడా తెలిపింది. ఎక్కడో ఏవో కొన్ని ప్రయోగశాలల్లో వెలువడిన ఫలితాలను సాధారణీకరిస్తూ, గుడ్లు సురక్షితం కాదని ముద్ర వేయడం శాస్త్రీయంగా సరికాదని కూడా స్పష్టం చేసింది.

# అరుదైన అంతరిక్ష అతిథి

**భూమికి అతి సమీపంగా వెళ్లిన అట్లాస్ తోకచుక్క**

అదో అరుదైన అంతరిక్ష అతిథి. ఇంకా చెప్పాలంటే మన సౌర మండలంలోకి దూసుకొచ్చిన చొరబాటుదారు. అదే... 3ఐ/అట్లాస్‌గా పిలుస్తున్న తోకచుక్క! అది అనంత విశ్వంలో సుదీర్ఘయానం చేసి మరీ మన చెంతకు వచ్చింది. ఆ క్రమంలో భూమికి సన్నిహితమైనా చేస్తుందేమోనని సైంటిస్టులు కలవరపడ్డా, అలాంటిదేమీ లేకుండానే తన మార్గాన తిరిగి సుదూర విశ్వంలోకి వెళ్లిపోతోంది! దాంతో అంతా హమ్మయ్య అని హాయిగా ఊపిరి పీల్చుకున్నారు...!

**మతి పోగొడుతున్న ఫొటోలు**

3ఐ/అట్లాస్ శుక్రవారం రాత్రి, అంటే డిసెంబర్ 19న భూమికి సైంటిస్టులు ముందుగా వేసిన అంచనా కంటే కూడా అతి సమీపానికి వచ్చింది. 1.8 ఆస్ట్రనామికల్ యూనిట్ల (27 కోట్ల కిలోమీటర్ల) సమీపానికి అని వారు భావించగా, అది ఏకంగా 1.4 ఆస్ట్రనామికల్ యూనిట్ల (20 కోట్ల కి.మీ.) సమీపానికి వచ్చేసింది. ఆ సందర్భంగా ఉటా అబ్జర్వేటరీ తీసిన ఫొటో అందరినీ అలరిస్తోందిప్పుడు. అందులో 3ఐ/అట్లాస్ రెండు తోకలతో వింత హొయలు పోతూ కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో లియో నక్షత్ర మండలంలోని తారలు తళుక్కుమంటూ కనువిందు చేస్తున్నాయి.



**- సాక్షి, నేషనల్ డెస్క్**

# ఏఐ, చాట్ జీపీటీల వాడకం ప్రమాదం

**వీటి ద్వారా దేశ రహస్యం బయటకు వెళుతోంది**

- వాడొద్దంటూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆదేశాలు

**సాక్షి, న్యూఢిల్లీ:** ఎలాంటి సమాచారం కావాలన్నా సెకన్లలో ఇచ్చే ఏఐ, చాట్ జీపీటీలు అత్యంత ప్రమాదకరమని కేంద్రం పేర్కొంది. ఈ రెండింటినీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వినియోగిస్తున్న కారణంగా.. దేశానికి సంబంధించిన రహస్య సమాచారమంతా బయటకు వెళుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. కొందరు అధికారులు ఏఐ, చాట్‌జీపీటీ ద్వారా ప్రభుత్వానికి చెందిన సమాచారాన్ని మరింత ఎక్కువగా, చక్కగా తీర్చిదిద్దేందుకు ఈ రెండింటిలో షేర్ చేస్తున్నట్లు కేంద్రం తెలిపింది. దీని కారణంగా మన దేశంలో ఏం జరుగుతోంది, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, చేస్తున్న పనులు, ఇతర కీలకమైన సమాచారం అంతా ఏఐ, చాట్‌జీపీటీ పక్క దేశాలకు చేరుతున్నట్లు ఇటీవల రాజ్యసభలో వెల్లడించింది. ఇలా చేయడం ద్వారా దేశానికే ముప్పు ఉంటుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. వీటిని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ ప్రభుత్వానికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని ఈ రెండు వేదికల్లో షేర్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

# మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

**పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీదే విజయం**

- బిహార్ ఫలితాలు బెంగాల్‌లోనూ పునరావృతం
- 'పరివర్తన్ సంకల్ప సభ'లో తేల్చిచెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపు

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మమతా బెనర్జీ పార్టీ అవినీతి, బంధుప్రీతి కారణంగా రాష్ట్రం అధోగతి పాలైందని మండిపడ్డారు. ఇక్కడ మహా జంగిల్‌రాజ్ ప్రభుత్వం రాజ్యమేలుతోందని, అరాచక పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. గతంలో బిహార్‌లో ఆటవిక రాజ్యం ఉండేదని, సరిగ్గా అలాంటి పరిస్థితులే ఇప్పుడు బెంగాల్‌లో కనిపిస్తున్నాయని ఆరోపించారు. ఇటీవల బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించామని, అదే ఫలితం బెంగాల్‌లోనూ పునరావృతం కాబోతోందని తేల్చిచెప్పారు. బెంగాల్ రాష్ట్రం నాడియా జిల్లాలోని తాహెర్‌పూర్‌లో శనివారం నిర్వహించిన 'పరివర్తన్ సంకల్ప సభ'లో ప్రధాని మోదీ కోల్‌కతా నుంచి వర్చువల్‌గా ప్రసంగించారు. బెంగాల్ కోటపై జెండా ఎగురవేయబోతున్నామని స్పష్టంచేశారు. మహా జంగిల్‌రాజ్‌ను కచ్చితంగా అంతం చేస్తామని తేల్చిచెప్పారు. బిహార్ ఎన్నికల ఫలితాలతో బెంగాల్‌లో బీజేపీ విజయానికి ద్వారాలు తెరుచుకున్నాయని పేర్కొన్నారు. గంగా నది బిహార్ నుంచి బెంగాల్‌లోకి ప్రవహిస్తోందని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని తీసుకురావాలన్నారు.

**'బతికి ఉండాలంటే బీజేపీ రావాలి'**

''తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు నన్ను, బీజేపీని ఎంతగా వ్యతిరేకించినా మాకు అభ్యంతరం లేదు. కానీ, ప్రజలను ఎందుకు వేధిస్తున్నారో, రాష్ట్ర అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలి. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాల వల్ల ఇక్కడ ప్రగతి ఆగిపోయింది. ప్రజలు కష్టాలు పడుతున్నారు. కట్ మనీ, కమీషన్ల సంస్కృతికి చరమగీతం పాడాల్సిన సమయం వచ్చింది. బెంగాల్ నిజంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటే బీజేపీని గెలిపించాలి. మాకు ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తాం. తృణమూల్ కాంగ్రెస్ అకృత్యాల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. 'బతికి ఉండాలంటే బీజేపీ రావాలి' అనే నినాదం రాష్ట్రంలో మార్మోగిపోతోంది.

**అందుకే ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నారు**

చొరబాటుదారులకు తృణమూల్ కాంగ్రెస్ అండగా నిలుస్తుండడం సిగ్గుచేటు. వారిని కాపాడేందుకే ఓటర్ల జాబితా సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ను ఆ పార్టీ వ్యతిరేకిస్తోంది. మనదేశంలోకి అక్రమంగా ప్రవేశించినవారిని గుర్తిస్తే వచ్చే నష్టమేంటో చెప్పాలి. బంగ్లాదేశ్‌లో మతపరంగా వేధింపులకు గురై మన దేశంలోకి వచ్చినవారికి సీఏఏ ద్వారా పౌరసత్వం ఇవ్వాలని సంకల్పించాం. దానిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. బాధితులను బెదిరించాలని చూస్తోంది'' అని మోదీ విమర్శించారు. తాహెర్‌పూర్‌లో ప్రధాని మోదీకి బదులుగా బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోసు రూ.3,200 కోట్ల విలువైన రహదారుల ప్రాజెక్టులను ప్రారంభించారు.

గౌహతిలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ

**పొగమంచు వల్ల హెలికాప్టర్ యూటర్న్**

భారీ పొగమంచు కారణంగా ప్రధాని మోదీ హెలికాప్టర్ వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. మోదీ హెలికాప్టర్‌లో కోల్‌కతా నుంచి తాహెర్‌పూర్ చేరుకున్నారు. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌పై దిగాల్సి ఉండగా, పొగమంచు వల్ల అది సాధ్యం కాలేదు. దాంతో చేసేది లేక హెలికాప్టర్‌ను మళ్లీ కోల్‌కతా ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. మోదీ కోల్‌కతా నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు.

**మోదీ సభకు వెళ్తుండగా ప్రమాదం.. ముగ్గురి మృతి**

తాహెర్‌పూర్‌లో సభ సందర్భంగా విషాదం చోటుచేసుకుంది. మోదీ ప్రసంగించే సభకు వెళ్తుండగా రైలు ఢీకొట్టడంతో ముగ్గురు బీజేపీ కార్యకర్తలు మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. సీల్దా–కృష్ణానగర్ సెక్షన్‌లోని తాహెర్‌పూర్, బడ్కుల్లా రైల్వేస్టేషన్ల మధ్య పొగమంచు వల్ల ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. కార్యకర్తల మృతిపట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సంతాపం ప్రకటించారు.

## గౌహతిలో మెగా రోడ్ షో

గౌహతిలో మోదీ శనివారం సాయంత్రం 3.8 కిలోమీటర్ల మేర భారీ రోడ్ షో నిర్వహించారు. జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారికి ఇరువైపులా నిల్చున్న ప్రజలకు మోదీ అభివాదం చేశారు. మోదీజీ జిందాబాద్, భారత్ మాతాకీ జై అంటూ జనం నినదించారు. బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద రోడ్ షో ముగిసింది. వచ్చే ఏడాది అస్సాం అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. బీజేపీ బలాన్ని చాటేలా ఈ రోడ్ షో జరిగింది.

## బీజేపీ నాయకులతో భేటీ

ప్రధాని మోదీ అస్సాం బీజేపీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారు. పార్టీని బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై వారికి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది.

## కాంగ్రెస్ తప్పులను సరిచేస్తున్నాం..

**గౌహతి ఎయిర్‌పోర్టులో నూతన టెర్మినల్ ప్రారంభించిన మోదీ**

**గౌహతి:** అస్సాంతోపాటు ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు దశాబ్దాలపాటు నిర్లక్ష్యం చేశాయని ప్రధాని మోదీ విమర్శించారు. ఆ పార్టీ ఎజెండాలో ఈశాన్య రాష్ట్రాలు ఏనాడూ లేవని ఆక్షేపించారు. కాంగ్రెస్ తప్పులను బీజేపీ ప్రభుత్వం సరిదిద్దుతోందని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఆయన శనివారం అస్సాంలో పర్యటించారు. రాజధాని గౌహతిలో అస్సాం తొలి ముఖ్యమంత్రి గోపీనాథ్ బార్దోలోయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తర్వాత లోకప్రియ గోపీనాథ్ బార్దోలోయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో రూ.4,000 కోట్లతో నిర్మించిన నూతన టెర్మినల్‌ను ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. అస్సాం అటవీ భూములను ఆక్రమించుకొని రాష్ట్ర గుర్తింపునకు ముప్పుగా మారిన చొరబాటుదారులను కాంగ్రెస్ కాపాడిందని ఆరోపించారు. చొరబాటుదారులను గుర్తించడానికి ఎన్నికల సంఘం 'ఎస్ఐఆర్' ప్రక్రియ చేపట్టిందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించడమే దీని లక్ష్యమన్నారు. కొందరు దేశద్రోహులు ఇప్పటికీ చొరబాటుదారులను కాపాడేందుకు ఆరాటపడుతున్నారని ప్రధానమంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. చొరబాట్లను సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అస్సాంను గతంలో తూర్పు పాకిస్తాన్(నేటి బంగ్లాదేశ్)లో విలీనం చేయడానికి కుట్రలు జరిగాయని, కాంగ్రెస్ కూడా ఇందులో భాగస్వామి అని ధ్వజమెత్తారు. ఆ కుట్రను గోపీనాథ్ బార్దోలోయి విజయవంతంగా అడ్డుకున్నారని గుర్తుచేశారు. అస్సాం రాష్ట్రం భారతదేశం నుంచి విడిపోకుండా కాపాడారని కొనియాడారు. ఇండియాకు, ఆసియాన్ దేశాలకు మధ్య అస్సాం అనుసంధానంగా మారిందన్నారు. కీలక రంగాల్లో దేశ అభివృద్ధికి అస్సాం ఒక ఇంజిన్‌గా పనిచేస్తోందని ప్రశంసించారు.

# పార్లమెంట్ ముట్టడికి యత్నం

**బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తత**

- హదీ అంత్యక్రియల తర్వాత పార్లమెంట్‌వైపు దూసుకొచ్చిన జనం
- లాఠీచార్జి చేసి చెదరగొట్టిన పోలీసులు
- హదీ జ్ఞాపకాలు సజీవం అంటూ నివాళులర్పించిన మహ్మద్ యూనస్

**ఢాకా:** 'ఇంక్విలాబ్ మంచ్'నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హదీ అంత్యక్రియలు పూర్తయిన తర్వాత వేలాది మంది జనం బంగ్లాదేశ్ పార్లమెంట్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. శనివారం పార్లమెంట్ వైపు ర్యాలీగా దూసుకొస్తున్న ప్రజలను పోలీసులు అడ్డుకున్నారు. లాఠీచార్జి చేసి వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. అతికష్టంమీద పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అంతకుముందు పార్లమెంట్ ప్రాంగణంలో హదీ మృతదేహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వకార్ ఉజ్ జమాన్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ, జమాత్–ఇ–ఇస్లామీ, నేషనల్ సిటిజెన్ పార్టీ నేతలు, కార్యకర్తలు సహా వేలాది మంది జనం తరలివచ్చారు. 'ఢిల్లీ లేదా ఢాకా.. ఢాకా, ఢాకా', 'హదీ రక్తం వృథా కావడానికి వీల్లేదు'అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ ఉనికి ఉన్నంతవరకూ హదీ జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో ఉంటాయని మహ్మద్ యూనస్ నివాళులర్పించారు. హదీ అంత్యక్రియల సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. హదీ మృతదేహాన్ని చూడడానికి సామాన్య ప్రజలకు అనుమతి ఇవ్వలేదు. దేశవ్యాప్తంగా శనివారం సంతాప దినంగా పాటించారు. ఈ నెల 12వ తేదీన ఎన్నికల ప్రచారం కోసం వెళ్తున్న హదీపై దుండగులు కాల్పులు జరిపారు. పరిస్థితి విషమించడంతో సింగపూర్ కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఈ వార్త తెలిసిన వెంటనే బంగ్లాదేశ్‌లో జనం ఆందోళనకు దిగారు. గురువారం రాత్రి పెద్ద ఎత్తున హింసాకాండ చోటుచేసుకుంది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై, పత్రికా కార్యాలయాలపై దాడులు జరిగాయి. అల్లరిమూక దాడిలో హిందూ కార్మికుడు దీపూచంద్ర దాస్ మృతిచెందాడు. శుక్రవారం కల్లా పరిస్థితి అదుపులోకి వచ్చింది. శనివారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని అధికారులు వెల్లడించారు.

పార్లమెంట్ ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జనం

## జాతీయ కవి సమాధి పక్కనే..

షరీఫ్ ఉస్మాన్ హదీ మృతదేహాన్ని పార్లమెంట్ నుంచి ఢాకా యూనివర్సిటీ క్యాంపస్‌కు తరలించారు. క్యాంపస్ మసీదు సమీపంలో బంగ్లాదేశ్ జాతీయ కవి కాజీ నజ్రుల్ ఇస్లామ్ సమాధి పక్కనే ఖననం చేశారు. 1976లో నజ్రుల్ ఇస్లామ్‌ను ఇక్కడ సమాధి చేశారు. ఆయన తిరుగుబాటు కవిగానూ పేరుగాంచారు. హింస, విద్వేషాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. తన కవితలతో ప్రజలను చైతన్యవంతులను చేశారు. నజ్రుల్ ఇస్లామ్ కవితలను హదీ తన ప్రసంగాల్లో తరచుగా ప్రస్తావిస్తూ ఉండేవారు.

## దీపూచంద్ర హత్య కేసులో పది మంది అరెస్టు

బంగ్లాదేశ్‌లో హదీ హత్య నేపథ్యంలో హిందూ కార్మికుడు దీపూచంద్ర దాస్(25)ను కొట్టి చంపిన కేసులో పది మంది నిందితులను పోలీసులు అరెస్టుచేశారు. గురువారం అల్లరి మూక దీపూచంద్రను దారుణంగా కొట్టి చంపి, దహనం చేసిన సంగతి తెలిసిందే.

# ఇక మహా ఉద్యమమే

- ఉపాధి హామీ పథకాన్ని బుల్డోజ్ చేశారు
- 11 ఏళ్లుగా ప్రజా వ్యతిరేక పాలనే
- మోదీ ప్రభుత్వంపై సోనియా ఆగ్రహం

**న్యూఢిల్లీ:** పేద కూలీల ప్రగతి కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నరేంద్ర మోదీ ప్రభుత్వం బుల్డోజ్ చేసిందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ మండిపడ్డారు. ఈ పథకాన్ని పక్కనపెట్టి కొత్తగా తీసుకొస్తున్న నల్ల చట్టంతో పేదలు ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తంచేశారు. చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం నిర్మిస్తామని తేల్చిచెప్పారు. ఈ మేరకు సోనియా గాంధీ శనివారం వీడియో సందేశం విడుదల చేశారు. ఉద్యమంలోకి అడుగు పెట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని, గ్రామీణ పేదల ప్రయోజనాలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలతో రైతులు, కూలీలు, భూమిలేని పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. దాదాపు 20 ఏళ్ల క్రితం మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టం పార్లమెంట్‌లో ఏకాభిప్రాయంతో ఆమోదం పొందిన సందర్భాన్ని సోనియా గుర్తుచేశారు. ఈ చట్టం ఒక విప్లవాత్మకమైన అడుగుగా అభివర్ణించారు. ఉపాధి హామీ పథకంతో నిరుపేదలు, అణగారిన వర్గాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందారని వివరించారు. గ్రామాల నుంచి వలసలు ఆగిపోయాయని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చడం, గాంధీజీ పేరును తొలగించడం తీవ్ర విచారకరమని సోనియా గాంధీ ఉద్ఘాటించారు. ఎవరినీ సంప్రదించకుండా, ఎలాంటి చర్చ లేకుండా, ప్రతిపక్షాన్ని సైతం విశ్వాసంలోకి తీసుకోకుండా ఉపాధి హామీ పథకంలో ఇష్టారాజ్యంగా మార్పులు చేశారని ధ్వజమెత్తారు. కొత్త చట్టంతో పథకం అసలు లక్ష్యం పూర్తిగా బలహీనపడుతోందని, ఎవరికి, ఎప్పుడు, ఎలా ఉపాధి కల్పించాలన్నది ఇక ఢిల్లీలోని ప్రభుత్వమే నిర్ణయించే పరిస్థితి వస్తుందన్నారు. నిరుపేద సోదర సోదరీమణులకు ఉపాధి హక్కు కల్పించాలన్న డిమాండ్‌తో 20 ఏళ్ల క్రితం ఉద్యమించానని, మరోసారి అలాంటి ఉద్యమానికి సిద్ధంగా ఉన్నానని తేల్చిచెప్పారు. తనతోపాటు తమ పార్టీ నేతలు, కార్యకర్తలంతా ప్రజలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ'బిల్లు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

# రైలు ఢీకొని ఏడు ఏనుగులు మృత్యువాత

- పట్టాలు తప్పిన రాజధాని ఎక్స్‌ప్రెస్ ఇంజిన్, ఐదు బోగీలు
- అసోంలో శనివారం వేకువజామున దుర్ఘటన

**గౌహతి:** అసోంలోని హజాయ్ జిల్లాలో సోమవారం సాయిరంగ్– న్యూఢిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని ఏడు ఏనుగులు చనిపోగా, ఒక పిల్ల ఏనుగు తీవ్రంగా గాయపడింది. ప్రమాద తీవ్రతకు రైలింజిన్, మరో ఐదు బోగీలు పట్టాలు తప్పాయి. ఘటన శనివారం వేకువజామున 2.17 గంటల సమయంలో చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. ప్రయాణికులెవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదన్నారు. ఘటన నేపథ్యంలో అధికారులు ఆ మార్గంలో 9 రైళ్లను అధికారులు రద్దు చేయడం, మరో 15 రైళ్ల ప్రయాణ మార్గాన్ని కుదించడం వంటి చర్యలను చేపట్టారు. గౌహతికి 126 కిలోమీటర్ల దూరంలో, జమునాముఖ్–కామ్‌పూర్ సెక్షన్‌లో చంగ్‌జురాయ్ గ్రామ సమీపంలో దుర్ఘటన చోటుచేసుకుంది. దట్టమైన పొగమంచుతో దృగ్గోచరత తక్కువగా ఉండటం వల్లే జరిగినట్లుగా భావిస్తున్నామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. గజరాజుల కళేబరాలకు అటాప్సీ జరుగుతోందని, గాయపడిన ఏనుగుకు స్థానికంగా చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఘటనాస్థలం ఎలిఫెంట్ కారిడార్ పరిధిలోనిది కాదన్నారు. ఏనుగుల గుంపు పట్టాలపైకి వచ్చిన విషయం గమనించిన రైలు డ్రైవర్ అత్యవసర బ్రేకులను వేశారని, అయితే అప్పటికే ఆలస్యమైందని వివరించారు.

# ఇమ్రాన్‌కు 17 ఏళ్ల జైలు

- ఆయన భార్య బుష్రా బీబీకి కూడా..
- ఇద్దరికీ కలిపి రూ.కోటి జరిమానా
- అవినీతి కేసులపై ప్రత్యేక కోర్టు తీర్పు

**ఇస్లామాబాద్:** తోషాఖానా అవినీతి కేసులో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్(73), ఆయన భార్య బుష్రా బీబీలకు 17 ఏళ్ల జైలు శిక్ష పడింది. రావల్పిండిలోని అత్యంత భద్రత కలిగిన అడియాలా జైలులో ప్రత్యేక కోర్టు జడ్జి షారుఖ్ అర్జుమండ్ శనివారం ఈ మేరకు తీర్పు వెలువరించారు. ఇద్దరికీ కలిపి సుమారు రూ. కోటి జరిమానా కూడా విధించారు. ఇమ్రాన్ దంపతుల సమక్షంలో జడ్జి తీర్పు వెలువరించారని అధికారులు తెలిపారు. 2022 ఏప్రిల్‌లో పదవీచ్యుతుడైన ఇమ్రాన్ 2023 ఆగస్ట్ నుంచి జైలులోనే ఉన్నారు. పలు కేసులను ఎదుర్కొంటున్నారు. ఇందులో తోషాఖానా–2 కేసు కూడా ఉంది. 2021లో ప్రధానిగా ఉన్న సమయంలో సౌదీ ప్రభుత్వం కానుకలుగా అందజేసిన ఖరీదైన గడియారాలు, నగలను వీరు ప్రభుత్వ ఖజానా తోషాఖానాకు అప్పగించకుండా, తక్కువ ధరకే సొంతం చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. జడ్జి శనివారం ఇమ్రాన్, బుష్రాలు నమ్మక ద్రోహానికి పాల్పడినందుకు గాను పదేళ్ల చొప్పున కఠిన కారాగార శిక్ష, అవినీతి నిరోధక చట్టం కింద మరో ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. వీరిపై చెరో రూ.49 లక్షల చొప్పున జరిమానా సైతం విధించారు. ఇమ్రాన్ వయస్సును, బుష్రా మహిళ అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ శిక్షలను ఖరారు చేసినట్లు జడ్జి పేర్కొన్నారు. ఇప్పటి వరకు అనుభవించిన శిక్షా కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. కేసు విచారణలో మొత్తం 21 మంది సాక్షులను విచారించామన్నారు. తనపై మోపిన ఆరోపణలన్నీ రాజకీయ ప్రేరేపితాలు, కల్పితాలు, దురుద్దేశపూరితాలని ఇమ్రాన్ ఖండించారు. తాజా తీర్పును తాము హైకోర్టులో సవాల్ చేస్తామని ఇమ్రాన్ సారథ్యంలోని పాకిస్తాన్ తెహ్రీక్–ఇ–ఇన్సాఫ్ పార్టీ లాయర్లు తెలిపారు.

# చక్రాల కుర్చీలో అంతరిక్ష యాత్ర

**రికార్డు సృష్టించిన జర్మన్ ఏరోస్పేస్ ఇంజనీర్ మైఖేలా బెంథాస్**

**హూస్టన్:** జర్మన్ ఏరోస్పేస్, మెకాట్రానిక్స్ ఇంజనీర్ మైఖేలా మిచీ బెంథాస్ చరిత్ర సృష్టించింది. ప్రమాదంలో గాయపడిన ఆమె చక్రాల కుర్చీలోనే అంతరిక్ష యాత్ర విజయవంతంగా పూర్తి చేసింది. అమెరికా కుబేరుడు జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఒరిజిన్ సంస్థ శనివారం ఉదయం న్యూ షెఫర్డ్ ఎన్ఎస్–37 సబ్ ఆర్బిటాల్ మిషన్‌ను నిర్వహించింది. అమెరికాలోని టెక్సాస్ నుంచి వ్యోమనౌకలో బెంథాస్‌తోపాటు మొత్తం ఆరుగురు అంతరిక్షంలోకి వెళ్లొచ్చారు. భూమి ఉపరితలం నుంచి 100 కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్షంలో కాసేపు విహరించి, భూమికిపైకి క్షేమంగా తిరిగి వచ్చారు. వీల్‌చైర్‌లో కూర్చొని అంతరిక్ష యాత్రలో పాల్గొనడం ఇదే మొదటిసారి. దివ్యాంగులు సైతం ఇలాంటి యాత్రలు చేయొచ్చని బెంథాస్ నిరూపించారు. ఆమె గతంలో మౌంటెన్ బైకింగ్ చేస్తుండగా గాయపడ్డారు. వెన్నుపూస దెబ్బతినడంతో చక్రాల కుర్చీకే పరిమితమయ్యారు. అయినప్పటికీ అంతరిక్షం పట్ల జిజ్ఞాస తగ్గలేదు. ఎట్టకేలకు తన కలను నెరవేర్చుకున్నారు.

# ప్రయాణికుడిపై ఎయిరిండియా పైలట్ దాడి

- ఫిర్యాదు అందలేదన్న ఢిల్లీ పోలీసులు
- తక్షణమే అతడిని తొలగించామన్న ఎయిరిండియా

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుడిపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ దాడి చేసిన ఘటనపై తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఎయిర్‌పోర్టులోని సెక్యూరిటీ పాయింట్ వద్ద క్యూను పట్టించుకోకుండా కొందరు ఎయిరిండియా ఉద్యోగులు వెళ్లిపోవడంపై తలెత్తిన వివాదంతో ఈ గొడవ జరిగినట్లు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఒక వీడియోను అంకిత్ దివాన్ అనే ప్రయాణికుడు శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎయిర్‌పోర్టులోని టెర్మినల్–1 వద్ద కొందరు సిబ్బంది క్యూలో ఉన్న వారిని నెట్టేసి ముందుకు వెళ్తుండగా, తాను అభ్యంతరం తెలిపానని ఆయన పేర్కొన్నారు. దీంతో, వేరే విమానంలో అక్కడికి వచ్చిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పైలట్ ఒకరు నానాదుర్భాషలాడుతూ తనపై చేయిచేసుకున్నారని, పక్కనే ఉన్న తన కూతురు ఈ ఘటన చూసి షాక్‌కు గురైందని అంకిత్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చూశాకనే తమకు తెలిసిందని ఢిల్లీ పోలీసులు తెలిపారు. దీనిపై విమానాశ్రయం అధికారులు, ఎయిరిండియా సిబ్బందితోపాటు బాధితుడి నుంచి కూడా ఫిర్యాదు రాలేదని వివరించారు. ఒక వేళ వస్తే, ఘటనకు దారి తీసిన పరిస్థితులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ఇలా ఉండగా, ప్రయాణికుడిపై దాడి చేసినట్లుగా భావిస్తున్న పైలట్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించామని ఎయిరిండియా తెలిపింది. అంతర్గత దర్యాప్తు చేపట్టామని పేర్కొంది. కాగా, ఆరోపణలను ఎదుర్కొంటున్న పైలట్..ఘటన అనంతరం ఇండిగో విమానంలో బెంగళూరు వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

దాడి చేసిన పైలట్ | బాధితుడు అంకిత్

# ప్రతి క్షణం తలుచుకుంటున్నాం..

## వైఎస్ జగన్ తీసుకొచ్చిన వైద్య కళాశాలలతో నెరవేరిన కల

## ఉచిత సీటుతో సొంతూరిలో ఎంబీబీఎస్‌లో చేరిన రైతు కుమారుడు

### నా కల నెరవేరింది

ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటు అనేది ఎంతో మంచి నిర్ణయం. అందుకు నేనే ఓ ఉదాహరణ. నా లాంటి వారికి సీటు రావాలంటే ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలు ఉండాలి. ఇప్పుడు నేను బందరు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నా. రోజూ ఇంటి నుంచే కాలేజీకి వెళ్లొస్తున్నా. సొంత ఊరిలో ఎంబీబీఎస్ చదవటం నాకు చాలా గర్వంగా ఉంది. మా కాలేజీలో చక్కటి వసతులు ఉన్నాయి. మంచి ఫ్యాకల్టీ, ల్యాబ్‌లు, లైబ్రరీ, ఆట స్థలం అన్నీ ఉన్నాయి. నా కల నెరవేరింది. హ్యాపీ బర్త్ డే టు జగనన్నా..

– వల్లూరు నాగేశ్వర శ్రీరామ్

మాది కృష్ణా జిల్లా మచిలీపట్నం. మాది మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం. మాకు ఇద్దరు పిల్లలు. నాగేశ్వర శ్రీరామ్, గౌతమి. ఎంబీబీఎస్ చదవాలన్నది నాగేశ్వర శ్రీరామ్ కల. అయితే ప్రభుత్వ కన్వీనర్ సీటు తెచ్చుకుంటే తప్ప చదివించే స్తోమత లేదని అబ్బాయికి తెలుసు. అదీ వేరే ఊళ్లో తెచ్చుకుంటే హాస్టల్ ఖర్చులు భరించలేం. ఈ పరిస్థితిలో మా అబ్బాయి 'మెడికల్' కల కలగానే మిగిలిపోతుందనుకున్నాం. అయితే వైఎస్సార్‌సీపీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన వైద్య కళాశాలల నిర్మాణం మాలో ఆశలు రేపింది. 'నువ్వు ఇంటర్ పూర్తి చేసే సమయానికి జగనన్న మచిలీపట్నం వైద్య కళాశాలను ప్రారంభిస్తారు. నీట్‌లో మంచి మార్కులు తెచ్చుకుంటే నీ కల నెరవేర్చుకోవచ్చు' అని మా అబ్బాయికి చెప్పాము. నీట్‌లో 547 మార్కులతో బందరు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఇప్పుడు రోజూ ఇంటి నుంచే సొంత ఊరిలోనే ఉన్న వైద్య కళాశాలకు చదువుకునేందుకు వెళ్లొస్తున్నాడు. జగనన్న మూలంగానే మా జీవితాలకు బంగారు బాట పడింది. మా ఇంట్లో ప్రతి క్షణం జగన్‌ను తలుచుకుంటూనే ఉంటాం.

– వల్లూరు వెంకటనాగేశ్వర వరప్రసాద్, షణ్ముఖ జ్యోతి దంపతులు

వల్లూరు వెంకటనాగేశ్వర వరప్రసాద్, షణ్ముఖ జ్యోతి దంపతులు

మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల

– సాక్షి ప్రతినిధి, విజయవాడ

## హైకమాండ్ పిలిస్తే ఢిల్లీ వెళ్తా

### డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

శివాజీనగర: 'మా పార్టీ హైకమాండ్ సీఎంకు, నాకు ఓ విషయం చెప్పింది. తగిన సమయంలో పిలుస్తామన్నారు. అప్పుడు ఇద్దరం ఢిల్లీకి వెళతాం' అని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చెప్పారు. శనివారం బెంగళూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి కదా, సీఎం, మీరు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ నాయకులను కలుస్తారా? అని విలేకరులు ప్రశ్నించగా, అలాంటిది ఉంటే చెబుతామన్నారు.

## పవన్.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు

### వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు

సాక్షి,అమరావతి: డిప్యూటీ సీఎం పదవిలో ఉండి 'చేతిలో గీతలు అరగదీస్తా, రోమాలు పీకుతాం, కాళ్లు,కీళ్లు విరిచేసి కింద కూర్చోబెడతా' అంటూ పబ్లిక్ మీటింగ్‌లో పవన్ మాట్లాడిన మాటలు ఆయన మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర పాలనలో అన్నిరకాలుగా విఫలమైన బాబు ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత తెచ్చుకుందని దాని నుంచి డైవర్ట్ చేయడానికే బాబు డైరెక్షన్‌లో పీకుడు భాష వాడుతూ పవన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని పవన్‌ను హెచ్చరించారు. అవినీతి, అరాచకాలకు పాల్పడే ప్రతి ఒక్కరి పేరూ డిజిటల్ బుక్‌లో నమోదు చేస్తున్నామని, రాబోయే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వారందరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని చెప్పారు.

# హామీలు తుంచి.. మగ్గాలు ముంచి

## 2014లో ఇచ్చిన వాగ్దానాలూ అమలుచేయని చంద్రబాబు

## 2024 ఎన్నికల మేనిఫెస్టోపైనా మరోసారి దగా

"మగ్గాలను పెట్టి.. పోగు పోగు వడికి.. నరాలనే దారాలుగా వస్త్రాలను నేసి.. చెమట చుక్కలనే రంగులుగా అద్ది.. నాగరిక సమాజానికి కట్టుబట్ట అందించిన చేనేత కార్మికులు చంద్రబాబు పాలనలో కష్టాల అల్లికల్లో చిక్కుకున్నారు."

- 'ఉచిత విద్యుత్' అమలులోనూ కోతలే..
- 91,300 మంది మగ్గం కలిగిన నేతన్నలున్నట్లు లెక్కతేల్చారు
- చివరికి.. 65 వేల మందికే అని మోసం
- లబ్ధిదారులను తేల్చడంలో చంద్రబాబు మార్కు జాప్యం
- చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపులోనూ మెలిక
- చేనేత సొసైటీల ఎన్నికలపైనా నాన్చివేత ధోరణి
- చంద్రబాబు పాలనలో చితికిపోతున్న చేనేతల బతుకులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చేనేత కార్మికులకు చంద్రబాబు ఇచ్చిన హామీలలో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలుచేయకుండా మరోసారి మోసంచేస్తున్నారు. చేనేత రంగానికి 2014 ఎన్నికల ముందు దాదాపు 25 హామీలిచ్చి అమలుచేయని ఆయన 2024 ఎన్నికల్లోనూ వాగ్దానాలను నెరవేర్చకుండా దారుణంగా దగా చేస్తున్నారు. ప్రధానంగా హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు చొప్పున ఉచిత విద్యుత్ ఇస్తామని, నేతన్న నేస్తం కింద ఏడాదికి రూ.25 వేలు, జీఎస్టీ మినహాయింపు వంటి హామీల్లో ఒక్కటీ అమలుకాలేదు.

### తొమ్మిది నెలలకు జీఓ.. మరో తొమ్మిది నెలలైనా..

అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల తర్వాత ఈ ఏడాది మార్చిలో ఉచిత విద్యుత్‌పై చంద్రబాబు ప్రభుత్వం జీఓ ఇచ్చింది. అంతే.. ఉచిత విద్యుత్ అమలైపోయినట్లు ఎల్లో గ్యాంగ్ ఊరూవాడా డబ్బా కొట్టింది. చివరికి.. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకాలు, అభినందన కార్యక్రమాలతో నానా హంగామా చేశారు. తీరా జీఓ ఇచ్చి మరో తొమ్మిది నెలలు గడిచినా ఇంతవరకు ఒక్క చేనేత కార్మికుడికి కూడా ఉచిత విద్యుత్ వెలుగులు అందలేదు. కారణం.. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీచేయకపోవడంతో పాటు లబ్ధిదారులనూ ఖరారుచేయలేదు.

### అమలులేదు.. లబ్ధిదారుల జాబితాలో కోతలు..

ఉచిత విద్యుత్ పథకం అమలుచేయకపోయినా.. లబ్ధిదారుల జాబితాకు కోతలు పెట్టడంలో మాత్రం బాబు ప్రభుత్వం నానా హడావుడి చేస్తోంది. నిజానికి.. ఈ ఏడాది మార్చిలో జీఓ ఇచ్చిన ప్రభుత్వం.. ఉచిత విద్యుత్‌వల్ల 91,300 చేనేత కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని ప్రకటించింది. ఆ తర్వాత సొంత చేనేత మగ్గాలున్న 50 వేల మందికి, మర మగ్గాలున్న 15 వేల మందికి కలిపి మొత్తం 65 వేల మందికి మాత్రమే లబ్ధి కలగనుందని అడ్డగోలుగా కుదించింది. లబ్ధిదారుల లెక్కలపై సీఎం, మంత్రి సైతం పొంతనలేని మాటలు చెప్పారు. రాష్ట్రంలో హ్యాండ్‌లూమ్, పవర్‌లూమ్‌లకు ఉచిత విద్యుత్ పథకంలో మొత్తం 1.43 లక్షల మందికి రూ.190 కోట్ల లబ్ధి అని సీఎం ప్రకటిస్తే.. మొత్తం 65 వేల మందికి రూ.125 కోట్ల లబ్ధి అని మంత్రి సవిత ప్రకటించారు. ఇక పథకం అమలయ్యేసరికి ఎంతమందిని జాబితా నుంచి తీసేస్తారో..!

### జీఎస్టీ రీయింబర్స్‌మెంట్‌లో మెలిక..

చేనేత వస్త్రాలపై జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ (తిరిగి చెల్లింపు) చేస్తానంటూ చంద్రబాబు ఇచ్చిన హామీ సైతం మోసపూరితమని నేతన్నలు మండిపడుతున్నారు. చేతి వృత్తులు, గ్రామాల్లో కుటీర పరిశ్రమలపై పన్నులు వేయకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్–43 చెబుతోంది. అయినప్పటికీ రూ.వెయ్యిలోపు చేనేత వస్త్రాల విక్రయాలపై ఐదు శాతం జీఎస్టీ, రూ.వెయ్యి దాటితే 12 శాతం జీఎస్టీ వసూలుచేస్తున్నారు. నిజానికి.. వినియోగదారులే జీఎస్టీ చెల్లిస్తున్నారు. చేనేతను ఆదుకునేలా జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ ఇస్తానని ప్రకటించిన చంద్రబాబు ఆ మొత్తాన్ని ఎవరికి చెల్లిస్తారో స్పష్టత ఇవ్వలేదు. దానికంటే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుచేస్తే మేలు జరుగుతుందని నేతన్నలు అంటున్నారు.

### చేనేత సంఘాల ఎన్నికలూ తాత్సారం..

చేనేత సహకార ఎన్నికలు అంటూ ఊరిస్తున్న ప్రభుత్వం ఏడాదిన్నర గడిచినా అందుకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టకపోవడంపట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సభ్యత్వాల పరిశీలన, కొత్త సంఘాల నమోదు వంటి అంశాలపై హడావుడి చేసిన ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై మాత్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. రాష్ట్రంలో సుమారు వెయ్యి చేనేత సహకార సంఘాలు ఉన్నట్లు ప్రభుత్వం లెక్కలు చెబుతున్నప్పటికీ వాటిలో ఎన్ని యాక్టివ్‌గా ఉన్నాయి? సభ్యులు ఎంతమంది? అనేది తేల్చలేకపోయింది. చేనేత సహకార సంఘాలకు, వాటి పరిధిలో పనిచేసే చేనేత కళాకారులకు రూ.127.87 కోట్ల బకాయిలు చెల్లించలేదు.

### మంత్రి సవిత చులకనగా మాట్లాడుతున్నారు..

రాష్ట్రంలో చేనేత రంగాన్ని దెబ్బతీసేలా చంద్రబాబు ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. చేనేత సహకార సంఘాలు, మాస్టర్ వీవర్స్ వద్ద పనిచేసే ప్రతి చేనేత కార్మికుడికి ఉచిత విద్యుత్ అందించాలి. ఇదే విషయంపై ఇటీవల మంత్రి సవితతో మాట్లాడితే వారికి పెన్షన్ ఇస్తున్నట్లు గొప్పగా చెబుతున్నారు. అందరికీ ఇస్తున్నట్లే చేనేతలకూ ఇస్తున్నారని అంటూ మంత్రి చులకనగా మాట్లాడుతున్నారు.

– పిల్లలమర్రి బాలకృష్ణ, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### హామీలు అమలు చేయాలి..

చేనేత రంగాన్ని ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జీఎస్టీ రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్ హామీలను త్వరగా అమలు చేసి ఆదుకోవాలి. ప్రధానంగా చేనేత వర్గాలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలి. వీవర్స్‌కు ప్రత్యేకంగా నిధులు విడుదల చేసి ఆర్థిక తోడ్పాటు అందించాలి.

– బండారు ఆనందప్రసాద్, అధ్యక్షులు, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్

### నేతన్నకు దన్నుగా జగన్..

2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లలో చేనేతల కోసం కేవలం రూ.442 కోట్లే ఖర్చుచేసింది. కానీ, 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అంతకుముందున్న ప్రభుత్వ బకాయిలు రూ.103 కోట్లతో కలిపి నవరత్నాలు తదితర సంక్షేమ పథకాల ద్వారా ఐదేళ్లలో రూ.3,706 కోట్లకు పైగా ఖర్చుచేసింది. ఒక్క వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారానే ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24 వేల చొప్పున ఐదేళ్లలో రూ.1.20 లక్షలు వారి ఖాతాల్లో జమ చేశారు. నేతన్న నేస్తం పథకం ద్వారా మొత్తం రూ.982.98 కోట్ల ఆర్థిక సాయం అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచారు. ఇలా జగన్ అందించిన చేయూతతో చేనేత కుటుంబాల్లో సగటు ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆయా కుటుంబాల్లో 2018–19లో నెలవారీ ఆదాయం సగటున రూ.4,680 ఉంటే.. జగన్ అందించిన ప్రోత్సాహంతో ఏకంగా మూడురెట్లు పెరిగి రూ.15 వేలకు పైగా ఆదాయం ఆర్జిస్తూ నిలదొక్కుకున్నారు. కోవిడ్ వంటి కష్టకాలంలోనూ నేతన్న నేస్తంతోపాటు ప్రత్యేకంగా కోవిడ్ సాయం అందించి జగన్ ఆదుకున్నారు.

# డిజిటల్ సమ్మె దిశగా సహకార ఉద్యోగులు

- 2,051 సొసైటీల్లో 8 వేల మందికి పైగా ఉద్యోగుల పోరుబాట
- 18 నెలలుగా పట్టించుకోని చంద్రబాబు సర్కారు
- సమస్యల పరిష్కారం కోరుతూ జనవరి 5 వరకు దశలవారీ పోరాటాలకు నిర్ణయం
- ఆ తర్వాత పీఏసీఎస్‌లలో కంప్యూటర్ సేవలు బంద్

సాక్షి, అమరావతి: వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల (పీఏసీఎస్)లో పనిచేస్తున్న ఉద్యోగులు డిజిటల్ సమ్మె దిశగా అడుగులు వేస్తున్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ వివిధ రూపాల్లో ఆందోళనలు తెలియజేసి చంద్రబాబు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కనీస స్పందన లేకపోవడంతో ఉద్యోగ సంఘాలన్నీ సంఘటితమై ఉద్యమబాట పట్టాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2,051 సొసైటీల పరిధిలోని 8వేలకు మందికిపైగా ఉద్యోగులు ఈ ఉద్యమంలో భాగస్వాములవుతున్నారు. ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక(జేఏసీ)గా ఏర్పడి దశలవారీ పోరాటాలకు పిలుపు నిచ్చారు. సొసైటీ సీఈవో స్థాయినుంచి కింద స్థాయి ఉద్యోగుల వరకు అంతా ఈ ఆందోళనల్లో పాల్గొంటున్నారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ఈ నెల 6న నల్లబ్యాడ్జీలతో నిరసన, 8న డీసీసీబీ బ్రాంచ్ కార్యాలయాలు, 16న జిల్లా సహకార కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. మలి విడత ఉద్యమంలో భాగంగా ఈ నెల 22న డీసీసీబీ ప్రధాన కార్యాలయాల ఎదుట ధర్నాలు చేయాలని నిర్ణయించారు. 29న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల ఉద్యోగులతో కలిసి విజయవాడ ధర్నాచౌక్ వద్ద మహాధర్నా చేయాలని తీర్మానించారు. 2026 జనవరి 5వ తేదీ నుంచి విజయవాడ ధర్నా చౌక్ వద్ద జిల్లాల వారీగా రిలే దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. ఆ రోజునుంచే పీఏసీఎస్‌లలో కంప్యూటర్ సేవలను పూర్తిగా బంద్ చేసి డిజిటల్ సమ్మెకు దిగాలని తీర్మానించారు. అప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

### ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లివే..

- ➤ జీవో 36ను తక్షణమే అమలు చేసి పెండింగ్ వేతన సవరణలు చేయడంతో పాటు మధ్యంతర భృతి ఇవ్వాలి.
- ➤ పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలి.
- ➤ ఉద్యోగులకు రూ.5లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలి. ప్రతి ఉద్యోగికి రూ.20 లక్షల టర్మ్ ఇన్స్యూరెన్స్ చేయించి, సర్వీస్‌లో మరణించే ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కల్పించాలి.
- ➤ 2019 తర్వాత చేరిన ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేసి, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి.
- ➤ ఉద్యోగుల జీతభత్యాల డ్యూటీ పద్దులను రద్దు చేయాలి. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటీ సీలింగ్ రూ.2 లక్షలను ఎత్తివేయాలి.
- ➤ గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి రిటైరైన ప్రతి ఒక్కరికి సకాలంలో గ్రాట్యుటీ చెల్లించాలి.
- ➤ పీఏసీఎస్‌ల ద్వారా కూడా రైతులకు నేరుగా రుణాలిచ్చే వెసులుబాటు కల్పించాలి.
- ➤ పీఏసీఎస్‌ల షేర్ ధనంపై కనీసం 6 శాతం డివిడెండ్ చెల్లించాలి.
- ➤ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్, గుమస్తాలు, కంప్యూటర్ ఆపరేటర్లను సీనియార్టీ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న సీఈఓ పోస్టుల్లో భర్తీ చేయాలి.

### సొసైటీల బలోపేతమే లక్ష్యంగా..

జిల్లా సహకార బ్యాంకులు సొసైటీలు చెల్లించాల్సిన వడ్డీని పరిగణనలోకి తీసుకుంటున్నాయే తప్ప సొసైటీలకు రైతుల నుంచి రావాల్సిన వడ్డీని పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఫలితంగా 90 శాతానికి పైగా సొసైటీలు ఆర్థిక పరిపుష్టిని సాధించలేకపోతున్నాయి. ఆప్కాబ్, డీసీసీబీలకు నాబార్డు ఇస్తున్న ప్రాధాన్యత పీఏసీఎస్‌లకు ఇవ్వడం లేదు. ఆడిటింగ్, ఉద్యోగుల వేతన విధానంలో సమదృష్టి పాటిస్తే సొసైటీలు అభివృద్ధి బాట పడతాయి. సొసైటీల బలోపేతంతో పాటు సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ వచ్చే జనవరి 5వ తేదీ వరకు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ధర్నాలకు జేఏసీ పిలుపు నిచ్చింది. ఆ తర్వాత డిజిటల్ సమ్మెకు సిద్ధమవుతాం.

– నీలం నాగేశ్వరరావు, ముఖ్య ఉపాధ్యక్షుడు, పీఏసీఎస్ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక

# 18 నెలల్లోనే పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- కలెక్టర్ల సమావేశంలో అంగీకరించిన సీఎం చంద్రబాబు
- ఏ రోజుకారోజు అప్పు.. లేదంటే కొడుకు గురించి డప్పు
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆక్షేపణ

అల్లిపురం(విశాఖ): అధికారం చేపట్టిన 18 నెలల్లోనే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో తమ పాలనపై ప్రజల నుంచి పాజిటివ్ అవుట్‌పుట్ రావడం లేదన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని చెప్పారు. విశాఖలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ రోజుకారోజు అప్పు– లేదంటే కొడుకు గురించి డప్పు కొట్టడమే చంద్రబాబు దినచర్యగా మారిందని ఆక్షేపించారు.

### భూ దోపిడీకి పెద్దపీట

కంపెనీల పేరుతో చంద్రబాబు ప్రభుత్వం విశాఖలో భూదోపిడీకి పాల్పడుతుందని అమర్‌నాథ్ మండిపడ్డారు. ఐటీ కంపెనీల ముసుగులో రియల్ ఎస్టేట్ సంస్థలకు భూసంతర్పణ చేయడాన్ని తప్పుపట్టారు. విశాఖలో హిల్‌నంబరు 4లో ఎకరా రూ.30–50 కోట్ల విలువ చేసే భూమిని ఎకరా రూ.50 లక్షల నుంచి కోటి రూపాయలకే కట్టబెట్టడమంటే దోపిడీ కాక మరేంటని నిలదీశారు. రియల్ ఎస్టేట్ సంస్థలు కావాల్సిన భూమి తీసుకుని భవనాలు నిర్మించి అద్దెకు ఇస్తాయని.. అలాంటి వారికి తక్కువ ధరకే భూములు కేటాయించడంతో పాటు నిర్మాణాలకు అయ్యే ఖర్చుల్లోనూ చదరపు అడుగుకు రూ.2 వేలు ప్రభుత్వం చెల్లించడం ఇంకా దుర్మార్గమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల పేర్లు చెప్పి వారికి కావాల్సిన కపిల్, సత్వా వంటి ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలకు భూములు కేటాయించి మినహాయింపులిచ్చారని ఆరోపించారు.

### అప్పు చేసిన డబ్బు ఎక్కడ?

రోజుకు సగటున రూ.500 కోట్ల చొప్పున 18 నెలల్లో చేసిన రూ.2.75 లక్షల కోట్ల అప్పులు ఎక్కడకి వెళ్లాయని అమర్‌నాథ్ ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఒక్క మంచిపని అయినా జరిగిందని చంద్రబాబు చెప్పగలరా అని ప్రశ్నించారు.

### దోపిడీపై ప్రజలు నిలదీయడం ఖాయం

అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు ల్యాండ్ సెటిల్‌మెంట్స్‌లో బిజీగా ఉండి ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విశాఖలో ఈ తరహా సెటిల్మెంట్స్ ఎక్కువగా ఉన్నాయని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అంటున్నారని.. అదేదో తన పక్కనున్న సీఎం చంద్రబాబును నేరుగా ప్రశ్నించాలని హితవు పలికారు. విశాఖలో ఉన్న విలువైన ప్రభుత్వ భూములను చంద్రబాబు, లోకేశ్‌కు కావాల్సిన వారికి దోచిపెడుతున్నారన్నారు. విశాఖలో ప్రజలకు ఉపయోగ పడే పనులు జరగకుండా... అమరావతిని ఏదో ఒక రకంగా ప్రాజెక్టు చేసుకోవాలని చంద్రబాబు తాపత్రయ పడుతున్నారన్నారు.ఇదే పంథాలో వెళితే సర్కారుపై ప్రజల్లో తిరుగుబాటు ఖాయమని అమర్‌నాథ్ అన్నారు.

# శ్మశానానికి దారి చూపండి సామీ..

తహసీల్దార్ కార్యాలయం వద్ద మృతదేహంతో ధర్నా చేస్తున్న కొర్లకుంట ఎస్సీ కాలనీవాసులు

చిలమత్తూరు: శ్మశానానికి దారి చూపండి సామీ అంటూ శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి పంచాయతీ కొర్లకుంట ఎస్సీ కాలనీవాసులు వేడుకున్నారు. శనివారం ఎస్సీ కాలనీలో అంజనమ్మ అనే వృద్ధురాలు చనిపోయింది. శ్మశానానికి దారి లేకపోవడంతో దారి చూపాలని వారు మృతదేహంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, సీపీఎం జిల్లా నేత ప్రవీణ్‌కుమార్, సీపీఐ జిల్లా నేత వినోద్‌కుమార్ తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని అధికారులకు, టీడీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దళితులకు శ్మశానవాటికలు చూపాలని ఎన్ని ఉద్యమాలు చేసినా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అధికారులు వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. చివరకు ఎమ్మెల్యే బాలకృష్ణ రంగంలోకి దిగారు. బాధితులతో మాట్లాడే యత్నం చేసినా వారు వినకపోవడంతో రైతులతో మాట్లాడి జేసీబీలతో దారి ఏర్పాటు చేయించడంతో ఎస్సీ కాలనీవాసులు మృతదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్లి ఖననం చేశారు.

## జగనన్న సంక్షేమ పథకాల వల్లే... మా బతుకుల్లో సంతోషం

నా పేరు ముప్పాళ్ల శివకుమారి. మాది గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం కొండేపాడు గ్రామం. సొంత ఇల్లు కూడా లేని మధ్య తరగతి కుటుంబం మాది. నా భర్త వెంకటేశ్వరరావుతో కలిసి పనులకు వెళ్లేదాన్ని. ఇద్దరం కలిసి మా ఏకైక కుమారుడిని చదివించుకునేవాళ్లం. కరోనా రెండో దశలో నా భర్త వైరస్ బారిన పడి మరణించాడు. ఇల్లు లేదు.. భర్త లేడు.. ఈ దశలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలే నన్ను, నా కొడుకును బతికించాయి. ఎలాగైనా నా కొడుకును చదివించాలనే తపనతో మైలవరంలోని లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీలో బీటెక్‌లో చేర్పించా. జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన కింద రూ.1,76,825 వచ్చాయి. నాకు వైఎస్సార్ పింఛను కానుక (వితంతు పింఛను) కింద రూ.39,500, ఆసరా ద్వారా రూ.2,440, డ్వాక్రా గ్రూపులో ఉన్నందున సున్నా వడ్డీ కింద రూ.1,614, వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.40,500 చొప్పున వచ్చాయి. అదేవిధంగా ఇంటి స్థలం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం కోసం రూ.2.5లక్షలను ఇచ్చారు.ఇల్లు కూడా కట్టుకున్నా. కుమారుడు చదువు పూర్తయి ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. జగనన్న సంక్షేమ పథకాల రూపంలో దాదాపు రూ.7లక్షలు మాకు అందించడం వల్లే ఇప్పుడు మేం సంతోషంగా ఉన్నాం. ఇలా మా ఒక్కరికే కాదు రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు మేలు జరిగింది. థ్యాంక్స్ టూ జగనన్న.

– ప్రత్తిపాడు

ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంలో, నిర్మించుకున్న ఇంటి ఎదుట ముప్పాళ్ల శివకుమారి

## జగనన్న వచ్చాకే పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్

నా పేరు ఈడిగ శ్వేత. మాది నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం వల్లంపాడు గ్రామం. తల్లిదండ్రులు మహాలక్ష్మి, తిరుపతయ్య గౌడ్. సామాన్య మధ్య తరగతి కుటుంబం మాది. నేను ఒక్కదాన్నే కుమార్తెను. నాన్న వ్యవసాయం చేస్తూ మమ్మల్ని పోషిస్తున్నారు. నేను 2017వ సంవత్సరంలో నంద్యాల శాంతిరాం కళాశాలలో బీటెక్(ఈసీఈ)లో చేరాను. అప్పట్లో ఏడాదికి ఫీజు 52వేలు కాగా, రూ.35 వేలు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఇచ్చేవారు. మిగిలిన ఫీజు చెల్లించేందుకు మా తల్లిదండ్రులు ఇబ్బందులు పడేవారు. వ్యవసాయానికి పెట్టుబడులు, కుటుంబ పోషణతోపాటు నాకు ఫీజులు కట్టడం మా నాన్నకు కష్టంగా ఉండేది. 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మొత్తం ఫీజు అప్పటి ప్రభుత్వమే చెల్లించింది. ఏడాదికి రూ. 52 వేలు చొప్పున రెండేళ్లపాటు ఫీజు రీయింబర్స్ చేశారు. నేను 2021వ సంవత్సరంలో బీ.టెక్ పూర్తి చేశాను. అదే ఏడాది చివరలో కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగం వచ్చింది. నాలుగేళ్ల నుంచి ఉద్యోగం చేస్తున్నాను. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాలాంటి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచి మా భవిష్యత్‌ను తీర్చిదిద్దారు. కానీ, నేడు విద్యార్థులకు ఆ భరోసా కరువైంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా మా ఒక్కరికే కాదు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు మేలు జరిగింది. థ్యాంక్స్ టూ జగనన్న.

– కోవెలకుంట్ల



'గిల్ ఎంత చక్కటి ఆటగాడో అందరికీ తెలుసు. అయితే ప్రస్తుతం అతను తగినన్ని పరుగులు చేయలేకపోతున్నాడనేది వాస్తవం. అయితే ఫామ్ ఒక్కటే కారణం కాదు. టాపార్డర్‌లో మరో కీపర్ ఉండాలని కోరుకున్నాం. దురదృష్ట వశాత్తు అతను గత వరల్డ్ కప్ అవకాశం కూడా కోల్పోయాడు. ఏం చేసినా జట్టు కూర్పు అనేదే ముఖ్యం. 15 మందినే ఎంపిక చేసినప్పుడు కొందరికి చోటు దక్కకపోవడం సహజం. ఇప్పుడు అదే గిల్‌కు జరిగింది. ఇషాన్ కిషన్ టాపార్డర్‌లో చాలా బాగా ఆడతాడు. మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటికే భారత్‌కు ఆడిన అనుభవం ఉంది' - అజిత్ అగార్కర్, చీఫ్ సెలక్టర్

2024లో టి20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన తర్వాతినుంచి ఇప్పటి వరకు భారత జట్టు మొత్తం 36 టి20లు ఆడింది. ఇందులో 29 మ్యాచ్‌లలో గెలిచి 5 ఓడిపోయింది. 2 మ్యాచ్‌లు రద్దయ్యాయి. ఓవరాల్‌గా సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో 38 మ్యాచ్‌లు ఆడిన జట్టు 30 గెలిచి 6 మాత్రమే ఓడింది. మరో 2 రద్దయ్యాయి. 2026 టి20 వరల్డ్ కప్‌కు ముందు వచ్చే నెలలో భారత్ స్వదేశంలో న్యూజిలాండ్‌తో 5 టి20లు ఆడాల్సి ఉంది. ప్రపంచకప్‌కు ప్రకటించిన జట్టే ఇందులోనూ బరిలోకి దిగుతుంది.

**భారత్ X పాకిస్తాన్**
నేడు అండర్-19 ఆసియాకప్ ఫైనల్
ఉదయం గం. 10:30 నుంచి
సోనీ స్పోర్ట్స్ టెన్ 5, సోనీ లివ్‌లో ప్రత్యక్ష ప్రసారం

మరిన్ని క్రీడా వార్తలు | సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

# శుబ్‌మన్ గిల్ అవుట్!

**సూర్యకుమార్ సారథ్యంలో బరిలోకి**
● ఇషాన్ కిషన్, రింకూ సింగ్ పునరాగమనం
● జితేశ్‌పై వేటు...వైస్ కెప్టెన్‌గా అక్షర్

## టి20 వరల్డ్ కప్‌కు భారత జట్టు ప్రకటన

**టి20 వరల్డ్ కప్ జట్టు ఎంపికకు సంబంధించి సెలక్టర్లు అనూహ్య షాక్ ఇచ్చారు. వరుసగా విఫలమవుతున్నా, అంచనాలకు తగినట్లుగా ఆడలేకపోతున్నా పదే పదే తాము అండగా నిలిచిన శుబ్‌మన్ గిల్‌పై సరిగ్గా ప్రపంచ** కప్‌కు ముందు వేటు వేశారు. భారత టెస్టు, వన్డే కెప్టెన్ అయిన ఆటగాడికి కనీసం ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా పక్కన పెట్టేశారు. ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టిన ఇషాన్ కిషన్ ప్రదర్శనను గుర్తిస్తూ జట్టులోకి తీసుకున్న సెలక్టర్లు, ఇప్పటికే రెండో కీపర్‌గా నిలదొక్కుకున్న జితేశ్‌పై వేటు వేశారు. ఫలితంగా ఫినిషర్‌గా మరోసారి రింకూ సింగ్‌కే అవకాశం దక్కింది. 2024లో విజేతగా నిలిచిన జట్టులోని ఎనిమిది మంది ఆటగాళ్లు ఈ సారి తమ స్థానాలు నిలబెట్టుకున్నారు.

**ముంబై:** డిఫెండింగ్ చాంపియన్ హోదాలో సొంతగడ్డపై టి20 వరల్డ్ కప్ బరిలోకి దిగేందుకు భారత సైన్యం సిద్ధమైంది. టైటిల్ నిలబెట్టుకోవాలని పట్టుదలగా ఉన్న టీమిండియా జట్టుకు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహిస్తాడు. 15 మంది సభ్యుల ఈ జట్టును అజిత్ అగార్కర్ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. బ్యాటింగ్ ఫామ్‌తో సంబంధం లేకుండా కెప్టెన్సీ విషయంలో సూర్యకుమార్‌పైనే నమ్మకం ఉంచగా, వైస్ కెప్టెన్‌గా అక్షర్ పటేల్‌ను ఎంపిక చేశారు. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంకలలో 2026 వరల్డ్ కప్ జరుగుతుంది.

### రెండేళ్ల తర్వాత...

ఇషాన్ కిషన్ 2023 నవంబర్‌లో చివరిసారి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత వేర్వేరు కారణాలతో అతను జట్టుకు దూరమయ్యాడు. ప్రదర్శనపరంగా కాకుండా నాటి కోచ్ ద్రవిడ్ దృష్టిలో క్రమశిక్షణ తప్పిన కుర్రాడిగా ముద్ర పడింది. దేశవాళీ మ్యాచ్‌లు ఆడకపోవడంతో బీసీసీఐ హెచ్చరికకు కూడా గురయ్యాడు. ఇక భారత జట్టులో అటు పంత్, ఇటు సామ్సన్‌లతో పాటు జురేల్, జితేశ్ కూడా నిలదొక్కుకోవడంతో ప్రాధాన్యతపరంగా కిషన్ వెనుకబడిపోయాడు. దాంతో అతను తనను తాను మార్చుకున్నాడు. వరుసగా దేశవాళీ మ్యాచ్‌లు ఆడటంతో పాటు ఫిట్‌గా మారి నిలకడైన ప్రదర్శన కనబర్చాడు. క్రమశిక్షణ విషయంలో కూడా మరో ఫిర్యాదు రాకుండా జాగ్రత్తపడ్డాడు. చివరకు ఇటీవలి ముస్తాక్ అలీ ట్రోఫీతో ఒక్కసారిగా పైకెగిసాడు. ఏకంగా 517 పరుగులు చేయడంతో పాటు కెప్టెన్‌గా జార్ఖండ్‌ను చాంపియన్‌గా నిలపడంతో అందరి దృష్టి పడేలా చేశాడు. ఫలితంగా అతను కూడా ఊహించని విధంగా వరల్డ్ కప్ టీమ్‌లో స్థానం లభించింది. ప్రత్యామ్నాయ ఓపెనర్ కం కీపర్‌గా అతను సిద్ధమయ్యాడు.

ఇషాన్ కిషన్

రింకూ సింగ్

### ఆ ఇద్దరు ఇలా...

దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో రింకూ సింగ్‌పై వేటు పడినప్పుడు అంతా ఆశ్చర్యపోయారు. అతని గురించి చెప్పేందుకు వైఫల్యాలేమీ లేవు. తనకు లభించిన పరిమిత అవకాశాల్లో అతను బాగానే ఆడాడు. కానీ వికెట్ కీపర్‌గా జితేశ్‌ను ఎంపిక చేస్తూ సెలక్టర్లు అతడిని ఫినిషర్ పాత్రను కూడా ఇచ్చారు. దాంతో రింకూకు అవకాశం లేకుండా పోయింది. అయితే ఇప్పుడు గిల్‌పై వేటు సామ్సన్‌కు ఓపెనింగ్ స్థానం ఖాయం చేశారు. ఫలితంగా ఫినిషర్‌గా జితేశ్‌కంటే రింకూ మెరుగైన ఆటగాడని అగార్కర్ బృందం భావించింది. దాంతో జట్టులోకి మళ్లీ పిలుపు రాగా...పెద్దగా ప్రభావం చూపలేకపోయిన జితేశ్‌ను పక్కన పెట్టక తప్పలేదు.

### 7 మార్పులు...

2024 చాంపియన్ జట్టులోని ఏడుగురు ఆటగాళ్లు ఈ సారి కనిపించడం లేదు. రోహిత్, కోహ్లి, జడేజా అప్పుడే రిటైర్మెంట్ ప్రకటించగా... జైస్వాల్, పంత్, చహల్, సిరాజ్ తమ స్థానాలు కోల్పోయారు. హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మకు ఇదే తొలి టి20 వరల్డ్ కప్ కానుంది.

### భారత జట్టు వివరాలు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు సామ్సన్, ఇషాన్ కిషన్, తిలక్‌వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్‌్షదీప్ సింగ్, హర్షిత్ రాణా.

సూర్యకుమార్ యాదవ్

## 'నిప్పు-నిప్పు కావాలి'

అగార్కర్ సెలక్టర్‌గా వచ్చిన దగ్గరినుంచి గిల్‌ను అసాధారణ ఆటగాడిగా చెబుతూ అండగా నిలుస్తూ వచ్చాడు. చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత కూడా రోహిత్‌ను కాదని గిల్‌కు వన్డే కెప్టెన్సీ అప్పగించడంతో పాటు త్వరలోనే మూడు ఫార్మాట్‌లలో కూడా కెప్టెన్ అంటూ ప్రచారం చేశారు. ఐపీఎల్‌లో అతని నిలకడైన ప్రదర్శన కూడా టి20ల్లోనూ నమ్మకం కలిగించింది. ఇదే క్రమంలో దాదాపు ఏడాది తర్వాత జట్టులోకి వచ్చినా నేరుగా అతనికి ఆసియా కప్ వైస్ కెప్టెన్సీ అప్పగించారు. అయితే బ్యాటింగ్ పరంగా ఓపెనింగ్‌లో గిల్ ఏమాత్రం ప్రభావం చూపలేకపోయాడు. ఒక వైపు అభిషేక్ శర్మ చెలరేగుతుండగా, మరో వైపు గిల్ నెమ్మదిగా ఆడుతూ వచ్చాడు. దీనికి ఆరంభంలో 'నిప్పు-నీరు' అంటూ కాంబినేషన్ గురించి సానుకూల వ్యాఖ్యలు చేసినా...ప్రస్తుతం టి20ల్లో ఓపెనింగ్ అంటే 'నిప్పు-నిప్పు'గానే ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. గిల్‌కు ఓపెనింగ్ ఇవ్వడంతో మూడు అంతర్జాతీయ టి20 సెంచరీల తర్వాత కూడా సంజు సామ్సన్‌ను పక్కన పెట్టాల్సి వచ్చింది. అతడిని అలవాటు లేని మిడిలార్డర్‌కు తీసుకురావడంతో సామ్సన్ కూడా ఆశించిన విధంగా ఆడకపోవడంతో గిల్‌పై విమర్శలు మొదలయ్యాయి. అయినా సరే టీమ్ మేనేజ్‌మెంట్ సమర్థిస్తూ వచ్చింది. స్ట్రయిక్ రేట్ తక్కువగా ఉండటమే కాదు అసలు పరుగులు రావడమే గగనంగా మారిపోయింది. గత 18 ఇన్నింగ్స్‌లలో ఓపెనర్‌గా ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయకపోవడం పరిస్థితిని చూపిస్తోంది. శుక్రవారం దక్షిణాఫ్రికాపై గిల్ స్థానంలో వచ్చిన సామ్సన్ దూకుడుగా ఆడి తన విలువను మళ్లీ చూపించాడు. మరో వైపు సూర్యకుమార్ కూడా ఘోరంగా విఫలమవుతున్నా...కీలక టోర్నీకి ముందు ఇద్దరినీ ఒకే సారి తప్పించలేని పరిస్థితి వచ్చింది. పైగా ఇప్పుడు ఫామ్‌లో లేకపోయినా...అంతకు ముందే టి20ల్లో తన స్థాయిని సూర్యకుమార్ నిరూపించుకున్నాడు కాబట్టి అతనిపై ఎంతో కొంత నమ్మకం మిగిలి ఉంది. దాంతో గిల్‌పై వేటు పడింది. టీమ్ కాంబినేషన్ కారణంగానే 2024 టి20 వరల్డ్ కప్‌లో కూడా గిల్‌కు చోటు దక్కలేదు.

గిల్

# సాక్షి సినిమా

## రవితేజ మార్క్ ఫన్ మిస్ కాకుండా...

● సుధాకర్, డింపుల్ హయతి, ఆషిక, కిశోర్ తిరుమల

''రవితేజగారితో ఒక మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ చేయాలనే 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కథ రాశాను. చక్కని వినోదంతో పాటు అద్భుతమైన సంగీతంతో మన తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునేలా మన జీవితం తెరపై చూసుకున్నట్టుగా ఈ సినిమా ఉంటుంది'' అని డైరెక్టర్ కిశోర్ తిరుమల తెలిపారు. రవితేజ హీరోగా, ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటించిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఎస్‌ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించిన ఈ సినిమా జనవరి 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో కిశోర్ తిరుమల మాట్లాడుతూ– ''రవితేజగారి మార్క్ ఫన్ మిస్ అవ్వకుండా నా శైలిలో ఈ సినిమాని చాలా వినోదాత్మకంగా చేశాను. ఈ చిత్రంలో ఆయన పోషించిన రామ సత్యనారాయణ పాత్ర ఫ్రెష్‌గా ఉంటుంది'' అన్నారు. సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ– ''మా సినిమా ఫుల్ ఎంటర్‌టైన్మెంట్‌తో ఉంటుంది. ఈ సంక్రాంతికి మాతో పాటు వస్తున్న ఇతర చిత్రాలు కూడా బాగా ఆడాలి... కొత్త సంవత్సరం అందరూ సంతోషంగా ఉండాలి... అలాగే ఇండస్ట్రీ బాగుండాలని కోరుకుంటున్నాను'' అని చెప్పారు. ''ఈ చిత్రంలో నా పాత్ర పేరు బాలామణి. ఇది నా ఫస్ట్ సంక్రాంతి సినిమా కాబట్టి చాలా ప్రత్యేకం'' అన్నారు డింపుల్ హయతి. ''ఈ మూవీలో మోడ్రన్, కాన్ఫిడెంట్, బోల్డ్‌గా ఉండే మానసా శెట్టి పాత్రలో కనిపిస్తాను'' అని ఆషికా రంగనాథ్ పేర్కొన్నారు.

## మా వందే ప్రారంభం

● గంగాధర్, రవి బస్రూర్, ఉన్ని ముకుందన్, క్రాంతికుమార్

భారత ప్రధాని నరేంద్ర మోదీ బయోపిక్ 'మావందే' టైటిల్‌తో రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ బయోపిక్‌లో మోదీగా ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. రవీనా టాండన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సీహెచ్ క్రాంతికుమార్ దర్శకత్వంలో వీర్ రెడ్డి .ఎం నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శనివారం ప్రారంభమైంది. ''మోదీగారి వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలను సహజంగా 'మా వందే'లో చూపించనున్నాం. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ మోదీగారి జీవితంలోని వాస్తవ సంఘటనల ఆధారంగా, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోని ప్రముఖ సాంకేతిక, వీఎఫ్‌ఎక్స్ నిపుణులతో ఈ బయోపిక్‌ను రూపొందిస్తున్నాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: గంగాధర్, వాణిశ్రీ, లైన్ ప్రొడ్యూసర్: రాజేశ్.

## ఆత్మ ఆక్రమించినప్పుడు...

● అఖిల్ రాజ్, సిరి

అఖిల్ రాజ్, త్రిగుణ్ హీరోలుగా, హెబ్బా పటేల్, సిరి హనుమంతు హీరోయిన్లుగా నటించిన మూవీ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్‌పై కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు. తాజాగా 'ఈషా' నుంచి 'ఈషా వార్నింగ్' అంటూ ఓ వీడియోను రిలీజ్ చేశారు. 'మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి. తర్వాత అవి క్రమంగా ఆత్మలకు నిలయాలుగా మారుతాయి, నీదైన శరీరాన్ని నీది కాని ఆత్మ ఆక్రమించినప్పుడు జరిగే సంఘర్షణ ఎంత భయంకరంగా ఉంటుందో తెలుసా?' అనే డైలాగ్స్ వీడియోలో ఉన్నాయి.

## మూడేళ్లలో చాలా నేర్చుకున్నాను - రోషన్

''నా సినిమాల కథలను ముందు నేనే వింటాను. నాకు నచ్చిన స్క్రిప్ట్స్ గురించి నాన్నతో (నటుడు శ్రీకాంత్) చర్చిస్తాను. నాన్న పూర్తి కథ వినరు కానీ స్టోరీ లైన్ వింటారు. అయినప్పటికీ కథ, సినిమాల ఎంపికలో తుది నిర్ణయాన్ని నాకే వదిలేస్తారు. 'చాంపియన్' సినిమా కథ కూడా ఒక లైన్‌లా విన్నారు'' అని రోషన్ చెప్పారు. ఆయన హీరోగా, అనస్వరా రాజన్ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'చాంపి యన్'. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. సి. అశ్వినీదత్, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ బ్యానర్స్‌పై ప్రియాంకా దత్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా రోషన్ పంచుకున్న విశేషాలు.

● నిజానికి హీరోలందరూ 25 ఏళ్ల ఏజ్‌లోనే ఇండస్ట్రీకి వస్తారు. నేను 21 ఏళ్లకే వచ్చేశాను. 'పెళ్లి సందడి' (2021) సినిమా తర్వాత నేను బ్రేక్ తీసుకున్నట్లు అనిపిస్తుంది కానీ, కమ్ బ్యాక్ ఇవ్వడానికి ఇదే సరైన వయసు. ఈ విరామం తీసుకోవడం కూడా పూర్తిగా నా నిర్ణయమే. యాక్టింగ్ అంటే హ్యూమన్ ఎమోషన్స్ తెలియాలి... దానికి ఒక మెచ్యూరిటీ కావాలి. ఈ మూడేళ్లలో చాలా ట్రావెల్ చేశాను... ఆ విధంగా చాలా నేర్చుకున్నాను.

● 1948లో జరిగే కథ 'చాంపియన్'. చరిత్రలో బైరాన్ పల్లి గురించి చాలామందికి తెలుసు. అందులో మైఖేల్ అనే ఒక ఫిక్షనల్ క్యారెక్టర్‌ని క్రియేట్ చేసి 'చాంపియన్' కథని చూపించడం జరిగింది. ఇండియాకి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, హైదరాబాద్‌కి స్వాతంత్ర్యం రాని రోజుల్లో జరిగిన కథ 'చాంపియన్'. నా పాత్ర ప్రాపర్ హైదరాబాదీ... అందుకోసం ఆ యాస స్పష్టంగా నేర్చుకున్నాను. ఈ మూవీ కోసం ప్రదీప్‌గారు, స్వప్నగారు, ఆర్ట్ డైరెక్టర్ తోటగారు ప్రతిదీ పరిశోధించారు. పీటర్ హెయిన్స్‌గారు అద్భుతమైన యాక్షన్ డిజైన్ చేశారు. షూటింగ్‌లో నాకు కొన్ని గాయాలు కూడా అయ్యాయి.

● మా సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రామ్‌చరణ్ అన్న నా గురించి, మా టీమ్, సినిమా గురించి అంత బాగా మాట్లాడటం హ్యాపీ అనిపించింది. అఖిల్ అన్న కూడా నాకు మంచి ఫ్రెండ్. అలాగే తమన్ అన్న... మేమందరం కలిసి క్రికెట్ ఆడతాం. బడ్జెట్ విషయంలో నిర్మాతలు రాజీ పడకుండా 'చాంపియన్' నిర్మించారు. నేను చాలా మొహమాటంగా ఉంటాను. 'కొంచెం ఓపెన్‌గా ఉండు, మాట్లాడు' అని నాగ్ అశ్విన్‌గారు చెప్పారు.

● నేను క్రికెటర్, మా చెల్లి డాక్టర్, మా తమ్ముడు ఐఏఎస్ కావాలనుకున్నారు నాన్న. నాకు కూడా క్రికెటర్ కావాలనే ఉండేది. అయితే నటుడయ్యాను. నా కొత్త సినిమాల ప్రకటన త్వరలోనే ఉంటుంది. ఇకపై రెండు సంవత్సరాలకి కనీసం మూడు సినిమాలు చేయాలనుకుంటున్నాను.

● మురళీ మనోహర్, జయకాంత్, ఫరియా, నరేశ్ అగస్త్య, అమర్ బురా, వేణు సద్ది

## ట్రిమ్ చేసిన వెర్షన్‌కూ స్పందన బాగుంది - నరేశ్ అగస్త్య

నరేశ్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. మురళీ మనోహర్ దర్శకత్వంలో డా. సంధ్య గోలీ సమర్పణలో వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 19న విడుదలైంది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ సినిమా సక్సెస్‌మీట్‌లో నరేశ్ అగస్త్య మాట్లాడుతూ– ''నిన్న (శుక్రవారం) మ్యాట్నీ షోస్ నుంచే 90 శాతం థియేటర్స్ ఫుల్ అవుతున్నాయి. కొన్ని ల్యాగ్ సీన్స్, సాంగ్స్ ట్రిమ్ చేశాం. ఆ ట్రిమ్ అయిన వెర్షన్‌కూ రెస్పాన్స్ బాగుంది. ప్రేక్షకులు ఎంటర్‌టైన్ అవుతూ నవ్వుకుంటున్నారు. చిన్న సినిమాకు నిర్మాణ విలువలు బాగుంటే, ఎంత మంచి క్వాలిటీతో సినిమా స్క్రీన్ మీదకు వస్తుందనే విషయానికి 'గుర్రం పాపిరెడ్డి' ఓ ఉదాహరణ'' అని చెప్పారు. ''అవతార్: ఫైర్ అండ్ యాష్' చిత్రం వల్ల మా సినిమా మార్నింగ్ షోస్ కాస్త స్లోగా మొదలయ్యాయి. సాయంత్రానికి 90శాతం ఆక్యుపెన్సీతో మా సినిమా ప్రదర్శితం కావడం హ్యాపీ'' అని చెప్పారు మురళీ మనోహర్. ''థియేటర్స్ హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ప్రేక్షకులు ఇంకొంత సపోర్ట్ చేసి, మా సినిమాను హిట్ చేయాలి'' అని కోరారు వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, యాక్టర్స్ జీవన్ కుమార్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వంశీధర్ కోసిగి, మ్యూజిక్ డైరెక్టర్ కృష్ణ సౌరభ్ మాట్లాడారు.

## కల్కి వచ్చాక శంబాల అందరికీ తెలిసింది - రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి

''శంబాల' సినిమాకి ముందు ఆదితో వేరే కథ అనుకున్నాం. ఇంతలో 'శంబాల' కథ రావడంతో ఈ కథతోనే సినిమా చేద్దాం అనుకున్నాం. యుగంధర్ ముని చెప్పిన ఈ కథ అంత బాగా నచ్చింది. డివోషనల్, హారర్ ఎలిమెంట్స్ కనెక్ట్ కావడంతో వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, సినిమా ఆరంభించాం'' అని నిర్మాతలు రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి తెలిపారు. ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన చిత్రం 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి మాట్లాడుతూ– ''ఇండస్ట్రీతో మాకు అనుబంధం ఉంది. పెద్ద సినిమాల వీడియో డీవీడీస్ హక్కులు మా వద్ద ఉండేవి. అలాగే ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్‌గా పని చేశాం. నిర్మాతలుగా 'శంబాల' తొలి చిత్రం. ఇందులో హారర్‌తో పాటు సస్పెన్స్, ఎమోషన్స్ ఉంటాయి. 'కల్కి 2898 ఏడీ' వచ్చిన తర్వాత 'శంబాల' (కల్కిలో శంబాల ప్రపంచం ఉంటుంది) గురించి అందరికీ తెలిసింది. అయితే అంతకు ముందే మేం ఈ టైటిల్‌ని ఫిక్స్ చేశాం. కథపై నమ్మకంతో బడ్జెట్ ఎక్కువైనా రాజీ పడలేదు. మా పెట్టుబడిలో 80 శాతం వరకు బిజినెస్‌తో సేఫ్ జోన్‌లోకి వచ్చాం.. ఆది, అర్చనా అయ్యర్‌తో పాటు సినిమాలో అన్ని పాత్రలకి ప్రాధాన్యం ఉంటుంది. శ్రీ చరణ్ పాకాల సంగీతం మా సినిమాకు పెద్ద ప్లస్. తెలుగులో రిలీజ్ అయిన వారం రోజుల్లో హిందీలో విడుదల చేస్తాం. మా తర్వాతి సినిమాల కోసం కొన్ని కథలు వింటున్నాం. డిస్ట్రిబ్యూషన్ కూడా కంటిన్యూ చేస్తున్నాం'' అని చెప్పారు.

## త్వరలో సెకండ్ ఇన్నింగ్స్

● ఉదయ్ భాస్కర్

ఉదయ్ భాస్కర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సెకండ్ ఇన్నింగ్స్'. ఈ చిత్రంలో నక్షత్ర హీరోయిన్‌గా నటించారు. గోవింద్ పాడుపు దర్శకత్వంలో జ్ఞానేశ్వరి, వేదవ్యాస్ ఆకుల నిర్మించిన ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రం విడుదల కానుంది. ''భావోద్వేగాలే ప్రధానంగా నిజజీవితాన్ని ప్రతిబింబించే కథ ఇది. ఒక యువకుడి లైఫ్‌లో సెకండ్ ఇన్నింగ్స్ ఎలా? ఎందుకు మొదలైంది? అన్న అంశాలను స్క్రీన్‌పైనే చూడాలి'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

## న్యూ ఇయర్‌కి వానర

● అవినాష్

న్యూ ఇయర్‌కి థియేటర్స్‌లోకి వస్తున్నాడు 'వానర'. అవినాష్ తిరువీధుల హీరోగా నటించి, దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'వానర'. ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్‌గా నటించగా, నందు విలన్‌గా నటించారు. ఈ మైథలాజికల్ రూరల్ మూవీని శంతను పత్తి సమర్పణలో అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి. అంకిత్ రెడ్డి నిర్మించారు. ఈ చిత్రాన్ని ఈ డిసెంబరు చివర్లో రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1న విడుదల చేయనున్నట్లుగా శనివారం మేకర్స్ తెలిపారు.

## గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకూ పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

## వధువు కావలెను

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech, NIT/C. Govt. Sr ఇంజినీర్/రైల్వే/20 లక్షలు PA/5'8" ఎత్తు/28 సం.ల వరుడికి వధువు కావలెను. కట్నం ప్రసక్తి లేదు. ఫోన్: 6304407230 [HA-15559]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/C. Govt. మెకానికల్ ఇంజినీర్/రైల్వే/20 లక్షలు PA/5'8" ఎత్తు/30 సం.ల వరుడికి వధువు కావలెను. ఫోన్: 9515755529, 9676995093 [HA-15559]

రజక/కట్నం ప్రసక్తి లేదు/M.Tech/C.Govt. సివిల్ ఇంజినీర్/రైల్వే/80,000 PM/5'10" ఎత్తు/29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్: 7075953400 [HA-15559]

కాపు రిటైర్డ్ ప్రభుత్వ అధికారి వయస్సు 50పైన సొంత ఇల్లు 70K పైన పెన్షన్ గలదు వధువు 40 నుండి 50 వయస్సు కావలెను డైరెక్ట్ ఫోన్:7981235733, 9440857973 [HA-15559]

37 సం. గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు కుల ప్రసక్తి లేదు నో డోరీ, ఫోన్: 8008440189, 6301943220 [HA-15559]

BC/2nd మ్యారేజ్/38Y/ బిజినెస్/ 40,000/- PM పిల్లలు ఉన్న వరునికి తగిన సాంప్రదాయ వధువు కావలెను డైరెక్ట్ నో బ్రోకర్స్ ఫోన్: 8331856846 [HA-801308]

రెడ్డి 39/2nd మ్యారేజ్/ Govt. Job/45Cr. ప్రాపర్టీ, బాధర బందిలేని వరునికి వధువు కావలెను. పిల్లలున్నా ఒకే, కుల ప్రసక్తి లేదు, డైరెక్ట్. 8897346836 [HA-801307]

రెడ్డి CNB. కార్ డ్రైవర్ 1వ/32/5:6/BA వరునికి Govt Job or పెన్షనర్ Or NRI ఇల్లరికం తీసుకెళ్లే సెటిల్డ్ 50+ వధువు కావలెను డైరెక్ట్. 9908221568 [HA-801307]

బ్రహ్మణ ఫెయిర్, బాధ్యతలు లేవు ఆల్కహాల్, సిగరెట్ చెడు అలవాట్లు లేవు. షుగర్ BP లేదు, మంచి ఆరోగ్యం వరునికి ఆర్యవైశ్య, కమ్మ, రెడ్డి వధువు కావలెను. No బ్రోకర్స్, డైరెక్ట్. 9848161339 [HA-801307]

## అవినాష్ రెడ్డి మ్యారేజెస్ ( D.V. కోటి రెడ్డి )

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills ( TV - 9, Opp: Colony ) ( Near The Leela Hotel ) Hyderabad. ( Tuesday & Wednesday Holiday ) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

### వధువు కావలెను

రెడ్డి Business, BS, MBA (ISB), 29, 5' 7", Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, MS, 28, Business Analyst, Rich, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 6', Engineer, 300 K, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

రెడ్డి Business LLB, MCA, 29, 6' 1", 60 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (IIT), MS, 29, 6', 140 K, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 6', Doctor, 20 Crores, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce Citizen, BE, MS, MBA, 47, 5' 7", Manager, 20 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

### వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, MHA, 27, 5' 5", Very Rich Family, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 27, 5' 4", Developer, 22 L P/A, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 7", Analyst, 101 K, 8 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 4", Accenture, 96 K, 4 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 25, 5' 5", SWE, 6 L P/A, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS,29,5'7", Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BE, MS, 31, 5' 8", 65 Crores, Hyderabad, Fair Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

## నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో (Since 25 Years)

నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో గత 25 సంవత్సరాలుగా అన్ని ప్రాంతాలవారికి కేవలం రెడ్డి సంబంధాలు మాత్రమే చూస్తూ 4 బ్రాంచీలు కలిగి ఉన్నటువంటి ఏకైక అగ్రగామి సంస్థ మీ నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో Timings 10.30 AM to 6.30 PM

### వధువు కావలెను

రెడ్డి/ 1998 / 5'8" / B.Tech/ MS SW Developer Engineer, 85K PA, H1B Holder. Rich Family సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి / 1996 / 5'7" / B.Tech / MS JP Morgan, 120 K PA, H1B Holder. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 1993 / 5'8" / B.Tech / MS/USA 140K PA. I-140 Approved. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph:7893333726 / 9848221166

రెడ్డి / 1999 / 5'8"/ B.Tech /16 LPA Hyd, Family, Income 36 Lakhs PA. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph: 8885559579 / 9848221166

రెడ్డి /1994/ 5'11" / BFA Canda Film Direcotr Editor & Writer Canada PR Holder. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph: 9505551788 / 9848221166

రెడ్డి/ 1995/ 5'7"/ B.Tech IIIT, Hyderabad/ MS USA SDE L5/160K + Stocks (245K) H1B Holder. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph :7893333726 / 9848221166

రెడ్డి Elite:- 1996/ 5'11" / B.Tech (IT) Own Business, Hyderabad. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph :8885559579/ 9848221166

రెడ్డి / 1993/ 5'11" / BE/MS/USA 280K PA Full Time Job Amezan. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి /1996 / 5'8" / MBBS/MD Pediatrics/ 36L PA. Rich Family సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి / 1995 /6" /BBA/MSC UK Builder Hyd, Rich Family. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

### వరుడు కావలెను

రెడ్డి / 1998 / 5'5" / MBBS/ Residency Doctor, 1st Year USA/Rich Family. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి /1999 /5'3"/ B.Tech (NIT) MS SDE-I, Amazon 170K PA H1B Holder. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys Ph : 9505551788 / 9848221166

రెడ్డి నెల్లూరు/ 1995 / 5'4" / BBA/ MSC/30 CR సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి/1996/ 5'3"/B.Tech / MS Requirement Working In India. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి/ 1997/ 5'8"/ BA/ MBA Fair. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 1999/5'4"/B.Tech/MS Software Developer, USA సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి / 1998 / 5'1" / B.Tech / MS/USA / 123K PA/ Full Time Job. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి /1997/5'4" / B.Tech / MBA/Deloitte 27L PA/ Rental Income 12 L PA 30 Cr Property. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph :9505551788 / 9848221166

రెడ్డి / 1999 / 5'3" / MBBS/ Fair & Rich సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి / 1998 / 5'2" / MBBS/MD General Medicins Final Year. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

LETTER

బెస్త, గంగపుత్ర, అగ్నికుల క్షత్రియ/ M.Tech, IIT/C.Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్/రైల్వే/ 80,000/- PM/6' ఎత్తు/28 సం.ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. 9908222406 [HA-15555]

SC హిందు మాల/కట్నప్రసక్తి లేదు/CA/ C.Govt. Asst, మేనేజర్/మిథాని/ 14 లక్షలు, PA/6' ఎత్తు/29 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. 9908222406 [HA-15555]

SC హిందు మాదిగ/B.Tech/C.Govt. ఇన్‌స్పెక్టర్/కస్టమ్స్ డిపార్ట్‌మెంట్/ 85000/- PM/5'11"ఎత్తు/30 సం.ల అందమైన వరునికి వధువు కావలెను. 6305007091. [HA-15555]

రెడ్డి 34/6'/CA in Australia in Auditor Practice, వెల్ సెటిల్డ్ వరునికి, వధువు (Prefer Doctors) ఆస్ట్రేలియాలోనే ఉండేటట్టుగా కావలెను. డైరెక్ట్ ఫోన్: 9652778110 [HA-563]

కులపట్టింపు లేదు/హిందూ/34Y/6'ft/ M.Tech/ Software జాబ్ & బిజినెస్ 2.5 L(pm), 25Cr ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు (డైరెక్ట్) సంప్ర. 6304162893/9030832815 [HA-983684]

కుల ప్రసక్తి లేదు/50, ఎక్స్‌పోర్ట్ బిజినెస్, నెలకు 50 K జీతం. తగిన వధువు కావలెను. ఫోన్: 8110968581 [HA-02384]

Hindu / Telugu / Age : 29/ 5'.10.6" / B.Tech/ M.S/ Employeed in Germany. Need a bride from good Family background. Cont : 99482 22017 [SCA25010557]

గౌడ్/30Y/5'5"/ప్రైవేట్ జాబ్/మధ్య తరగతి కుటుంబానికి చెందిన వధువు కావలెను. 9010343111 [HA-821225]

★★

క్రిస్టియన్ మాల,45y, 6' , ప్రైవేట్ జాబ్ చేస్తున్న వరునకు కట్నం, కుల ప్రసక్తి లేని ,divorce, / widows డైరెక్ట్ గ సంప్ర దించండి. 95509 13919 (నో బ్రోకర్స్) [B-1284429]

42yrs, 2వ పెళ్ళి (1 పాప) ఏ బాదరబందీ లేని వరునికి మంచి ఆర్థిక స్థోమత గల ఏ బాదరబందీ లేని 2వ వధువు కావలెను. సెల్: 9704469413. [WA-5526]

## వరుడు కావలెను



కుల ఆస్తి పట్టింపు లేదు/మా వద్ద 1 కోటి నుండి 20 కోట్ల ప్రాపర్టీ గల జాబ్, వ్యాపారం, Govt. పెన్షనర్, 1వ, 2వ అన్ని వయస్సుల, అన్ని కులాల వారికి వధువులు కలరు. ఇల్లరికం ఒకే. త్వరగా కుదుర్చబడును. 9676096314 [HA-801308]

కమ్మ/50Y/విడో/GHMC లో జాబ్/18 Acres Land/19 Lac Income/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. 9030505826 [HA-821225]

వైశ్య/50Y/విడో/Govt చిన్న పిల్లల డాక్టర్/ Own Hospital/Medical Shop/25 Lac Income/ కోట్ల ప్రాపర్టీ Caste No Bar వరుడు కావలెను. 6304494883 [HA-821225]

కమ్మ/విడో/Govt Rtd Bank పెన్షనర్/ Shopping Mall/6L/- PM, పిల్లలు లేని వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. 7287079096 [HA-821225]

రెడ్డి/విడో/35Y/డిగ్రీ, 10 ఎకరాల పొలం, సొంత ఇల్లు కలిగి పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. ఆస్తి, కుల పట్టింపు లేదు. మీ ఫోటోలు వాట్సాప్‌లో పంపించండి. ఫోన్: 7729002402 [HA-15559]

SC మాల/B.Tech (EEE)/Govt. AEE/ ట్రాన్స్‌కో/14 లక్షలు PA/5'4" ఎత్తు/25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9676995093 [HA-15559]

రెడ్డి/విడో/35Y/డిగ్రీ 10 ఎకరాల పొలం సొంత ఇల్లు కలిగి పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చేయండి. 7729002402 [HA-15559]

రెండో పెళ్ళి/24Y&25Y&26Y&27Y&28Y&29Y&30Y&31Y&33Y&34Y&35Y&36Y&37Y&39Y&40Y&41Y&42Y&43Y&44Y&45Y&47Y&48Y&49Y&50/"మా సేవ" (Since 1998): Ph: 9291503949 [HA-15559]

రెండో పెళ్ళి/విడో/50Y/ఒంగోల్/Govt Job/ Own House (రెంట్స్) పిల్లలు లేని వెల్ సెటిల్ ఏ బాధర బందీలేని అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 8519803423 [HA-801308]

రెడ్డి:విడో/కుల, ఆస్తి, ప్రసక్తి లేదు/Age: 35/Qly: Degree, Job కలిగిన అందమైయిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయిన ఒకే) ఫోన్: 8074131208 [HA-801308]

రెడ్డి/ విడో/45Y/కుల, ఆస్తి పట్టింపు లేదు/Govt. Job & మంచి ప్రాపర్టీస్ గల వధువుకి వరుడు కావలెను (ఇల్లరికము ఒకే) అన్ని వయస్సులు వారికి 1st & 2nd మ్యారేజ్‌లు మా వద్ద కలవు. ఫోన్: 9063558878 [HA-801307]

రెడ్డి 2nd/ (కుల-ఆస్తి) పట్టింపు లేదు, Age: 32, డిగ్రీ/సొంత వ్యాపారం మంచి స్థిరాస్తి గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం) ఒకే. అన్ని వయస్సుల వారికి 1వ, 2వ సంబంధాలు కలవు. ఫోన్: 9059507176 [HA-801307]

SC హిందు మాదిగ/ఎకైక కుమార్తె/ B.Tech/ Govt. Asst. Exq. ఇంజినీర్/ఎలక్ట్రికల్ Dept/ 1 లక్ష PM/5'4"ఎత్తు/26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. 6305007091 [HA-15555]

SC హిందు మాల/B.Tech, NIT/C.Govt. ఆడిట్ ఆఫీసర్/ DGAF & C/12 Lakhs. PA/5'5"ఎత్తు/26 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9908222406 [HA-15555]

Christian (SC) Madiga Bride, Fair, age 27, 5'5", B.Tech, Working as D.A. in A.G. Office, Chennai. Salary 85,000/- p.m. Seeking Groom from same Caste in Central Govt job : 94906 44964 [B-1275392]

★★

6వేల నియోగి బ్రాహ్మణ 36 సం॥ 5'7", MBA, ప్రైవేట్ జాబ్, 50వేలు PM, అనూరాధ 2వ పాదం, కౌశికస గోత్రం వరుడుకు వధువు కావలెను. శాఖ, కట్నం ప్రసక్తి లేదు. 9885691115, 8125388109 [B-1190087]

BC-C క్రిస్టియన్ వయస్సు 36, 5'2"H, B.Tech. కంప్యూటర్స్, బ్యాంక్ మేనేజర్ వధువుకు వరుడు ఎంప్లాయి బ్యాంక్/సాఫ్ట్‌వేర్ కావలెను. మధ్య వర్తులు వద్దు. ✆ : 90301 10769 [R-1281602]

## వేదికలు

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-8212054]

అన్ని కులాల దేశ, విదేశ, డాక్టర్, సాఫ్ట్‌వేర్ & హై రిచ్, 1వ, 2వ లేటు వధూవరుల కోసం సంప్ర. హారతి మ్యారేజ్ బ్యూరో, హైదరాబాద్, ఫోన్: 8985913797 [HA-15559]

ఆర్యవైశ్య & అందరికీ (NRI) 1st&2nd పెళ్లిళ్ళు కుదుర్చబడును. Reg. Fee 2118/- నాలుగు గ్రూపులలో మీ ఫోటో & ప్రొఫైల్ లైఫ్ టైం పెట్టబడును. అమ్మాయిలకు కట్నం ప్రస్తావన లేని ప్రొఫైల్స్ కలవు. RK మ్యారేజ్ కన్సల్టెన్సీ-8332000801 [HA-801308]

Personal Service : సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్, లోకల్ అన్ని కులాలు, అన్ని ప్రాంతాల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, ✆ 70937 22724. [T-1434]

15రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. ✆ 94418 29644, 98490 58673, 94407 85888, 94936 61288 W. జిల్లాల వారీగా ఏజెంట్స్ కావలెను. [B-1096]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: (Chennia + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line
Telangana: (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line
* Color 25% Extra
గమనిక: ప్రకటనలపై 5% GST అదనం
అనంతపూర్-9912220718 | గుంటూరు - 9912220356
కర్నూలు - 9010825556 | విజయవాడ - 7995554534
YSR కడప - 9951602932 | తాడేపల్లిగూడెం-9912220558
తిరుపతి - 9912220586 | రాజమండ్రి - 9912220358
నెల్లూరు - 9951602861 | విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431 | శ్రీకాకుళం - 9912220343

# కళ్ల ముందే చదువుకోవడం ఆనందంగా ఉంది

**వైఎస్ జగన్ చొరవ వల్లే నంద్యాలలో మెడికల్ కాలేజీ**

**జిల్లాకొక కాలేజీ వల్ల ఎంతో మందికి ఊరట**

నంద్యాల మెడికల్ కళాశాల

మా ఆయన ఓ ప్రైవేటు కంపెనీలో చిన్న ఉద్యోగం చేస్తాడు. మాకు ఇద్దరు అమ్మాయిలు. పిల్లల చదువు కోసం మేము నంద్యాలకు వచ్చి స్థిరపడ్డాం. ఇద్దరమ్మాయిలను 10వ తరగతి వరకు స్థానికంగానే చదివించాం. ఇంటర్ కోసం పెద్దమ్మాయి సాయి వర్షితా రెడ్డిని విజయవాడకు పంపించాం. చదువు కోసం అమ్మాయిని అంత దూరం పంపించాలంటే చాలా బాధేసింది. ఎలా తింటుందో.. ఆరోగ్యం ఎలా ఉందో అనే బెంగ ఉండేది. రెండేళ్ల పాటు ఈ దిగులే. ఎంబీబీఎస్ కోసం అమ్మాయిని దూర ప్రాంతాలకు పంపించాల్సి వస్తుందేమోనని ఇద్దరం చాలా భయపడేవాళ్లం. అమ్మాయి కూడా చాలా టెన్షన్ పడింది. సీటు ఎక్కడ వస్తుందో.. ఐదేళ్ల పాటు ఇంటికి దూరంగా ఉండాల్సి వస్తుందేమోనని చాలా దిగులు చెందాం. ఎంబీబీఎస్ సీటు మాకు దగ్గరలో వస్తే బావుంటుందని ఆశపడ్డాం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన జిల్లాకొక మెడికల్ కళాశాలల్లో భాగంగా నంద్యాలలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటైంది. వైఎస్ జగన్ అన్న ముందు చూపువల్ల స్థానికంగానే మెడికల్ కళాశాల రావడంతో మా బాధలు తప్పాయి. అమ్మాయిని కళ్ల ముందే ఉంచుకుని చదివించుకుంటున్నందుకు ఆనందంగా ఉంది. ఈ ఏడాది ఫస్ట్ ఇయర్ ఇంటి నుంచే వెళ్తోంది. జగనన్నకు చాలా చాలా థ్యాంక్స్.

**- మహాలక్ష్మి, చింతకుంట,**

**ఆళ్లగడ్డ నియోజకవర్గం, నంద్యాల జిల్లా**

## జగనన్న నా కల నెరవేర్చారు



ఇంటర్ విజయవాడలో చదివే సమయంలో హెల్త్ పరంగా కొంచెం ఇబ్బంది పడ్డాను. అమ్మానాన్నల వద్ద ఇంట్లోనే ఉండి చదువుకునే అవకాశం ఉంటే బావుండేదనిపించేది. రెండేళ్లు ఎలాగో ఒకలా పూర్తి చేశాను. ఎంబీబీఎస్ అయినా ఇంటికి దగ్గరగా ఉండి చదవాలనుకున్నా. కర్నూలులో సీటు తెచ్చుకోవాలంటే చాలా కష్టం. జగనన్న ఆలోచన వల్ల నంద్యాలలో మెడికల్ కళాశాల రావడంతో నా కల నెరవేరింది. లేదంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. నాలా ఎంతో మంది విద్యార్థులకు జగనన్న నిర్ణయం వల్ల మేలు జరిగింది. హ్యాపీ బర్త్ డే టూ జగనన్నా..

- సాయి వర్షితారెడ్డి

**- సాక్షి, నంద్యాల**

# క్రైమ్ రైజింగ్ స్టేట్‌గా ఏపీ

- చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయి
- రాష్ట్రంలో దుస్థితిపై కేంద్ర హోం మంత్రి రాసిన లేఖ, కలెక్టర్ల కాన్ఫరెన్స్ నివేదికలే సాక్ష్యం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కల్యాణి ధ్వజం

**సాక్షి, విశాఖపట్నం:** రాష్ట్రాన్ని సన్‌రైజ్ స్టేట్‌గా మారుస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. 'క్రైమ్ రైజింగ్ స్టేట్'గా మార్చేశారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎవరికీ భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు పాలనలో హత్యలు, దాడులు, దౌర్జన్యాలు, మహిళలపై అఘాయిత్యాలు, భూకబ్జాలు, ఆర్థిక నేరాలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో వెల్లడించిన గణాంకాలతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సీఎం చంద్రబాబుకు రాసిన లేఖ ఇందుకు నిదర్శనమని చెప్పారు. కేంద్ర హోం శాఖ నివేదికలో సైతం ఏపీ పోలీసులు 36వ స్థానానికి పడిపోయారన్నారు. ఈ ఏడాది 1,458 మంది మహిళలపై లైంగికదాడులు జరిగాయని, 5,035 మందిపై వేధింపుల ఘటనలు చోటుచేసుకున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. 112 ఎమర్జెన్సీ నంబర్‌కు ఫోన్ చేస్తే దేశ సగటు స్పందన 18 నిమిషాలైతే.. ఏపీలో 25.50 నిమిషాలు తీసుకోవడం పోలీసు వ్యవస్థ తీరును బయటపెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు నివసిస్తున్న జిల్లాలోనే నేరాలు భారీగా పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని చెప్పారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడం వల్లే నేరస్తులు తప్పించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం వ్యాప్తిలో చంద్రబాబు పాలన దేశంలోనే నంబర్ వన్‌గా నిలుస్తోందని వరుదు కల్యాణి విమర్శించారు. అసాంఘిక కార్యకలాపాలన్నీ టీడీపీ నాయకులే చేస్తున్నారనడానికి రోజూ వెలుగులోకి వస్తున్న వార్తలే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో సగటున గంటకు ముగ్గురు మహిళలపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు. వీటిపై సమాధానం చెప్పే ధైర్యం హోం మంత్రి అనితకు ఉందా అని ప్రశ్నించారు. చివరకు మహిళను వేధించిన మంత్రి సంధ్యారాణి పీఏపైనా ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని హోం మంత్రి అనితను నిలదీశారు.

# షాడో సీఎంలా నారా లోకేశ్

- చంద్రబాబుకు స్కిల్ స్కాం కేసులో ఎందుకు క్లీన్‌చిట్ రావడం లేదు ?
- మంత్రి లోకేశ్ రెడ్‌బుక్‌ను నమ్ముతా అనడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం
- మంగళగిరి ఎయిమ్స్‌ను ప్రైవేటుపరం చేస్తారా ?
- మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్

**రాజమహేంద్రవరం సిటీ:** తన తండ్రిని అన్యాయంగా జైల్లో పెట్టారని మంత్రి లోకేశ్ అంటున్నారని.. మరి నేటికీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబుకు ఎందుకు క్లీన్‌చిట్ రావడం లేదని మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ ప్రశ్నించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నారా లోకేశ్ షాడో సీఎంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గత రెండు రోజుల పాటు మంత్రులు లోకేశ్, పవన్ కళ్యాణ్ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించారని, కానీ ప్రజలకు ఒరిగిందేమీలేదన్నారు. మద్యం సిండికేట్లు, పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్న రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు మంత్రి లోకేశ్ వత్తాసు పలుకుతున్నారని, పైగా అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం కాదని తాను రెడ్‌బుక్‌ను నమ్ముతాననడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నట్లు మంగళగిరిలో ఎయిమ్స్‌ను కూడా ప్రైవేట్ పరం చేస్తారా అని ప్రశ్నించారు. 15 ఏళ్ల తరువాత సీఎం పదవి గురించి ఆలోచిస్తానంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .. అప్పటి వరకు కాపు సామాజిక వర్గం ఓట్లు టీడీపీకి వేయించేలా కాంట్రాక్ట్ తీసుకున్నారా ? అని ప్రశ్నించారు. ఆయనకు ఉపాధి హామీ కూలీల కష్టాలు తెలియవని, ఉపాధి హామీ పథకంలో దేశంలోనే అత్యధికంగా మన రాష్ట్రంలో జాబ్‌కార్డులు పోతున్నా ఆయనకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. కాపు సామాజికవర్గం ఓట్ల కోసం మాత్రమే ఆయన ఆరాట పడుతున్నారని దుయ్యబట్టారు. మంత్రి లోకేశ్ రాజమండ్రి పర్యటనలో అడుగడుగునా వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే కనిపించాయన్నారు. గతంలో తాము పూర్తి చేసిన పనులకు లోకేశ్ ప్రారంభోత్సవాలు చేసి రిబ్బన్ కటింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ 18 నెలల పాలనలో ఏం చేశారో ప్రజలకు చెప్పాలని మాజీ ఎంపీ భరత్‌రామ్ డిమాండ్ చేశారు.

## ఇసుక ర్యాంపుల్లో అనధికార వసూళ్లు ఆపాలి

- నేటి నుంచి లారీల బంద్
- ఉమ్మడి పశ్చిమగోదావరి క్వారీ లారీ ఓనర్స్ యూనియన్ పిలుపు

మాట్లాడుతున్న లారీ ఓనర్స్ అసోసియేషన్ నేతలు

**సాక్షి, భీమవరం:** ఇసుక ర్యాంపుల్లో అనధికార వసూళ్లు ఆపి నిర్ణీత ధరకే ఇసుక లోడింగ్ చేయాలని, జరిమానాల పేరిట అధికారుల వేధింపులు ఆపాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్వారీ లారీ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నుంచి లారీలు బంద్ చేస్తున్నట్లు లారీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రావూరి రాజా తెలిపారు. శనివారం ఆయన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో రెండు వేల వరకు టిప్పర్లు ఉండగా, ర్యాంపుల్లో అక్రమాలు, మైనింగ్ అధికారుల తీరుతో లారీలు నడపలేక నష్టపోతున్నామని తెలిపారు. లోడింగ్ బిల్లులు ఇవ్వకుండా ర్యాంపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. కొవ్వూరు–పెరవలి మధ్య టాస్క్‌ఫోర్స్ అధికారుల పేరిట కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆదివారం నుంచి బంద్‌కు పిలుపునిచ్చామని, క్వారీ లారీ ఓనర్లు బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు కవురు నాగరాజు, వేంద్ర ప్రసాద్, గుబ్బల సురేష్, శ్యామ్ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ రావడం లేదంటూ మంత్రి దృష్టికి తీసుకువస్తున్న రైతు తోట సాయిబాబు

# మంత్రి నాదెండ్లకు సమస్యల సెగ

పలు సమస్యలపై నిలదీసిన రైతులు

**సాక్షి, నెట్‌వర్క్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలనకు వచ్చిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రైతుల నుంచి నిరసన సెగ తగిలింది. శనివారం ఆయన కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరులో పర్యటించారు. తోట్లవల్లూరు–ఉయ్యూరు ప్రధాన రహదారిపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. కౌలురైతు నాంచారయ్య పొలంలోని ధాన్యం నూర్పిడి పనులనూ చూశారు. తాను 3 ఎకరాలు కౌలుకి సాగు చేస్తున్నానని, మోంథా తుపానుతో పంట పాలు పోసుకునే దశలో మొత్తం దెబ్బతిందని, ఎకరానికి ఎన్ని బస్తాలు అవుతాయో కూడా తెలియని పరిస్థితి ఉందని మంత్రికి నాంచారయ్య చెప్పారు. అధిక వర్షాల కారణంగా 2 సార్లు వరినాట్లు వేయాల్సి వచ్చిందని, ఇప్పుడు కోత, కట్టేత, నూర్పిడి ఖర్చులు తడిసి మోపెడు అయ్యాయని, కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. పీఏసీఎస్ వద్ద నిర్వహించిన ధాన్యం రైతులతో ముఖాముఖీ కార్యక్రమంలో లంకల్లో కొంత మంది రైతులకు అన్నదాత సుఖీభవ రావడం లేదని, వైఎస్సార్ సీపీ హయాంలోనే అందరికీ రైతుభరోసా వచ్చిందని టీడీపీ నాయకుడు తోట సాయిబాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. దేవరపల్లికి చెందిన రైతు జొన్నల గురుప్రసాదరెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కమీషన్ బకాయిలు ఇప్పించాలని కోరారు. భద్రిరాజుపాలెంకు చెందిన తిరుమలరెడ్డి అనే రైతు మాట్లాడుతూ ఆర్ఎస్‌కేలో తేమశాతం చూసిన తరువాత మిల్లర్ దగ్గరకు వెళితే ఐదారు శాతం తేడా చూపిస్తున్నారని, సకాలంలో గోనె సంచులు కూడా ఇవ్వటం లేదని మండిపడ్డారు. కేంద్రం నిధులు విడుదల చేయగానే రైతులకు తుపాను పరిహారం అందిస్తామని మంత్రి నాదెండ్ల చెప్పారు.

## నేను మాట్లాడితే ఒక సమస్య... మాట్లాడకపోతే మరో సమస్య

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

**పెరవలి:** తాను మాట్లాడితే ఒక సమస్య.. మాట్లాడకపోతే మరో సమస్యగా ఉందని, ఏం చెప్పినా ఇబ్బందిగానే ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా పెరవలిలో శనివారం అమరజీవి జలధార శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ లక్ష్యంగా పరోక్షంగా పలు సందర్భాల్లో నోరు పారేసుకున్నారు. 'వైఎస్సార్ సీపీ గూండాలు రెచ్చిపోయి మాట్లాడితే తాట తీస్తా' అంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఎవరి బెదిరింపులకు భయపడేది లేదన్నారు. 'అధికారంలో ఉన్నప్పుడే ఏం పీకలేదు. ఇప్పుడేం చేస్తారు?' అంటూ అధికార దర్పాన్ని ప్రదర్శించారు. కాగా, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణవిధానంలో బాధ్యులైన వారిని ఎవరినీ వదిలేదిలేదంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెచ్చరించిన నేపథ్యంలో పవన్ బెదిరింపుల రాజకీయంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని పలువురు సభా ప్రాంగణంలోనే వ్యాఖ్యానించడం గమనార్హం. ప్రసంగం యావత్తూ రాజకీయ ఆవేశానికి పరిమితమయ్యింది తప్ప, ప్రజలకు ఉపయోగపడే పాలనా దృక్పథం కనిపించకపోవడంపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావును వేదికపై వెనుక సీటులో కూర్చోబెట్టడంపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జగనన్న చొరవతో నాకు సీటొచ్చింది

మా నాన్న చాన్నాళ్ల క్రితం చనిపోయారు. అమ్మ కష్టపడి నన్ను చదివిస్తోంది. నాకొచ్చిన ర్యాంకుకు మా ఊళ్లో సీటు రాదు. కొత్తగా జగనన్న మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రంలో సీట్ల సంఖ్య పెరిగి, నాకు గత ఏడాది ఎంబీబీఎస్ సీటు వచ్చింది. తద్వారా నా లాంటి పేద విద్యార్థులకు వైద్య విద్య చదివే అవకాశం దక్కింది. పాడేరులో మంచి వాతావరణంలో వైద్య కళాశాలను నిర్మించారు. చాలా బాగుంది. ఇక్కడ అధునాతన సదుపాయాలు కల్పించారు. ఇందుకు కృషి చేసిన వైఎస్ జగన్ అన్నకు కృతజ్ఞతలు. ఎందరో పేదలకు వైద్య విద్యను అందించిన ఆయనకు మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు.

- చల్ల అభినయ, పేరేచర్ల, గుంటూరు జిల్లా

# గిరిజనులకు వరం

## రూ. 500 కోట్లతో పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీ

## గిరిజనులకు చేరువైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

వెనుకబడిన గిరిజన ప్రాంతంలో గిరిజనులకు కార్పొరేట్ స్థాయి ఉన్నత వైద్యం అందించాలనే లక్ష్యంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాడేరులో ఏర్పాటు చేసిన వైద్య కళాశాల ఎందరో విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసింది. రూ.500 కోట్లతో ఈ కళాశాల నిర్మాణం చేపట్టారు. పాడేరు ప్రాంతీయ ఆస్పత్రిని జిల్లా సర్వజన ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని సౌకర్యాలను కల్పించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ పోస్టును భర్తీ చేయడంతో పాటు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య సిబ్బంది, టెక్నికల్ సిబ్బందిని నియమించి జిల్లా సర్వజన ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేశారు. ఎన్నికల అనంతరం జాతీయ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధులు కళాశాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫలితంగా 50 సీట్లతో గత ఏడాది వైద్య కళాశాల ప్రారంభమైంది. ఈ ఏడాది కూడా 50 మంది వైద్య విద్యార్థులతో రెండవ బ్యాచ్ క్లాసులు జరుగుతున్నాయి. ప్రభుత్వ నిర్వాకం వల్ల మరో 50 సీట్లు ఈ ఏడాది రాకుండా పోయాయి. ప్రస్తుతం మొదటి, రెండవ ఏడాది విద్యార్థులు 100 మందితో పాడేరు ప్రభుత్వ మెడికల్ కళాశాల కళకళలాడుతోంది. ఈ కళాశాల ఇక్కడ ఏర్పాటు చేయబట్టే.. ఎంబీబీఎస్ సీట్లు పెరిగి తన లాంటి వారెందరికో సీట్లు వచ్చాయని ఎంతో మంది విదార్థులు కొనియాడుతున్నారు. తమకు మంచి వైద్యం అందుతోందని అటు గిరిజనులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

పాడేరు మెడికల్ కాలేజీ

## అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌కు 'ఒసే బాలమ్మ'

### దర్శకుడు రమణ్ నిమ్మల వెల్లడి

సాక్షి, అమరావతి: అమెరికాలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక 'సన్‌డ్యాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్' 2026 షార్ట్ ఫిల్మ్ పోటీలకు 'ఒసే బాలమ్మ' లఘు చిత్రం ఎంపికైనట్టు చిత్ర రచయిత, దర్శకుడు రమణ్ నిమ్మల వెల్లడించారు. శనివారం విజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా 11,480 చిత్రాలు ఈ ఫెస్టివల్‌కు ఎంట్రీ (దరఖాస్తు)లు పంపగా కేవలం 54 చిత్రాలనే నిర్వాహకులు ఎంపిక చేశారని, వాటిలో మన తెలుగు రాష్ట్రాల నుంచి తొలిసారిగా 'ఒసే బాలమ్మ' చిత్రం ఎంపికైందని ఆయన వివరించారు. కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన తన తల్లిదండ్రులు అమెరికాలో స్థిరపడ్డారని, తాను న్యూయార్క్ కొలంబియా యూనివర్సిటీలో ఎంఎఫ్ఏ చదువుతున్నానని తెలిపారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో వృద్ధురాలైన యజమాని (మణి కేఎల్‌కే), ఆమె పనిమనిషి (ధనలక్ష్మి బండ్లమూడి) మధ్య ఉండే ఆత్మీయ బంధాన్ని ఇతి వృత్తంగా తీసుకుని ఈ చిత్ర కథను రాసుకున్నట్లు రమణ్ వివరించారు. త్వరలోనే పూర్తి స్థాయిలో అమెరికా-భారత్ సంప్రదాయాల కలయికతో ఓ చిత్రాన్ని నిర్మించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## నేడు డాక్టర్ వైఎస్సార్ స్మృతి మందిరం ప్రారంభం

- యానాం నియోజకవర్గానికి వైఎస్సార్ చేసిన మేలుకు కృతజ్ఞతగా నిర్మాణం
- పుదుచ్చేరి ప్రభుత్వ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు వెల్లడి

యానాం: కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి పరిధిలోని యానాం నియోజకవర్గానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన మేలుకు కృతజ్ఞతగా ఆయన పేరిట మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు డాక్టర్ వైఎస్సార్ స్మృతి మందిరాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఢిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న ఆయన యానాం యర్రా గార్డెన్స్‌లోని తన నివాసం ఎదురుగా సొంత నిధులతో దీన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.లక్షలు వెచ్చించి స్థలం కొనుగోలు చేశారు. రూ.కోటి పైగా ఖర్చుతో రెండంతస్తుల్లో నిర్మించిన వైఎస్సార్ స్మృతి మందిరాన్ని ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఆదివారం నాటికి 36 ఏళ్లవుతోందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని.. వైఎస్సార్ స్మృతి మందిరం, గోవుల నిలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. యానాం నియోజకవర్గానికి వైఎస్సార్ చేసిన మేలును వివరించారు.



యానాంలో నిర్మించిన వైఎస్సార్ స్మృతి మందిరం
(ఇన్‌సెట్‌లో) స్మృతి మందిరంలో నెలకొల్పనున్న వైఎస్సార్ విగ్రహం

## ఆత్మహత్యా..? జారి పడ్డారా..?

- రైలు నుంచి జారిపడిన నవ దంపతుల మృతిపై అనుమానాలు
- ఇద్దరూ రైలులో గొడవ పడుతుండగా వీడియో తీసిన తోటి ప్రయాణికులు

సింహాచలం, భవాని (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్: నవ దంపతుల మృతి పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి రైల్వేస్టేషన్ శివారులో గురువారం అర్ధరాత్రి మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి నవ దంపతులు కోరాడ సింహాచలం (25), కొంగరపు భవాని(19) మృతి చెందారు. చనిపోవడానికి ముందు రైలులో సింహాచలం, భవాని ఏదో విషయంపై గొడవ పడుతుండగా, తోటి ప్రయాణికులు తీసిన వీడియో వైరల్ అవుతోంది. దీంతో గొడవ జరిగిన తర్వాతే భార్యాభర్తలిద్దరూ రైలు నుంచి కిందపడపోయారని తెలుస్తోంది. ముందుగా నిర్ణయించుకొని ఆత్మహత్య చేసుకున్నారా.? లేదా భార్యను సముదాయిస్తున్న క్రమంలో ఇద్దరూ కలిసి జారి పడ్డారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీడియో ఎవరు చిత్రీకరించారనే దానిపై రైల్వే పోలీసులు ఆరా తీస్తున్నారు.

**పుట్టింటికి వెళుతున్న క్రమంలో..**

ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం రావులపల్లి గ్రామానికి చెందిన కోరాడ సింహాచలం, విజయనగరం జిల్లా జీఎం.వలస మండలం అంకవరం గ్రామానికి చెందిన కొంగరపు భవానికి అక్టోబర్ 24న వివాహం జరిగింది. దంపతులిద్దరూ హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట ప్రాంతంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్నారు. సింహాచలం ఎంఎస్సీ పూర్తిచేసి ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇంటర్ వరకు చదివిన భవాని కూడా ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. భవాని తల్లి వైజాగ్‌లో ఉన్నందున ఆమెను చూడటానికి ఇద్దరూ గురువారం రాత్రి 8 గంటల సమయంలో సికింద్రాబాద్‌లో మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కారు. రైలు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి రైల్వే స్టేషన్ పరిధిలోకి రాగానే దంపతులిద్దరూ రైలు నుంచి జారిపడిపోయారు. గమనించిన ట్రాక్‌మెన్ రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. మృతదేహాలను భువనగిరి ఏరియా ఆస్పత్రికి తీసుకొచ్చి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతులిద్దరికీ పెళ్లికాక ముందే బంధుత్వం ఉంది.

## బీసీలకు తొలి శత్రువు కాంగ్రెస్సే

### ఎస్సీ, ఎస్టీలు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యం: జస్టిస్ ఈశ్వరయ్య



సాక్షి, హైదరాబాద్: వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకుంటున్న తొలి శత్రువు కాంగ్రెస్ పార్టీ అని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్, ఉమ్మడి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య విమర్శించారు. ప్రస్తుతం పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డుగా ఉన్నది బీజేపీ అయితే, బీసీలకు పూర్తిగా వ్యతిరేక వైఖరితో ఉన్నది బీఆర్ఎస్ పార్టీ అని వ్యాఖ్యానించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అత్యంత తక్కువకు కుదిస్తే... గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యంగా పోరాడి అత్యధిక స్థానాల్లో విజయం సాధించారన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల జనాభా దాదాపు 87 శాతం ఉంటే... పంచాయతీ ఎన్నికల్లో 82 శాతం సీట్లు ఈ మూడు వర్గాలే కైవసం చేసుకోవడం శుభపరిణామమన్నారు. తాజాగా గెలిచిన సర్పంచుల్లో బీసీలు 51శాతం ఉంటే, ఎస్సీలు 21శాతం, ఎస్టీలు 7శాతం ఉన్నారని, మరో 5శాతం సీట్లు ఎస్సీ, ఎస్టీలు జనరల్ స్థానాల్లో గెలుపొందారన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయని సీఎం రేవంత్‌రెడ్డికి రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీలు తగిన బుద్ధి చెప్పారన్నారు. బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి.చిరంజీవులు మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించొద్దని డిమాండ్ చేశారు. పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా బీజేపీ నిలిచిందని చెప్పారు.

## బాలికపై నలుగురు యువకుల లైంగిక దాడి

- గుంటూరు జిల్లా మంగళగిరిలో రాత్రివేళ ఘటన
- రైల్వేస్టేషన్‌లో ఉండగా ఆటోలో తీసుకెళ్లిన వైనం

మంగళగిరి టౌన్: బాలిక (16)పై నలుగురు యువకులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు.. రెండు రోజుల కిందట రాత్రి సమయంలో మంగళగిరికి చెందిన బాలిక రైల్వే స్టేషన్‌కు వచ్చింది. అదే సమయంలో నలుగురు యువకులు అక్కడకు చేరుకున్నారు. బాలికతో మాట కలిపి ఆటోలో ఎక్కించుకుని పట్టణ శివారు ప్రాంతానికి తీసుకుని వెళ్లి లైంగికదాడికి పాల్పడ్డారు. బాలిక ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తల్లికి తెలియజేసింది. దీంతో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు... నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు తాడేపల్లికి చెందినవారు కాగా ఇద్దరు విజయవాడ వారుగా ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. బాలికను శనివారం ఎయిమ్స్‌కు తీసుకెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించారు. అనంతరం మహిళా పోలీసుల సాయంతో హోమ్‌కు తరలించారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

మళ్ళీ వచ్చేది
జగనన్నే

జననేత జగనన్నకు
జన్మదిన శుభాకాంక్షలు
నిమ్మకాయల రాజనారాయణ
మామిడి రాము
మారంరెడ్డి భాస్కర్‌రెడ్డి
మారంరెడ్డి కోటేశ్వరి
W/o భాస్కర్‌రెడ్డి
యర్రం హనిమిరెడ్డి
పల్లపు మహేష్‌బాబు
యర్రెడ్ల వెంకటేష్ రెడ్డి
ఈమని రాఘవరెడ్డి
చదలవాడ వేణుబాబు
తియ్యగూర కోటిరెడ్డి
కొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి
మొండితోక శ్రీనివాసరావు
మెట్టు వెంకటప్పారెడ్డి

## క్లుప్తంగా

### ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**తాడికొండ:** రాయపూడిలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం అధికారులు, సిబ్బంది ఆనందోత్సాహాల మధ్య సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అడిషనల్ కమిషనర్ ఏ.భార్గవతేజ్, ఆఫీస్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ వల్లభనేని శ్రీనివాసరావు, సీఆర్డీయే పీజీఎంసీ పలు విభాగాల ముఖ్య అధికారులు పాల్గొనగా కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ కరోల్స్, కేక్ కటింగ్, క్రిస్మస్ పాటల ఆలాపన నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ వేడుకలలో భాగంగా నిర్వహించిన పలు కార్యక్రమాలకు సంబంధించి విజేతలకు బహుమతులు అందజేశారు.

### విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

**ఈగల్ టీమ్ చీఫ్ రవికృష్ణ**

**మంగళగిరిటౌన్:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తూ ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ అన్నారు. మంగళగిరి మండలం ఆత్మకూరులో ఉన్న నిర్మల హైస్కూల్ (సీబీఎస్ఈ)లో శనివారం స్పోర్ట్స్–ఓ–మేనియా క్రీడోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రవికృష్ణ మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న పిల్లలందరిలో మంచి ప్రతిభ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపిస్తోందని స్పష్టం చేశారు. విద్యార్థి దశలో తప్పుదారి పట్టకుండా ఎప్పటికప్పుడు పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలు క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం మత్తుపదార్థాల నిర్మూలనపై పోస్టర్లను ఆవిష్కరించారు. స్కూల్ యాజమాన్యం ఆకె రవికృష్ణను సత్కరించి మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డిప్యూటీ డీఈఓ శాంతకుమారి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవినాయుడు, పాఠశాల యాజమాన్యం రెవ.సిస్టర్ డాక్టర్ షోభ్రిలు, మేరి ఫ్రాన్సిస్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఐదు స్క్రబ్ టైఫస్ కేసులు

**తెనాలిఅర్బన్:** తెనాలి రెవెన్యూ డివిజన్‌ను స్క్రబ్ టైఫస్ వ్యాధి వణికిస్తుంది. ప్రతి రోజు తెనాలి జిల్లా వైద్యశాలకు ఐదు నుంచి 10 మందికి అనుమానితులు వచ్చి చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు సుమారు 26 మంది చికిత్స పొందారు. శనివారం నూతనంగా ఐదుగురికి నిర్ధారణ అయినట్లు సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. ప్రస్తుతం 10 మంది జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

### దుర్గమ్మకు పలువురు భక్తుల విరాళాలు

**ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న ఉచిత ప్రసాద వితరణ, అన్నదానం, గోసంరక్షణకు భక్తులు విరివిగా విరాళాలు అందించారు. విజయవాడ మధురానగర్‌కు చెందిన డి.శ్రీనివాస ప్రసాద్ కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఆలయ అధికారులను కలిసి ఉచిత ప్రసాద వితరణకు రూ.లక్ష విరాళంగా అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యుడు అవ్వారు బుల్లబ్బాయ్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

**అన్నదానానికి రూ.లక్ష విరాళం**

అమ్మవారి అన్నప్రసాద వితరణకు చెన్నైకు చెందిన ఎం.బాబ్జి రూ.లక్ష విరాళాన్ని ఆలయ అధికారికి అందజేశారు. విజయవాడ ఇస్లాంపేటకు చెందిన కె.వి.మోహనరావు దంపతులు దుర్గమ్మ గోసంరక్షణ పథకానికి రూ.1,00,005 విరాళాన్ని ఆలయ అధికారికి అందజేశారు. అనంతరం దాతలకు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనం, అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.

# గుంటూరు జిల్లా పసుపు రైతులకు దక్కిన భరోసా

- వైఎస్ జగన్ ప్రభుత్వంలో బీమా కేటగిరీ మార్పుతో పసుపు రైతులకు పరిహారం అదే తొలిసారి
- ఎకరాకు రూ.58 వేల చొప్పున అందిన పరిహారం
- కొల్లిపర మండలంలోనే రూ.10 కోట్ల వరకు దక్కిన బీమా

దున్నిన చేలో పసుపు తీస్తున్న కూలీలు (ఫైల్)

**తెనాలి:** భారతీయులు శుభప్రదంగా భావించే పసుపు పంట సాగుచేసే రైతులకు ఏటా కష్టాల కడగండ్లు ఎదురయ్యేవి. ఆటుపోట్ల మధ్య సంప్రదాయంగా పసుపు సాగుచేసే రైతులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో భరోసా దక్కింది. మార్కెట్ ధర పతనమైనపుడు మద్దతు ధరకు కొనుగోలు చేయటమే కాదు, ఉచిత బీమాతో అధికవర్షాలతో దెబ్బతిన్న పంటకు భారీ పరిహారం అందించారు నాటి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి.

**తీవ్ర నిరాశలో ఉన్న రైతులకు..**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పసుపు పంటను 13 వేల ఎకరాల విస్తీర్ణంలో సాగుచేస్తుంటారు. ఏటా 35 వేల టన్నుల వరకు దిగుబడి వస్తోంది. ఎకరాకు కనీసం రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి పెడుతున్నారు. పంట చేతికొచ్చేసరికి మార్కెట్ మాయాజాలం నిరాశపరుస్తోంది. ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పసుపు పంటకు నష్టపరిహారం సంగతి దేవుడెరుగు! అన్నట్టుగా ఉండేది. ఇలాంటి నేపథ్యంలో జిల్లాలో 2021–22 ఖరీఫ్ సీజనులో సాగుచేసిన పసుపు పైరు అధికవర్షాలు, వరదలకు దెబ్బతింది. ఎప్పటిలాగే పరిహారం రాదనుకుని తీవ్ర నిరాశలో ఉండిపోయారు. ఆ సమయంలో జిల్లాలోని దాదాపు 9వేల మంది పసుపు రైతులకు నాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీమా పరిహారం అందించింది. ఎకరాకు రూ.52,800 చొప్పున, లంక గ్రామాల్లో రూ.75 వేల వరకు అందటంతో రైతులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. రెండుమూడేళ్లకోసారి ప్రకృతి విపత్తులకు పసుపు దెబ్బతినటం సాధారణమే అయినా, బీమా పరిహారం అందటం అదే తొలిసారి. అదికూడా ఎకరాకు భారీ మొత్తం రావటంతో రైతుల ఆనందం అంతా ఇంతా కాదు. పసుపు విస్తీర్ణం ఎక్కువగా ఉండే కొల్లిపర మండల రైతులకు దాదాపు రూ.10 కోట్ల వరకు బీమా డబ్బులు అందాయి. అంతేకాదు...మార్కెట్ ధరల మాంద్యం ఫలితంగా రైతుల దగ్గరే నిల్వ ఉండిపోయిన పసుపు పంటను క్వింటాలుకు రూ.6,850 చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేయటం మరో విశేషం! అప్పట్లో క్వింటాలు ధర రూ.5 వేలకు పతనమైంది. ఇంతగా తమను ఆదుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రైతులు ధన్యవాదాలు చెబుతున్నారు.

**జగన్ దేవుడిలా ఆదుకున్నారు...**

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వరదలకు అరెకరంలో పసుపు పంట దెబ్బతింది. అధికారులు వచ్చి, పంట నష్టం లెక్కించి 45 రోజుల్లోనే రూ.40 వేల బీమా పరిహారం అందించారు. అలాగే మినుము పంటకు ఎకరాకు రూ.7 వేల చొప్పున పరిహారం ఇచ్చారు. ప్రభుత్వమే ఉచితంగా బీమా చేసింది. చేసిన మేలును మరువలేను.

– జొన్నల శ్రీనివాసరెడ్డి, రైతు, గుదిబండివారిపాలెం, గుంటూరు జిల్లా

**వరుసగా రెండేళ్లు బీమా పరిహారం ఇచ్చారు...**

లంకల్లో ఏడెకరాల్లో పసుపు సాగు చేశాను. వరదలకు దెబ్బతిన్నప్పుడు ఉచిత బీమాతో జగన్ ప్రభుత్వం ఎకరాకు రూ.75 వేల చొప్పున పరిహారం అందించింది. అంతకుముందు ఏడాది కూడా ఈ–క్రాప్ చేసి, బీమాతో నష్టపోయిన పసుపుకు రూ.2.50 లక్షల పరిహారం ఇచ్చింది. అంతకుముందెన్నడూ పసుపుకు బీమా పరిహారం అందుకోలేదు.

– భీమవరపు వెంకటరెడ్డి, కౌలురైతు, కొల్లిపర, గుంటూరు జిల్లా

**అరటికి కూడా పరిహారం ఇచ్చారు...**

నేను పసుపు, అరటి సాగుచేస్తుంటాను. కొంత సొంత పొలం, మరికొంత కౌలుసాగు. జగన్ ప్రభుత్వంలో వరదలకు పంటలు దెబ్బతిన్నపుడు పసుపుకు రూ.లక్షల బీమా పరిహారం అందింది. అరటికి ఎకరాకు రూ.50 వేల చొప్పున అందజేశారు. మాకు బీమాను ఉచితంగానే ప్రభుత్వం చేసింది. ఆనాటి మేలును ఎప్పటికీ గుర్తుంచుకుంటాను.

– ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి, గుదిబండివారిపాలెం

## తాడిపత్రి జ్ఞానమ్మ సేవలు ఎనలేనివి

**కార్డినల్ పూల అంథోని(అగ్రపీఠాధిపతి, హైదరాబాద్) జ్ఞానమ్మ మ్యూజియం ప్రారంభం**

**ఫిరంగిపురం:** దైవ సేవకురాలు తాడిపత్రి జ్ఞానమ్మ బాలికలకు చేసిన సేవలు ఎనలేనివని కార్డినల్ పూల అంథోని(అగ్రపీఠాధిపతి, హైదరాబాద్) అన్నారు. ఫిరంగిపురంలోని బాల ఏసు దేవాలయ ప్రాంగణంలో సెయింట్ ఆన్స్ సంస్థ స్థాపకురాలు తాడిపత్రి జ్ఞానమ్మ 150వ వర్ధంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఆమె జీవిత చరిత్రను తెలిపేలా ఏర్పాటు చేసిన మ్యూజియాన్ని కార్డినల్ పూల అంథోని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుంటూరు మేత్రాసన గురువులు చిన్నాబత్తిని భాగ్యయ్య మాట్లాడుతూ దైవంపై విశ్వాసంతో జ్ఞానమ్మ జీవించారని చెప్పారు. అదేవిశ్వాసంతో బాలికలకు సేవ చేయాలనే తలంపుతో సేవా సంస్థను స్థాపించి సేవలు అందించారన్నారు. సెయింట్ ఆన్స్ సంస్థల మదర్ జనరల్ పైరెడ్డి అంతోనమ్మ మాట్లాడుతూ ఏ లక్ష్యాలతో తాడిపత్రి జ్ఞానమ్మ సంస్థను స్థాపించారో అదే లక్ష్యాలతో సంస్థను ముందుకు నడిపిస్తామన్నారు. పలుప్రాంతాల నుంచి వచ్చిన మేత్రానులు, మేత్రాసన గురువులు, గురువుల ఆధ్వర్యంలో దివ్యపూజాబలి నిర్వహించారు. జూబిలి స్మారక గ్రంథాన్ని ఆవిష్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. జ్ఞానమ్మ డాక్యుమెంటరీ ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్థకు చెందిన పలు ప్రాంతాల నుంచి వచ్చిన మఠకన్యా స్త్రీలు, పూర్వవిద్యార్థులు, కథోళిక క్రైస్తవులు పాల్గొన్నారు.

## భారతదేశ భవిష్యత్ యువతదే..

**మంత్రి రాంప్రసాద్ రెడ్డి**



**తాడేపల్లి రూరల్:** తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న యువ–2025 శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, రానున్న కాలంలో ప్రపంచాన్ని శాసించే శక్తి దేశ యువతదే అని అన్నారు. స్వామి వివేకానంద ఆశయాలతో యువతకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు స్ఫూర్తిదాయక కార్యక్రమాలు అవసరమని స్పష్టం చేశారు. రాజధానిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం జరగనుందని వివరించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అనంతరం ప్రతిభ కనబర్చిన యువతకు మంత్రి బహుమతులు ప్రదానం చేశారు.

## బీచ్ వాలీబాల్ పోటీల విజేత పశ్చిమ గోదావరి జట్టు

బీచ్ వాలీబాల్ అండర్–17 విభాగంలో మొదటి స్థానంలో నిలిచిన పశ్చిమ గోదావరి జట్టు

**బాపట్ల:** బాపట్ల మండలం సూర్యలంకలో జరిగిన రాష్ట్రస్థాయి 69వ ఎస్‌జీఎఫ్ అండర్–17 బీచ్ వాలీబాల్ పోటీల్లో బాలుర విభాగంలో పశ్చిమ గోదావరి జిల్లా జట్టు మొదటిస్థానంలో నిలిచింది. శుక్ర, శనివారాలలో జరిగిన పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో మొదటి స్థానంలో పశ్చిమగోదావరి, ద్వితీయ స్థానంలో కృష్ణా, తృతీయస్థానంలో విజయనగరం, నాలుగో స్థానంలో నెల్లూరు జట్లు నిలిచాయి. బాలికల విభాగంలో మొదటి స్థానం కడప, రెండో స్థానం తూర్పుగోదావరి, తృతీయ గుంటూరు, నాలుగో స్థానం విజయనగరం, అండర్ 14 బాలుర విభాగంలో మొదటి స్థానంలో విజయనగరం, రెండో స్థానంలో చిత్తూరు, మూడో స్థానంలో కర్నూల్, నాలుగు శ్రీకాకుళం, బాలికల విభాగం అండర్–14లో మొదటి స్థానంలో గుంటూరు, రెండో స్థానంలో తూర్పుగోదావరి, మూడో స్థానంలో శ్రీకాకుళం, నాలుగో స్థానంలో కడప, అండర్–19 విభాగం బాలురలో మొదటి స్థానంలో నెల్లూరు, రెండో స్థానంలో పశ్చిమగోదావరి, మూడో విభాగం విజయనగరం, నాలుగో స్థానంలో కృష్ణా, 19 బాలికల విభాగంలో మొదటి స్థానంలో కృష్ణా, రెండో స్థానంలో కడప, మూడో స్థానంలో చిత్తూరు, నాలుగోస్థానంలో కర్నూల్ విద్యార్థులు నిలిచారు. పోటీల విజేతలను జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు యు.వి.సుధారాణి, గుంటూరు జిల్లా స్కూలుగేమ్స్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, స్టేట్ అడ్జ్వైజర్లు రజనినాయక్, శిరీష, పీడీలు పాల్గొన్నారు.

## బండరాళ్లు మోపి వ్యక్తి హత్య

- తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు
- వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హత్యకు గురైన ఇళ్ల చెరువు వెంకట్ (ఫైల్)

**తాడేపల్లి రూరల్:** బండరాళ్లు మోపి వ్యక్తిని హత్య చేసిన ఘటన శనివారం తాడేపల్లిలో ఘటన చోటుచేసుకుంది. వివరాలు.. తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంజిరెడ్డి కాలనీ, కొలనుకొండ గ్రామాలను కలిపే రహదారిలో పంట పొలాల మధ్యలో మృతదేహం ఉన్నట్లు ఓ రైతు గుర్తించి తాడేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి ఆటోడ్రైవర్ ఇళ్లచెరువు వెంకట్(30)గా గుర్తించారు. వెంకట్ బ్రహ్మానందపురంలో నివాసముంటున్నాడని, అంజిరెడ్డి కాలనీలో రెండో భార్య ఉంటోందని స్థానికుల ద్వారా గుర్తించారు. అంజిరెడ్డి కాలనీకి సమీపంలో ఈ హత్య జరగడంతో అక్కడే నివసిస్తున్న వెంకట్ రెండవ భార్య శిరీషకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వెళ్లి మృతిచెందిన వ్యక్తి వెంకట్ అని పోలీసులకు తెలిపింది. ఆమె మొదటి భార్య సాయిదుర్గకు సమాచారం ఇచ్చింది. మొదటి భార్య ఘటనా స్థలానికి తన ఇద్దరు ఆడపిల్లలతో కలసి వచ్చి భర్త మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. ఘటనా స్థలానికి గుంటూరు నుంచి వచ్చిన వెంకట్ తండ్రి వెంకటేశ్వర్లు తమ కొడుకుని గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా కొట్టి, తలపై రాయిమోపి చంపినట్లు ఫిర్యాదు చేశాడు. వెంకట్ రెండవ భార్య విషయంలో మొదటి భార్య వెంకట్‌తో గొడవ పడింది. అనంతరం ఆమె దగ్గరకు వెళ్లనని వెంకట్ చెప్పినట్లు తెలియవచ్చింది. రెండవ భార్య శిరీష నా భర్తను అంజిరెడ్డి కాలనీకి చెందిన వారే పాత కక్షలు మనసులో పెట్టుకుని హత్యచేశారని, గతంలో నా భర్తను, నన్ను చంపడానికి ప్రయత్నించిన ఆ ముగ్గురే ఈ దారుణానికి ఒడిగట్టారని, వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించాలని ఆమె డిమాండ్ చేసింది. ఇదే క్రమంలో మొదటి భార్య సాయిదుర్గ, రెండవ భార్యగా చెప్పుకుంటున్న శిరీషనే ఈ హత్య చేయించిందని ఆరోపిస్తోంది.

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు....**

వెంకట్ తండ్రి దగ్గర ఫిర్యాదు అందుకున్న తాడేపల్లి సీఐ వీరేంద్ర విచారణ చేపట్టారు. పోలీసులు ఇప్పటికే నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. గురువారం రాత్రి వెంకట్ రెండవ భార్య దగ్గర నుండి మొదటి భార్య దగ్గరకు వెళుతుండగా మార్గం మధ్యలో నడిరోడ్డుపై పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కొంత మంది యువకులతో ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణ నేపథ్యంలో వెంకట్‌ను హత్యచేసినట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసుల అదుపులో ఉన్నవారిలో ఇద్దరు వెంకట్‌ను హత్యచేయగా మరో ఇద్దరు అడ్డుకున్నట్లు తెలియవచ్చింది. హత్య జరిగిన సమయంలో ఆ బర్త్‌డే పార్టీలో మొత్తం ఏడుగురు ఉన్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

### ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే

## బిల్లును వెనక్కి తీసుకోవాలి

- ఏపీ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి హరిబాబు
- జీఓ కాపీలు దహనం

జీవో కాపీలను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

**తాడేపల్లి రూరల్:** గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు డిమాండ్ చేశారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని చిర్రావూరులో ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లును వ్యతిరేకిస్తూ రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు బిల్లుల ప్రతులను శనివారం దహనం చేశారు. హరిబాబు మాట్లాడుతూ 2025లో అప్పటి యూపీఏ ప్రభుత్వానికి వామపక్ష పార్టీలు మద్దతునిచ్చి గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదల కడుపుకొట్టే విధంగా ఉపాధి హామీ పథకం నిధులను పక్కదారి పట్టించడమేకాకుండా, బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకుండా గ్రామీణ పేదలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జి.అప్పలస్వామి, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, బొప్పన గోపాలరావు, కౌలు రైతు సంఘం నాయకులు పల్లపాటి సుబ్బారావు, అడప సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లిలో...**

ఎంటీఎంసీ పరిధిలోని ఉండవల్లి సుందరయ్య చౌక్ వద్ద మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం పేరును మార్పు చేయవద్దని నిరసన వ్యక్తం చేసి, జీవో కాపీలను దహనం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు ఈశ్వర్‌రెడ్డి, వీరాస్వామి, కోటేశ్వరరావు, గాంధీ, రామారావు, వెంకటేశ్వరరావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సారధి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యతా క్రమంలో అర్జీల పరిష్కారం

**సీఆర్డీయే కమిషనర్ కె కన్నబాబు**

రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ కన్నబాబు

**తాడికొండ:** అర్జీలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఎ.భార్గవతేజ్‌లు అర్జీదారులకు హామీ ఇచ్చారు. రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడిలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం 'గ్రీవెన్స్ డే' నిర్వహించారు. అర్జీలను కమిషనర్ కె కన్నబాబు, అడిషనల్ కమిషనర్ ఏ భార్గవతేజ్‌లు స్వీకరించారు. గ్రామకంఠాలు, ఎల్పీఎస్ లే అవుట్లు, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ తదితర సమస్యలపై పలువురు అర్జీలు అందజేశారు. అర్జీదారులు తెలియజేసిన పలు ఫిర్యాదులకు అధికారులు అక్కడికక్కడే పరిష్కారం చూపగా మిగిలినవి కూడా సత్వరమే పరిష్కరించాలని, అలసత్వం వద్దని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రతి శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాయపూడిలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించాలన్నారు.

## నమ్మకంతో బంగారం తీసుకుని మోసం

**మంగళగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు**

**మంగళగిరి టౌన్:** నమ్మకంతో పనిచేస్తూ సమయం చూసి బంగారం తీసుకుని మోసం చేసిన ఘటన మంగళగిరి పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం... మంగళగిరి పట్టణం కుప్పరావుకాలనీకి చెందిన శ్రీనివాసరావు అదే కాలనీలో బంగారం వర్క్‌షాప్ పెట్టుకుని వస్తువులు తయారు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రెండేళ్ల కిందట అదే ప్రాంతానికి చెందిన బట్టు నాగవరప్రసాద్ పని నేర్చుకుంటానంటూ శ్రీనివాసరావును అడిగాడు. అతనిపై నమ్మకంతో పనిలో పెట్టుకున్నాడు. 2025 ఏప్రిల్ మొదటి వారంలో ప్రసాద్ కొన్ని బంగారపు వస్తువులు తీసుకుని తెలిసిన జ్యూయలరీ షాపులో చూపించి వస్తానంటూ చెప్పి తీసుకువెళ్లాడు. మరలా ఆ వస్తువులను కొంతసేపటి తర్వాత నమ్మకంగా తిరిగి ఇచ్చాడు. ఆ నమ్మకంతోనే మరలా అదే నెల రెండో వారంలో పుట్టికాడలు, బేబీ రింగ్స్, బుట్టలు, పెద్ద ఉంగరాలు, చైన్ పోగులు మొత్తం 440 గ్రాముల బంగారపు ఆభరణాలు ప్రసాద్ తీసుకొని వెళ్లాడు. బంగారు వస్తువులు తీసుకువెళ్లిన ప్రసాద్ ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నాడు. శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పృథ్వీరాజ్ పునరాగమనం

- ఐపీఎల్‌లో అరంగేట్రంలోనే సంచలనం
- గుజరాత్ టైటాన్ జట్టులో స్థానం
- రూ.30 లక్షలకు దక్కించుకున్న యాజమాన్యం

కోచ్ విజయమోహన్, తండ్రి శ్రీనివాసరావుతో యర్రా పృథ్వీరాజ్

**తెనాలి:** ఐపీఎల్‌లో అరంగేట్రం మ్యాచ్‌లోనే అద్భుతమైన వికెట్‌తో సంచలనం సృష్టించిన తెలుగు యువ క్రికెటర్ యర్రా పృథ్వీరాజ్ గాయాలతో రెండు సీజన్ల విరామం తర్వాత పునరాగమనం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన సత్తాను చాటిన ఈ ఎడంచేతి ఫాస్ట్ బౌలర్‌ను తాజా ఐపీఎల్ వేలంలో గుజరాత్ టైటాన్ రూ.30 లక్షలకు దక్కించుకుంది. ఐపీఎల్ నుంచి టీమిండియాకు ఆడాలన్న కలను ఈసారి నెరవేర్చుకోవాలనే పట్టుదలతో ఉన్న ఈ యువతేజం వివరాల్లోకి వెళితే...పృథ్వీరాజ్ జన్మస్థలం తెనాలి సమీపంలోని దుగ్గిరాల. తల్లి జంపాల కృష్ణకుమారి విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్‌లో జూనియర్ అకౌంట్స్ అధికారిగా రిటైరయ్యారు. తండ్రి యర్రా శ్రీనివాసరావు సివిల్ ఇంజినీరు, ప్రభుత్వ కాంట్రాక్టరు. తల్లి ఉద్యోగరీత్యా విశాఖలో పెరిగిన పృథ్వీరాజ్ ప్రస్తుతం అక్కడే ఇంజినీరింగ్ చేశాడు. 2011 నుంచి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నుంచి జట్టుకు వివిధ విభాగాల్లో ఆడుతూ వచ్చాడు. తండ్రికి కజిన్ అయిన ఆంధ్రా యూనివర్సిటీ హెచ్‌ఓడీ, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్.విజయమోహన్ తొలి గురువు. క్రికెట్‌లో ఓనమాలు నేర్పారాయన. ఇప్పటికీ పృథ్వీరాజ్ శిక్షణను ఆయనే పర్యవేక్షిస్తున్నారు.

**తండ్రి వారసత్వంగా క్రికెట్‌పై ఆసక్తి...**

పృథ్వీరాజ్‌కు ఆట వారసత్వం అనుకోవచ్చు. తాత ప్రసాదరావు పహిల్వాన్. తండ్రి యర్రా శ్రీనివాసరావు స్వస్థలం చీరాల. బాపట్లలో ఇంజినీరింగ్ కాలేజీలో చదివేటపుడు క్రీడల్లో యాక్టివ్‌గా ఉన్నారు. రెండేళ్లు కాలేజీ చాంపియన్. 1985లో గుంటూరు జిల్లా అండర్–19 క్రికెట్ జట్టులో ఆడారు. 1986లో జావలిన్ త్రోలో బంగారు పతకం సాధించారు. ఈ నేపథ్యమే పృథ్వీరాజ్‌కు క్రికెట్‌పై ఆసక్తిని కలిగించింది. విజయమోహన్ వ్యక్తిగత శిక్షణలో సాధన ఆరంభించి, విజయశిఖరాలను అధిరోహిస్తూ వచ్చాడు. 2011 నుంచి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు అండర్–14 నుంచి వివిధ వయసు విభాగాల్లో ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ స్కూల్స్ జాతీయ పోటీలకు ఆడిన జట్టుకు కెప్టెన్‌గా చేశాడు.

**19 ఏళ్లకే దేశవాళీ క్రికెట్‌లోకి...**

2017 అక్టోబరులో 19 ఏళ్ల వయసులో రంజీ ట్రోఫీకి ఎంపికై న పృథ్వీరాజ్ రెండు మ్యాచ్‌ల్లో పన్నెండు వికెట్లు తీసి సత్తా చాటాడు. 2018 జులైలో బీసీసీఐ ఆధ్వర్యంలో జాతీయ క్రికెట్ అకాడమీ నిర్వహించే ఇండియన్ స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్స్ క్యాంప్‌కు ఇండియా నుంచి ఏడుగురిని ఎంపిక చేయగా, అందులో పృథ్వీరాజ్‌కు అవకాశం దక్కింది. అక్కడ శిక్షణ అనంతరం ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీలో ఇండియా రెడ్ టీమ్‌కు ఆడాడు. 2018 అక్టోబరులో బీసీసీఐ విజయ్ హజారే ట్రోఫీకి నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు ఆడి, హైదరాబాద్‌పై రెండు వికెట్లు తీశాడు. 2019లో వన్‌డేలోనే ప్రొఫెసర్ ధియోధర్ ట్రోఫీకి ఆడారు. అదే ఏడాది డిసెంబరులో రంజీ ట్రోఫీలో రెండు మ్యాచ్‌లు ఆడి తొమ్మిది వికెట్లు తీశాడు.

**వార్నర్ వికెట్‌తో సంచలనం**

అక్కడ్నుంచి పృథ్వీరాజ్ పయనం ప్రతిష్టాకరమైన ఐపీఎల్‌కు చేరింది. వేలంలో కేకేఆర్ యాజమాన్యం కొనుగోలు చేసినప్పటికీ తుది 11 మంది జట్టులో స్థానం కల్పించలేదు. హైదరాబాద్‌తో మ్యాచ్‌తోనే జట్టులో బెర్త్ దక్కింది. అందులో మొదటి, మూడో ఓవర్లో పృథ్వీరాజ్ బౌలింగ్‌లో రెండు క్యాచ్‌లను జారవిడిచారు. అయినప్పటికీ మెయిడెన్ వికెట్‌గా వార్నర్‌ను బౌల్డ్ చేయడంతో వార్తల్లోకెక్కాడు, అంతకుముందు ఫిబ్రవరి 28న మూలపాడులో జరిగిన బీసీసీఐ సయ్యద్ ముస్తాఫ్‌అలీ టీ20 టోర్నమెంటులో జార్ఖండ్‌పై నాలుగు ఓవర్లలో 28 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్‌లో జరిగిన వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు నెట్ బౌలర్‌గా పృథ్వీరాజ్, కోల్‌కతా నుంచి ఆకాశ్‌దీప్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. తర్వాత ఆకాశ్‌దీప్ ఇండియా జట్టుకు అన్ని ఫార్మట్లలోనూ ఆడారు. సెలక్షన్స్ టైములో గాయాల కారణంగా అవకాశం కోల్పోయాడు.

**రంజీ ట్రోఫీల్లో సత్తా**

మళ్లీ గత రెండు సీజన్లలోనూ దేశవాళీ క్రికెట్‌లో రెడ్ బాల్, వైట్ బాల్‌లోనూ సత్తా చాటుతున్నాడు. 2023లో రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో మధ్యప్రదేశ్‌పై రెండు ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నా, ఆంధ్ర జట్టు ఓటమి చెందింది. గతేడాది విజయ్ హజారే ట్రోఫీలో మూడు మ్యాచ్‌లు ఆడి ఏడు వికెట్లు తీశాడు. రెండు రంజీ ట్రోఫీల్లో పది వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు పృథ్వీరాజ్. 2025–26 సీజన్ తొలి దశ రంజీట్రోఫీలో మూడు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టీ20లో ఆంధ్ర జట్టు తరపున ఆడిన తొమ్మిది మ్యాచ్‌లో ఏడు పరుగుల సగటుతో 12 వికెట్లు తీయటం మరో ప్రత్యేకత.

### ఎడమ చేతివాటం ఫాస్ట్ బౌలింగ్ ప్రత్యేకత

ఎడమ చేతివాటం ఫాస్ట్ బౌలింగ్ పృథ్వీరాజ్ ప్రత్యేకత. 145–150 కి.మీ. వేగంతో బౌల్ చేయటం, బంతిని రెండువైపులా స్వింగ్ చేయటం, మెరుపుల్లాంటి బౌన్సర్లు వేయగల నేర్పు ఉన్నాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో ప్రముఖ శిక్షకుడు సీడీ థాంప్సన్ మెలకువలు నేర్పారు. ఈ ప్రత్యేకతలతోనే గాయాలతో కొన్ని సీజన్లు వైట్‌బాల్‌కు దూరంగా ఉన్నా, మళ్లీ ఘనంగా గుజరాత్ టైటాన్‌తో పునరాగమనం చేయగలిగాడు పృథ్వీరాజ్. గుజరాత్ టైటాన్ జట్టు ఆడిన తొలి ఐపీఎల్‌లోనే కప్‌ను గెలుచుకుందనీ, ఆ జట్టులో ఆటతో టీమిండియాకు ఆడే రోజులు త్వరలోనే వస్తాయని ఆశిస్తున్నాడు.

# సాక్షి గుంటూరు

ఆదివారం । 21 । డిసెంబర్ । 2025

## జెన్ జెడ్ పోస్టాఫీసు ప్రారంభం

తాడికొండ: గుంటూరు జిల్లా ఐనవోలులోని వీఐటీ వర్సిటీలో కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం జెన్ జెడ్ పోస్టాఫీసు ప్రారంభించారు.



## సాగర్ నీటిమట్టం

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 569.50 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 19,472 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



## నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్ యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.800, గరిష్ట ధర రూ.1400, మోడల్ ధర రూ.1000 వరకు పలికింది.

# జన గుండె చప్పుడు జగన్!

### నేడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం

ఆ చిరునవ్వే.. ప్రజలకు కొండంత అండ..
ఆ అభివాదమే.. జనం గుండెకు భరోసా..
ఆ సంకల్పమే.. ప్రజా సంక్షేమ ఎజెండా..
ఆ ధైర్యమే.. ప్రజా శ్రేయస్సుకు రక్ష
ఆ దూరదృష్టే.. రాష్ట్ర ప్రగతికి దిక్సూచి
ఆ సంతకమే.. నిరుపేదలకు వెలుగు రేఖ
ఆ ఓదార్పే.. అలసిన బతుకులకు ఆశాదీపం
ఆ మోమే.. ఆపన్నుల ఎనలేని ధైర్యం
ఆ రూపమే.. జనహృదయ ఆనంద తరంగం
ఆ అపురూపమే... వైఎస్ జగన్ !
జగనన్న చేసిన మేలుతో ఇంటింటా కృతజ్ఞత
ఆయన జన్మదిన వేళ.. శుభాకాంక్షల హేల!!

- ప్రజల కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పలు పథకాలు
- అన్నివర్గాల వారికి మేలు చేసేలా నాటి సీఎం వైఎస్ జగన్ చర్యలు
- జిల్లాను అభివృద్ధి బాట పట్టించిన ముఖ్యమంత్రి ప్రణాళికలు
- సంక్షేమ పథకాల అమలుకు భారీగా నిధులు కేటాయింపు
- జగనన్న పాలనను ఎన్నడూ మరిచిపోని జిల్లా ప్రజలు
- నాడు పొందిన లబ్ధిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగం
- ఆర్థికంగా, సామాజికంగా ఎదిగిన వైనాన్ని తలచుకుంటున్న ప్రజలు




పంట నష్టపరిహారం పెట్టుబడి రాయితీ లబ్ధిదారులకు రూ.76 కోట్ల సాయానికి సంబంధించి నమూనా చెక్‌తో నాటి సీఎం వైఎస్ జగన్ (ఫైల్)

**సాక్షి ప్రతినిధి, గుంటూరు:** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సాగిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. అన్ని రంగాలలో సమీకృత ప్రగతి జరిగేలా ఆయన చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోయింది. రెండేళ్ల కరోనా సంక్షోభం వెంటాడినా ఆయన వెనుకంజ వేయలేదు. కరోనా కాలంలోనూ ప్రజలందరికీ అండగా నిలబడ్డారు. సకాలంలో వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. వలంటీరు వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. ప్రజల ఇంటి ముంగిటకు సుపరిపాలన అందించడంలో సచివాలయ వ్యవస్థ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుంది. వైఎస్ జగన్ తన పాదయాత్రలో లోక్‌సభ నియోజకవర్గాల వారీగా జిల్లాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా జిల్లాలో కొత్తగా నరసరావుపేట, బాపట్ల కేంద్రాలుగా పల్నాడు, బాపట్ల జిల్లాలు ఏర్పాటు అయ్యాయి. పరిపాలన అందరికీ అందుబాటులోకి వచ్చింది. పలు పథకాలతో తమకు అండగా నిలిచిన వైఎస్ జగన్ పాలనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. గుంటూరు నగరాన్ని కూడా రూ. 300 కోట్ల పనులతో అభివృద్ధి బాట పట్టించారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో 872 గ్రామ సచివాలయాలు, 462 వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి, 11 వేల మంది సిబ్బందిని నియమించడం జరిగింది. గుంటూరు వైద్య కళాశాలకు మహర్దశ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి వైద్య కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాడు-నేడు కార్యక్రమాల్లో భాగంగా వైద్య కళాశాలకు రూ. 500 కోట్లు మంజూరు చేశారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎనిమిది నూతన పీహెచ్‌సీ భవనాల నిర్మాణం, 77 పీహెచ్‌సీల భవనాల ఆధునీకరణకు రూ.49.24 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 67,678 ఇళ్ల పేదలకు ప్రభుత్వం కేటాయించింది. తర్వాత 90 రోజుల్లో ఇళ్ల పట్టాల కింద మరో 3,190 మందికి స్థలాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇందులో ఇప్పటి వరకు 65,719 ఇళ్ల నిర్మాణం ప్రారంభం అయ్యింది. చంద్రబాబు పాలన వచ్చాక గృహనిర్మాణం అటకెక్కింది. పాత ప్రభుత్వ హయాంలో కట్టిన ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసి క్రెడిట్‌ని తమ ఖాతాలో వేసుకుంది. ప్రస్తుత ప్రభుత్వం అన్నింటిని అటకెక్కించింది. దీంతో ప్రజలు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను గుర్తు చేసుకుంటున్నారు.

2019కి ముందు చంద్రబాబు పాలనలో అధ్వానంగా ఉన్న గుంటూరులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల (ఫైల్)

వైఎస్ జగన్ పాలనలో రూ.66 లక్షలతో ఆధునికీకరించిన గుంటూరులోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల (ఫైల్)

## ఆధునిక విద్యాప్రదాత జగనన్న

- ఆయన పాలనలో పాఠశాలలకు ఆధునిక హంగులు
- నాడు-నేడు మొదటి దశలో జిల్లాలో రూ.68.88 కోట్లు ఖర్చు
- రెండో విడతలో రూ.215.75 కోట్లు కేటాయింపు
- ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా బ్రాండెడ్ మెటీరియల్
- సురక్షితమైన తాగునీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు

**గుంటూరు ఎడ్యుకేషన్:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చివేశారు. పాఠశాలలను ఆధునిక బాట పట్టించేందుకు ఆయన అమలు పరిచిన మనబడి నాడు-నేడు చరిత్రను తిరగరాసింది. మొదటి విడతలో గుంటూరు జిల్లాలోని 380 పాఠశాలలను రూ.68.88 కోట్ల వ్యయంతో సకల వసతులతో తీర్చిదిద్దారు. రెండో దశలో 563 పాఠశాలలను అన్ని మౌలిక వసతులతో తీర్చిదిద్దేందుకు రూ.215.75 కోట్లతో పనులు ప్రారంభించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 165 పాఠశాలల్లో కొత్తగా 656 అదనపు తరగతి గదులు అందుబాటులోకి తెచ్చారు.

### బ్రాండెడ్ మెటీరియల్

దశాబ్దాల తరబడి మౌలిక వసతులకు నోచుకోని పాఠశాలలను ఆధునికీకరించడంతో పాటు ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన బ్రాండెడ్ మెటీరియల్‌ను ఇచ్చి పనులు చేయించిన గత ప్రభుత్వం ప్రతి పాఠశాలకు కనీసంగా రూ.25 లక్షలు మొదలు అత్యధికంగా రూ.2.50 కోట్ల వరకు ఖర్చు చేసింది. విద్యార్థులకు సురక్షితమైన తాగునీటి కోసం ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు వేర్వేరుగా టాయిలెట్ల నిర్మాణం చేపట్టారు. టాయిలెట్లలో ఏర్పాటు చేస్తున్న మెటీరియల్ అంతా బ్రాండెడ్‌దే కావడం విశేషం. విద్యార్థులు తరగతి గదిలో సౌకర్యవంతంగా కూర్చునేందుకు వీలుగా డ్యూయల్ డెస్కులు, ప్రతి తరగతి గదిలో సీలింగ్ ఫ్యాన్లు, ఎల్‌ఈడీ లైట్లతో పాటు బ్లాక్ బోర్డుల స్థానంలో కార్పొరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పీ) ల ద్వారా ఆధునిక విద్యాబోధన అందుబాటులోకి తెచ్చారు. విద్యార్థులను బడి బాట పట్టించేలా వసతులు వచ్చాయి.

### జగన్ మామయ్య బడి రూపురేఖలు మార్చారు

జగన్ మామయ్య ముఖ్యమంత్రి అయిన తర్వాత మా పాఠశాల రూపురేఖలు మారిపోయాయి. నేను ఆరో తరగతి నుంచి ఇక్కడే చదువుతున్నాను. గతంలో నేలపై కూర్చునేవాళ్లం. జగన్ మామయ్య సీఎం అయ్యాక పాఠశాలను డెవలప్ చేసి, మాకు కూర్చునేందుకు డ్యూయల్ డెస్కులు ఇచ్చారు. యూనిఫామ్‌తోపాటు బూట్లు, బెల్టు, సాక్సులు, టెక్ట్స్‌బుక్స్, నోట్ బుక్స్.. ఇలా అన్నీ ఇచ్చారు. అమ్మకు జగనన్న అమ్మఒడి ద్వారా ఆర్థిక సాయం చేశారు. గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టి రుచికరమైన భోజనం అందించారు. గతంలో టాయిలెట్‌కు వెళ్లాలంటే ముక్కు మూసుకునే పరిస్థితుల్లో టాయిలెట్లను ఎంతో పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. జగన్ మావయ్య ఉంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో బాగుండేవి.

– ఎంవీఎన్ సాయి వైష్ణవి, కల్లం అంజిరెడ్డి జెడ్పీ హైస్కూల్, తాడేపల్లి

### అమ్మ ఒడి పథకం ఇక్కడే ప్రారంభం

జగన్ మావయ్య ముఖ్యమంత్రి అయిన తర్వాత మా స్కూల్లోనే అమ్మ ఒడి పథకం ప్రారంభించారు. ప్రస్తుతం నేను డిగ్రీ చదువుతున్నా. 2022 సంవత్సరంలో మా పాఠశాలలో నాడు-నేడు పనులు జరిగాయి. నేను 9,10 తరగతుల్లో ఉండగా, చెట్టు కింద కూర్చుని చదువుకున్నాం. టెన్త్ పూర్తి చేసే సమయానికి స్కూల్లో కొత్త భవనాలు నిర్మించారు. నాడు-నేడు ద్వారా ఆధునికీకరించిన మా పాఠశాలను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. మేం చదువుకునే సమయంలో ఆడుకోవడానికి స్కూల్లో మైదానం కూడా సరిగా లేదు. జగన్ మావయ్య వచ్చిన తర్వాత స్కూలు గ్రౌండ్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

– షేక్ షణమ్, పెనుమాక జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థిని

## దేవుడిలా ప్రాణం పోసిన వైఎస్ జగన్

- ఈ రోజు నా భర్త ఇలా ఉన్నారంటే ఆయన చలవే
- చనిపోయాడని వైద్యులు ఇంటికి తీసుకెళ్లమన్నారు
- దేవుడిలా అండగా నిలిచిన ఆనాటి సీఎం జగన్
- రూ.1.17 కోట్లు ఖర్చు పెట్టి మరీ వైద్య చికిత్సలు
- జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం
- గుంటూరు జీజీహెచ్ రేడియాలజిస్టు డాక్టర్ భాగ్యలక్ష్మి

**సాక్షి ప్రతినిధి, గుంటూరు:** సమాజంలో వైద్యులను దేవుడితో సమానంగా ప్రజలు చూస్తారు. అలాంటి వైద్యుడికి ప్రాణాపాయ స్థితి ఏర్పడినప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆయన ప్రాణాలు కాపాడారు. దీనిపై గుంటూరు జీజీహెచ్ రేడియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బొమ్మినేని భాగ్యలక్ష్మి మాట్లాడుతూ... ''కరోనా రోజుల్లో నా భర్త నర్తు భాస్కరరావు అప్పటి ప్రకాశం జిల్లా కారంచేడు పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్. నేను గుంటూరు జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్నాను. కరోనా బాధితులకు చికిత్స అందిస్తూ 2021 ఏప్రిల్‌లో కరోనా బారిన పడ్డాం. కొద్ది రోజుల్లోనే కోలుకున్నా. నా భర్త ఆరోగ్యం క్షీణించింది. ఎంతోమంది మా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని మానవత్వంతో సహాయం చేశారు. విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో కొద్దిరోజులు చికిత్స చేయించినా పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాం. కష్టాలు పడుతూనే వైద్యం అందించాం. ఊపిరితిత్తులు పూర్తిగా చెడిపోయాయని, మారిస్తేగానీ బతకరని తెలియడంతో చెన్నై తీసుకువెళ్లాలంటే ఎయిర్ లిఫ్టింగ్‌కే రూ. 26 లక్షలు అవుతాయని చెప్పారు. దీంతో హైదరాబాద్ కిమ్స్‌కు తీసుకువెళ్లాం. అక్కడ ఎక్మో దొరకడం ఆలస్యం కావడంతో ఆయన పరిస్థితి క్షీణించింది. బ్రెయిన్‌డెడ్ అని నిర్ధారించి ఇంటికి తీసుకెళ్లమన్నారు. వైద్యురాలిగా బతికించుకునేందుకు ఒక అవకాశం ఇవ్వాలని బతిమాలడంతో మరిన్ని పరీక్షలు చేసి మెదడు పని చేస్తుందని గుర్తించారు. హైదరాబాద్ వైద్యులు చికిత్స ప్రారంభించారు. 40 రోజులు ఎక్మో పెట్టి ప్రాణాలు కాపాడేందుకు శ్రమించారు. జూన్ 4న ఆసుపత్రిలో చేరాం. జూలై 14న ఊపిరితిత్తుల మార్పిడి ఆపరేషన్ చేశారు. ఊపిరితిత్తులు డోనర్ దొరకడానికి జాప్యం జరగడంతో 40 రోజులు ఎదురుచూశాం. ఆపరేషన్ సుమారు పది గంటలకు పైగా పట్టింది. మొత్తం ఖర్చు రూ. 1.17 కోట్లు అయింది. ఆ మొత్తాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వమే మంజూరు చేసింది.

### వంద రోజులకుపైగా బెడ్‌పైనే

ఆపరేషన్ అనంతరం వంద రోజులకుపైగా బెడ్‌పై ఉంచారు. నరాలు చచ్చుపడిపోయి చిన్నపిల్లాడిలా మారిపోయారు. ప్రతి పని నేర్పించాను. ఊపిరితిత్తులు నూతనంగా అమర్చడంతో ఇన్‌ఫెక్షన్లు సోకకుండా కాపాడుకుంటున్నాం. ఆయన ప్రస్తుతం విజయవాడలో పనిచేస్తున్నారు. గుంటూరు వైద్య కళాశాలలో డాక్టర్ భాస్కరరావు, నేను క్లాస్‌మేట్స్. 2001లో ఎంబీబీఎస్ అభ్యసించాం. ఆర్థికంగా చాలా చిన్న కుటుంబం. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం పెట్టుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్‌లో కూడా ఒక ఆసుపత్రి నుంచి మరో ఆసుపత్రికి మార్చడానికి గ్రీన్ చానల్ ఏర్పాటు చేయించారు. జగన్మోహన్‌రెడ్డి చేసిన సాయం మాకు ఊపిరిగా నిలిచింది.’’

## కుటుంబానికి కొండంత అండ

- మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు
- ఇంటిలోని అందరికి సంక్షేమ బాసట
- వైఎస్ జగన్ పాలనలో రూ.లక్షల్లో లబ్ధి

ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మొబీన్ సుల్తానా, షేక్ మస్తాన్ వలిలకు ఇద్దరు సంతానం. కుమార్తె మున్వర్ సుల్తానా, కుమారుడు సుభాని. చిన్న ఫ్యాన్సీ దుకాణంతో కుటుంబాన్ని పోషించుకుంటూ బతుకు బండిని నెట్టుకొస్తున్నారు. కుమార్తెను ఇంటర్ చదివించారు. ఉన్నత చదువులు చదివిస్తే రూ.వేలల్లో ఖర్చు అవుతుందని భావించారు. ఆమెకు ఆసక్తి ఉండటంతో బీటెక్ చదివించాలని నిర్ణయించుకున్నారు. ఇంతలో కుమారుడి చదువు కూడా పది నుంచి ఇంటర్‌కు వచ్చింది. ఆ ఖర్చు భరించడం తన వల్ల అయ్యే పని కాదని మస్తాన్‌వలికి అర్థమైంది. ఏం చేయాలో పాలుపోని ఆయనకు అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఊపిరినందించాయి. ఇంట్లో ఉన్న నలుగురిలో ముగ్గురికి సంక్షేమ పథకాలకు అర్హత ఉండటంతో ఫలాలను పొందారు. తండ్రికి జగనన్న తోడు, వైఎస్సార్ రైతు భరోసా, కొడుకు ఇంటర్ చదువుతున్నందుకు తల్లికి అమ్మ ఒడి, డ్వాక్రా సున్నా వడ్డీ, వైఎస్సార్ ఆసరా, కుమార్తెకు దివ్యాంగుల పింఛను, వైఎస్సార్ పెన్షన్ కానుకతోపాటు కళాశాల విద్య చదువుతున్నందుకు జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన పథకాలు వంటివి అందాయి. ఇవి కాక అదే ఇంట్లో ఉంటున్న మస్తాన్‌వలి తాత పెద్ద మొహిద్దీన్‌కు కూడా వైఎస్సార్ పెన్షన్ కానుక కింద లబ్ధి అందింది. – ప్రత్తిపాడు

**కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలు..**

| | |
|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా : | రూ. 46,000 |
| వసతి దీవెన: | రూ. 10,000 |
| అమ్మ ఒడి: | రూ. 42,000 |
| సున్నా వడ్డీ: | రూ. 2,800 |
| విద్యా దీవెన: | రూ. 42,500 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక: | రూ 18,000 |
| జగనన్న తోడు: | 20,000 |
| వైఎస్సార్ ఆసరా: | రూ.33,286 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక: | రూ. 87,000 |
| మొత్తం: | రూ. 3,01,586 |

## వైఎస్ కుటుంబం చలవతోనే వైద్య విద్య

నా పేరు షేక్ ఖాదర్ అఫ్రిది. మాది పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం చినతురకపాలెం గ్రామం. తండ్రి షేక్ సుభాని రోజు వారి కూలీగా పని చేస్తారు. అమ్మ హుస్సేన్‌బీ గృహిణి. సోదరికి వివాహమైంది. చిన్నతనం నుంచి కష్టాల్లో పెరిగిన నేను ఉన్నత చదువులతో తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని కలలు కన్నా. ఆ కలలు నిజం కావడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబం ఎంతో తోడ్పడింది. నీట్‌లో 4,700 ర్యాంక్ సాధించిన నాకు ముస్లింలకు వైఎస్ఆర్ తీసుకువచ్చిన నాలుగు శాతం రిజర్వేషన్ వలనే శ్రీకాకుళం రిమ్స్‌లో 2019లో కన్వీనర్ కోటాలో మెడికల్ సీటు లభించింది. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు, హాస్టల్ ఖర్చులకు కూడా పెట్టుకోలేని పరిస్థితి. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పక్కాగా అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో ఉపయోగపడింది. ప్రతి ఏడాది కళాశాల ఫీజు, హాస్టల్ ఫీజులను ప్రభుత్వమే చెల్లించింది. సంవత్సరానికి రూ.45 వేల వరకు ప్రభుత్వం అందజేసింది. వైద్య విద్య చదివేందుకు తల్లిదండ్రులపై ఎలాంటి భారం పడలేదు. ప్రస్తుతం రిమ్స్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తున్నా. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎంబీబీఎస్ పూర్తవుతుంది. ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవడంలో వైఎస్ కుటుంబ సహకారం మరువలేనిది. నాలాంటి ఎంతో మంది నిరుపేదలకు డాక్టర్ కలను సాకారం చేసిన వైఎస్ జగన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు. పేదలకు ఉచితంగా నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ఆయన వందేళ్లు చల్లగా బతకాలి.

– షేక్ ఖాదర్ అఫ్రిది, చినతురకపాలెం గ్రామం, నరసరావుపేట మండలం

## న్యూస్‌రీల్

### నేడు జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం

**గుంటూరు వెస్ట్ :** పోలియో బూత్‌కు చిన్నారులను తీసుకురండి... రెండు పోలియో చుక్కలు వేయించండి అని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కానున్న పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా శనివారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు. జిల్లాలో ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు 2,14,981 మంది ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కె. విజయలక్ష్మి, జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి ఎ.శ్రావణబాబు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### యువత గ్రీన్ స్కిల్స్‌పై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**నెహ్రూనగర్ (గుంటూరు వెస్ట్) :** యువత గ్రీన్ స్కిల్స్‌పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 'పర్యావరణంలో అవకాశాలు' అనే థీమ్‌తో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం వివిధ సంస్థలు, విద్యా సంస్థలు ప్రదర్శనలు జరిగాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రీన్ స్కిల్స్, గ్రీన్ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఇ-వేస్ట్ భవిష్యత్తులో పెద్ద సమస్యగా తయారు అవుతుందని, అటువంటి వాటిని రీ సైక్లింగ్ చేయడం అత్యవసరన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

### 'నిర్లక్ష్య పాలనలో విద్యార్థులపై కక్ష' కథనానికి డీఈవో స్పందన

సాక్షి ఎఫెక్ట్

**గుంటూరు ఎడ్యుకేషన్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, అల్పాహారాన్ని అందించని పరిస్థితులపై 'నిర్లక్ష్య పాలనలో విద్యార్థులపై కక్ష' శీర్షికతో శనివారం 'సాక్షి'లో ప్రచురించిన కథనానికి డీఈవో షేక్ సలీమ్ బాషా స్పందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సబ్జెక్టు నిపుణులతో రూపొందించి, జెడ్పీకి అందజేసిన స్టడీ మెటీరియల్ ప్రస్తుతం ముద్రణ దశలో ఉందని తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

### శిక్షణ కేంద్రాలకు తరలివెళ్లిన నూతన కానిస్టేబుళ్లు

**నగరంపాలెం (గుంటూరు వెస్ట్) :** ఇటీవల జిల్లాలో సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు 267 మంది ఎంపిక కాగా, ప్రస్తుతం 220 మంది శనివారం పోలీస్ పరేడ్‌గ్రౌండ్ నుంచి పోలీస్ శిక్షణ కేంద్రాలు (పీటీసీ), జిల్లా శిక్షణ కేంద్రాలు (డీటీసీ), ఏపీఎస్పీ బెటాలియన్లకు బస్సుల్లో తరలివెళ్లారు. మిగతా 37 మంది నేరుగా కేంద్రాలకు వెళ్తారని, మరో పది మంది త్వరలో వెళ్తారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎంపికైన వారికి గుర్తింపు కార్డులు జారీ చేశామన్నారు. ప్రతి బస్‌కు ఎస్ఐ, ఆర్ఎస్ఐ, ఏఆర్ ఎస్ఐ లను ఇన్‌చార్జ్‌లుగా నియమించామని అన్నారు. ఈ క్రమంలో శిక్షణకు వెళ్తున్న నూతన కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులతో మైదానంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీలు జీవీ.రమణమూర్తి (పరిపాలన), హనుమంతు, ఏఆర్, అడ్మిన్ ఆర్ఐ శివరామకృష్ణ, ఆర్ఐ శ్రీనివాస్ (డీఎస్‌డబ్ల్యూ), పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### పాలిటెక్నిక్ క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం

**గుంటూరు ఎడ్యుకేషన్:** గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్‌లో సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగిన 28వ ప్రాంతీయస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాస్తి ఉషారాణి, అధ్యాపకులు కలసి విద్యార్థినులను అభినందించారు.

### చివరి విడత స్పాట్ కౌన్సెలింగ్

**గుంటూరు రూరల్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏపీ ఎంసెట్ 2025 ర్యాంకుల ద్వారా బీఎస్సీ అగ్రికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న, చేసుకోని విద్యార్థులకు చివరి విడత స్పాట్ కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎంవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో 2025–26 విద్యాసంవత్సరానికి ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులకు ఈనెల 22వ తేదీ, 24వ తేదీలలో స్పాట్ కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

### టీడీపీ మాజీ ఎంపీపీ సుబ్బారావుకు రిమాండ్

**మేడికొండూరు:** మండల పరిధిలోని డోకిపర్రు గ్రామంలోని మహిళా పోలీసును వ్యక్తిగతంగా విమర్శిస్తూ మాట్లాడిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ మొక్కల సుబ్బారావుపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని డోకిపర్రు గ్రామ సచివాలయం వద్దకు అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ మొక్కలు సుబ్బారావు వెళ్లారు ఆ సమయంలో మహిళా పోలీసు సుధాతో దురుసుగా మాట్లాడారు. దీంతో ఆమె వ్యక్తిగతంగా దుషించారని బాధితురాలు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం సుబ్బారావు రిమాండ్‌కు పంపినట్లు మేడికొండూరు పోలీసులు తెలిపారు.

### ఎంబీటీఎస్‌లో ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్

**గుంటూరు రూరల్:** నల్లపాడు గ్రామంలోని ఎంబీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 22, 23వ తేదీలలో 28వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ గేమ్స్ ఐపీఎస్‌జీఎమ్ 2025–26 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ పి. రాజశేఖర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు రీజినల్‌లో ఉన్న అన్ని పాలిటెక్నిక్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. విద్యార్థుల్లో క్రీడా, శారీరక దారుఢ్యం, స్ఫూర్తి, జట్టు భావనను పెంపొందించేందుకు క్రీడలు దోహదపడతాయని తెలిపారు.

### ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ పోటీల్లో న్యుమేర్ సత్తా

అందుకున్న 850 డాలర్ల ప్రైజ్‌మనీ

**చీరాల రూరల్:** బంగ్లాదేశ్‌లో జరిగిన ఓపెన్ ఇంటర్నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో చీరాలకు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు షేక్ న్యుమేర్ అత్యుత్తమ ప్రదర్శనతో ద్వితీయ స్థానం సాధించాడు. పోటీల నిర్వాహకులు చేతులు మీదుగా 850 డాలర్ల ప్రైజ్‌మనీ అందుకున్నాడు. ఈనెల 16వ తేదీ నుంచి 20 వరకు బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఓపెన్ ఇంటర్నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.

### సినీ నటి కవితకు సూపర్ స్టార్ కృష్ణ పురస్కారం

**నగరంపాలెం (గుంటూరు వెస్ట్) :** గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం ప్రముఖ న్యాయవాది శాతరాశి ఏడుకొండలు సౌజన్యంతో ఆలాపన సంస్థ వ్యవస్థాపకులు న్యాయవాది కొల్లా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దొరుకునా ఇటువంటి సేవ–17 నిర్వహించారు. సభకు ఏపీ సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అనంతరం సినీనటి కవితను సూపర్‌స్టార్ కృష్ణ అవార్డుతో సత్కరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయికళ్యాణ్ చక్రవర్తి, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్.శరత్‌బాబు, న్యాయమూర్తి మైలాబత్తుల శోభారాణి, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బార్ కౌన్సిల్ సభ్యులు కె. చిదంబరం, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డిలు మాట్లాడారు. కార్యక్రమంలో యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, కళా విపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.శివసూర్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో వ్యవసాయానికి పెద్ద పీట

**ఇండిగ్యాప్ సర్టిఫికేషన్**

- ఏపీలో నాటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే మొదటగా అమలు
- ఆ ఫలాలను అందుకున్న కొల్లిపర రైతులు

కొల్లిపర రైతుల తరఫున మంత్రి కాకాణి నుంచి సర్టిఫికెట్లను అందుకున్న ఉయ్యూరు సాంబిరెడ్డి (ఫైల్)

**తెనాలి:** ఉచిత బీమాతో ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న పంటలకు మళ్లీ సీజను వచ్చేలోగా పరిహారం అందచేసి ధీమానిచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, వ్యవసాయంలో సంస్కరణలకూ పెద్దపీట వేసింది. భారత ప్రభుత్వ సంస్థ 'క్వాలిటీ కౌన్సెల్ ఆఫ్ ఇండియా' 2021లో 'ఇండి గ్యాప్' ప్రమాణాలను అందుబాటులోకి తీసుకురావటం అందులో ఒకటి. కేంద్రప్రభుత్వ 'గున్వత్తా సంకల్ప్' పథకం కింద అమలవుతున్న ఈ కార్యక్రమం ఫలాలను గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలోని రైతులు అందుకున్నారు.

■ మంచి వ్యవసాయ పద్ధతులతో సాగుచేసే ఆహారోత్పత్తులకు 'ఇండి గ్యాప్' సర్టిఫికేషన్‌తో తగిన గుర్తింపు లభిస్తుంది. ఈ సర్టిఫికేషన్‌ను పొందే ప్రయత్నాలను దేశంలో మొదటగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే 2023 ఖరీఫ్ నుంచి ఆరంభించింది. ఆ ప్రమాణాల ప్రకారం రైతులు పంటలు పండించి ఎఫ్‌పీఓలు, కో–ఆపరేటివ్‌ల ద్వారా గ్రూప్ సర్టిఫికెట్‌ను పొందే అవకాశాన్ని నాటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించింది. రైతులకు అవసరమైన శిక్షణను హైదరాబాద్‌లోని కృషి గ్యాప్ డిజిటల్ సొల్యూషన్స్ సంస్థ అందించింది. ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ పొందిన రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు తమ ఆహార ఉత్పత్తులను దేశంలోనే కాకుండా 130 దేశాలకు ఎగుమతి చేయొచ్చు.

**శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సంఘం కైవసం..**

ఈ అవకాశాన్ని జిల్లాలోని కొల్లిపరలో గల శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సంఘం అందుకుంది. ఈ సంఘంలో మొత్తం 300 మంది రైతులున్నారు. ఇండిగ్యాప్ సర్టిఫికేషన్ కోసం రూ.18 వేల ఫీజు చెల్లించి నమోదు చేసుకున్నారు. తొలి ఏడాది 24 మంది రైతులు ఆ ప్రమాణాల ప్రకారం 50 ఎకరాల్లో పసుపు సాగుచేశారు. నిబంధనల ప్రకారం పది శాతం రసాయన ఎరువులు, 90 శాతం సేంద్రియ ఎరువులు వాడారు. నిషేధిత పురుగుమందుల వాడకుండా, ఇండిగ్యాప్ నిపుణులు ఎప్పటికప్పుడు సూచించిన విధంగా అన్ని రకాల జాగ్రత్తలు పాటించారు. పసుపు పండిన తర్వాత ప్రభుత్వమే పరీక్ష చేయించి, ఇండిగ్యాప్ సర్టిఫికెట్‌ను ఇచ్చింది. శ్రేష్ట కంపెనీ తరఫున 24 మందికి ఇచ్చిన సర్టిఫికెట్లను అప్పట్లో విజయవాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నాటి మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి చేతులమీదుగా ఉయ్యూరు సాంబిరెడ్డి స్వీకరించారు. రైతులను ప్రోత్సహించేందుకని, వారు చెల్లించిన రూ.18 వేల ఫీజును ప్రభుత్వం తిరిగి రీయింబర్స్ చేసింది.. ఆ గుర్తింపుతో రైతుల పసుపును కేరళలోని ప్రముఖ ఆహారసంస్థ కొనుగోలు చేసింది. అప్పట్లో మార్కెట్‌లో ఉన్న ధరపై క్వింటాలుకు రూ.300–350 చొప్పున అదనంగా చెల్లించి మరీ కొనుగోలు చేసింది. ఆ తర్వాత పసుపు సాగు చేసినా, ఆనాటి ప్రోత్సాహం ఇప్పుడు లేదంటున్నారు.

## మాతృభాషల్లో డిజిటల్ కంటెంట్ విస్తరణ అవసరం

**ఏఎన్‌యూ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ కుమార్**

విజ్ఞాన్ వర్సిటీలో ఉత్తమ పరిశోధకులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న అతిథులు

**చేబ్రోలు:** ప్రాంతీయ, మాతృభాషల్లో డిజిటల్ కంటెంట్ విస్తృతంగా అందుబాటులోకి రావడం ద్వారా సమాచార వ్యాప్తి మరింత పెరుగుతుందని గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(ఏఎన్‌యూ) కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సురేష్ కుమార్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో 'భారతీయ భాషా పరివార్- భారతీయ భాషల అధ్యయనంలో పారడైమ్ షిఫ్ట్' అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత అనువాద మోడళ్లు భాషా అవరోధాలను తొలగించి భాషల మధ్య అనుసంధానాన్ని బలపరుస్తున్నాయని తెలిపారు. ఒక భాషలోని సమాచారాన్ని మరో భాషలో వేగంగా, కచ్చితంగా అందించడంలో ఏఐ అనువాద సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, న్యాయం, పరిపాలన వంటి రంగాల్లో ఏఐ ఆధారిత అనువాద వ్యవస్థలు ప్రజలకు సేవలను మరింత సులభతరం చేస్తున్నాయన్నారు. గ్రామీణ మరియు అట్టడుగు వర్గాలకు జ్ఞానం, ప్రభుత్వ సేవలు చేరువయ్యేలా ఏఐ అనువాద మోడళ్లు దోహదపడుతున్నాయని తెలిపారు. డిజిటల్ గవర్నెన్స్‌లో బహుభాషా సేవల అమలుకు ఏఐ అనువాద వ్యవస్థలు సమర్థవంతమైన పరిష్కారాలుగా నిలుస్తున్నాయన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సీఎల్ఎల్ జయప్రద మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం –2020 భారతీయ భాషల ద్వారా విద్య, పరిశోధనలకు విస్తృత అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీ, అనువాద సాధనాల ద్వారా భారతీయ భాషల్లో జ్ఞాన వ్యాప్తి వేగవంతమవుతోందని అన్నారు. భారతీయ భాషల్లో పరిశోధనలు జరిగితే జ్ఞానం సమాజానికి మరింత దగ్గరవుతుందన్నారు. హైదరాబాద్‌లోని సీబీఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.సురేష్ బాబు మాట్లాడుతూ వేద గణిత సూత్రాలను ఆధునిక భాషా మోడళ్లతో అనుసంధానించడం ద్వారా గణిత బోధన మరింత సులభంగా, వేగంగా మారుతోందని తెలిపారు. వేద గణిత పద్ధతులు మరియు ఆధునిక ఏఐ సాంకేతికత కలయిక విద్యారంగంలో నూతన ఆవిష్కరణలకు దారితీస్తుందని చెప్పారు. ప్రాంతీయ భాషల్లో వేద గణిత డిజిటల్ కంటెంట్ అందుబాటులోకి రావడం ద్వారా గ్రామీణ విద్యార్థులకు కూడా గణిత విద్య చేరువవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న భాషా నిపుణులు, పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించి భారతీయ భాషల అధ్యయనంలో ఆధునిక దృక్పథాలపై చర్చించారు. ఉత్తమ పరిశోధకులకు ప్రశంసా పత్రాలను అందజేసారు.

## ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

కేక్ కట్ చేస్తున్న జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మోదుగుల, బాలవజ్రబాబు

**పట్నంబజారు (గుంటూరు ఈస్ట్):** గుంటూరులోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సభకు క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు వాసిమళ్ల విజయ్ అధ్యక్షత వహించారు. ముందుగా పాస్టర్‌లతో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి శాంతి సందేశాన్ని చాటి చెబుతూ, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

■ వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచ మానవాళిని ప్రభావితం చేసిందన్నారు. క్రీస్తు చూపిన శాంతి మార్గం ప్రతి ఒక్కరికి మార్గ నిర్దేశమన్నారు.

■ మాజీ ఎంపీ, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ హిందూ మతం ఎలా బతకాలో చెబితే, క్రిస్టియానిటి ఎలా ఉండకూడదో చెప్పిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంమే మన భారత దేశమని, కుల, మత భేదం లేకుండా జీవిస్తున్నామన్నారు.

■ పార్టీ నగర అధ్యక్షురాలు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ మనమంతా ఒక్కటేనని చాటి చెప్పేదే క్రిస్మస్ అని చెప్పారు.

■ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాలవజ్రబాబు మాట్లాడుతూ ఏసు చూపిన మార్గం ప్రపంచ దేశాలకు అనుసరణీయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు మద్దు ప్రేమజ్యోతిబాబు, పోలె ముత్యం, బత్తుల దేవ, కొరిటెపాటి ప్రేమ్‌కుమార్, ఆలా కిరణ్, గనిక ఝాన్సీ, మనోరంజని, అంకాలరాజు, సుబ్బులు, స్వర్ణ, బైరెడ్డి రవీంద్రారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

### బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌గా హనుమంతరావు

**జె.పంగులూరు:** ఉమ్మడి ప్రకాశం జిల్లా బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్‌గా వైఎస్సార్ సీపీ నాయకులు స్వయంపు హనుమంతురావు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయనకు ఒంగోలు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. స్వయంపు హనుమంతురావు వైఎస్సార్ సీపీ నాయకులుగా ఈ ప్రాంతంలో ప్రజలందరికీ సుపరిచితులే. కొంతకాలం పంగులూరు ఇన్‌చార్జ్‌గా ప నిచేశారు. ఆయన చేసిన సేవలను గుర్తించి అధిష్టానం బీఎస్ఎన్ఎల్ అధికారులకు పేరును సిఫార్సు చేసింది. కార్యక్రమంలో గుంటూరు పీజీ ఎంటీడీ సప్పరపు శ్రీధర్, గుంటూరు డీజీఎం సీవీ గిరిబాబు, ఒంగోలు డీఈ చంద్రశేఖర్, ఒంగోలు ఎస్‌డీ మురళీ కృష్ణ పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు ప్రతీక క్రీడలు

**భాష్యం స్పోర్ట్స్ మీట్‌లో వక్తలు**

విద్యార్థుల క్రీడా విన్యాసాలు

**గుంటూరు ఎడ్యుకేషన్:** క్రీడలు కేవలం పతకాలు, ట్రోఫీల కోసం మాత్రమే కాదని, అవి విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే తత్వం, ఓర్పు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని గుంటూరు జిల్లా అగ్నిమాపక విపత్తు స్పందన అగ్నిమాపకశాఖాధికారి ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. వికాస్‌నగర్‌లోని వికాస్ గ్రౌండ్‌లో భాష్యం ఒలంపస్ పేరుతో నిర్వహిస్తున్న జోనల్‌స్థాయి వార్షిక స్పోర్ట్స్ మీట్ శనివారం రెండు రోజు కొనసాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలో క్రీడలు నేర్పిస్తాయన్నారు. గెలుపోటములు సహజమని, పాల్గొనడమే ముఖ్యమన్నారు. ప్రతి ప్రయత్నం మిమ్మల్ని ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు.

మరో అతిథి డాక్టర్ లావణ్య మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో తరగతి గదులు మేధస్సును పెంచితే, ఆట స్థలాలు వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భాష్యం సాంబశివపేట, ఆర్టీసీ కాలనీ, ఎస్వీఎన్ కాలనీ, పట్టాభిపురం, నగరాలు క్యాంపస్‌లకు చెందిన ప్రైమరీ విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్ఈవోలు శివ, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియాకు 'హైవే'

రైతు పొలంలో తవ్విన మట్టి

- అధికారుల పేరుతో రెచ్చిపోతున్న మాఫియా
- పూలింగ్‌కు ఇవ్వని పొలాల్లో గతంలో కాలువ
- ఆ సాకుతో అర్ధరాత్రి వేళ అడ్డగోలుగా తవ్వకాలు

ముళ్లచెట్ల మధ్యలో దాచిన పొక్లెయిన్

**తాడేపల్లి రూరల్:** రాజధాని గ్రామాల్లో మట్టి మాఫియా ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. గుంటూరు జిల్లా కాజ నుంచి ఎన్టీఆర్ జిల్లా గూడవల్లి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి సిబ్బంది నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపమే ప్రధానకారణం అవుతోంది. వారి అవసరాల కోసం మట్టిని తరలించే క్రమంలో రాజధానిలో పూలింగ్‌కు ఇచ్చిన, ఇవ్వని భూముల్లో రాత్రి వేళ తవ్వి జిల్లాలోని ఇతర ప్రాంతాలకు కూడా మాఫియా మట్టిని తరలించి జేబులు నింపుకొంటోంది. తాజాగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు యర్రబాలెం శివారులోని కొత్త జాతీయ రహదారి వెంబడి ఆకుల శంకర్ అనే రైతు పొలంలో తవ్వకాలు జరిగాయి. నిన్నమొన్నటి వరకు ఆ పొలంలో మునగతోట, ఇతర కూరగాయలు సాగయ్యేవి.

**మంత్రి ఆదేశాలతో కాలువ...**

ఇటీవల రాజధానిలో వరద ముంచెత్తి చుట్టుపక్క ప్రాంతాలు నీళ్లతో నిండిపోవడంతో మంత్రి నారాయణ ఆకుల శంకర్ పొలంలో నుంచి కొండవీటి వాగుకు గండికొట్టించారు. సీఆర్‌డీఏ అధికారులు ఆ కాలువను పూడుస్తామని రైతుతో చెబుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. గురువారం రాత్రి జాతీయ రహదారి కింది స్థాయి సిబ్బంది అడ్డుగా ఉన్న మట్టిని తొలగించాలని కొంతమంది లారీ యజమానులకు తెలిపారు. ఇదే అదునుగా ఆ మాఫియా మట్టిని తొలగించకుండా పూలింగ్‌కు ఇవ్వని ఆకుల శంకర్ పొలంలో మట్టిని బయటకు తరలించింది. శుక్రవారం తెల్లవారుజామున సమాచారం అందడంతో రైతు తన పొలం దగ్గరకు వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. లారీ, పొక్లెయిన్‌ను సీజ్ చేశారు.

**జగనన్న కాలనీలోనూ...**

శంకర్ పొలం పక్కనే మరో నాలుగు అడుగుల గొయ్యి పెట్టి 20 సెంట్లపైన తవ్వేశారు. అక్కడి నుండి యర్రబాలెంలో ఉన్న జగనన్న కాలనీలో 20 ప్లాట్లలో ఉన్న మట్టి కుప్పలను రాత్రికి రాత్రే తరలించారు. ఇలా ఒక రాత్రిలో సుమారు వంద లారీల మట్టిని తరలించారు. ఇంత జరుగుతున్నా సీఆర్‌డీఏ అధికారులు గానీ, సంబంధిత కాంట్రాక్టర్లు గానీ అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు ఇప్పటికైనా మేల్కొని మట్టిమాఫియా ఆగడాలను అరికట్టాలని రాజధాని రైతులు కోరుతున్నారు. ఈ మాఫియాకి అండగా యర్రబాలెంకు చెందిన ఒక అధికార పార్టీ నాయకుడు ఉన్నట్లు తెలియవచ్చింది. సీజ్ చేసిన లారీ, ప్రొక్లయిన్‌పై కేసు నమోదు చేస్తారా? వదిలేస్తారా? అనేది వేచి చూడాల్సిందే. కాగా, మరోచోట మట్టి తవ్వకాలు నిర్వహించాక ప్రొక్లయిన్‌ను వంద మీటర్ల దూరంలో ముళ్ల కంచెల్లో మట్టి మాఫియా దాచిపెట్టింది.

### ముక్కోటికి ఆన్‌లైన్ సేవలు

**మంగళగిరి టౌన్:** వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) ఈనెల 30ని పురస్కరించుకుని స్వామి దర్శనార్థం ఆన్‌లైన్ సేవలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సునీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముక్కోటిరోజు అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే భక్తులకు సులభతర సేవలు అందించేందుకు ఆన్‌లైన్ సేవలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకునే భక్తులు ఎక్కువసమయం వేచి ఉండకుండా ప్రత్యేక క్యూల్ లైన్ ద్వారా దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు 8500149595ను సంప్రదించాలని కోరారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు అమరావతి రోడ్డు ఠాగూర్ రైస్‌మిల్ దగ్గర్లో తూర్పు ఫేసింగ్ 400 చదరపు గజాల స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించగలరు. 8125556949

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజ మరెక్కడైనా ప్లాట్స్ అ/కొ. సంప్ర॥ జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

■ జిల్లా కేంద్రం నరసరావుపేటలో బైపాస్ రోడ్డుకు దగ్గరగా అతి తక్కువ ధరకు ఇంటి స్థలాలు లభించును. వివరాలకు: 73869 48543

FLAT FOR SALE

■ పూజిత గ్రానైట్ ఫ్యాక్టరీ వేమవరం అమ్మకమునకు కలదు. GNT - NRT హైవే ప్రక్కనే రేవూడి, సుదురుపాడు మధ్యలో ఎకరం స్థలంలో 98666 08860

■ అమరావతి రోడ్డు KFC దగ్గర 1200 sft, W/F, కొత్త అపార్ట్మెంట్, 5వ ఫ్లోర్ 50 లక్షలు అమ్మకం. 9030807472. 1% కమీషన్ తీసుకోబడును.

HOUSE FOR SALE

■ తెనాలి అమరావతి ప్లాట్స్‌లో 168 చ.గ. నార్త్‌ఫేస్ G+2 ఇండిపెండెంట్ ఫ్లాట్ L.I.g A/40 అమ్మకం. 9885055646, 8309706440

■ అమరావతి రోడ్, నగరాలు దగ్గర 133 గజాల N/F ఇల్లు 30 అ॥ల రోడ్, రెండు అంతస్తులు కోటి 35 లక్షలు. సంప్ర : 90308 07472

■ కొల్లిపర గ్రామం, ఆలపాటి రాజా కళ్యాణ మండపం దగ్గరలో 225 స్థలం అందు గల ఇల్లు SBI వేలం ద్వారా అమ్మకం రిజర్వు ధర: 17.5 లక్షలు. 96030 61724

OLD BUILDINGS

■ కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367, 9966433122

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PROPERTY FOR SALE

■ Guntur Edlapadu near NH-5 6 years age Red Sandel Trees with Plots Sale Any Marketing Teams & Developers Wanted 9885068298, 9963015243.

PLOT FOR SALE

■ ఇన్నర్ రింగ్ రోడ్డుకి దగ్గరలో ఇల్లు కట్టుకోవడానికి వీలుగా E/F స్థలం 26x54= 156 అమ్మకం గజం 36 వేలు. 90308 07472

■ గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామంలో 172 చ.గ.ల పడమర ఫేసింగ్ నివాస ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. 16లక్షలు. 6303031167, 89859 65594

TOLET

■ మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్ ఫేస్–1 లో (2రోడ్ కార్నర్ బిట్) 1st ఫ్లోర్ 2 షాప్స్ అద్దెకు ఇవ్వబడును. Just bake (పైన) గోరంట్ల. సెల్: 86393 56174

SERVICES

LOST

■ I've lost my original certificates while traveling, viz., 10th class (Roll#1254011), passport (J5495728), PCI (84011), pass book (82913). If anyone found, please contact to Abdul Raheem Shaik: 95339 74074

WANTED

■ ప్రముఖ సంస్థలో గుంటూరు, చిన్నపలకలూరు, జంగుట్లపాలెం, పేరేచర్ల, నల్లపాడులలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీ: 10వేలు – 12 వేలు. అ: 5th-10th ✆73867 43664

■ ఫోర్స్ మోటార్స్ LCV వెహికల్స్ రిపేరు చేయుటకు అనుభవమున్న మెకానిక్స్, హెల్పర్స్ కావలెను. ఆటోనగర్, గుంటూరు. 9493240543

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు హాస్టల్ ఇన్ ఛార్జ్‌స్ గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములు కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91000 24059

■ ఇంటిపని, ఆవులు, గేదలు, డ్రైవింగ్, ఆర్గానిక్ వ్యవసాయం తెలిసిన వారు కావలెను. పాలు పితుకట & డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతము. 98481 32048

■ Web designing, మల్టీమీడియా, యూట్యూబ్ వీడియో వర్క్, సోషల్ మీడియా వర్క్ చేయుటకు ఎడిటింగ్ తెలిసిన వ్యక్తి హాస్పిటల్లో కావలెను. యర్రాస్ సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్, కొత్తపేట, గుంటూరు. Ph: 9849180596. సంప్రదించు వేళలు: 10 A.M. to 2 P.M

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్ ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ మరియు పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91000 69089

■ గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి, లాం, గుజ్జనగుండ్ల, ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, & గుంటూరు ఆఫీసులో DTP ఆపరేటర్ కావలెను. సం॥ 9866618811, 9866618877

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ క్యాంపస్ హాస్టల్ A.Oగా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/-నుండి18000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములు కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33320

■ గుంటూరు బ్రాడిపేటలో కొత్తగా పెడుతున్న గోల్డ్ పర్చేస్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన గోల్డ్ అప్రైజర్స్ కావలెను. సంప్రదించండి. సెల్: 89777 58477.

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం: 20-25,000/- భో + వసతి + ఫ్రీ ట్రైనింగ్. ✆ 76808 06109, 99660 44671

■ గాయత్రి ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లుసేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు ✆ 92907 95581, 72071 37329

■ విశ్వశాంతి ట్రస్ట్, VJA. సేవ/డ్యూటీ చేయుటకు టెలికాలర్స్, వాలంటీర్స్, అన్ని రకాల స్టాఫ్ కావలెను. భో+వ+ జీతము. 9491821122, 9949021122

■ మా ఆఫీసు నందు పనిచేయుటకు టాలీ అకౌంటెంట్స్, సివిల్ డిప్లొమా ఇంజనీర్స్, కారు డ్రైవర్స్, ఆఫీస్‌బాయ్స్, ఆఫీస్‌బాయ్స్ GNTలో నివసించే వారు మాత్రమే. 9985268300, 9394107300

■ గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో పనిచేయుటకు భార్య భర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. సం: 8019559657, 9398281363, 9133430333.

■ Wanted Accountants to Work in Audit Office having Knowledge in Tally. GST Contact Numbers: 89780 21054

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్, ఇండ్లలో వృద్ధులు /పేషంట్లు సేవ, ఇంటి/ వంటపని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో + వ + జీ 16-18 వేలు. ✆ 90631 72246, 96525 31847

■ గుంటూరుసిటీ ప్రముఖ హోటల్ నందు హౌస్‌కీపింగ్ స్టాఫ్, రూమ్ బాయ్స్ కావలెను. (హోటల్ మేనేజ్మెంట్ వారికి ప్రాధాన్యత) 8185826270, 8247814976

■ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు సీనియర్ కన్‌స్ట్రక్షన్ సైట్ ఇన్‌ఛార్జ్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 50,000 నుండి 60,000 వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: సివిల్ డిప్లొమా మరియు సివిల్ ఇంజనీరింగ్, వయస్సు: 30సంవత్సరములపైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 8978480429

■ గుంటూరు జిన్నాటవర్ సెంటర్ రామా ఎంటర్ ప్రైజెస్ నందు పని చేయుటకు 2సం॥ సేల్స్ అనుభవం కలిగిన లేడీ కావలెను. అర్హత ఇంటర్, టైం: 3 to 9. జీతం: 10k. 8 to 9am 9441665758

■ గుంటూరు మెయిన్‌రోడ్డు లక్ష్మీపురం నందు ట్రాన్స్ మీడియా టెక్నాలజీస్(ఏ.పి) ప్రై॥లి॥ కంపెనీలో పనిచేయుటకు టెక్నీషియన్స్ (M) కావలెను. 9059812327, 9603433369

■ కాపీరైటర్స్ కమ్ ప్రూఫ్‌రీడర్స్ కావలెను. MA, తెలుగు టూ ఇంగ్లీష్, ఇంగ్లీష్ టూ తెలుగు ట్రాన్స్‌లేషన్ చేయగల సామర్థ్యం. రెజ్యూములను kamatham job@gmail.com కు పంపగలరు.

■ పెదకాకాని, నంబూరు, గుంటూరు ఆటోనగర్‌లలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం. జీతం: 12–13 వేలు, వ: 50సం, సంప్ర॥ 9676107661

■ ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్‌లో వర్క్ ఫ్రమ్ హోం పని చేయుటకు మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, ఆఫీస్ ఇంచార్జ్, AGM, DJM, CJM కావలెను. జీతం 20–30 వేలు. 9573411570

■ సె॥ గార్డ్స్ అమరావతి కొత్త CRDA ప్రాంతంలో 12 గం కావలెను వ 45 Q: 10th P/F, జీతం: 17 వేలు+ PF, ESI. ✆ 94903 80213, 94902 48039

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మండది పరిసర ప్రాంతాలలో మంచిర్యాల మండలం, పల్నాడు జిల్లా, విజయపూర్ సౌత్ మండాది ఏరియాలో గుంటూరు. ఫోన్ : 90000 40439

■ Suman TV, చీరాల, అద్దంకి, నియోజకవర్గాలలో మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. సంప్రదించండి. సెల్.9059002707

■ శాంతి ఎంటర్ ప్రైజెస్ నందు,టెలికాలర్ మరియు డేటాఆపరేటర్ గా వర్క్ చేయుటకు యువతి యువకులు కావలెను అర్హత 10th పైన వీక్లీ పేమెంట్ వర్క్ ఫ్రంహోమ్ కలదు. 9063910 978

■ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శ్రీ స్టార్ గోల్డ్ కంపెనీలో ఫీల్డ్ మేనేజర్స్, గోల్డ్ వాల్యూయర్స్ ఏజ్ 22–35 ఫ్రెషర్స్ కూడా కావలెను. Ph : 6281037879

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు
7075167663
7075167541

గమనిక

ప్రజా సేవకుడా..
వర్ధిల్లు వందేళ్ళు...
HAPPY BIRTHDAY
సంక్షేమ సారథి, అభివృద్ధి వారధి, పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు...
మీతోనే మా పయనం.. మీ మాటే మాకు వేదం...
మేకతోటి దయాసాగర్ IRS
ఆదాయపన్ను ప్రిన్సిపల్ కమీషనర్ (VRS)
మేకతోటి సుచరిత
హోం శాఖ మాజీ మంత్రివర్యులు
వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకురాలు

● బుక్‌ఫెయిర్ స్పెషల్

# మన లోకం పిలుస్తోంది చలో చలో

**ఆకాశంలో ఎగిరే ‘మేజిక్ కంబళి’... ‘ఓపెన్ ససేమ్’ అనగానే తెరుచుకునే గుహాద్వారం**
**దీపం రుద్దితే వచ్చే ‘జినీ భూతం’... దొంగల భరతం పట్టే ‘తెనాలి రామ’**
**అక్బర్‌ని పకపకా నవ్వించే ‘బీర్బల్ గారు’ ... అమాయకుల్ని మోసం చేసే ‘బంగారు కంకణం పులి’**
**‘కరటక దమనకులు’ ... ‘మర్యాద రామన్న’లు ... ‘హారీ పాటర్’లూ ‘సూపర్ మేన్’ సిరీస్‌లూ...**
**బుక్‌ఫెయిర్ నిండా బాలల లోకమే...**
**ఎన్నో కొత్త కొత్త పుస్తకాలు వారిని అక్కడకు తీసుకెళ్లండి...**
**వాళ్ల లోకాలను సొంతం చేసుకోనివ్వండి...**

‘నువ్వు ఏ దిక్కయినా వెళ్లు... ఒక్క ఉత్తర దిక్కు తప్ప’ అంటుంది పూటకూళ్ల అవ్వ రాకుమారుడితో పిల్లల కథల్లో.

రాకుమారుడు పట్టుబట్టి ఉత్తర దిక్కు వైపే వెళతాడు. ప్రమాదాలను ఎదుర్కొంటాడు. అపాయాలను దాటుతాడు. శాపాలతో బంధించబడిన వారిని విముక్తం చేస్తాడు. ఆ తర్వాత అక్కడ ఉన్న రాజ్యానికి రాజవుతాడు. అందరూ నడిచే దారుల్లో నడవకుండా కొత్త దారుల్లో ధైర్యంగా వెళ్లమని పిల్లలకు చెప్తాయి కథలు. ప్రస్తుతం జరుగుతున్న ‘హైదరాబాద్ బుక్ ఫెయిర్’లో అలాంటి ధైర్యాన్ని నూరి పోసే అనేక పుస్తకాలుంటాయి. వాటిని వారికి ఇవ్వండి. అక్కడకు తీసుకెళ్లండి.



●●●

‘ఈసప్’ అనే పెద్దాయన కనీసం రెండు వేల ఏళ్ల క్రితం కొన్ని కథలు చెప్పి మనుషుల్ని సంస్కరించాడు. ‘బంగారు గొడ్డలి’ కథ అతడు చెప్పిందే. కట్టెలు కొట్టేవాడు తన ఇనుప గొడ్డలి నదిలో పారేసుకుంటే నదీ దేవత వెండి గొడ్డలి తీసుకు వస్తుంది... తనది కాదంటాడు... బంగారు గొడ్డలి తీసుకు వస్తుంది... తనది కాదంటాడు... చివరకు ఇనుప గొడ్డలే తీసుకుంటాడు... నదీ దేవత సంతోషించి మూడు గొడ్డళ్లనూ అతనికి బహూకరిస్తుంది. నిజాయితీతో ఉంటే మంచి ఫలితాలు ఎదురవుతాయి అని పిల్లలకు చెప్తాయి కథలు. విలువలకు ప్రాముఖ్యం లేకుండా పోతున్న నేటి రోజుల్లో పెద్దలు వాటిని చెప్పకపోతే పోయారు... కనీసం పుస్తకాలైనా చెప్పనివ్వండి... పిల్లల్లో నిజాయితీ పాదుకునేలా చేయండి.

●●●

ఇంట్లో దొంగలు పడితే వారి చేత బావి లోని నీళ్లన్నీ చేదించి పాదులకు పోయించుకున్నాడు తెలివైన తెనాలి రామలింగడు. ‘ఈ బిడ్డ నాదంటే నాది’ అని ఇద్దరు తల్లులు కొట్లాడు కుంటే వారిలో అసలు తల్లి ఎవరో యుక్తిగా కనిపెట్టాడు మర్యాద రామన్న. నమ్మించి కొంతమంది ఎలా గొంతు కోస్తారో అనడానికి ఉదాహరణగా నిలిచాడు ఆషాఢభూతి. వేటగాడు పన్నిన వలలో చిక్కుకున్న పావురాలు అన్నీ కలిసి ఐకమత్యంతో వలతో పాటు ఎగిరి వెళ్లిపోయాయి. ఆకాశంలో కొంగలు మోసుకెళుతున్న తాబేలు నోటి తీటతో నోరు తెరిచి నేలన పడి ప్రాణం వదిలింది....



ఇవన్నీ పిల్లలకు చెప్పే పాఠాలెన్నో. ఎన్నెన్నో. అందుకే వారికి మంచి స్కూలు, మంచి ట్రాన్స్‌పోర్టు, ట్యూషను ఎలా పెడతామో మంచి పిల్లల పుస్తకం కూడా అలాగే చేతికివ్వాలి. పిల్లలు నేర్చుకునే విధాలు వేయి. కాని వేయి విధాలుగా నేర్పగల ఒకే సాధనం పుస్తకం.

●●●

గతంలో చందమామ, బాలమిత్ర, బుజ్జాయి, బొమ్మరిల్లు... పిల్లల కోసం ప్రచురితమయ్యేవి. వాటిలో కథలు, బొమ్మలు, విశేషాలు ఉండేవి. పిల్లలతోపాటు పెద్దలూ ఆసక్తిగా చదివేవారు. కాలం మారింది. పిల్లలు స్కూళ్లు, క్లాసులు, ట్యూషన్ల మధ్య హడావిడి పడుతుండటంతో మెల్లగా ఒక్కో పత్రికా మూతబడింది. ప్రస్తుతం పిల్లల కోసం నడుస్తున్న పత్రికలు అరుదుగా కనిపిస్తున్నాయి. ఈ లోటును తీర్చేందుకు కొందరు రచయితలు పిల్లల పుస్తకాలు రాస్తున్నారు. వాటికి ఆకర్షణీయమైన బొమ్మలు జోడించి ప్రచురిస్తున్నారు.

●●●

చదవడం, రాయడం వచ్చిన కొందరు పిల్లలు తమ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో కథలు, కవితలు రాసి పుస్తకాలు ప్రచురిస్తున్నారు. ఇప్పటికే ‘చిప్పగిరి కథలు’, ‘జక్కాపూర్ బడిపిల్లల కథలు’, ‘నల్లగొండ జిల్లా బడిపిల్లల కథలు’, ‘మా బడి పిల్లల కథలు’, ‘సిద్ధిపేట జిల్లా బడిపిల్లల కథలు’, ‘మన ఊరు–మన చెట్లు’ ‘వరంగల్ జిల్లా బడి పిల్లల కథలు’ వంటి పిల్లలు రాసిన కథలతో వచ్చిన పుస్తకాలు ఆదరణ పొందాయి. దీంతోపాటు చిట్టిపొట్టి పాటలు, బాల గేయాలు, కవితలు రాసి విద్యార్థులు ఉపాధ్యాయుల సాయంతో ప్రచురిస్తున్నారు. కొందరు ఇంగ్లీషులోనూ రాసి పుస్తకాలు తెస్తున్నారు. అవన్నీ బాలసాహిత్యానికి బలమైన చేర్పుగా మారాయి.

●●●

తెలుగులో బాలసాహిత్యం ఏనాటి నుంచో ఉంది. పాల్కురికి సోమనాథుడు, పోతన వంటి ప్రాచీన కవుల రచనల్లో పిల్లల కోసం తేటతెనుగు మాటలు జాలువారాయి. అనంతర కాలంలో అలవర్తి వెంకట సుబ్బారావు, నార్ల చిరంజీవి, మిరియాల రామకృష్ణ, మహీధర నళినీమోహన్, న్యాయపతి రాఘవరావు, నారంశెట్టి ఉమామహేశ్వరరావు, దాసరి వెంకటరమణ, ఎం.హరికిషన్, చొక్కాపు వెంకటరమణ, భూపాల్, వాసాల నర్సయ్య, పత్తిపాక మోహన్, ఆకెళ్ల వెంకటసుబ్బలక్ష్మి తదితరులు బాలల కోసం అనేక పుస్తకాలు రాశారు. ప్రస్తుతం అనేకమంది రచయితలు బాలసాహిత్యకారులుగా గుర్తింపు పొందారు.

●●●

రష్యన్ బాల సాహిత్యం కూడా తెలుగులో పునర్ముద్రణ అవుతోంది. అనిల్ బత్తుల ‘రష్యన్ జానపద కథలు’ పుస్తకం తీసుకొచ్చారు. ‘పిల్లల సినిమా కథలు’, ‘బాపు బొమ్మల పంచతంత్రం’ వంటి పుస్తకాలు పిల్లల కోసం తీసుకొచ్చారు. ప్రముఖ రచయిత్రి ముళ్లపూడి శ్రీదేవి రాసిన పిల్లల కథలు ప్రచురితం అయ్యాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుడు జానకీరామ్ ‘ఏడు రంగులవాన’ అనే బాలల కథల పుస్తకం రాయడంతోపాటు విద్యార్థుల చేత కథలు రాయించి, తన సంపాదకత్వంలో ‘ఊహలకు రెక్కలొస్తే’ అనే కథల పుస్తకం తీసుకొచ్చారు. పిల్లలకు తెలుగులో పుస్తకాలు చదివే ఆసక్తి పెంచటానికి తానా, మంచి పుస్తకం 2025లో పోటీ నిర్వహించగా ‘చతుర్ముఖం’ (శాఖమూరి శ్రీనివాస్), ‘ఆలీబాబా అయిదుగురు స్నేహితులు’ (డా.ఎం.సుగుణరావు), ‘మనకు మనుషులు కావాలి’ (పాణ్యం దత్తశర్మ), ‘మునికిష్టడి మాణిక్యం’ (ఆర్.సి.కృష్ణ స్వామిరాజు), ‘జాను అనే నేను, నా స్నేహితురాళ్లు’(పేట యుగంధర్) పుస్తకాలు ఎంపికయ్యాయి. ఇటీవల రచయిత దొండపాటి కృష్ణ పిల్లలకోసం ‘వింత శాపం’ అనే చిన్ని పుస్తకం తీసుకొచ్చారు.

ఇవి కాకుండా ఇంగ్లీష్ భాషలో ఎన్నో పుస్తకాలు పిల్లల కోసం ఉన్నాయి. ఆ నింగి నక్షత్రాలను నేలన ఉన్న తారలకు ఇవ్వండి.

## తెలుగు నేర్పించేందుకు కథలు చదివిస్తున్నారు

ఇంతకు ముందు తల్లిదండ్రులు ఇంగ్లిష్ పుస్తకాలు చదివించేందుకు ఆసక్తి చూపేవారు. ఇప్పుడు తెలుగు పిల్లలకు రావాలని తెలుగు పుస్తకాలు చదివిస్తున్నారు. ‘మంచి పుస్తకం’ సంస్థ పిల్లల కోసం ఎన్నో పుస్తకాలు ప్రచురిస్తోంది. పిల్లల ఏజ్ గ్రూప్‌ను బట్టి వారి కోసం ‘గ్రీన్ సిరీస్’, ‘బ్లూ సిరీస్’... ఇలా పుస్తకాలు ప్రచురిస్తున్నాం. మనకి తెలియాల్సిన విషయం ఏమిటంటే రెండూ రెండున్నర ఏళ్ల పిల్లలు కూడా పుస్తకాలకు ఆకర్షితులవుతారు. వారి కోసం బొమ్మల పుస్తకాలు ఉంటాయి. అప్పటి నుంచి అలవాటు చేయాలి. ‘మంచి పుస్తకం’ తరఫున ‘గిఫ్ట్ ఏ లైబ్రరీ’ కాన్సెప్ట్ ఉంది. మీరు చదివిన స్కూల్‌కు 10 వేల రూపాయల పుస్తకాలు బహూకరించాలనుకుంటే వాటిని డిస్కౌంట్‌లో 8500 లకే మేము అందిస్తాం. ఈ ఆలోచనకు మంచి స్పందన ఎదురవుతోంది. పిల్లలకు పుస్తకాలు కొని తెచ్చివ్వడం కన్నా వారిని పుస్తకాల షాపుకు తీసుకెళితే వారికి కలిగే ఉత్సాహం వేరు అని మా అనుభవం చెప్తోంది. ఇక బుక్‌ఫెయిర్‌కు తీసుకెళితే వారు తూనీగలే అవుతారు.

– పవిత్ర, మంచి పుస్తకం ఇన్‌చార్జ్

## రికార్డుల మోత

చిన్న వయసులోనే ఎక్కువ రికార్డ్‌లు సృష్టించిన యువతిగా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది చండీగఢ్‌కు చెందిన జాన్వీ జిందాల్. ఫ్రీస్టైల్ స్కేటింగ్‌లో అద్భుతాలు సృష్టిస్తోంది. జాన్వీకి కోచ్ అంటూ ప్రత్యేకంగా ఎవరూ లేరు. తండ్రి సహాయంతో, యూట్యూబ్ వీడియోల ద్వారా స్కేటింగ్ నేర్చుకుంది.‘భాంగ్రా ఆన్ స్కేట్స్’ ‘యోగా ఆన్ స్కేట్స్’వంటివి సృష్టించి, భారతీయ సంస్కృతిని స్కేటింగ్‌తో మిళితం చేసింది. పదకొండు గిన్నిస్ ప్రపంచ రికార్డులను సొంతం చేసుకున్న జాన్వీ, మన దేశంలో అత్యధిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లను సాధించిన తొలి మహిళగా నిలిచింది.

2025

## ● ముగ్గు ముచ్చట



యర్ర పద్మావతి
బుచ్చిరెడ్డిపాళెం
నెల్లూరు జిల్లా

17 చుక్కలు,
3 వరుసలు
3 వచ్చేవరకు
సరి చుక్కలు

వి. కరుణ
హుజూర్‌నగర్
సూర్యాపేట జిల్లా

21 చుక్కలు,
చుక్క విడిచి చుక్క
1 వచ్చేవరకు



### ముగ్గులకు ఆహ్వానం

*ముగ్గులు పంపవలసిన చిరునామా:*
ముగ్గు–ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్,
హైదరాబాద్–34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com

## ● బ్యూటిప్

పచ్చి పాలలో మూడు బాదం పలుకులు వేసి రాత్రంతా నానబెట్టి పేస్ట్ చేయాలి. ఇందులో రెండు చుక్కల తేనె కలిపి ముఖానికి పట్టించి 15 నిమిషాల తరవాత కడిగేస్తే, ముఖం కాంతిమంతంగా ఉంటుంది.

## హెల్త్

● ట్రైజెమినల్ న్యూరాల్జియా

# నొప్పి షాకే!

**అది చెంప మీద షాక్ కొట్టినట్టు వచ్చే నొప్పి... అదృశ్యఖడ్గమేదో చెంపను మాటిమాటికీ పొడుస్తున్నట్లుగా వచ్చే నొప్పి... అలా అది రోజులో పది నుంచి పదిహేను సార్లు పదే పదే వస్తూ బాధిస్తూ ఉంటే? ఏదైనా మాట్లాడాల్సి వస్తే చెంప బాధ మరీ ఎక్కువైపోతుంటే...? ఒకసారి ఊహిస్తే ఆ బాధ ఎంత భయంకరంగా ఉంటుందో అర్థమవుతుంది. దీని పేరు ట్రైజెమినల్ న్యూరాల్జియా. గతంలో అంతగా కనిపించని ఈ కేసులు ఇటీవల బాగా పెరుగుతున్న నేపథ్యంలో అసలు ‘ట్రైజెమినల్ న్యూరాల్జియా’ అంటే ఏమిటో, దాని నివారణ, చికిత్సలు ఎలాగో తెలుసుకుందాం.**

అతి భయంకరంగా వచ్చే నొప్పి... వచ్చినప్పుడల్లా ఒకటి లేదా రెండు సెకన్లు పాటు ఉంటుంది. అప్పుడప్పుడూ అది పది ఇరవై సెకన్ల పాటూ అలాగే కొనసాగుతూ కూడా ఉండవచ్చు. అలా రోజుకు ఐదు నుంచి పదిహేను సార్లు రావచ్చు. మాట్లాడేటప్పుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది. నమిలేటప్పుడు కూడా రావచ్చు. చల్లటి నీళ్లు తాగేటప్పుడూ మరింత ఎక్కువ కావచ్చు. అలాంటి ఈ నొప్పి ఒక్కోసారి నొప్పి నివారణ మందులు తీసుకున్నా తగ్గకపోవచ్చు.

**అసలు ట్రైజెమినల్ న్యూరాల్జియా అంటే...**

మన దేహంలో మెదడు నుంచి అన్ని శరీర భాగాలకూ నరాలు వ్యాపించి, ఓ అద్భుతమైన నెట్‌వర్క్‌లా అన్ని భాగాలకూ ఆవరించి ఉంటాయి. ఈ నరాల నెట్‌వర్క్ అన్నది మెదడు ద్వారా దేహభాగాలన్నింటినీ నియంత్రించేందుకు సహాయపడుతుంది. ఈ నెట్‌వర్క్ నుంచి ముఖానికి వెళ్లే ఒక నరాన్ని ‘ట్రైజెమినల్ నర్వ్’ అంటారు. ఈ నరం నుంచి వచ్చే నొప్పిని ట్రైజెమినల్ న్యూరాల్జియా అంటారు. ముఖంలోని చెంప భాగంలో రావడం వల్ల దీన్ని చాలామంది పన్ను పోటుగా అపోహ పడుతుంటారు. చాలామంది పంటికి ఏదైనా సమస్య ఉందేమోనని డెంటల్ సర్జన్‌ను సంప్రదిస్తారు. నిజానికి అక్కడేదైనా సమస్య ఉంటే బయటపడి, రూట్‌కెనాల్ వంటి చికిత్సలూ చేయించేందుకు అవకాశముంటుంది. కానీ ఆ చికిత్స తర్వాత కూడా నొప్పి తగ్గకపోవచ్చు. కారణం... సమస్య ట్రైజెమినల్ నర్వ్‌లో ఉండటం. వాస్తవానికి మెదడులోని బ్రెయిన్ స్టెమ్ నుంచి ఉద్భవించిన ఈ నరం లోపలి చెవి (ఆడిటరీ కెనాల్) పక్కగా వచ్చి ముఖానికి ఒక పక్కన మూడు భాగాలుగా విడిపోతుంది.

**ఇంత తీవ్రమైన నొప్పి ఎందుకంటే...?**

దవడ ఎముక ప్రాంతంలో ఉండే ట్రైజెమినల్ నర్వ్‌లో వాపు రావడంతో ఈ నొప్పి కనిపిస్తుంది. అలాగే ఈ వాపు రావడానికి కారణం ‘డీమైలినేషన్’ అనే ప్రక్రియ. ఇప్పుడు డీమైలినేషన్ అంటే ఏమిటో తెలుసుకుందాం.

ప్రతి నరం చుట్టూ మైలిన్ అనే ఒక పొర (మైలీన్ షీత్) ఉంటుంది. ఆ పొర దెబ్బతినడాన్ని డీమైలినేషన్ అంటారు. అలా జరిగినప్పుడు నరం వాపు కనిపిస్తుంది. దాంతో ఈ సమస్య వస్తుంది. కొందరిలో హెర్పిస్ సింప్లెక్స్ అనే వైరస్ కారణంగా కూడా నొప్పి రావచ్చు. ఈ వైరస్ నరం లోపల ఉన్న గాసేరియన్ గాంగ్లియాన్ అనే భాగంలో దాగి ఉంటుంది. కొన్ని కారణాల వల్ల ఈ వైరస్ ఉత్తేజితం కావడం వల్ల ఈ నొప్పి వస్తుంది. ఈ సమస్య కనిపించే దాదాపు పది శాతం మందిలో రక్తనాళం... సదరు నరం చుట్టూ ఉచ్చులా బిగుసుకుపోయి నందువల్ల (లూప్‌లా తిరగడంవల్ల) కూడా ఈ నొప్పి వస్తుంది.

అలాగే... ట్రైజెమినల్ నర్వ్‌కి దగ్గర్లో ఉండే రక్తనాళం నేరాన్ని తాకడం వల్ల కూడా నొప్పి వస్తుంది. ఇలా జరగడాన్ని ‘న్యూరో వాస్క్యులార్ కాన్‌ఫ్లిక్ట్’ అంటారు.



డా॥ జి. రంజిత్
సీనియర్ న్యూరాలజిస్ట్ & స్ట్రోక్ ఇంటర్వెన్షనిస్ట్,
హైదరాబాద్

**లక్షణాలు...**

● ఇది ముఖంలో ఒకవైపే కనిపిస్తూ... ఎక్కువగా చెంప/దవడ భాగంలో వస్తుంది. ● కొన్నిసార్లు కంటి చుట్టూ వస్తుంది. ● కొద్ది సెకన్లు మాత్రమే వస్తూ... రోజుకు ఐదు నుంచి ఇరవైసార్లు రావచ్చు. ● తినేటప్పుడు, నమిలేటప్పుడు, మాట్లాడేటప్పుడు నొప్పి మరింత పెరుగుతుంది.

● కొందరిలో ఈ నొప్పి వస్తున్నప్పుడు నోటిలోంచి కొద్దిగా లాలాజలం స్రవించవచ్చు.

● కత్తితో పొడిచినప్పుడు కలిగే నొప్పిలా అనిపిస్తుంది కాబట్టి దీన్ని ‘స్టాబింగ్ పెయిన్’ అంటారు. ● నరానికి వచ్చే నొప్పి కాబట్టి ఇది తీవ్రమైన ‘షాక్’ కొట్టినట్టుగా కూడా రావచ్చు. ● ముప్పయి ఏళ్లు దాటిన వారిలో ఎక్కువగా కనిపించవచ్చు.

● ఎక్కువగా ఆడవాళ్లలో కనిపిస్తుంది. (అంటే మహిళలు, పురుషులలో 60 : 40 నిష్పత్తిలో కనిపిస్తుంటుంది).

**నిర్ధారణ పరీక్షలు...** దాదాపు 90 శాతం మందిలో లక్షణాలను బట్టి ట్రైజెమినల్ న్యూరాల్జియాను నిర్ధారణ చేయవచ్చు. కొందరికి ఎమ్మారై బ్రెయిన్ బేసల్ కట్స్, ఎమ్మార్ బ్రెయిన్ పరీక్షలు చేసి రక్తనాళాల్లోని తేడాలతో వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు. మరికొందరిలో ట్రైజెమినల్ నరంలో ట్యూమర్స్‌తో ఈ వ్యాధిని తెలుసుకోవచ్చు.

**చికిత్స...**

దాదాపు 90 శాతం కేసుల్లో మందులతోనే ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుంది. అయితే పది శాతం మందిలో నొప్పి తగ్గిన తర్వాత కూడా మళ్లీ మళ్లీ తిరగబెట్టేందుకు అవకాశం ఉంది. ఇప్పుడు వాడుకలో ఉన్న మందులు (ముఖ్యంగా కార్బమాజిపిన్, ఆక్సికార్బమాజిపిన్, అమిట్రిప్టిలిన్, గాబాపెంటిన్, ప్రిగాబాలిన్, బాక్లోఫిన్, వాల్‌ప్రోయేట్ వంటి మందులను) సరైన మోతాదులో వాడటం వల్ల దీన్ని పూర్తిగా తగ్గించవచ్చు.

● మందులతో ఈ సమస్య తగ్గనప్పుడు వారికి ‘బొటాక్స్ ఇంజెక్షన్’ అనేది మరో ప్రత్యామ్నాయ చికిత్సగా అందిస్తారు. ●స్ఫీనోపాలటైన్ గ్యాంగ్లియాన్ బ్లాక్ చికిత్స / ● అవసరమైన వారికి ‘మైక్రో వాస్క్యులార్ డీ-కంప్రెషన్’ అనే న్యూరో సర్జరీ ● ఎస్‌ఆర్‌ఎస్ అనే రేడియోథెరపీ వంటి చికిత్సలను కూడా అవసరాన్ని బట్టి ఇవ్వాల్సి రావచ్చు.

### సల్మాన్‌కూ ఇదే సమస్య...

ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ ట్రైజెమినల్ న్యూరాల్జియాతో బాధపడుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. దాదాపు ఎనిమిదేళ్ల కిందట అతడికి వచ్చిన ఈ నొప్పి రెండు మూడేళ్ల పాటు మళ్లీ రాలేదు గానీ... గతేడాది నొప్పి మరోమారు వచ్చినట్టు తెలుస్తోంది.

# డా॥ బి. రాజేశ్‌కు అరుదైన గౌరవం!

డాక్టర్ (ప్రొఫెసర్) బి. రాజేష్
మస్క్యులో స్కెలిటల్ రేడియాలజీ స్పెషలిస్ట్,
రాయల్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ బర్మింగ్‌హామ్ (యూకే)

ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగంలో కీలక పరిశోధనలు జరుపుతూ, వివిధ పరిశోధనల్లో పాలుపంచుకుంటున్న వైద్యపరిశోధకులూ, కీలక వైద్యుల జాబితాలో యూకేలోని రాయల్ ఆర్థోపెడిక్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ (ప్రొఫెసర్) బి. రాజేశ్ కీలకంగా నిలిచారు. కీలకమైన న్యూక్లియర్ మెడిసిన్ అండ్ మెడికల్ ఇమేజింగ్ రంగంలో ఆయన చేస్తున్న కృషికి ప్రతిష్ఠాత్మకమైన ఈ గుర్తింపు దక్కింది. ఈ జాబితాను ఇటీవల ప్రతిష్ఠాత్మకమైన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, ఎల్సేవియర్ సంయుక్తంగా వెల్లడించాయి. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్ కావడం ఒక విశేషం కాగా... ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన జాబితాలో 6,239 మంది మనదేశానికి చెందిన డాక్టర్లు, వైద్య పరిశోధకులు కూడా ఉండటం మరో విశేషం.

**కొత్త పరిశోధనలే కీలకం...**

ఈ సందర్భంగా డాక్టర్ (ప్రొఫెసర్) బి. రాజేశ్ మాట్లాడుతూ వైద్యరంగం అభివృద్ధికి పరిశోధనలే కీలకమనీ, వైద్య పరిశోధనల్లో ప్రతి డాక్టరూ పాలుపంచుకుంటేనే వైద్యరంగ పురోగతీ, చికిత్సల్లో పేషంట్ల పట్ల మానవత్వంతో కూడిన వైద్యచికిత్సలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ పరిశోధనలు చేసే క్రమంలో మనకు అనేక సవాళ్లూ, అనేక ప్రశ్నలు ఎదురవుతాయన్నారు.

శాస్త్రవిజ్ఞానంతో పాటు చక్కటి సాహితీ విలువలతో కూడిన ఈ పరిశోధనల ఫలితాల ప్రచురణల వల్లనే వైద్యరంగంలో ఉన్నతమైన ప్రామాణికతలతో కూడిన మంచి పురోగతి సాధ్యం అవడంతో పాటు ఎందరో ప్రతిభావంతులైన విద్యార్థుల మేధస్సులూ వికసిస్తాయని డాక్టర్ రాజేశ్ తెలిపారు. ఈ పరిశోధనల కారణంగా చికిత్సారంగంలో కొత్తదారులు ఏర్పడుతూ అవి దేశాలూ, ఖండాల్లాంటి భౌతిక, నైసర్గిక అడ్డంకులను అధిగమిస్తాయనీ, అలా ఈ పరిశోధనల ఫలితాలన్నీ ప్రపంచవ్యాప్తమై ప్రజలందరికీ అందుబాటులోకి వస్తాయనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ప్రతిష్ఠాత్మకమైన అనేక విశ్వవిద్యాలయాల ప్రవేశ ప్రక్రియలూ, ఆయా యూనివర్సిటీల నుంచి యువ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్పులూ యువ విద్యార్థుల మేధస్సులోని సృజనాత్మకతను బయట పెడతాయనీ, ఇలా వారిని ప్రోత్సహించడం వల్ల విద్యార్థుల్లో కుతూహలం పెంపొందడం, విమర్శనాత్మకమైన ఆలోచనారీతులూ కొత్తపుంతలు తొక్కడం, లోతైన అవగాహన పెరగడం వంటి సానుకూలతలను ప్రోత్సహిస్తాయన్నారు.

బాగా చదవడం, లోతుగా ఆలోచించడం అనే ప్రక్రియలు ఎప్పటికీ వృథాకావనీ, యువ విద్యార్థుల్లో వారి సామర్థ్యాలను చక్కగా గాడిలో పెట్టేందుకు ఇవి ఎంతగానో తోడ్పడతాయనీ, ఈ దిశగా యువ విద్యార్థులు కొత్త అవకాశాలను అన్వేషిస్తూ, వాటిని అందిపుచ్చుకోవాలంటూ డాక్టర్ (ప్రొఫెసర్) బి. రాజేశ్ మార్గనిర్దేశం చేశారు.

● స్క్రబ్ టైఫస్ ఇన్ఫెక్షన్

# మొదట్లోనే గుర్తించాలి

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ‘స్క్రబ్ టైఫస్’ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ విస్తృతంగా వ్యాపించింది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలతో బాటు మరికొన్ని జిల్లాల ప్రజలను బెంబేలెత్తించింది. ఈ నేపథ్యంలో స్క్రబ్ టైఫస్ ఇన్ఫెక్షన్ అంటే ఏమిటో చూద్దాం.

‘స్క్రబ్ టైఫస్’ అనే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ను ‘బుష్ టైఫస్’ అని కూడా పిలుస్తారు. ఈ ఇన్ఫెక్షన్‌కు ‘ఓరియెంటియా సుసుగాముషి’ అనే బ్యాక్టీరియమ్ కారణం. ఇది చిమ్మట కీటకంలా కనిపించే చిగ్గర్ అనే ఒక రకం పురుగు ద్వారా వ్యాపిస్తుంది. ఇది కుట్టిన పది రోజుల తర్వాత లక్షణాలు కనిపిస్తాయి. ఇవి చాలావరకు నిరపాయకరంగా ఉండవచ్చు గానీ... సోకిన మొదటివారంలో దీన్ని గుర్తించి చికిత్స ఇవ్వకపోతే రెండోవారం నుంచి కొన్ని దుష్ప్రభావాలు కనిపించవచ్చు. లంగ్స్, కిడ్నీ, గుండె, కొన్ని సందర్భాల్లో మెదడు కూడా ప్రభావితమై మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు దారితీసే ప్రమాదముంది.

**స్క్రబ్ టైఫస్ లక్షణాలు...**

● చిగ్గర్ కీటకం కుట్టిన చోట చర్మంపై నల్లటి మచ్చ కనిపిస్తుంది. దీన్ని ‘ఎషర్’ అని కూడా అంటారు. చర్మంపై ర్యాష్, దురద రావచ్చు. అలాగే... ● చలిజ్వరం, వణుకు ● తలనొప్పి ● ఒళ్లునొప్పులు, కండరాల నొప్పులు ● లింఫ్‌నోడ్స్‌లో వాపు... వంటి లక్షణాలూ కనిపించవచ్చు.

**నిర్ధారణ...** వెయిల్ ఫెలిక్స్ పరీక్ష, ఇన్‌డైరెక్ట్ ఇమ్యూనో ఫ్లోరొసెంట్ యాంటీబాడీ (ఐఎఫ్ఏ) పరీక్ష, ఇన్‌డైరెక్ట్ ఇమ్యూనో పెరాక్సైడేజ్ (ఐపీపీ) పరీక్ష, ఎలీజా అని పిలిచే ‘ఎంజైమ్ లింక్‌డ్ ఇమ్యూనో అబ్జార్బెంట్ ఎస్సే’ పరీక్ష, ఇమ్యూనో క్రొమాటోగ్రాఫిక్ టెస్ట్ (ఐసీటీ), పీసీఆర్ వంటి పరీక్షల ద్వారా దీన్ని నిర్ధారణ చేయవచ్చు. అయితే చాలారకాల ఇన్ఫెక్షన్లలోనూ... ఉదాహరణకు మలేరియా, డెంగీ, లెప్టోస్పైరోసిస్, టైఫాయిడ్ వంటి జ్వరాల్లోనూ దాదాపుగా ఇవే లక్షణాలు కనిపిస్తాయి. ఇందులో మలేరియా ప్రోటోజోవన్ పారసైట్స్‌తో, డెంగీ వైరస్‌తో వస్తుంది. మిగతావి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు. ఇవి వచ్చినప్పుడు యాంటీబయాటిక్స్‌ను తగిన మోతాదులో ఇవ్వడం ద్వారా బాధితులకు చికిత్స అందించవచ్చు. అందుకే పైన పేర్కొన్న ఖరీదైన పరీక్షలకు బదులు అనుభవజ్ఞులైన డాక్టర్లు లక్షణాల ఆధారంగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ను తెలుసుకుని, చికిత్స అందించగలరు. ఈ బ్యాక్టీరియల్ సమస్యను కూడా జ్వరం వచ్చిన తొలిదశల్లోనే గుర్తించి, తగిన యాంటీబయాటిక్స్‌తో చికిత్స అందిస్తే చాలు. ఈ సమస్యను ముందే గుర్తించి తగిన చికిత్స అందించకపోతే కొన్నిసార్లు ఇది ఊపిరితిత్తులు, గుండె, నాడీ వ్యవస్థ, జీర్ణవ్యవస్థతో పాటు కిడ్నీలపైనా దుష్ప్రభావం చూపే అవకాశం ఉంది.

**నివారణ...** దీనికి నిర్దిష్టంగా టీకా ఏదీ అందుబాటులో లేదు. అయితే చిగ్గర్ కీటకాలకు దూరంగా ఉండటం, వాటి కాటుకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవడం, ఈ కీటకాలు పొలాల మట్టిలో నివసిస్తూ గుడ్లు పెడతాయి కాబట్టి చేలలో నడిచే సమయాల్లో చెప్పులు వాడటం వంటి జాగ్రత్తలతో దీన్ని చాలావరకు నివారించవచ్చు. పొలాల్లో నడిచేవారు ఫుల్ స్లీవ్ దుస్తులు, కాళ్లు పూర్తిగా కప్పేసే దుస్తులు ధరించడమూ మంచిదే.

**చికిత్స...** కొన్ని అరుదైన సందర్భాల్లో (అంటే కాంప్లికేషన్ వచ్చిన కేసుల్లో) మినహా... టెట్రాసైక్లిన్ వంటి సాధారణ యాంటీబయాటిక్ మందులతోనే ఇది అదుపులోకి వస్తుంది. కీమో ప్రొఫిలాక్టిక్ ట్రీట్‌మెంట్ తీసుకుంటే... కొంతవరకు అది దీని నివారణకు తోడ్పడుతుంది. ఈ వ్యాధి కనిపిస్తున్న ప్రాంతాలకు వెళ్లేవారు ఈ కిమో ప్రొఫిలాక్టిక్ తీసుకోవడం వల్ల కొంత ప్రయోజనం ఉండవచ్చు.

డా॥ టి. స్రవంతి
సీనియర్ కన్సల్టెంట్
జనరల్ ఫిజీషియన్, వైజాగ్

# టీఎఫ్‌టీ డిస్‌ప్లేతో 'కేటీఎం డ్యూక్ 160' కొత్త వేరియంట్

**అదనంగా స్మార్ట్ ఫీచర్ల జోడింపు ● ధర రూ.1.78 లక్షలు**

**పుణే:** ప్రీమియం బైక్ విభాగంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు కేటీఎం సంస్థ '160 డ్యూక్'లో మరింత అధునాతన వేరియంట్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ధర రూ. 1.78 లక్షలు (ఢిల్లీ ఎక్స్–షోరూం). అయిదు అంగుళాల కలర్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఇందులో ప్రధాన ఆకర్షణగా ఉంది. జెన్–3 కేటీఎం 390 డ్యూక్ నుంచి దీనిని ప్రేరణగా తీసుకున్నారు. రైడర్ తన అభిరుచికి తగ్గట్లు డిస్‌ప్లే థీమ్‌ను మార్చుకోవచ్చు. రైడర్ మెనూలు, కనెక్టివిటీ వంటి బైక్ ఫంక్షన్‌లను నియంత్రించేందుకు 4–వే స్విచ్ క్యూబ్ కూడా ఉంటుంది. నావిగేషన్, బ్లూటూత్ కనెక్టివిటీ ఉన్నాయి. ఈ బైక్‌ను కేటీఎం మై రైడ్ యాప్‌కు కనెక్ట్ చేసుకోవచ్చు.

# తెలంగాణా మార్కెట్లోకి టీవీఎస్ ఆర్బిటర్

**ధర రూ.1.04 లక్షలు**

**హైదరాబాద్:** టీవీఎస్ మోటార్ కొత్త విద్యుత్ స్కూటర్ 'ఆర్బిటర్' తెలంగాణా మార్కెట్లోకి తీసుకొచ్చింది. దీని ధర రూ.1,04,600 (పీఎం ఈ–డ్రైవ్ పథకం కలుపుకొని)గా ఉంది. ఇందులో 3.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. ఒక్కసారి చార్జింగ్‌తో 158 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. క్రూయిజ్ కంట్రోల్, హిల్ హోల్డ్ అసిస్ట్, 34 లీటర్ల బూట్ స్పేస్, కనెక్టెడ్ మొబైల్ యాప్, ముందు ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌తో కూడిన వైజర్, కలర్ ఎల్‌సీడీ క్లస్టర్, యూఎస్‌బీ ఛార్జర్ వంటి ఫీచర్లున్నాయి. పరిశ్రమలో తొలిసారిగా 14 అంగుళాల ముందు చక్రాన్ని కలిగి ఉంది. పట్టణ వినియోగదారులే లక్ష్యంగా 'ఆర్బిటర్'ను తీసుకొచ్చినట్లు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిరుద్ధ హల్దార్ తెలిపారు.

# 'పల్సర్ 220ఎఫ్' అప్‌డేటెడ్ వెర్షన్

**ఎక్స్ షోరూం ధర రూ.1.28 లక్షలు**

**పుణే:** బజాజ్ ఆటో లిమిటెడ్ '2026 పల్సర్ 220ఎఫ్' మోటార్‌సైకిల్‌ను కొత్త అప్‌డేట్‌లతో మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. దీని ఎక్స్–షోరూం ధర రూ. 1.28 లక్షలు. స్వల్ప స్టైలింగ్, రంగులతో పాటు ప్రధానంగా కాస్మెటిక్, ఫీచర్లపై కంపెనీ దృష్టి పెట్టింది. రైడింగ్ సేఫ్టీని పటిష్టం చేసేందుకు సింగిల్–ఛానల్ ఏబీఎస్ నుంచి డ్యూయల్–ఛానల్ ఏబీఎస్‌కి అప్‌గ్రేడ్ చేశారు. మరింత స్పష్టంగా కనిపించేలా, మోడ్రన్ లుక్‌తో ఎల్ఈడీ టర్న్–సిగ్నల్స్(ఇండికేటర్స్) అమర్చారు. బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ ఈ మోడల్‌లో ముఖ్యమైన ఆకర్షణగా నిలుస్తుంది. బ్లాక్ చెర్రీ రెడ్, బ్లాక్ ఇంక్ బ్లూ, బ్లాక్ కాపర్ బీయి, బ్లాక్ కాపర్ బేజ్ గ్రీన్ లైట్ కాపర్ మొత్తం నాలుగు రంగుల్లో అందుబాటులో ఉంది. అత్యుత్తమ పనితీరుతో అభిమానులను ఆకట్టుకున్న 220సీసీ ట్విన్ స్పార్క్ డీటీఎస్–ఐ ఇంజిన్‌ను మాత్రం కంపెనీ యథాతథంగా ఉంచేసింది. ఇది ఫ్యూయల్ ఇంజెక్షన్ టెక్నాలజీతో, ఆయిల్–కూల్డ్ సింగిల్ సిలిండర్ సెటప్‌లో వస్తుంది. ఈ ఇంజిన్ 8,500 ఆర్‌పీఎం వద్ద 20.9 పీఎస్ శక్తిని ఉత్పత్తి చేస్తూ బలమైన పనితీరును ప్రదర్శిస్తుంది.

# ఇళ్ల ధరలు 5 శాతం అప్

**న్యూఢిల్లీ:** గృహాల కొనుగోలుకు పటిష్టమైన డిమాండ్ నెలకొనడంతో వచ్చే ఏడాదిలో (2026) ఇళ్ల ధరలు మరింతగా పెరగనున్నాయి. ఈ పెరుగుదల 5 శాతం పైగా ఉంటుందని దాదాపు 70 శాతం రియల్ ఎస్టేట్ డెవలపర్లు అంచనా వేస్తున్నారు. రియల్టర్ల సమాఖ్య క్రెడాయ్, రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ సీఆర్ఈ మ్యాట్రిక్స్ చేపట్టిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. నవంబర్, డిసెంబర్ మధ్య నిర్వహించిన ఈ సర్వేలో 647 మంది డెవలపర్లు పాల్గొన్నారు. క్రెడాయ్ సదస్సులో ఈ నివేదికను విడుదల చేశారు. దీని ప్రకారం వచ్చే క్యాలెండర్ సంవత్సరంలో ఇళ్ల ధరలు 5 శాతానికి మించి పెరుగుతాయని 68 శాతం మంది అభిప్రాయపడ్డారు. పెరుగుదల 25 శాతానికి మించి ఉంటుందని 1 శాతం మంది, 15–25 శాతం మధ్య ఉంటుందని 3 శాతం మంది అంచనా వేశారు. ఇక ఇళ్ల ధరలు 10–15 శాతం మధ్యలో పెరుగుతాయని 18 శాతం మంది, 5–10 శాతం మేర పెరుగుతాయని 46 శాతం మంది పేర్కొన్నారు. రేట్లు తగ్గుతాయని 8 శాతం మంది మాత్రమే తెలపగా, ధరల పెరుగుదల 5 శాతం లోపే ఉంటుందని అంచనా వేస్తున్నట్లు సుమారు 25 శాతం మంది వివరించారు.

**స్పెక్యులేషన్ కన్నా డిమాండ్‌కే ప్రాధాన్యం..**

2026 క్యాలెండర్ సంవత్సరంలో రెసిడెన్షియల్ సెగ్మెంట్ సానుకూలంగా ఉంటుందని మూడింట రెండొంతుల మంది డెవలపర్లు అంచనా వేస్తున్నారు. గృహాలకు డిమాండ్ 5 శాతం మేర పెరుగుతుందని భావిస్తున్నారు. వచ్చే ఏడాది రియల్ ఎస్టేట్ రంగ వృద్ధి ప్రధానంగా వినియోగదారుల డిమాండ్‌ను బట్టే ఉంటుందే తప్ప స్పెక్యులేషన్ ఆధారితమైనదిగా ఉండదని క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ జి. పటేల్ తెలిపారు. టెక్నాలజీ వినియోగంతో ఖర్చులను తగ్గించి, కొనుగోలుదారుల అభిరుచులకు అనుగుణంగా ప్రాపర్టీలను అందించడంపై పరిశ్రమ మరింతగా దృష్టి పెడుతోందని వివరించారు. ఈ వృద్ధి గతిని నిలబెట్టుకోవాలంటే వేగవంతమైన అనుమతులు, రెగ్యులేటరీపరంగా మరింత స్పష్టత అవసరమవుతుందని పటేల్ వివరించారు. క్లియరెన్స్‌లను క్రమబద్ధీకరిస్తే వివిధ మార్కెట్లవ్యాప్తంగా కొత్త గృహాల సరఫరా పెరుగుతుందని, సకాలంలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. అలాగే, పట్టణ ప్రాంతాలు పర్యావరణహితంగా, సమంగా అభివృద్ధి చెందగలవని చెప్పారు. డిమాండ్ స్థిరంగా ఉండబోతోందని, ఒక పద్ధతి ప్రకారమే కొత్త గృహాల సరఫరా పెరగబోతోందని నివేదిక తెలియజేస్తోందని సీఆర్ఈ మ్యాట్రిక్స్ సీఈవో అభిషేక్ కిరణ్ గుప్తా తెలిపారు.

## హౌసింగ్ ప్రాజెక్టులకు రుణాల పాలసీని సమీక్షిస్తాం

**ఎస్‌బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టి వెల్లడి**

రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల నిర్మాణానికి రుణాలిచ్చే విషయంలో తమ పాలసీని పునఃసమీక్షించనున్నట్లు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఈ నేపథ్యంలో అలాంటి రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయించడంలో జవాబుదారీతనం, పారదర్శకత కీలకాంశాలుగా ఉంటాయని పేర్కొన్నారు. చాలా సంస్థలు గతంలో రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ రంగానికి రుణాల విషయంలో దూకుడుగా వెళ్లి, చేతులు కాల్చుకున్న సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం హౌసింగ్ ప్రాజెక్టుల రుణాల్లో ఎస్‌బీఐ వాటా చాలా తక్కువే ఉంటోంది. అయితే, కమర్షియల్ రియల్ ఎస్టేట్, ముఖ్యంగా ఆఫీస్ స్పేస్ విభాగానికి రుణాలను క్రమంగా పెంచుకుంటోంది. 'ప్రాజెక్టు నిర్వహణ, రిస్కు మేనేజ్‌మెంటు, పారదర్శకత విషయాల్లో స్థిరత్వం ఉంటే కాస్త నమ్మకం కలుగుతుంది. అలాగే జవాబుదారీతనం కూడా మాలాంటి బ్యాంకులకు కీలకంగా ఉంటుంది. అప్పుడు (పరిశ్రమ) తక్కువ వడ్డీ రేటుకే కన్‌స్ట్రక్షన్ రుణాలను పొందేందుకు వీలుంటుంది' అని క్రెడాయ్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా శెట్టి చెప్పారు. హౌసింగ్ ఫైనాన్స్ కార్యకలాపాలు నిర్వహించే నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీ) నిర్వహణ వ్యయాలను తగ్గించుకుంటే, తక్కువ వడ్డీ రేట్లపై రుణాలు అందించేందుకు వీలవుతుందని శెట్టి సూచించారు.

## వాహన బీమా పంపిణీలోకి ఏథర్ ఎనర్జీ

**అనుబంధ సంస్థ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటన**

**ముంబై:** ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థ ఏథర్ ఎనర్జీ.. ఈవీ మార్కెట్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా ఆటో ఇన్సూరెన్స్ పంపిణీ వ్యాపారంలోకి అడుగుపెడుతున్నట్టు ప్రకటించింది. పూర్తి అనుబంధ సంస్థ ద్వారా వాహనదారులకు బీమా ఉత్పత్తులను ఆఫర్ చేయనున్నట్టు తెలిపింది. వివిధ బీమా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా కస్టమర్లకు ఆటో ఇన్సూరెన్స్ పాలసీలను అందించనున్నట్టు వెల్లడించింది. బెంగళూరుకు చెందిన ఏథర్ ఎనర్జీ ఈ ఏడాది మేలో ఐపీవో ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్టయింది. ప్రస్తుతం ఈ సంస్థ ఏథర్ 450ఎక్స్, రిజ్టా మోడళ్లను విక్రయిస్తోంది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన అమ్మకాల్లో బజాజ్, టీవీఎస్ తర్వాతి స్థానంలో ఉండడం తెలిసిందే. ఈవీ ద్విచక్ర వాహనాల్లో సమగ్రమైన ఎకోసిస్టమ్‌ను నిర్మించడంలో భాగమే ఆటో ఇన్సూరెన్స్‌లోకి అడుగుపెట్టడమని ఏథర్ ఎనర్జీ ప్రకటించింది.

## ఎంజీ మోటార్స్ వాహన ధరలు పెంపు

**జనవరి 1 నుంచి అమల్లోకి...**

**న్యూఢిల్లీ:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్స్ ఇండియా తమ వాహన ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. వాహన మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు 2% వరకు ఉంటుందని వివరించింది. ముడిసరకు ధరలు పెరగడం, ఉత్పత్తి వ్యయాలు భారం కావడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ పేర్కొంది. మెర్సిడెస్ బెంజ్ ఇండియా, బీఎమ్‌డబ్ల్యూ వాహన ధరలు సైతం జనవరి 1 నుంచి పెరగనున్న సంగతి తెలిసిందే. అటు బీఎండబ్ల్యూ మోటోరాడ్ కూడా తమ బైక్‌ల ధరలను 6 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెంపు జనవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. డాలరు, యూరోలతో పోలిస్తే రూపాయి మారకం కొద్ది నెలలుగా గణనీయంగా పడిపోతుండటం, ముడి పదార్థాలు .. లాజిస్టిక్స్ వ్యయాలు పెరిగిపోతుండటం రేట్ల పెంపునకు కారణమని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ హర్‌దీప్ సింగ్ బ్రార్ తెలిపారు. భారత్‌లో తయారు చేసే జీ 310 ఆర్ఆర్, సీఈ 02 బైక్‌లతో పాటు ఎఫ్ 900 జీఎస్, ఎఫ్ 900 జీఎస్ఏలాంటి దిగుమతి చేసుకున్న ప్రీమియం బైక్‌లను కంపెనీ విక్రయిస్తోంది. వీటి ధర రూ. 2.81 లక్షల నుంచి రూ. 48.63 లక్షల వరకు ఉంది.

## కొత్త టెక్నాలజీలకు వర్కింగ్ గ్రూప్‌పై కసరత్తు

**సెబీ ఛైర్మన్ పాండే**

**న్యూఢిల్లీ:** స్టాక్ ఎక్స్ఛేంజీల నిర్వహణ సామర్థ్యాలను, ఇన్వెస్టర్ల ప్రయోజనాల పరిరక్షణను, మార్కెట్ పర్యవేక్షణను మెరుగుపర్చేందుకు ఉపయోగపడే కొత్త సాంకేతికతలను పరిశీలించేందుకు వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. వచ్చే 5–10 ఏళ్లలో ఎక్స్ఛేంజ్ టెక్నాలజీ ఏ విధంగా రూపాంతరం చెందాలి, అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలను అందుకోవాలి, మార్కెట్ మౌలిక సదుపాయాలను పటిష్టం చేసేందుకు కొత్త విధానాలను రూపొందించాలి తదితర అంశాలపై ఈ కమిటీ దృష్టి పెడుతుందని ఆయన చెప్పారు. కమోడిటీ, క్యాపిటల్ పార్టిసిపెంట్స్ అసోసియేషన్ 11వ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న సందర్భంగా పాండే ఈ విషయాలు వివరించారు. టెక్నాలజీ పరంగా పటిష్టంగా ఉండటం ఎంతో ముఖ్యమని, ఎక్స్ఛేంజీల్లో చోటు చేసుకునే ప్రతి సాంకేతిక లోపాన్ని సెబీ చాలా సీరియస్‌గా తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అటు నాన్–అగ్రి కమోడిటీ డెరివేటివ్స్‌ను సమీక్షించేందుకు కూడా వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు పాండే చెప్పారు. త్వరలోనే దీన్ని నోటిఫై చేస్తామని తెలిపారు.

## ఫోర్టిస్ హెల్త్‌కేర్ చేతికి పీపుల్ ట్రీ హాస్పిటల్

**రూ.430 కోట్లకు కొనుగోలు ఒప్పందం**

**న్యూఢిల్లీ:** పీపుల్ ట్రీ హాస్పిటల్‌ను రూ.430 కోట్లకు కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఫోర్టిస్ హెల్త్‌కేర్ తెలిపింది. తమ అనుబంధ సంస్థ ఇంటర్నేషనల్ హాస్పిటల్ లిమిటెడ్ ద్వారా ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించింది. బెంగుళూరు యశ్వంత్‌పూర్‌లో పీపుల్ ట్రీ హాస్పిటల్ ప్రస్తుతం 125 పడకల సామర్థ్యంతో నడుస్తోంది. కేవలం ఆసుపత్రిని కొనుగోలు చేయడమే కాకుండా.. దానికి ఆనుకుని ఉన్న సుమారు 0.8 ఎకరాల అదనపు భూమిని కూడా తన సొంతం చేసుకుంది. ఈ అదనపు స్థలంలో రాబోయే రోజుల్లో కొత్త విభాగాన్ని నిర్మించి, మొత్తం పడకల సామర్థ్యాన్ని 300కు పెంచాలని కంపెనీ యోచిస్తోంది. ఇందుకోసం అదనంగా మరో రూ.410 కోట్ల పెట్టుబడికి సిద్ధమైంది. ఈ డీల్ ద్వారా బెంగుళూరు మార్కెట్‌లో తమ స్థానం మరింత పటిష్టం అవుతుందని ఫోర్టిస్ హెల్త్‌కేర్ ఎండీ, సీఈఓ ఆశుతోష్ రఘువంశీ అభిప్రాయపడ్డారు.

## హల్దీరామ్స్‌లో కేటర్‌టన్‌కు వాటా

● ఇప్పటికే టెమాసెక్, అల్ఫా వేవ్, ఐహెచ్‌సీకి పెట్టుబడులు

**న్యూఢిల్లీ:** దేశీ స్నాక్స్ దిగ్గజం హల్దీరామ్స్‌లో తాజాగా కన్జూమర్ ఫోకస్డ్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ కేటర్‌టన్ పార్ట్‌నర్స్ వాటా కొనుగోలు చేసింది. అంతేకాకుండా హల్దీరామ్స్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సైతం ఏర్పాటు చేసుకున్నట్లు ఎల్.కేటర్‌టన్ తాజాగా వెల్లడించింది. అయితే పెట్టుబడి విలువ లేదా వాటా సంబంధ వివరాలు పేర్కొనలేదు. దేశీయంగా నాయకత్వస్థాయిలో ఉన్న హల్దీరామ్స్ అంతర్జాతీయంగా కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు వీలుగా చేతులు కలిపినట్లు తెలియజేసింది. కేటర్‌టన్ సుమారు 39 బిలియన్ డాలర్ల విలువైన ఈక్విటీ పెట్టుబడులను నిర్వహిస్తోంది. వెరసి ఇప్పటికే హల్దీరామ్స్‌లో ఇన్వెస్ట్ చేసిన పలు అంతర్జాతీయ దిగ్గజాల సరసన చేరింది. ప్యాకేజ్డ్ స్నాక్స్, స్వీట్స్‌సహా రెస్టారెంట్లను నిర్వహించే హల్దీరామ్స్‌లో ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు చేపట్టే టెమాసెక్(సింగపూర్ కేంద్రం), అల్ఫా వేవ్ గ్లోబల్, ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ(ఐహెచ్‌సీ) ఈ ఏడాది మొదట్లో వాటాలు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. వివరాలు వెల్లడికానప్పటికీ 10 బిలియన్ డాలర్ల(రూ. 85,000 కోట్లు) విలువలో హల్దీరామ్స్‌లో ఇన్వెస్ట్ చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దేశీయంగా ఎల్.కేటర్‌టన్‌కు ఎఫ్ఎంసీజీ దిగ్గజం హెచ్‌యూఎల్ మాజీ ఎండీ సంజీవ్ మెహతా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. కంపెనీ ఇప్పటికే ఫామ్‌లీ, ఫెరారా క్యాండీ, కెటిల్ ఫుడ్స్, లిటిల్ మూన్స్, ప్లమ్ ఆర్గానిక్స్ తదితరాలలో పెట్టుబడులు చేపట్టింది.

## 50 లక్షల మందికి ఐబీఎం శిక్షణ

**న్యూఢిల్లీ:** 2030 నాటికి దేశీయంగా 50 లక్షల మంది యువతకు ఏఐ, సైబర్‌సెక్యూరిటీ, క్వాంటమ్ మొదలైన సరికొత్త సాంకేతికతల్లో శిక్షణనివ్వాలని నిర్దేశించుకున్నట్లు టెక్ దిగ్గజం ఐబీఎం వెల్లడించింది. ఇందుకోసం ఐబీఎం స్కిల్స్‌బిల్డ్ ప్రోగ్రాంను ప్రారంభించినట్లు వివరించింది. అంతర్జాతీయంగా 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 3 కోట్ల మందికి శిక్షణ కల్పించాలన్న మిషన్‌లో భాగంగా భారత్‌లో దీన్ని చేపట్టినట్లు ఐబీఎం ఛైర్మన్ అరవింద్ కృష్ణ తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఒకేషనల్ కాలేజీలకు చేరువ కావడంతో పాటు ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)తో కూడా జట్టు కట్టనున్నట్లు వివరించారు. సరికొత్త టెక్నాలజీల్లో నైపుణ్యాలనేవి ఆర్థికంగా పోటీపడేందుకు, సాంకేతిక పురోగతికి, సమాజ పరివర్తనకు తోడ్పడతాయని కృష్ణ చెప్పారు.

| కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో) | |
|---|---|
| 21-12-2025 | |
| విశాఖ | 680–00 |
| చిత్తూరు | 693–00 |
| ఈస్ట్, వెస్ట్ గోదావరి | 680–00 |
| విజయవాడ | 700–00 |
| రిటైల్ ధర (డజను) | 96.00 |
| హైదరాబాద్ | 660–00 |
| వరంగల్ | 662–00 |
| రిటైల్ ధర | 7.20 |

# కొలువులు ఉంటేనే.. విదేశాల్లో చదువు..

● అఫోర్డబిలిటీ కూడా ముఖ్యం
● లీప్ స్కాలర్ నివేదికలో విద్యార్థుల అభిప్రాయం
● జర్మనీ, యూఏఈ, న్యూజిలాండ్‌పై ఆసక్తి

**ముంబై:** అంతర్జాతీయంగా ఆర్థిక పరిస్థితులు, వీసా పాలసీలు మారిపోతున్న నేపథ్యంలో విదేశీ విద్యాభ్యాసంపై ఆసక్తి గల విద్యార్థుల ప్రాధాన్యతలు మారుతున్నాయి. అఫోర్డబిలిటీతో పాటు (అందుబాటు స్థాయిలో వ్యయాలు) చదువు అనంతరం ఉద్యోగావకాశాలు, తాము చదివే కోర్సులపై కృత్రిమ మేథ (ఏఐ) ప్రభావం తదితర అంశాలకు వారు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఏఐ ఆధారిత విదేశీ విద్య సేవల ప్లాట్‌ఫాం లీప్ స్కాలర్ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. 30 లక్షల మంది పైగా విద్యార్థుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఇది రూపొందింది. దీని ప్రకారం 2024–25లో జర్మనీపై భారతీయ విద్యార్థుల ఆసక్తి వార్షికంగా 377 శాతం పెరిగింది. అంతకు ముందు సంవత్సరం ఇది 219 శాతం వృద్ధి చెందింది. ఇక న్యూజిలాండ్‌పై 6 శాతం నుంచి 2,900 శాతం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)పై 7 శాతం నుంచి 5,400 శాతానికి ఆసక్తి పెరిగింది. విద్యాభ్యాసం పూర్తయ్యాక 18 నెలల పాటు వర్క్ వీసా లభిస్తుండటం జర్మనీ విషయంలో సానుకూలాంశం. పాశ్చాత్య వర్సిటీలతో పోలిస్తే విద్యా వ్యయాలు తక్కువగా ఉండటం, కాస్త అందుబాటు దూరంలో ఉండటం యూఏఈకి సానుకూలంగా నిలుస్తోంది. అటు విద్యాభ్యాసం పూర్తయ్యాక మూడేళ్ల పాటు నివసించేందుకు, పని చేసేందుకు వర్క్ వీసా ఇచ్చే ఇమ్మిగ్రేషన్ పాలసీలతో భారతీయ విద్యార్థులకు న్యూజిలాండ్ ఆకర్షణీయంగా ఉంటోంది. 'విద్యార్థులు ఇప్పుడు కేవలం అఫోర్డబిలిటీని మాత్రమే చూడటం లేదు. ఫలానా యూనివర్సిటీలో చదివామని గొప్పలకు పోవడం కన్నా సదరు డిగ్రీతో ఎంత వరకు ప్రయోజనం ఉంటుందనేది కూడా వారికి కీలకంగా ఉంటోంది. పెట్టిన పెట్టుబడిపై రాబడి అవకాశాలను సైతం వారు లెక్కలు వేసుకుంటున్నారు' అని లీప్ స్కాలర్ సహ–వ్యవస్థాపకుడు అర్నవ్ కుమార్ తెలిపారు.

**నివేదికలో మరిన్ని విశేషాలు..**

- స్పెషలైజేషన్‌కి విద్యార్థులు గతంలో కన్నా మరింతగా ప్రాధాన్యం ఇస్తున్నారు. 40.4 శాతం మంది విద్యార్థులు ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ మొదలైన వాటిల్లో మాస్టర్స్ ప్రోగ్రామ్స్‌పై ఆసక్తిగా ఉన్నారు.
- 59.6 శాతం మంది వివిధ కోర్సుల్లో ఏఐ మాడ్యూల్స్ కూడా ఉన్న మాస్టర్స్ డిగ్రీలను ఎంచుకుంటున్నారు.
- బిజినెస్, ఇంజినీరింగ్, హెల్త్‌కేర్ తదితర రంగాలకు ఉపయోగపడే ప్రత్యేక కోర్సులు చేసినా, ఏఐకి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారనడానికి ఇది నిదర్శనం.
- ఏఐ కోర్సులు చదివేందుకు విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఇప్పుడు యూనివర్సిటీ ర్యాంకింగ్‌ల కన్నా తాము చదువుపై పెడుతున్న పెట్టుబడిపై రాబోయే రాబడులను కూడా లెక్కలు వేసుకుంటున్నారు.
- కోర్సు ఖర్చు, ఇతరత్రా వ్యయాలూ తమకు అత్యంత ప్రాధాన్యతాంశాలని 75 శాతం మంది వెల్లడించారు. స్కాలర్‌షిప్‌కు 70 శాతం, కెరియర్ పురోగతికి 58 శాతం, జీతభత్యాల పెరుగుదల అవకాశాల అంశానికి 49 శాతం ఓట్లు లభించాయి. 40 శాతం ఓట్లతో అధ్యాపకుల అనుభవం, రీసెర్చ్ అవకాశాలకు అయిదో ర్యాంకు దక్కింది. టాప్ 5 ప్రాధాన్యతాంశాల్లో యూనివర్సిటీ ర్యాంకింగ్‌లకు చోటు దక్కకపోవడం గమనార్హం.
- విదేశీ విద్యను ఎంచుకునే అబ్బాయిలు (58 శాతం), అమ్మాయిల (42 శాతం) మధ్య అంతరం తగ్గుతోంది. అమ్మాయిలు ఎక్కువగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడికల్ (స్టెమ్) కోర్సులను ఎంచుకుంటున్నారు. అందులోనూ ఏఐ, డేటా సైన్స్‌కి మరింత ప్రాధాన్యం ఇస్తున్నారు.

## వ్రిత్తికి మరో పతకం

సాక్షి, హైదరాబాద్: అఖిల భారత అంతర్ యూనివర్సిటీ ఆక్వాటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన వ్రిత్తి అగర్వాల్ మరో పతకంతో మెరిసింది. ఇప్పటికే 1500 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో పసిడి నెగ్గిన వ్రిత్తి... మహిళల 400 మీటర్ల ఫ్రీస్టయిల్ విభాగంలో రజత పతకం దక్కించుకుంది. చెన్నైలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో జరిగిన ఈ టోర్నమెంట్ 400 మీటర్ల విభాగంలో శనివారం... వ్రిత్తి 4 నిమిషాల 32.24 సెకన్లలో లక్ష్యాన్ని చేరి ద్వితీయ స్థానంలో నిలిచింది. బెంగళూరు జైన్ యూనివర్సిటీకి చెందిన భవ్య సచ్‌దేవ్ (4 నిమిషాల 31.69 సెకన్లు) పసిడి పతకం గెలుచుకోగా... అశ్విత చంద్ర (4 నిమిషాల 34.06 సెకన్లు; జైన్ యూనివర్సిటీ) కాంస్యం నెగ్గింది.

# టి20 సమరానికి సై

**నేడు శ్రీలంకతో భారత మహిళల జట్టు తొలి మ్యాచ్**

- వన్డే వరల్డ్‌కప్ విజయం అనంతరం తొలిసారి బరిలోకి
- రాత్రి 7 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

సాక్షి, విశాఖపట్నం: వన్డే వరల్డ్‌కప్ నెగ్గిన అనంతరం భారత మహిళల క్రికెట్ జట్టు తొలిసారి మైదానంలో అడుగు పెట్టనుంది. శ్రీలంకతో ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో భాగంగా ఆదివారం విశాఖ వేదికగా తొలి పోరు జరగనుంది. వచ్చే ఏడాది ఐసీసీ మహిళల టి20 ప్రపంచకప్ జరగనుండగా... దానికి ముందు టీమిండియా 11 టి20 మ్యాచ్‌లు ఆడనుంది. గతేడాది జరిగిన టి20 వరల్డ్‌కప్‌లో గ్రూప్ దశలోనే వెనుదిరిగిన భారత జట్టు... ఈసారి మెగా టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తుంది. అందుకు లంకతో సిరీస్‌ను ప్రాక్టీస్‌గా వినియోగించుకోవాలని చూస్తోంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, షఫాలీ వర్మతో భారత జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. ఇక ఈ సిరీస్ కోసం యంగ్ ప్లేయర్లు కమలిని, వైష్ణవి శర్మను ఎంపిక చేశారు. 17 ఏళ్ల కమలిని ఇప్పటికే అండర్-19 ప్రపంచకప్‌తో పాటు మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇండియన్స్ తరపున సత్తాచాటింది. తమిళనాడుకు చెందిన ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక మరోవైపు వైష్ణవి అండర్-19 ప్రపంచకప్‌లో 17 వికెట్లు పడగొట్టి జాతీయ జట్టులోకి వచ్చింది. రాధ యాదవ్ గైర్హాజరీలో ఈ 19 ఏళ్ల మీడియం పేసర్ ఎలాంటి ప్రదర్శన కనబరుస్తుందో చూడాలి. ఇక తెలుగమ్మాయి శ్రీచరణి మరోసారి కీలకం కానుంది. ప్రపంచకప్ నెగ్గిన అనంతరం వ్యక్తిగత జీవితంలో పలు అడ్డంకులు ఎదుర్కొన్న స్మృతి మంధాన ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి. క్రికెట్ కన్నా తనకు ఏదీ ఎక్కువ కాదని ఇప్పటికే స్పష్టం చేసిన స్మృతిపై అందరి దృష్టి నిలవనుంది. ఇక అనూహ్యంగా వన్డే ప్రపంచకప్‌లో చోటు దక్కించుకొని ఫైనల్లో అదరగొట్టిన షఫాలీ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో చూడాలి. మరోవైపు చమరి ఆటపట్టు సారథ్యంలోని శ్రీలంక జట్టు సైతం యువ ప్లేయర్లను పరీక్షించనుంది. 17 ఏళ్ల శశ్నిని, 19 ఏళ్ల రష్మిక, 23 ఏళ్ల కావ్యను ఈ మ్యాచ్‌లో బరిలోకి దింపే అవకాశం ఉంది.

కోచ్ మజుందార్, హర్మన్‌ప్రీత్ కౌర్

స్మృతి మంధాన

## భారత్ X పాకిస్తాన్

**అండర్-19 ఆసియాకప్ ఫైనల్**

- ఉదయం గం. 10:30 నుంచి సోనీ స్పోర్ట్స్ టెన్ 5, సోనీ లివ్‌లో ప్రత్యక్ష ప్రసారం

దుబాయ్: అండర్-19 ఆసియాకప్ ఫైనల్లో ఆదివారం దాయాది పాకిస్తాన్‌తో యువ భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే 8 సార్లు ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన యువ భారత జట్టు ఇప్పుడు 9వ టైటిల్ ఖాతాలో వేసుకోవాలని చూస్తోంది. ఆయుశ్ మాత్రే సారథ్యంలోని భారత జట్టు అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో పటిష్టంగా ఉంది. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో నెగ్గిన యంగ్‌ఇండియా సెమీఫైనల్లో శ్రీలంకపై అలవోక విజయంతో తుదిపోరుకు అర్హత సాధించింది. మరోవైపు గ్రూప్ దశలో భారత్ చేతిలో తప్ప మిగిలిన రెండు మ్యాచ్‌లు గెలిచిన పాకిస్తాన్ జట్టు... సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ బంగ్లాదేశ్‌ను చిత్తు చేసి ఫైనల్‌కు చేరకుంది. యంగ్‌ఇండియా చేతిలో ఓడిన మ్యాచ్‌లో మినహా... అన్ని మ్యాచ్‌ల్లో పాకిస్తాన్ జట్టు మెరుగైన ప్రదర్శన కనబర్చింది. గ్రూప్ దశలో యువ భారత్ చేతిలో ఎదురైన పరాజయానికి ఫైనల్లో బదులు తీర్చుకోవాలని పాకిస్తాన్ భావిస్తోంది. దాయాదుల పోరులో 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కీలకం కానున్నాడు. బౌలర్‌తో సంబంధం లేకుండా భారీ షాట్‌లతో చెలరేగిపోతున్న ఈ యువ సంచలనం మరోసారి అదే దూకుడు కొనసాగిస్తే... యంగ్‌ఇండియాను ఆపడం కష్టమే. హైదరాబాద్ ప్లేయర్ ఆరోన్ జార్జ్, ఆయుశ్ మాత్రే, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుండు ఇలా టాపార్డర్ మొత్తం చక్కటి ఫామ్‌లో ఉండటం భారత జట్టుకు కలిసి రానుంది. ఈ టోర్నీలో అభిజ్ఞాన్ ఇప్పటికే డబుల్ సెంచరీ సాధించగా... వైభవ్ భారీ శతకం బాదాడు. ఇక ఆరోన్ జార్జ్ మూడు హాఫ్ సెంచరీలతో నిలకడ చాటాడు. అతడు మిడిలార్డర్‌లో 100కు పైగా స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు సాధిస్తుండటం మరో విశేషం. బౌలింగ్‌లో దీపేశ్ దేవేంద్ర, కనిష్క్ చౌహాన్ కీలకం కానున్నరు. పాకిస్తాన్ జట్టు కూడా బౌలింగ్, బ్యాటింగ్‌లో సమతూల్యంగా ఉంది. 2012లో ఒకే ఒక్కసారి పాకిస్తాన్ జట్టు ఈ టోర్నీలో విజేతగా నిలిచింది.

# 4 వికెట్ల దూరంలో...

**విజయం వాకిట్లో ఆస్ట్రేలియా**

- ఇంగ్లండ్ లక్ష్యం 435; ప్రస్తుతం 207/6
- మెరిసిన కమిన్స్, లయన్
- 'యాషెస్' మూడో టెస్టు

అడిలైడ్: సొంతగడ్డపై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొడుతున్న ఆస్ట్రేలియా జట్టు మరో విజయానికి చేరువైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే తొలి రెండు టెస్టులు గెలిచి 2-0తో ఆధిక్యంలో ఉన్న ఆసీస్ జట్టు... మూడో మ్యాచ్‌లో విజయానికి 4 వికెట్ల దూరంలో నిలిచింది. 435 పరుగుల భారీ లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టు... శనివారం నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 63 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. చేతిలో 4 వికెట్లు మాత్రమే ఉన్న పర్యాటక ఇంగ్లండ్ జట్టు... విజయానికి ఇంకా 228 పరుగులు చేయాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ గెలిస్తే... మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే ప్రతిష్టాత్మక 'యాషెస్' సిరీస్ చేజిక్కించుకోనుంది. ఇంగ్లండ్ ఓపెనర్ జాక్ క్రాలీ (151 బంతుల్లో 85; 8 ఫోర్లు) ఒక్కడే పోరాడగా... మిగిలిన వాళ్లు పెద్దగా ఆకట్టుకోలేకపోయారు.

### 177/3 నుంచి... 194/6కు

రికార్డు లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు శుభారంభం దక్కలేదు. రెండో ఓవర్‌లోనే ఓపెనర్ బెన్ డకెట్ (4) అవుట్ కాగా... కాసేపటికే ఒలీ పోప్ (17) కూడా వెనుదిరిగాడు. పోరాటానికి మారుపేరైన జో రూట్ (63 బంతుల్లో 39; 5 ఫోర్లు) కీలక దశలో వెనుదిరిగాడు. ఈ మూడు వికెట్లు ఆసీస్ సారథి కమిన్స్ ఖాతాలోకే వెళ్లాయి. అయితే బ్రూక్ (56 బంతుల్లో 30; 2 ఫోర్లు) అండతో క్రాలీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. నాలుగో వికెట్‌కు 68 పరుగులు జోడించాడు. దీంతో ఇంగ్లండ్ జట్టు ఒక దశలో 177/3తో పటిష్టంగా కనిపించింది. ఇలాంటి దశలో ఆసీస్ స్పిన్నర్ లయన్ ఆ జట్టును దెబ్బ తీశాడు. స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను ఆస్ట్రేలియా వైపు తిప్పాడు. బ్రూక్, స్టోక్స్ (18 బంతుల్లో 5; 1 ఫోర్)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. కాసేపటికే క్రాలీ స్టంపౌట్ అయ్యాడు. దీంతో ఇంగ్లండ్ 194/6తో కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో సహచరుల నుంచి పెద్దగా సహకారం దక్కకపోయినా మొండిగా పోరాడిన కెప్టెన్ బెన్ స్టోక్స్ ఈసారి అలాంటి ప్రదర్శన కనబర్చలేకపోయాడు. ప్రస్తుతం జెమీ స్మిత్ (2 బ్యాటింగ్), విల్ జాక్స్ (11 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో కమిన్స్, లయన్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

### హెడ్ భారీ సెంచరీ

ఓవర్‌నైట్ స్కోరు 271/4తో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా చివరకు 349 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్ (219 బంతుల్లో 170; 16 ఫోర్లు, 2 సిక్స్‌లు) భారీ సెంచరీతో కదంతొక్కగా... అలెక్స్ కేరీ (128 బంతుల్లో 72; 6 ఫోర్లు) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. మిగిలిన వాళ్లు పెద్దగా తోడ్పాటు అందించలేకపోవడంతో ఆసీస్ జట్టు ఆశించిన స్కోరు కంటే ముందే ఆలౌటైంది. జోష్ ఇన్‌గ్లిస్ (10), కెప్టెన్ ప్యాట్ కమిన్స్(6) విఫలమయ్యారు. ఈ సిరీస్‌లో అటు బ్యాట్‌తోనూ దుమ్మురేపుతున్న స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ 7 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్ 4 వికెట్లు పడగొట్టగా... బ్రైడన్ కార్స్3 వికెట్లు తీశాడు.



కమిన్స్ బౌలింగ్‌లో రూట్ అవుట్

కవెమ్ హాడ్జ్

# పోరాడుతున్న వెస్టిండీస్

- కవెమ్ హాడ్జ్ అజేయ శతక పోరాటం
- వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 381/6
- న్యూజిలాండ్‌తో మూడో టెస్టు

మౌంట్ మాంగనీ (న్యూజిలాండ్): టాపార్డర్ రాణించడంతో న్యూజిలాండ్‌తో మూడో టెస్టులో వెస్టిండీస్ పోరాడుతోంది. మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా ఆతిథ్య న్యూజిలాండ్ 1-0తో ఆధిక్యంలో ఉండగా... చివరిదైన ఈ పోరులో పరుగుల వరద పారుతోంది. మొదట న్యూజిలాండ్ 575/8 వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేయగా... ఓవర్‌నైట్ స్కోరు 110/0తో శనివారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన వెస్టిండీస్... మూడో రోజు ఆట ముగిసే సమయానికి 113 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 381 పరుగులు చేసింది. కవెమ్ హాడ్జ్ (254 బంతుల్లో 109 బ్యాటింగ్; 14 ఫోర్లు) అజేయ సెంచరీతో కదంతొక్కాడు. బ్రాండన్ కింగ్ (104 బంతుల్లో 63; 10 ఫోర్లు) హాఫ్‌సెంచరీ చేయగా... జాన్ క్యాంప్‌బెల్ (67 బంతుల్లో 45; 7 ఫోర్లు), అలిక్ అథనాజె (57 బంతుల్లో 45; 8 ఫోర్లు), జస్టిన్ గ్రేవ్స్ (69 బంతుల్లో 43; 6 ఫోర్లు) రాణించారు. క్రితం రోజు స్కోరుకు ఒక్క పరుగు మాత్రమే జోడించి క్యాంప్‌బెల్ అవుట్ కాగా... కాసేపటికే బ్రాండన్ కింగ్ వెనుదిరిగాడు. వికెట్ కీపర్ టెవిన్ ఇమ్లాచ్ (67 బంతుల్లో 27; 2 ఫోర్లు, 1 సిక్స్) సాయంతో హాడ్జ్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఇక గాడినపడ్డట్లే అనుకుంటున్న సమయంలో ఇమ్లాచ్ అవుట్ కాగా... అలిక్ అథనజె, జస్టిన్ గ్రేవ్స్ సాయంతో హాడ్జ్ చక్కటి భాగస్వామ్యాలు నమోదు చేశాడు. దీంతో వెస్టిండీస్ జట్టు ఫాలోఆన్ ప్రమాదాన్ని అధిగమించి మెరుగైన స్కోరు చేయగలిగింది. ఈ క్రమంలో హాడ్జ్ 224 బంతుల్లో టెస్టుల్లో రెండో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఏమాత్రం తొందరపాటుకు పోని హాడ్జ్ నింపాదిగా అచ్చమైన టెస్టు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. సెంచరీ అనంతరం కూడా అతడు పూర్తి సంయమనంతో బ్యాటింగ్ చేశాడు. కెప్టెన్ రోస్టన్ చేజ్ (2) విఫలం కాగా... హాడ్జ్‌తో పాటు అండర్సన్ ఫిలిప్ (12 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. చేతిలో 4 వికెట్లు ఉన్న విండీస్ జట్టు ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 194 పరుగులు వెనుకబడి ఉంది. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న స్టార్ బ్యాటర్ షై హోప్... మూడో రోజు కూడా మైదానంలోకి దిగలేదు. కివీస్ బౌలర్లలో జాకబ్ డఫీ, ఎజాజ్ పటేల్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. మరో రెండు రోజు ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో విండీస్ మరెన్ని పరుగులు జోడిస్తుందనేది ఆసక్తికరం.

## సెమీస్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ ఓటమి

హాంగ్జౌ: వరల్డ్ టూర్ ఫైనల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు నిరాశ తప్పలేదు. ప్రతిష్టాత్మక ఈ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరిన తొలి భారత పురుషుల ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి పరాజయం పాలయ్యారు. శనివారం జరిగిన సెమీస్‌లో సాత్విక్-చిరాగ్ శెట్టి జంట 21-10, 17-21, 13-21తో లియాంగ్ వె కెంగ్-వాంగ్ చాంగ్ (చైనా) ద్వయం చేతిలో పోరాడి ఓడింది. గ్రూప్ దశలో ఈ జోడీపై సులువుగా గెలిచిన భారత జంట... సెమీస్‌లో అదే ఆటతీరు కనబర్చడంలో విఫలమైంది. తొలి గేమ్ గెలిచి ఆధిక్యంలో ఉన్న తర్వాత... అనవసర తప్పిదాలతో వరుసగా రెండు గేమ్‌లు కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి గేమ్ ఆరంభం నుంచే దూకుడు కనబర్చిన భారత షట్లర్లు ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగారు. అదే జోరులో తొలి గేమ్ సొంతం చేసుకున్న సాత్విక్-చిరాగ్ దాన్ని కొనసాగించలేకపోయారు. రెండో గేమ్‌లో 3-6తో వెనుకబడిన భారత ప్లేయర్లు ఆ తర్వాత 7-7, 11-11తో స్కోరు సమం చేశారు. దీంతో మ్యాచ్ నువ్వా నేనా అన్నట్లు సాగగా కీలక దశలో పాయింట్లు సాధించిన చైనా జంట గేమ్‌ను చేజిక్కించుకుంది. ఇక అదే జోరులో మూడో గేమ్ ఆరంభం నుంచే ప్రత్యర్థి రెచ్చిపోగా... భారత జంట పోటీనివ్వలేక పరాజయం వైపు నిలిచింది.

## సాయి దేదీప్యకు రజత పతకం

సాక్షి, హైదరాబాద్: ఆలిండియా రైల్వేస్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో సౌత్ ఈస్టర్న్ రైల్వేకు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ టెన్నిస్ ప్లేయర్ సాయి దేదీప్య రజత పతకం దక్కించుకుంది. చెన్నై వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ ఫైనల్లో సాయి దేదీప్య పరాజయం పాలై రెండో స్థానంలో నిలిచింది. టోర్నీ ఆసాంతం రాణించిన సాయి దేదీప్య ఫైనల్లో 3-8తో సాయి సంహిత చేతిలో పరాజయం పాలైంది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో సాయి దేదీప్య 8-5తో ఆర్తి మునియన్‌పై విజయం సాధించింది. వెటరన్స్ సింగిల్స్ విభాగంలో... రామ్ కుమార్ ప్రసాద్ రజత పతకం సాధించారు.

సాయి దేదీప్య, రామ్ కుమార్

అంటార్కింటికాలో ప్లీన్యూ దీవిలోని
రాతి గుట్టలపై పేరుకుపోయిన మంచు స్ఫటికాల ప్రతిబింబం

ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లా నితి గ్రామంలోని
తిమ్మెర్‌సయిన్ గుహ వద్ద శివలింగాన్ని తలపిస్తున్న గడ్డకట్టిన జలపాతం

వెస్ట్‌బ్యాంక్‌లోని బెత్లెహెమ్ నగరంలోని
మంగెర్ స్క్వేర్‌లో ఏర్పాటైన క్రిస్మస్ ట్రీని తిలకిస్తున్న పర్యాటకులు

## ఒడెసాపై రష్యా క్షిపణి దాడి..

### 8 మంది మృతి, 27 మందికి గాయాలు

**కీవ్:** ఉక్రెయిన్‌లో తీరప్రాంత నగరం ఒడెసాపై రష్యా క్షిపణులతో విరుచుకుపడింది. శుక్రవారం రాత్రి జరిగిన దాడుల్లో కనీసం 8 మంది చనిపోగా, 27 మంది వరకు గాయపడినట్లు అధికారులు తెలిపారు. క్షతగాత్రుల్లో ఎక్కువ మంది బస్సులోని ప్రయాణికులని చెప్పారు. దాడిలో పలు వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయన్నారు. దాడిలో నౌకాశ్రయం కూడా దెబ్బతిందని చెప్పారు. అదేవిధంగా, రష్యాలోని ఇంధన వనరులపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు కొనసాగుతున్నాయి. కాస్పియన్ సముద్రంలోని రష్యాకు చెందిన ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి ప్లాంట్‌తోపాటు పెట్రోలింగ్ నౌక ఒఖోట్‌నిక్‌పై దాడులు జరిపినట్లు ఉక్రెయిన్ ఆర్మీ ప్రకటించింది. రష్యా ఆక్రమిత క్రిమియాలోని క్రాస్నోసిల్‌స్కీ వద్ద ఉన్న రాడార్ వ్యవస్థనూ ధ్వంసం చేశామంది.

# ట్రయల్ రూమ్ @ నెక్స్ట్ లెవల్

కెమెరా క్లోజప్‌లో ఒక హైటెక్ టచ్ స్క్రీన్. పక్కనే కళ్లు జిగేల్మనే రంగురంగుల దీపాలు. బయట వేలాదిమంది సందడి చేసే షాపింగ్ మాల్. కానీ అందులోని ఓ చిన్న గదిలోకి వెళ్లగానే అంతా మాయా ప్రపంచం. మీరు ఎంపిక చేసే సంగీతం బీట్‌కు తగ్గట్టుగా గోడలు రంగులు మారిపోతాయి. అద్దం ముందు నిల్చున్నప్పుడు మీరొక సామాన్య కస్టమర్‌లా.. కాదుకాదు.. ఏదో గ్లామర్ వరల్డ్ సూపర్ స్టార్‌లా ఫీలైపోతారు..

**దుబాయ్‌లో షాపింగ్ అంటే ఈమాత్రం ఉండాలి మరి**

దుబాయ్‌లోని ప్రసిద్ధ హెచ్ అండ్ ఎం స్టోర్‌లో సార్థక్ సచ్‌దేవా అనే భారతీయ యువకుడికి ఒక వింత అనుభవం ఎదురైంది. సాధారణంగా మనం ట్రయల్ రూమ్‌లోకి వెళ్తే బట్టలు వేసుకుని చూసుకుని వచ్చేస్తాం. కానీ ఈ స్టైలిష్ డ్రెస్సింగ్ రూమ్ మాత్రం వేరే లెవల్. సార్థక్ సచ్‌దేవా షేర్ చేసిన ఈ వీడియో, షాపింగ్ అనుభవాన్ని సాంకేతికత ఎలా మారుస్తుందో కళ్లకు కట్టినట్లు చూపుతోంది.

### నాలుగు రకాల మూడ్స్..

ఆ ట్రయల్ రూమ్ లోపల ఒక టచ్ స్క్రీన్ ప్యానెల్ ఉంటుంది. అందులో నాలుగు ఆప్షన్లు ఉంటాయి. ఫుల్ ఎనర్జీతో కూడిన సంగీతం.. దానికి తగ్గట్టుగా వేగంగా మారే కాంతి కిరణాలు. ట్రయల్ రూమ్ లోని టచ్‌స్క్రీన్ ప్యానెల్ ద్వారా యూజర్లు తమకు నచ్చిన సంగీతాన్ని ఎంచుకోవచ్చు. వాటిలో హైప్, వైబ్, చిల్, లోకల్ ఆప్షన్లను ఎంచుకోవచ్చు.

**వైబ్:** పార్టీ మూడ్‌ని సెట్ చేసే విజువల్స్.
**చిల్:** ప్రశాంతమైన సంగీతం, ఆహ్లాదకరమైన రంగులు.
**లోకల్:** అక్కడి నేటివిటీని ప్రతిబింబించే సంగీతం.

### తాకితే చాలు మతిపోతోంది

సార్థక్ ఒక్కొక్క ఆప్షన్‌ని టచ్ చేస్తుంటే.. ఆ గది గోడలపై ఉన్న స్క్రీన్లు డైనమిక్ విజువల్స్ ప్రాజెక్ట్ చేస్తున్నాయి. సంగీతం మారిన ప్రతిసారీ లైటింగ్ సింక్ అవుతూ సెకన్లలో గది వాతావరణాన్ని మార్చేస్తోంది. దీనికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగానే నిమిషాల్లో వైరల్ అయిపోయింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. 'దుబాయ్ ఎక్కడో ఉందనుకున్నాం.. ఇది నెక్స్ట్ లెవల్' అని ఒకరంటే.. 'నాకు ఇలాంటి ట్రయల్ రూమ్ దొరికితే అసలు బయటికే రాను'.. అని ఇంకొకరు సరదాగా వ్యాఖ్యానించారు.

### అందమైన అనుభవాల గది

సాంకేతిక పరిజ్ఞానం మనిషి జీవితాన్ని ఎంతగా మార్చేస్తుందంటే.. బట్టలు సరిపోయాయో లేదో చూసుకునే ఒక సాదాసీదా గదిని కూడా ఒక మధుర సంగీతానుభవాల లోకంగా మార్చేసింది. షాపింగ్ అంటే కేవలం వస్తువు కొనడం కాదు, అదొక అందమైన.. అద్భుతమైన జ్ఞాపకం కూడానని దుబాయ్ మరోసారి నిరూపించింది. మీరు కూడా ఇలాంటి ట్రయల్ రూమ్ లోకి వెళ్తే మొదట ఏ సంగీతం ప్లే చేస్తారో ఊహించుకోండి..!

– సాక్షి, నేషనల్ డెస్క్

# నాకీ బిడ్డ వద్దు!

### భర్త వదిలేశాడని.. అప్పుడే పుట్టిన బిడ్డను వద్దన్న తల్లి

- పసికందుకు పాలివ్వడానికి నిరాకరణ
- గోరఖ్‌పూర్ ఆసుపత్రిలో బాలింత వేదన

**గోరఖ్‌పూర్ (యూపీ):** నమ్మిన భర్త నట్టేట ముంచాడన్న ఆవేదన.. అండగా ఉండాల్సిన సమయంలో మరో మహిళతో చెక్కేశాడన్న ఆగ్రహం.. ఆవేదన కలగలిసిపోయాయి. అవన్నీ ఆమెకు పుట్టిన పసికందుకు శాపంగా పరిణమించాయి. తనను మోసం చేసిన వ్యక్తి ఆనవాళ్లు బిడ్డలో ఉన్నాయి కాబట్టి.. పుట్టిన నవజాత శిశువును అంగీకరించేందుకు ఒక తల్లి నిరాకరించింది. గోరఖ్‌పూర్‌లో కలకలం రేపిన ఈ సంఘటన వివరాలివి.

### రైలు ప్రయాణంలో ప్రసవం

ఢిల్లీలో పనిమనిషిగా జీవనం సాగిస్తున్న ఒక మహిళ, నిండు గర్భిణిగా ఉన్నప్పుడు భర్త తనను వదిలేసి వెళ్లిపోవడంతో తీవ్ర మనోవేదనకు గురైంది. రైలు ప్రయాణంలో ఉండగా పురిటి నొప్పులు రావడంతో, రైల్వే పోలీసుల సాయంతో జిల్లా ఆసుపత్రిలో చేరింది. మగబిడ్డకు జన్మనిచ్చినప్పటికీ, భర్తపై ఉన్న కోపంతో ఆ పసివాడికి పాలివ్వడానికి కూడా ఆమె నిరాకరించింది.

### కౌన్సెలింగ్‌తో కరిగిన మనసు

ఆసుపత్రి సిబ్బంది గంటల తరబడి ఆమెకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎట్టకేలకు ఆమెలో తల్లి మేలుకుంది. 'వాడికి నా భర్త పేరు పెట్టను.. బిడ్డను నేనే పెంచుకుంటాను'.. అంటూ మనసు మార్చుకుంది. తల్లి, బిడ్డ ఇద్దరూ ప్రస్తుతం క్షేమంగా ఉన్నారని, బిడ్డ ఆరోగ్యం మెరుగవ్వగానే డిశ్చార్జ్ చేస్తామని ఆసుపత్రి సూపరింటెండెంట్ జై కుమార్ తెలిపారు.

# ఉత్తరాదిపై మంచుదుప్పటి

**కశ్మీర్, హిమాచల్‌లలో ఎముకలు కొరికే చలి**

**న్యూఢిల్లీ:** నూతన సంవత్సరం సమీపిస్తున్న వేళ..ఉత్తర భారతంలో పగటి ఉష్ణోగ్రతలు అంతకంతకూ పడిపోతున్నాయి. పగలంతా దట్టమైన పొగమంచు కొనసాగుతుండగా ఉత్తరాది రాష్ట్రాల్లో సాధారణ జనజీవనానికి అంతరాయం కలుగుతోంది.హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాల్లో రానున్న రోజుల్లో అక్కడక్కడా మంచు, వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో భారీగా మంచుకురుస్తుందని తెలిపింది. కశ్మీర్‌లో 40 రోజులపాటు అత్యంత కఠినమైన శీతల పరిస్థితుల కాలం చిల్లై కలాన్ ఆదివారం నుంచి మొదలుకానుంది. పుల్వామాలో ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టంగా మైనస్ 3.2 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోగా, శ్రీనగర్‌లో మైనస్ 0.4 డిగ్రీ, అమర్‌నాథ్ యాత్ర బేస్ క్యాంప్ ఉన్న పహల్గాంలో మైనస్ ఒక డిగ్రీగా ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పర్యాటక ప్రాంతం గుల్‌మార్గ్‌లో 2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉందని పేర్కొంది. శ్రీనగర్‌తోపాటు లోయలోని అత్యధిక ప్రాంతాల్లో శనివారం ఉదయం దట్టమైన పొగమంచు అలుముకుందని పేర్కొంది. అదేసమయంలో, హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, మండి జిల్లాలతోఆపటు బాల్హ్‌లోయలో ఉదయం, రాత్రి వేళల్లో దట్టమైన పొగమంచు కురుస్తుందని తెలిపింది. ఈ నెల 25వ తేదీ వరకు పర్వత ప్రాంతాల్లో అక్కడక్కడా కొద్దిపాటి మంచు, వర్షం కురిసే అవకాశముందని అంచనా వేసింది. కుకుమ్‌సెరి, లాహోల్ స్పిటి జిల్లాలో మైనస్ 5.7 డిగ్రీలు, టాబోలో మైనస్ 2.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ విభాగం తెలిపింది.

**ఢిల్లీలో ఆరెంజ్ అలెర్ట్**

వాయు కాలుష్యంతో సతమతమవుతున్న దేశ రాజధాని ఢిల్లీలో సూర్యుడిని మేఘాలు కమ్మేశాయి. దీంతో, దృగ్గోచరత క్షీణించింది. ఢిల్లీలో శీతల గాలుల సీజన్ శనివారం నుంచి మొదలైంది. ఈ నెలలోనే గరిష్ట ఉష్ణోగ్రత 16.9 డిగ్రీలు, అత్యల్ప ఉష్ణోగ్రత 5.3 డిగ్రీలుగా నమోదైంది. ఈ పరిస్థితుల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. గంటకు 10 కిలోమీటర్ల కంటే తక్కువ వేగంతో వీస్తున్న గాలులు కాలుష్య కారకాలు చెల్లాచెదురయ్యేందుకు అనుకూలం కావని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం శనివారం మరో రెండు రోజులపాటు రెడ్ అలెర్ట్ ప్రకటించింది. ఆగ్రా, ప్రయాగ్‌రాజ్, కాన్పూర్, బరేలీ, ఝాన్సీ తదితర ప్రాంతాల్లో దృగ్గోచరత 50 మీటర్లలోపునే ఉంది. పంజాబ్, హరియాణాలతో కూడా తీవ్ర శీతల పరిస్థితులు కొనసాగుతున్నాయి. దట్టమైన పొగమంచు కురుస్తోంది. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్‌లో శనివారం కనిష్ట ఉష్ణోగ్రత 4.9 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. రాజస్తాన్, జార్ఖండ్‌లలోనూ ఇవే పరిస్థితులున్నాయి.

**129 విమానాలు రద్దు**

ఢిల్లీలో దట్టమైన పొగమంచు అలుముకున్న కారణంగా విమానాశ్రయం అధికారులు ముందు జాగ్రత్తగా కనీసం 129 విమాన సర్వీసులను రద్దు చేశారు. తక్కువ దృగ్గోచరత కారణంగా కొన్ని రోజులుగా ఢిల్లీ, ఇతర విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోని అత్యంత పెద్దది. నిత్యం ఇక్కడ 1,300 విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

ఢిల్లీలోని మయూర్ విహార్ ప్రాంతంలో శనివారం ఉదయం దట్టమైన పొగమంచు

## లంచం కేసులో రక్షణ శాఖ అధికారి అరెస్ట్

**న్యూఢిల్లీ:** బెంగళూరుకు చెందిన కంపెనీ నుంచి రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా రక్షణ శాఖలోని ఉత్పత్తుల విభాగానికి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మను సీబీఐ శనివారం అరెస్ట్ చేసింది. ఈ నెల 18న మిశ్రాకు లంచమిచ్చిన రాజీవ్ యాదవ్, రవ్‌జీత్ యాదవ్‌లతోపాటు డబ్బు అందజేసిన వినోద్ కుమార్‌ను కూడా అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం ఢిల్లీలోని మిశ్రా నివాసంలో సోదాలు జరపగా రూ.2.23 కోట్ల నగదు దొరికిందని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించి రక్షణ ఉత్పత్తుల విభాగంలో డిప్యూటీ ప్లానింగ్ అధికారిగా ఉన్న మిశ్రాతోపాటు ఆయన భార్య, రాజస్తాన్‌లో గంగానగర్‌లో 16 ఇన్‌ఫాంట్రీ డివిజన్ ఆర్డినెన్స్ యూనిట్ అధికారి కల్నల్ కాజల్ బాలిపైనా కేసు నమోదు చేశామన్నారు. కల్నల్ కాజల్ నివాసంలో మరో రూ.10 లక్షల డబ్బు దొరికిందన్నారు. లంచాలకు అలవాటు పడిన మిశ్రా ప్రైవేట్ కంపెనీలతో కుమ్మక్కై అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సీబీఐ తెలిపింది.

## ఐఎన్ఎస్ సింధుఘోష్‌కు విశ్రాంతి

**న్యూఢిల్లీ:** దేశానికి నలభై ఏళ్లపాటు అద్భుతమైన సేవలందించిన జలాంతర్గామి ఐఎన్ఎస్ సింధుఘోష్ భారతీయ నావికాదళం నుంచి విశ్రాంతి తీసుకుంది. ఈ నెల 19వ తేదీన ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో వెస్టర్న్ నేవీ కమాండర్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ సమక్షంలో సింధుఘోష్ డీకమిషనింగ్ కార్యక్రమం జరిగిందని వెస్టర్న్ కమాండ్ శనివారం తెలిపింది. లెఫ్టినెంట్ కమాండర్ రజత్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా రిటైర్డు కెప్టెన్ కేఆర్ అజ్రేకర్ హాజరయ్యారని వివరించింది.

## ఆ వైద్యురాలు విధుల్లో జాయినవ్వలేదు

**పట్నా:** నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా సీఎం నితీశ్ కుమార్ నకాబ్ తొలగించి చూసిన వైద్యురాలు శనివారం విధుల్లో జాయినవ్వలేదని అధికారులు తెలిపారు. నుస్రత్ పర్వీన్ విధుల్లో జాయినయ్యేందుకు తుది గడువు శనివారం రాత్రి 7 గంటలని పట్నా సివిల్ సర్జన్ అవినాశ్ కుమార్ సింగ్ చెప్పారు. ఆమె డ్యూటీలో జాయినయ్యేందుకు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించారని, సోమవారమైనా వస్తుందో రాదో తెలియదన్నారు. ఆమె రిపోర్ట్ చేయకపోవడానికి కారణాలు తమకు తెలియవన్నారు. పట్నా సదర్‌లోని సబల్పూర్ పీహెచ్‌సీలో ఆమెకు పోస్టింగ్ ఇచ్చారన్నారు.

# మళ్లీ ఎప్‌స్టీన్ కలకలం

**మరిన్ని ఫైల్స్ విడుదల**

- వైరల్‌గా మాజీ అధ్యక్షుడు క్లింటన్ బాత్ టబ్ ఫొటోలు
- జాక్సన్ తదితరులవి కూడా
- ట్రంప్‌కు సంబంధించి కొన్ని మామూలు ఫొటోలు మాత్రమే

**వాషింగ్టన్:** అమెరికన్లు కొద్ది రోజులుగా ఉత్కంఠతో ఎదురు చూస్తున్న జెఫ్రీ సెక్స్ కుంభకోణం తాలూకు మరిన్ని ఫైల్స్ తాజాగా వెలుగులోకి వచ్చాయి. మొత్తం 3 లక్షలకు పైగా డాక్యుమెంట్లు, 3,500 ఫైల్స్, భారీగా ఫొటోలను న్యాయ శాఖ శుక్రవారం విడుదల చేసింది. రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖుల లైంగికానందం కోసం ఎప్‌స్టీన్ మహిళలను, ముఖ్యంగా బాలికలను సరఫరా చేసిన వైనం 20 ఏళ్ల కింద అమెరికాలో సంచలనం రేపడం తెలిసిందే. దాని తాలూకు ప్రకంపనాలు ఇప్పటికీ సద్దుమణగలేదు. అయితే తాజా ఫైల్స్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇబ్బంది కలిగించే అంశాలేవీ పెద్దగా లేవు. ఆయనకు సంబంధించి అభ్యంతరకరంగా లేని కొన్ని ఫొటోలు మాత్రమే ఉన్నాయి. విపక్ష డెమొక్రటిక్ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు సంబంధించి మాత్రం చాలా ఫొటోలు ఉండటం విశేషం. వాటిలో ఆయన హాట్ టబ్‌లో, పూల్‌లో పలువురు మహిళలతో సేదదీరుతూ కనిపిస్తున్నారు. ఆయనేగాక పాప్ స్టార్ మైకేల్ జాక్సన్, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, నాటి పలువురు హాలీవుడ్ హీరోలు ఎప్‌స్టీన్ పార్టీలకు హాజరైన ఫొటోలు కూడా విడుదలైన ఫైల్స్‌లో ఉన్నాయి.

**20 ఏళ్ల కేసు:** 2005 మార్చిలో ఒక బాలిక కుటుంబం ఫిర్యాదుతో ఎప్‌స్టీన్ లీలలు తొలిసారిగా వెలుగులోకి వచ్చాయి. పామ్ బీచ్ కౌంటీలోని తన నివాసంలో పలువురు రాజకీయ తదితర ప్రముఖుల లైంగికానందం కోసం ఎప్‌స్టీన్ పలువురు బాలికను వాడుకున్నాడని వారు ఆరోపించారు. జనాగ్రహం నేపథ్యంలో అరెస్టైన అతడు 2019లో జైల్లోనే అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఎప్‌స్టీన్ కస్టమర్ల జాబితాలో ట్రంప్ కూడా ఉన్నారని విపక్ష డెమొక్రటిక్ పార్టీ ఆరోపణలు చేస్తూ వస్తోంది. సొంత రిపబ్లికన్ పార్టీ నేతలు కూడా డిమాండ్ చేస్తుండటంతో ట్రంప్ ఇరకాటంలో పడ్డారు. వాటిని బయట పెట్టాలని ఆదేశిస్తూ కాంగ్రెస్ కూడా బిల్లును ఆమోదించడంతో ఇటీవలే దానిపై సంతకం పెట్టారు.

**ఆయుర్వేదం ప్రస్తావన!**

ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఆయుర్వేదం, అందులో పేర్కొన్న పలు మసాజ్ పద్ధతుల గురించిన ప్రస్తావన ఉండటం విశేషం. '5 వేల ఏళ్ల పురాతనమైన భారత సహజ చికిత్సా ప్రక్రియను ఇప్పుడు పాశ్చాత్య దేశాల్లో కూడా చాలామంది అనుసరిస్తున్నారు' అని వాటిలో పలుచోట్ల చెప్పుకొచ్చారు. అంతేగాక 'మసాజ్ చేసే కళ' పేరిట పలు వ్యాసాలు కూడా వాటిలో ఉన్నాయి!

## 'వాట్సాప్ హైజాక్' పట్ల జాగ్రత్త

### ప్రజలకు సీఈఆర్‌టీ సూచన

**న్యూఢిల్లీ:** వాట్సాప్‌లో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ సంస్థ అయిన ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్(సీఈఆర్‌టీ) సూచించింది. వాట్సాప్ హైజాక్ జరుగుతోందని తెలియజేసింది. దీన్ని ఘోస్ట్ పెయిరింగ్ అని పిలుస్తారని వెల్లడించింది. సైబర్ నేరగాళ్లు పాస్‌వర్డ్ గానీ, సిమ్ కార్డుతో గానీ సంబంధం లేకుండా ఇతరుల వాట్సాప్ ఖాతాలను హైజాక్ చేస్తున్నారని పేర్కొంది. తద్వారా ఖాతాలను పూర్తిగా ఆధీనంలోకి తీసుకొని, సందేశాలు, ఫొటోలు, వీడియోలు చూడగలుగుతున్నారని, ఇందుకోసం వాట్సాప్‌లోని డివైజ్ లింకింగ్ ఫీచర్‌ను వాడుకుంటున్నారని వివరించింది. ఇతర వాట్సాప్ ఖాతాలను ఉపయోగిస్తూ బెదిరింపులకు, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, అందుకే జాగ్రత్తగా ఉండాలని స్పష్టంచేసింది. 'హాయ్, చెక్ దిస్ ఫోటో' అనే సందేశం వాట్సాప్‌లో వస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ స్పందించకూడదని సూచించింది.

# దేశమంతా 'క్లీన్ అండ్ గ్రీన్'

**పల్లెల్లో స్వతంత్ర పారిశుధ్య పథకాన్ని అమలు చేయాలి**

- పేద రాష్ట్రాలకు అదనంగా ఆర్థిక సాయం అందించాలి
- ఇందుకోసం క్లీన్ విలేజ్ ఫండ్ ఏర్పాటు చేయాలి
- కేంద్రానికి పంచాయతీరాజ్ పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు

**సాక్షి, న్యూఢిల్లీ:** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, మొక్కల పెంపకం, సమృద్ధిగా తాగునీరు, ఆహార భద్రత అందించే లక్ష్యంతో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ తీసుకొచ్చిన 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్'కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని పంచాయతీరాజ్ శాఖను చూసే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించడంతో పాటు సామాజిక, ఆర్థిక వృద్ధికి ఉద్దేశించిన ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా కేంద్రం ఎటువంటి పథకాన్ని అమలు చేయనందున కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపింది. నిధుల లేమి కారణంగా కొన్ని రాష్ట్రాలు దీనిని పక్కనబెట్టాయంది. ఇటువంటి రాష్ట్రాల కోసం ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం అందించాల్సిన అవసరముందని సూచించింది.

**నిధులు, శిక్షణ, అవగాహన కీలకం**

లోక్‌సభ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలకా నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీ ఇటీవలి శీతాకాల సమావేశాల్లో తన 23వ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద ఎన్నికైన ప్రతినిధులు, సంబంధీకులు, పంచాయతీ కార్యకర్తలకు క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై సవివర ప్రణాళికలను సిద్ధం చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్ శాఖ శిక్షణ అందించిందని నివేదిక గుర్తు చేసింది. ఈ శిక్షణతో 99వేల పంచాయతీలు ఈ కార్యక్రమంపై అవగాహన ఏర్పడిందని తెలిపింది. గ్రామాల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసే సామర్థ్యం 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్'కు ఉన్నప్పటికీ అమలులో అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని పేర్కొంది. కేంద్రం ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి నిధులను అందించని కారణంగా దేశవ్యాప్తంగా అమలు పురోగతి ఏకరీతిన లేని విషయాన్ని గుర్తించినట్లు పార్లమెంటరీ కమిటీ తెలిపింది. క్షేత్రస్థాయిలో తగు శిక్షణ అందిస్తున్నా, అమలు విషయంలో సమస్యలు ఎదురవుతున్నారని, ముఖ్యంగా స్థానికుల ప్రమేయం చాలా తక్కువగా ఉంటోందని గుర్తించింది. గ్రామాల్లో స్వచ్ఛభారత్ మిషన్ కొనసాగుతున్నా.. వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్ మౌలిక సదుపాయాలు, చిన్న తరహా నీటి సంరక్షణ కార్యక్రమాలు వంటి పర్యావరణ సంబంధిత పనుల అమలుకు పంచాయతీలు ఆర్థిక వనరులతో సన్నద్ధంగా లేవని కమిటీ గుర్తించింది. ఈ నేపథ్యంలో పలు తక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రానికి సూచించింది. 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్'అమలులో సమానత్వాన్ని కొనసాగించేందుకు, పేద రాష్ట్రాలకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించేందుకు వీలుగా తగిన నిధులు, స్పష్టమైన మార్గదర్శకాలతో కేంద్ర పంచాయతీరాజ శాఖ స్వతంత్ర పారిశుధ్య పథకాన్ని ప్రారంభించాలని సిఫార్సు చేసింది. ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, స్థానికులు చురుకుగా పాల్గొనేలా ప్రేరేపించడానికి ప్రత్యేక అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని తెలిపింది. ఇంటింటి ప్రచారం, వాల్ ఆర్ట్, టాయిలెట్ల పరిశుభ్రతపై స్థానిక జానపద మీడియా వినియోగం, గృహాలు, బహిరంగ ప్రదేశాలు, సంస్థలలో చెత్తబుట్టల వాడకం వంటి భారీ కార్యకలాపాలకు వీలుగా పూర్తిస్థాయి 'క్లీన్ విలేజ్ ఫండ్'ను ఏర్పాటు చేయాలని సూచించింది. నిర్మించిన మరుగుదొడ్ల వినియోగాన్ని పర్యవేక్షించే చర్యలు చేపడట్టడంతో పాటు పురోగతిని ట్రాక్ చేయడానికి, అంతరాలను గుర్తించేందుకు ఈ–గ్రామ్‌స్వరాజ్‌తో పారిశుధ్య డాష్‌బోర్డ్‌ను అనుసంధానించాలని తెలిపింది. వంటింట్లో స్వచ్ఛ ఇంధనం ఉపయోగించేలా ప్రజల్లో మార్పు తెచ్చేందుకు స్వయం సహాయక సంఘాల సేవలను వాడుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది.

## ఐఎస్ లక్ష్యంగా సిరియాపై వైమానిక దాడులు

**వాషింగ్టన్:** వారం క్రితం సిరియాలోని తమ సైనికులపై ఉగ్ర సంస్థ ఐఎస్(ఇస్లామిక్ స్టేట్) పాల్పడిన దాడికి అమెరికా ప్రతీకారం తీర్చుకుంది. శుక్రవారం సిరియాలోని ఐఎస్ శ్రేణులు, ఆయుధ నిల్వ కేంద్రాలే లక్ష్యంగా వైమానిక దాడులు జరిపింది. సెంట్రల్ సిరియాలోని ఐఎస్ వనరులు, ఆయుధాలున్న 70 లక్ష్యాలపై భారీ స్థాయిలో దాడులు చేసినట్లు తెలిపింది. మరిన్ని దాడులు జరగొచ్చని కూడా అనధికార వర్గాలు అంటున్నాయి. అత్యాధునిక ఎఫ్–15 ఈగిల్ జెట్ విమానాలు, ఏ–10 థండర్‌బోల్ట్ గ్రౌండ్ అటాక్ విమానం, ఏహెచ్–64 అపాచీ హెలికాప్టర్లను ఇందుకు వినియోగించినట్లు ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. ఎఫ్–16 యుద్ధ విమానాలు జోర్డాన్‌లోని స్థావరాల నుంచి టేకాఫ్ తీసుకున్నాయని వివరించింది. హిమార్స్ రాకెట్ శతఘ్నులతోనూ కాల్పులు జరిపామని ఓ అధికారి తెలిపారు. అమెరికా యుద్ధ విమానాలు డెయిర్ ఎజ్ జోర్, రఖ్ఖా ప్రావిన్స్‌లతోపాటు పాల్మీరా సమీపంలోని జబాల్ అల్–అమౌర్‌లో ఉన్న ఐఎస్ ప్రధాన స్థావరం, ఆయుధ నిల్వల కేంద్రాలపై దాడులు జరిపినట్లు సిరియా ప్రభుత్వ టీవీ తెలిపింది.

# భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును సమర్థించిన కమిషన్?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

## రాష్ట్రాల ఏర్పాటు

### రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫజల్ అలీ కమిషన్

భాషాప్రయుక్త ప్రాతిపదికన ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. దీంతో దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా ప్రస్తావనకు వచ్చింది. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌ను నియమించింది. కె.ఎం.ఫణిక్కర్, హెచ్.ఎం.కుంజ్రు సభ్యులుగా ఉన్న ఈ కమిషన్‌కు ఫజల్ అలీ నేతృత్వం వహించారు. 1955 సెప్టెంబర్‌లో ఈ కమిషన్ నివేదిక సమర్పించింది. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును ఫజల్ అలీ కమిషన్ సమర్థించింది. కానీ ఒక భాష–ఒక రాష్ట్రం అనే డిమాండ్‌ను తిరస్కరించింది.

### ఫజల్ అలీ కమిషన్ ప్రతిపాదనలు..

- రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో దేశ ఐక్యతను, రక్షణను బలోపేతం చేసేలా చర్యలు ఉండాలి.
- భాష, సాంస్కృతికపరమైన సజాతీయత ఉండాలి.
- ఆర్థిక, పరిపాలనాపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.
- జాతీయాభివృద్ధితోపాటు రాష్ట్రాల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

దీనికి అనుగుణంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం, ఏడో రాజ్యాంగ సవరణ చేసింది. ఈ సవరణ ద్వారా పార్ట్–ఎ, పార్ట్–బి, పార్ట్–సి అనే వ్యత్యాసాలను రద్దు చేసి రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించింది. ఫలితంగా 14 రాష్ట్రాలు, ఆరు కేంద్రపాలిత ప్రాంతాలతో నూతన వ్యవస్థ అమల్లోకి వచ్చింది.

### ఆంధ్రప్రదేశ్ అవతరణ - పెద్ద మనుషుల ఒప్పందం

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకొని ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించారు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణతో కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించింది.

1948లో అయ్యదేవర కాళేశ్వరరావు విశాలాంధ్ర సంస్థను స్థాపించారు. తెలుగు మాట్లాడే వారందరినీ కలిపి ఒకే రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనేది విశాలాంధ్ర ప్రధాన నినాదం. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు విషయంలో నిర్ణయాన్ని హైదరాబాద్ రాష్ట్ర శాసన సభ అభిప్రాయానికి వదిలిపెట్టారు. హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీలో విశాలాంధ్ర ఏర్పాటు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, 103 మంది సభ్యులు అనుకూలంగా ఓటేశారు. 1956 ఫిబ్రవరి 20న తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలకు చెందిన 8 మంది నాయకుల మధ్య ఢిల్లీలో ఒక ఒప్పందం కుదిరింది. దీన్నే 'పెద్ద మనుషుల ఒప్పందం' అంటారు. ఈ ఒప్పందంపై బూర్గుల రామకృష్ణారావు, కె.వి.రంగారెడ్డి, జె.వి.నరసింగరావు, మర్రి చెన్నారెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణ, నీలం సంజీవరెడ్డి, సర్దార్ గౌతు లచ్చన్న సంతకాలు చేశారు.

### 1956 తర్వాత ఏర్పాటైన రాష్ట్రాలు

**గుజరాత్ (1 మే, 1960):** బొంబాయి రాష్ట్రాన్ని విడగొట్టి గుజరాత్‌ను 15వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. బొంబాయి రాష్ట్రం పేరును మహారాష్ట్రగా మార్చారు.

**నాగాలాండ్ (1 డిసెంబర్, 1963):** అస్సాం రాష్ట్రాన్ని పునర్ వ్యవస్థీకరించి నాగా కొండ ప్రాంతాలు, ట్యూన్‌సాంగ్ ప్రాంతాలతో నాగాలాండ్‌ను ఏర్పాటు చేశారు. ఇది 16వ రాష్ట్రంగా ఏర్పాటైంది.

**హర్యానా(1 నవంబర్, 1966):** పంజాబ్‌ను పునర్ వ్యవస్థీకరించి హిందీ మాట్లాడే ప్రాంతాన్ని హర్యానా రాష్ట్రంగా ఏర్పాటు చేశారు. షా కమిషన్ సూచన మేరకు చండీగఢ్‌ను పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి రాజధాని చేశారు. దీంతోపాటు చండీగఢ్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా గుర్తించారు.

**హిమాచల్ ప్రదేశ్ (25 జనవరి, 1971):** పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలతో కలిపి కేంద్రపాలిత ప్రాంతమైన హిమాచల్‌కు రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 18వ రాష్ట్రం.

**మణిపూర్ (21 జనవరి, 1972):** ఈశాన్య రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రపాలిత ప్రాంతమైన మణిపూర్‌ను 19వ రాష్ట్రంగా మార్చారు.

**త్రిపుర (21 జనవరి, 1972):** కేంద్రపాలిత ప్రాంతమైన త్రిపురను 20వ రాష్ట్రంగా మార్చారు.

**మేఘాలయ (21 జనవరి, 1972):** అస్సాంలో ఉప రాష్ట్రంగా ఉన్న మేఘాలయను పూర్తి రాష్ట్రంగా మార్చారు. 1969లో మేఘాలయకు ఉపరాష్ట్ర హోదా కల్పించారు.

**సిక్కిం (16 మే, 1975):** 36వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. సిక్కిం రాష్ట్రానికి ప్రత్యేక చరిత్ర ఉంది. 1947 వరకు సిక్కిం ఛోగ్యాల్ రాజవంశ పాలనలో ఉండేది. 1974లో 35వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింకు అసోసియేట్ రాష్ట్ర పతిపత్తి కల్పించారు. 10వ షెడ్యూల్‌లో నూతన ప్రకరణ 2ఎను చేర్చారు. 1975లో 36వ రాజ్యాంగ సవరణ ద్వారా సిక్కింను సంపూర్ణ రాష్ట్రంగా గుర్తించారు. ఈ విధంగా సిక్కిం 22వ రాష్ట్రంగా ఏర్పాటైంది. 1974లో

చేసిన 35వ రాజ్యాంగ సవరణను రద్దుచేశారు. ప్రకరణ 2ఎను, 10వ షెడ్యూల్‌లోని ప్రత్యేకతను తొలగించారు. ప్రకరణ 371ఎఫ్ ద్వారా సిక్కిం రాష్ట్రానికి ప్రత్యేక రక్షణ కల్పించారు.

**మిజోరాం (20 ఫిబ్రవరి, 1987):** కేంద్రపాలిత ప్రాంతమైన మిజోరాంకు 53వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర హోదా కల్పించారు. ఇది 23వ రాష్ట్రంగా ఏర్పాటైంది.

**అరుణాచల్ ప్రదేశ్ (20 ఫిబ్రవరి, 1987):** 55వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన అరుణాచల్ ప్రదేశ్‌కు సంపూర్ణ రాష్ట్ర హోదాను కల్పించారు. అరుణాచల్ ప్రదేశ్‌ను నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏజెన్సీ (ఎన్‌ఈఎఫ్ఏ) అని పిలిచేవారు.

**గోవా (30 మే, 1987):** 56వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన గోవాకు సంపూర్ణ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించారు. 1961లో పోర్చుగీసువారు గోవాను భారతదేశానికి అప్పగించారు. గోవా, డయ్యూ, డామన్‌లను కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు. ఇందు కోసం 1962లో 12వ రాజ్యాంగ సవరణ చేశారు.

**ఛత్తీస్‌గఢ్(1 నవంబర్, 2000):** మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి ఛత్తీస్‌గఢ్‌ను 26వ రాష్ట్రంగా ఏర్పాటు చేశారు.

**ఉత్తరాఖండ్ (9 నవంబర్, 2000):** ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించారు. ఉత్తరాఖండ్ 27వ రాష్ట్రంగా ఏర్పాటైంది.

**జార్ఖండ్ (15 నవంబర్, 2000):** బిహార్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి 28వ రాష్ట్రంగా జార్ఖండ్‌ను ఏర్పాటు చేశారు.

**తెలంగాణ (2 జూన్, 2014):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించి 10 జిల్లాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.

**వివరణ:** 1954లో ఫ్రెంచివారు పాండిచ్చేరిని భారత్‌కు అప్పగించారు. 1962లో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా పాండిచ్చేరిలో 4 జిల్లాల(పాండిచ్చేరి, కరైకల్, మహే, యానాం)ను కలిపి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేశారు.

### కేంద్రపాలిత ప్రాంతాలు- ఏర్పాట్లు

**దాద్రానగర్ హవేలి:** 1954 వరకు ఈ ప్రాంతం పోర్చుగీసు వారి ఆధీనంలో ఉండేది. 1961లో పదో రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని కేంద్రపాలిత ప్రాంతంగా గుర్తించారు.

**డామన్ – డయ్యూ:** భారత ప్రభుత్వం 1961లో సైనిక చర్య ద్వారా ఈ ప్రాంతాలను పోర్చుగీసు వారి నుంచి స్వాధీనం చేసుకుంది. 12వ రాజ్యాంగ సవరణ ద్వారా 1962లో కేంద్రపాలిత ప్రాంతంగా గుర్తించారు. 1987లో గోవా ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతాలుగా కొనసాగించారు.

**పాండిచ్చేరి:** ఇది పుదుచ్చేరి, కరైకల్, మహే, యానాం అనే నాలుగు ప్రాంతాల కలయిక. 1964లో ఫ్రెంచి వారు ఈ ప్రాంతాలను భారత్‌కు అప్పగించారు. 1962లో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ ప్రాంతాలకు కేంద్రపాలిత ప్రాంత హోదా కల్పించారు.

**చండీగఢ్:** 1966లో పంజాబ్ పునర్వ్యవస్థీకరణ ద్వారా హర్యానా, పంజాబ్‌లకు ఉమ్మడి రాజధాని అయిన చండీగఢ్‌కు కేంద్రపాలిత ప్రాంత హోదా కల్పించారు.

### రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు - పాత పేర్లు - నూతన పేర్లు

| సం. | పాత పేరు | కొత్తపేరు |
|---|---|---|
| 1950 | యునైటెడ్ ప్రావిన్స్ | ఉత్తరప్రదేశ్ |
| 1956 | ట్రావెన్‌కోర్ | కొచ్చిన్ కేరళ |
| 1959 | మధ్యభారత్ | మధ్యప్రదేశ్ |
| 1960 | బొంబాయి | మహారాష్ట్ర |
| 1968 | మద్రాసు | తమిళనాడు |
| 1973 | మైసూరు | కర్ణాటక |
| 1973 | లక్కదీవి, మినికాయ్ అమిన్‌దీవి | లక్షదీవులు |
| 2006 | ఉత్తరాంచల్ | ఉత్తరాఖండ్ |
| 2006 | పాండిచ్చేరి | పుదుచ్చేరి |
| 2007 | అస్సాం | అసోం |
| 2011 | ఒరిస్సా | ఒడిశా |
| 2011 | పశ్చిమ బెంగాల్ | పశ్చిమ బంగ |

### రాష్ట్రాలు - ప్రత్యేక హోదా

**ప్రత్యేక హోదా – చరిత్ర:** అయిదో ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కల్పించే పద్ధతిని 1969లో ప్రవేశపెట్టారు. మొదట్లో అస్సాం, నాగాలాండ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాలకు మాత్రమే ప్రత్యేక హోదా ఉండేది. తర్వాత అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు కూడా వర్తింపజేశారు.

**ప్రాతిపదిక:** ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించేందుకు వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అవి...

- పర్వత ప్రాంతాలు, రవాణాకు కష్టతరమైనవి
- తక్కువ జనసాంద్రత, అధిక గిరిజనులు ఉన్న ప్రాంతాలు
- సరైన మౌలిక సదుపాయాలు లేని ప్రాంతాలు
- ఆర్థికంగా పటిష్టంగా లేని రాష్ట్రాలు
- విదేశాలతో సరిహద్దులు ఉండి, వ్యూహాత్మకంగా ప్రాధాన్యమున్న రాష్ట్రాలు.

**ప్రత్యేక హోదాను నిర్ణయించేది:** ప్రధానమంత్రి అధ్యక్షుడిగా ఉన్న జాతీయాభివృద్ధి మండలి, ప్రణాళికా సంఘం(ప్రస్తుతం నీతి ఆయోగ్) సలహా మేరకు ప్రత్యేక హోదాపై నిర్ణయం తీసుకుంటారు. ప్రత్యేక హోదాకు నిధుల కేటాయింపులతో సంబంధం ఉండటం వల్ల కేంద్ర ఆర్థిక సంఘాన్ని కూడా సంప్రదించాలి.

### ప్రయోజనాలు

- కేంద్ర ప్రభుత్వం అవసరమైన ఆర్థిక సహాయాన్ని గ్రాంట్ల రూపంలో అందిస్తుంది.
- కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే నిధుల్లో 30 శాతం నిధులను తొలుత ఈ రాష్ట్రాలకు కేటాయిస్తారు. మిగతా వాటాను ఇతర రాష్ట్రాలకు ఇస్తారు.
- కేంద్ర ప్రభుత్వ పథకాల్లో 90 శాతం నిధులను గ్రాంట్ల రూపంలో, 10 శాతం నిధులను రుణంగా ఇస్తారు.
- పన్నుల్లో మినహాయింపు ఉంటుంది.
- రుణాలు చెల్లింపును వాయిదా వేయడం, పరిశ్రమలను ఏర్పాటు చేసే వారికి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తారు.

### గాడ్గిల్ - ముఖర్జీ ఫార్ములా

ప్రత్యేక హోదా లేని రాష్ట్రాలకు గాడ్గిల్ – ముఖర్జీ ఫార్ములా ప్రకారం నిధులను కేటాయిస్తారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డి.ఆర్. గాడ్గిల్ 1969లో ఈ ప్రతిపాదన చేశారు. 1990లో ప్రణాళికా సంఘానికి ఉపాధ్యక్షుడిగా ఉన్న ప్రణబ్ ముఖర్జీ మరికొన్ని మార్పులు సూచించారు. అందుకే దీన్ని గాడ్గిల్–ముఖర్జీ ఫార్ములా అంటారు. దీనికి అనుగుణంగా జాతీయాభివృద్ధి మండలి నూతన పద్ధతిని నిర్ణయించింది. దీని ప్రకారం రాష్ట్రాలకు ఈ కింది అంశాల ఆధారంగా నిధులను కేటాయిస్తారు.

| ప్రాతిపదిక | శాతం |
|---|---|
| జనాభా | 60 శాతం |
| తలసరి ఆదాయం | 25 శాతం |
| ఆర్థిక నిర్వహణ | 7.5 శాతం |
| ప్రత్యేక సమస్యలు | 7.5 శాతం |
| మొత్తం | 100 శాతం |

### దేశవ్యాప్తంగా ప్రత్యేక రాష్ట్రాల కోసం జరుగుతున్న ఉద్యమాలు

- అసోం – బోడోలాండ్, కర్బి, అంగ్లాంగ్
- కర్ణాటక – కొడగు (కూర్గ్)
- మహారాష్ట్ర – విదర్భ
- గుజరాత్ – సౌరాష్ట్ర
- ఉత్తరప్రదేశ్ – హరితప్రదేశ్, పశ్చిమ ప్రదేశ్, అవధ్ ప్రదేశ్, పూర్వాంచల్
- మధ్యప్రదేశ్ – వింధ్యప్రదేశ్, అవధ్
- బిహార్, జార్ఖండ్ – మిథిలాంచల్, కోసల్
- కేరళ, కర్ణాటక సరిహద్దులో – తుళునాడు
- పశ్చిమ బెంగాల్ – గూర్ఖాలాండ్
- ఒడిశా – కోసల్
- జమ్మూ కశ్మీర్ – లడక్
- మేఘాలయ – గారోలాండ్
- మణిపూర్ – కుకీలాండ్

# భారజల కర్మాగారం ఎక్కడ ఉంది?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

జాగ్రఫీ

## రాష్ట్రంలోని ముఖ్యమైన ప్రభుత్వ రంగ సంస్థలు

### భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)

బీఈఎల్ మొదటి యూనిట్‌ను బెంగళూరులో 1954లో స్థాపించారు. ఇది రక్షణ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తుంది. దీని 9వ యూనిట్‌ను 1986లో హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. ఈ యూనిట్ రక్షణ శాఖకు అవసరమైన ఎలక్ట్రానిక్ అవసరాలను తీరుస్తోంది. దీనికి నవరత్న హోదా కల్పించారు.

### భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్)

దేశంలో మొత్తం ఆరు బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. మెదక్ జిల్లాలోని రామచంద్రాపురంలో 1963లో బీహెచ్ఈఎల్‌ను స్థాపించారు. దేశంలోని అతి పెద్ద ఇంజనీరింగ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీల్లో ఇదొకటి. ఇక్కడ టర్బైన్లు, జనరేటర్లు, సర్క్యూట్ బ్రేకర్లు తయారవుతాయి. ఇది థర్మల్ పవర్ ప్లాంట్ల ఏర్పాటులో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. దీనికి మహారత్న హోదా ఉంది.

### ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ (ఐడీపీఎల్)

ఇది కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అతిపెద్ద ఫార్మా రంగ సంస్థ. దీన్ని 1961లో ఢిల్లీలో ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఆరు ఐడీపీఎల్ యూనిట్లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ యూనిట్‌ను 1967లో బాలానగర్‌లో స్థాపించారు. అత్యవసర, జీవనాధార మందుల తయారీలో స్వయం సమృద్ధి సాధనకు అవసరమైన పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సంస్థ చేపడుతోంది.

### ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)

1967 ఏప్రిల్ 11న హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేశారు. ఇది అణుశక్తి విభాగం ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ పరికరాల పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సంస్థ చేపడుతోంది. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల స్వయం సమృద్ధి సాధనలో కీలక పాత్ర పోషిస్తోంది.

దేశంలో తొలి డిజిటల్ కంప్యూటర్‌ను ఈసీఐఎల్ రూపొందించింది. దేశంలో తొలి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, మొదటి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నియంత్రణ పరికర వ్యవస్థలను, టెలివిజన్లను ఈ సంస్థ రూపొందించింది.

### ప్రాగా టూల్స్

దీన్ని 1959లో హైదరాబాద్‌లో స్థాపించారు. యంత్రాల విడి పరికరాలు, కట్టర్లు, టూల్స్, గ్రైండర్లు,

త్రెడ్ రోలింగ్ మిషన్లు మొదలైన వాటిని ఇది రూపొందిస్తోంది.

### హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్)

హెచ్‌సీఎల్‌ను రంగారెడ్డి జిల్లాలో, పశ్చిమ బెంగాల్‌లోని రూప్ నారాయణ్‌పూర్‌లో స్థాపించారు. ఇది భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో పని చేస్తోంది. హెచ్‌సీఎల్‌లో టెలికాం కేబుల్స్‌ను తయారు చేస్తున్నారు.

### హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)

భారత్‌లో హెచ్ఏఎల్‌కు ఆరు యూనిట్లు ఉన్నాయి. 1965లో రంగారెడ్డి జిల్లాలో హెచ్ఏఎల్ యూనిట్‌ను ప్రారంభించారు. దీనికి నవరత్న హోదా కల్పించారు. ఇందులో విమానయాన యంత్ర భాగాలను ఉత్పత్తి చేస్తున్నారు.

రేడియో అల్టీమీటర్ తయారీలో హెచ్ఏఎల్ హైదరాబాద్ డివిజన్‌ది కీలకపాత్ర. ఇది కమ్యూనికేషన్, నావిగేషన్లలో రక్షణ శాఖకు సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది.

### రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఆర్ఈసీ)

దీని దక్షిణ ప్రాంత మండల ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది. ఇది గ్రామీణ ప్రాంత విద్యుదీకరణకు ఆర్థిక సహాయం అందిస్తోంది. దీనికి నవరత్న హోదా ఉంది.

### హిందుస్తాన్ మెషిన్ టూల్స్ లిమిటెడ్ (హెచ్ఎంటీ)

దేశంలో ఆరు హెచ్ఎంటీ పరిశ్రమలున్నాయి. వాటిలో ఒకటి రంగారెడ్డి జిల్లాలో ఉంది. ఈ పరిశ్రమలో గడియారాలు, బల్బులు, లేత్, బోర్, మిల్లింగ్ యంత్రాలు తయారవుతాయి.

### భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్)

ఇది భారత ప్రభుత్వ పరిపాలన నియంత్రణ, రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తోంది. దీన్ని 1970లో ప్రారంభించారు. ఈ పరిశ్రమలో క్షిపణులను రూపొందిస్తారు. హైదరాబాద్‌లోని కంచన్ బాగ్, మెదక్ జిల్లాలోని భానూర్‌లో దీని తయారీ కేంద్రాలున్నాయి.

### మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్

దీన్ని 1973లో రంగారెడ్డి జిల్లాలో ప్రారంభించారు. పారిశ్రామికీకరణ వేగవంతమయ్యేందుకు తోడ్పడే లోహాలు, మిశ్రమ లోహాలు ముఖ్యంగా టైటానియం లాంటి లోహాల తయారీలో కీలక పాత్ర పోషిస్తోంది.

### డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లాబోరేటరీ (డీఆర్‌డీఎల్)

దీన్ని 1962లో హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. భారత రక్షణ వ్యవస్థను పటిష్టపర్చడంలో ఈ కంపెనీది కీలకపాత్ర. క్షిపణి వ్యవస్థ రూపకల్పన, క్షిపణుల తయారీ ప్రయోగాల్లో ఇది కృషి చేస్తోంది. ఈ సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన ఆకాశ్, నాగ్, పృథ్వీ, అగ్ని తదితర క్షిపణులు భారత సైన్యాన్ని పటిష్టం చేశాయి.

### న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్‌సీ)

అణుశక్తి విభాగం ఆధ్వర్యంలో మౌలాలీలో 1971లో దీన్ని ఏర్పాటు చేశారు. న్యూక్లియర్ ఫ్యూయల్ బండిల్స్, రియాక్టర్ కోర్ పదార్థాలను ఇది తయారు చేస్తోంది. యురేనియం ఇంధనం, జిర్కోనియం మిశ్రమ లోహ క్లాడింగ్‌ను రూపొందించింది.

### భార జల కేంద్రం (హెవీ వాటర్ ప్లాంట్)

ఈ కేంద్రాన్ని ఖమ్మం జిల్లాలోని మణుగూరులో ఏర్పాటు చేశారు. దీనిలో డ్యూటీరియం ఆక్సైడ్ ($D_2O$) తయారు చేస్తున్నారు. అణు రియాక్టర్లలో న్యూట్రాన్ల వేగాన్ని స్థిరీకరించేందుకు భారజలాన్ని వాడతారు.

### డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో)

ఇది రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తోంది. ప్రపంచస్థాయి ఆయుధాల తయారీలో, స్వదేశీ పరిజ్ఞానం ద్వారా సైన్యానికి కావాల్సిన ఆయుధ సంపత్తిలో స్వయం సమృద్ధి సాధనకు సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది.

### నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)

కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో 1958లో ఎన్ఎండీసీని ఏర్పాటు చేశారు. ముడి ఇనుము, రాగి, డోలమైట్, టంగ్‌స్టన్ తదితర ఖనిజాలను వెలికి తీయడానికి, ముడి ఖనిజాలను వేరు చేయడానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని ఈ సంస్థ అందిస్తోంది. ఖనిజ వనరులపై పరిశోధనా కార్యక్రమాలను చేపడుతోంది.

### నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ

సికింద్రాబాద్‌లోని హకీంపేటలో ఏర్పాటు చేశారు. భారీ పరిశ్రమలకు సెక్యూరిటీ నిర్వహణ, విపత్తు నిర్వహణలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

### కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ (సీడీఎం)

దీన్ని 1970లో సికింద్రాబాద్‌లోని సైనిక్‌పురిలో ఏర్పాటు చేశారు. భద్రతా దళాలు, సైన్యంలో మేనేజ్‌మెంట్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలను పెంచడం కోసం ఇది కృషి చేస్తోంది. ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌కు మేనేజ్‌మెంట్ రంగంలో శిక్షణనిచ్చే ఆసియాలోని ఏకైక సంస్థ ఇది.

### ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

మెదక్ జిల్లాలోని ఎద్దుమైలారంలో 1987లో దీన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ యుద్ధ ట్యాంకు(ఐసీవీ)లను తయారు చేస్తున్నారు.

### ఇక్రిశాట్

రాష్ట్రంలో ఏర్పాటైన ఏకైక అంతర్జాతీయ పరిశోధనా సంస్థ ఇక్రిశాట్. దీన్ని 1972లో ఉమ్మడి మెదక్ జిల్లా పటాన్‌చెరు వద్ద ఏర్పాటు చేశారు. ఆసియా, ఆఫ్రికా దేశాల్లో అర్ధశుష్క వాతావరణ పరిస్థితులను తట్టుకొని పెరిగే వంగడాలకు రూపకల్పన చేస్తోంది. సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణనిస్తోంది. మెట్ట ప్రాంత వ్యవసాయ సాగుపై పరిశోధనలు చేస్తోంది. ఇంటర్నేషనల్ క్రాప్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సెమీ ఎరిడ్ ట్రోపిక్స్‌కు సంక్షిప్త రూపమే ఇక్రిశాట్.

### మాదిరి ప్రశ్నలు

1. భారజల కర్మాగారం ఎక్కడ ఉంది?
   1) పటాన్‌చెరు 2) మణుగూరు
   3) రామగుండం 4) హైదరాబాద్
2. అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధన కేంద్రం (ఇక్రిశాట్) ఏ జిల్లాలో ఉంది?
   1) హైదరాబాద్ 2) రంగారెడ్డి
   3) మెదక్ 4) నల్లగొండ
3. తెలంగాణలో ఒక పరిశ్రమను మెగా పరిశ్రమగా గుర్తించాలంటే కనీసం ఎంత పెట్టుబడి పెట్టాలి?
   1) రూ. 250 కోట్లు 2) రూ. 200 కోట్లు
   3) రూ. 300 కోట్లు 4) రూ. 150 కోట్లు
4. ఇచ్చిన వాటిలో మహారత్న హోదా పొందిన సంస్థ?
   1) బీఈఎల్ 2) ఈసీఐఎల్
   3) ఐడీపీఎల్ 4) బీహెచ్ఈఎల్
5. ముల్కనూర్ మహిళా సహకార డైరీ ఏ జిల్లాలో ఉంది?
   1) వరంగల్ 2) ఆదిలాబాద్
   3) కరీంనగర్ 4) నల్లగొండ
6. ఇచ్చిన వాటిలో రక్షణ శాఖకు సంబంధించిన వస్తువులను ఉత్పత్తి చేసే సంస్థ?
   1) బీడీఎల్ 2) ఈసీఐఎల్
   3) హెచ్ఏఎల్ 4) హెచ్‌సీఎల్
7. న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్‌సీ) ఎక్కడ ఉంది?
   1) మణుగూరు 2) పాల్వంచ
   3) రామచంద్రాపురం 4) మౌలాలీ
8. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) ఎక్కడ ఉంది?
   1) రామగుండం 2) రామచంద్రాపురం
   3) గచ్చిబౌలి 4) కొత్తగూడెం
9. నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన సంవత్సరం?
   1) 1970 2) 1963
   3) 1958 4) 1967
10. టెలివిజన్లను ఉత్పత్తి చేసే సంస్థ ఏది?
    1) ఎన్ఎఫ్‌సీ 2) బీడీఎల్
    3) ఈసీఐఎల్ 4) హెచ్‌సీఎల్

సమాధానాలు

1) 2; 2) 3; 3) 2; 4) 4; 5) 3; 6) 1; 7) 4; 8) 2; 9) 3; 10) 3.

## విద్య, ఉద్యోగ సమాచారం

### బెనారస్ హిందూ యూనివర్శిటీలో జేఆర్ఎఫ్‌లు

బెనారస్ హిందూ యూనివర్శిటీ(బీహెచ్‌యూ) ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ రీసెర్చ్ ఫెలోలు(జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం ఖాళీల సంఖ్య:** 01.
- » **అర్హత:** అభ్యర్థులు 55 శాతం మార్కులతో ఎంఎస్సీ ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులవ్వాలి. నెట్/గేట్‌లో అర్హత సాధించి ఉండాలి.
- » **వేతనం:** నెలకు రూ.37,000.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** swarn@bhu.ac.in.
- » **దరఖాస్తులకు చివరితేది:** 15.01.2026.
- » **వెబ్‌సైట్:** https://www.bhu.ac.in

### జిప్‌మర్ పుదుచ్చేరిలో జేఆర్ఎఫ్‌లు

పుదుచ్చేరిలోని జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(జిప్‌మర్) ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ రీసెర్చ్ ఫెలోలు(జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం ఖాళీల సంఖ్య:** 01.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- » **వేతనం:** నెలకు రూ.35,960.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 29.12.2025.
- » **వెబ్‌సైట్:** https://jipmer.edu.in

### ఐఐటీ హైదరాబాద్‌లో జేఆర్ఎఫ్‌లు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ హైదరాబాద్ ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ రీసెర్చ్ ఫెలోలు(జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం ఖాళీల సంఖ్య:** 01.
- » **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంటెక్/ఎంఈ లేదా బీటెక్‌లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- » **ఫెలోషిప్:** నెలకు రూ.37,000.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరితేది:** 26.12.2025.
- » **వెబ్‌సైట్:** https://www.iith.ac.in

# ఆర్‌బీఐని ఎప్పుడు జాతీయం చేశారు?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

**జనరల్ స్టడీస్**

ఎకానమీ

## బ్యాంకింగ్ రంగం

ఖాతాదారుల నుంచి డబ్బు స్వీకరించి భద్రపరచడం, వారికి అవసరానికి డబ్బు ఇవ్వడం, స్వీకరించిన ధరావతులకు కాలానుగుణంగా వడ్డీలు చెల్లించడం, అప్పులు ఇవ్వడం (వారి స్తోమతను బట్టి), తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లించడం లేదా వసూలు చేయడం తదితర ద్రవ్య సంబంధ కార్యకలాపాలను నిర్వహించే వ్యవస్థను బ్యాంకింగ్ రంగంగా నిర్వచిస్తాం. బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వర్తించే సంస్థనే బ్యాంకుగా గుర్తిస్తాం. చెక్కులు, డ్రాఫ్టులు, ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు లేదా ఒక స్థలం నుంచి మరో స్థలానికి ద్రవ్య బదలాయింపులు నిర్వహించడం ద్వారా ఇంకా మరెన్నో ద్రవ్య లావాదేవీలకు బ్యాంకులు ఆలవాలంగా ఉంటాయి. ద్రవ్య సేవల పరిశ్రమగా బ్యాంకును పేర్కొనవచ్చు. బ్యాంకులు లేనికాలంలో సామాన్యుడి నగదు లావాదేవీలు, రుణ అవసరాలను స్థానిక వడ్డీ వ్యాపారులు తీరుస్తుండేవారు.

భారతదేశంలో మొదటి బ్యాంకును 1786లో 'ది జనరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' పేరుతో నెలకొల్పారు. ఈస్ట్ ఇండియా కంపెనీ 1809లో 'ది బ్యాంక్ ఆఫ్ బెంగాల్'ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ఎన్నో ప్రెసిడెన్సీ బ్యాంకులు ఆవిర్భవించాయి. వీటన్నింటినీ బ్రిటిషర్లే నిర్వహించేవారు. స్వాతంత్ర్యానంతరం 1949లో భారత ప్రభుత్వం బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1965లో ఈ చట్టాన్ని సవరించింది. బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలు మొదటగా జాతీయ స్ఫూర్తితో 1953లో మొదలయ్యాయి. బ్రిటిష్ వారసత్వంగా వచ్చిన ఇంపీరియల్ బ్యాంక్‌ను.. 'భారతీయ స్టేట్ బ్యాంక్'గా మార్చి జాతీయం చేశారు. ఇందిరా గాంధీ హయాంలో 14 ప్రైవేట్ వాణిజ్య బ్యాంకులను 1969 జూలై 19న జాతీయం చేశారు.

1980వ దశకం తర్వాత దశల వారీగా ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించాల్సిన ఆవశ్యకత ఉందనే, ప్రభుత్వం తన పరిధిని తగ్గించుకోవడం అవసరం అనే ప్రతిపాదనలు వచ్చాయి. నరసింహన్ కమిటీ సిఫారసుల మేరకు 1993లో సవరించిన బ్యాంకుల క్రమబద్ధీకరణ చట్టం అమలైంది. ఈ చట్టం ద్వారా మరిన్ని ప్రైవేట్ వాణిజ్య బ్యాంకులకు, పెట్టుబడులకు ద్వారాలు తెరిచినట్లైంది. ఈ దశను బ్యాంకింగ్ రంగంలో మూడో స్థాయి సంస్కరణగా చెప్పవచ్చు. ఇది విస్తృత స్థాయి స్థూల ఆర్థిక సరళీకరణ సంస్కరణల్లో భాగంగా గమనించవచ్చు. అంటే.. అన్ని రంగాలకు వర్తిస్తూ 1991-92ల్లో జరిగిన సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణలో భాగంగానే బ్యాంకింగ్ సంస్కరణలను అర్థం చేసుకోవాలి. ఈ దశలోనే బ్యాంకింగ్ రంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించుకుంది. బ్యాంకింగ్ రంగాన్ని కంప్యూటర్లతో అనుసంధానిస్తూ ఆన్‌లైన్ నగదు బదిలీలను, ప్లాస్టిక్ మనీ (క్రెడిట్ లేదా డెబిట్ కార్డులు)ని ప్రవేశపెట్టారు.

ప్రస్తుతం భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థ నిర్మాణాన్ని కింది విధంగా పేర్కొనవచ్చు.

1. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
2. **షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు**

   ఇందులో పబ్లిక్ రంగ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులు ఉంటాయి. పబ్లిక్ రంగ బ్యాంకుల్లో ఎస్‌బీఐ, దాని అనుబంధ బ్యాంకులు, ఇతర జాతీయ బ్యాంకులు ఉంటాయి.
3. **ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు (ఆర్ఆర్‌బీలు)**
4. **విదేశీ బ్యాంకులు**
5. **షెడ్యూల్డ్ సహకార బ్యాంకులు**

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంకింగ్ వ్యవస్థకు అధిపతి కేంద్ర బ్యాంకు, భారతీయ రిజర్వ్ బ్యాంకు(ఆర్‌బీఐ) మన కేంద్ర బ్యాంకు. 1934 రిజర్వ్ బ్యాంక్ చట్టం ద్వారా 1935 ఏప్రిల్ 1న భారతీయ రిజర్వ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. మొట్టమొదట ఇది వాటాదారుల బ్యాంకుగా రూ. 5 కోట్ల మూలధనంతో ఏర్పాటైంది. 1949 జనవరి 1న ఆర్‌బీఐని జాతీయం చేశారు. ఆర్‌బీఐకి గవర్నర్, నలుగురు డిప్యూటీ గవర్నర్లు ఉంటారు. వీరితో పాటు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి ఒక ప్రభుత్వ ప్రతినిధి, ప్రభుత్వంతో ప్రతిపాదితమైన వివిధ రంగాలను ప్రతిబింబించే పది మంది ప్రతినిధులు, స్థానిక బోర్డులను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన డైరెక్టర్లు కలిసి సమగ్ర నిర్వహణ బాధ్యత పర్యవేక్షిస్తారు. ఈ స్థానిక బోర్డులు ముంబై, కోల్‌కతా, న్యూఢిల్లీ, చెన్నై ప్రధాన కేంద్రాలుగా పనిచేస్తాయి.

**ఆర్‌బీఐ లక్ష్యాలు- విధులు:** కరెన్సీని క్రమబద్ధం చేయడం, ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం, పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలు పరుస్తూ పరపతి నియంత్రణ చేయడం , దేశంలోని వాణిజ్య బ్యాంకులకు మార్గదర్శిగా వ్యవహరించడం, దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం ఆర్‌బీఐ ప్రధాన లక్ష్యాలు. దీంతోపాటు కరెన్సీ నోట్ల జారీ గుత్తాధిపత్యం కూడా ఆర్‌బీఐదే. ఇది 2, 5, 10, 20, 50, 100, 500, 1000 రూపాయల కరెన్సీ నోట్లను జారీ చేస్తుంది. ఒక రూపాయి నోట్లను మాత్రం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేస్తుంది.

అలాగే రిజర్వ్‌బ్యాంక్ కేంద్ర ప్రభుత్వానికి బ్యాంకరుగా,ప్రతినిధిగా, సలహాదారుగా వ్యవ హరిస్తుంది. ప్రభుత్వానికి బ్యాంకింగ్ సౌకర్యాలను కల్పిస్తుంది. ద్రవ్య విధానాన్ని రూపొందించడం, ప్రభుత్వానికి సలహా ఇవ్వడమే కాకుండా అమలుపరిచే బాధ్యతను ఆర్‌బీఐ నిర్వహిస్తుంది.దీంతోపాటు బ్యాంకులకు బ్యాం కుగా వ్యవహరిస్తుంది అంటే.. వాణిజ్య బ్యాంకుల కార్యకలాపాలను నియంత్రిస్తుంది, పర్యవేక్షిస్తుంది. వాణిజ్య బ్యాంకుల అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది. విదేశీ మారకంగా ఉపయోగించే బంగారం నిల్వలను, విదేశీ మా రక ద్రవ్య నిల్వలను కూడా ఆర్‌బీఐ పరిరక్షిస్తుంది. వీటితోపాటు బ్యాంకింగ్ వ్యవస్థను అభివృద్ధి పరచడం, వ్యవసాయ పరపతిని ప్రోత్సహించడం, పారిశ్రామికాభివృద్ధికి పరపతిని అందించడం లాంటి అభివృద్ధిపరమైన విధులను కూడా భారతీయ రిజర్వ్‌బ్యాంక్ నిర్వహిస్తుంది.

## షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు

వాణిజ్య బ్యాంకులు.. షెడ్యూల్‌లో ఉన్నవి, షెడ్యూల్డ్ కానివి అని రెండు రకాలు. రిజర్వు బ్యాంకు 1934వ చట్టంలోని రెండో షెడ్యూల్‌లో పేర్కొన్న బ్యాంకులు షెడ్యూల్డ్ బ్యాంకులు. ప్రైవేట్, పబ్లిక్ సెక్టారు బ్యాంకులు, విదేశీ బ్యాంకులు.. అన్నీ షెడ్యూల్డ్ బ్యాంకులుగానే పరిగణిస్తారు. కానీ సహకార బ్యాంకులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. సహకార బ్యాంకులు షెడ్యూల్డ్ బ్యాంకులు కావు. షెడ్యూల్‌లో లేని బ్యాంకులన్నీ షెడ్యూల్డేతర వాణిజ్య బ్యాంకులు.

## ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను (రీజినల్ రూరల్ బ్యాంక్స్) 1970లో స్థాపించారు. ఇవి వాణిజ్య బ్యాంకులు నిర్వహించే విధులన్నింటినీ నిర్వహిస్తాయి. వీటి కార్యకలాపాలు గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులన్నీ భారతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ నియంత్రణలో ఉంటాయి. ప్రస్తుతం విలీన ప్రక్రియలో భాగంగా 25 గ్రామీణ బ్యాంకులను పదింటికి కుదించారు. మొత్తం దేశంలో ప్రస్తుతం 56 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

## విదేశీ బ్యాంకులు

భారతదేశంలో విదేశీ బ్యాంకులు కొత్తగా వచ్చినవి కావు. బ్రిటిషర్ల పాలనకాలంలోనే విదేశీ బ్యాంకుల పరంపర ప్రారంభమైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విదేశీ బ్యాంకుల కార్యకలాపాలు తగ్గించారు. 1950లలో విదేశీ బ్యాంకులను జాతీయం చేయడం ద్వారా వాటి కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. విదేశీ మారక క్రమబద్ధీకరణ చట్టం పరిధిలో పని చేస్తున్న విదేశీ బ్యాంకులకు స్వతహాగా తమ కార్యకలాపాలు నిర్వహించే స్వేచ్ఛను మన ప్రభుత్వం కల్పించలేదు. తర్వాత కాలంలో ప్రభుత్వం సరళీకరణ ప్రక్రియను చేపట్టి విదేశీ మారక క్రమబద్ధీకరణ చట్టాన్ని విదేశీ మారక నిర్వహణ చట్టంగా మార్చింది (ఫెరా చట్టం ఫెమాగా మారింది). ఆ చట్టంలో విదేశీ బ్యాంకులకు వెసులుబాటు కల్పించారు. ప్రపంచీకరణ తర్వాత విదేశీ బ్యాంకులకు భారత కార్యకలాపాల్లో ప్రాచుర్యం కల్పించారు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం ప్రస్తుతం దేశంలో 34 విదేశీ బ్యాంకులు దాదాపు 320 శాఖలతో ప్రధాన పట్టణాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఏబీఎన్-ఆమ్రో బ్యాంక్, ఏఎన్‌జడ్ గ్రిండ్లేస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సిటీ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఎమిరేట్స్, బ్యాంక్ ఆఫ్ అబుదాబీ ప్రధానమైన విదేశీ బ్యాంకులు.

## షెడ్యూల్డేతర బ్యాంకులు

1934లోని బ్యాంకింగ్ చట్టంలో రెండో షెడ్యూల్‌లో ప్రస్తావించని బ్యాంకులను షెడ్యూలేతర బ్యాంకులు అంటారు. వీటి ప్రాముఖ్యం అంతగా లేదు. అయితే షెడ్యూల్‌లో లేని బ్యాంకులు ప్రైవేట్ బ్యాంకులై కొన్ని లాభాపేక్ష కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. జాతీయ స్థాయిలో వీటికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఇవి స్థానిక వ్యాపార కార్యకలాపాలకే పరిమితమైనట్లుగా భావించవచ్చు.

## సహకార బ్యాంకులు

ప్రభుత్వ ప్రోత్సాహంతో, కొంతభాగం మూలధన పెట్టుబడి చేకూర్చడంతో ఈ సహకార బ్యాంకులను స్థాపించారు. ఇవి లాభాపేక్ష లేకుండా సహకార సూత్రంపై ఆధారపడి పనిచేస్తాయి. సహకార బ్యాంకుల నిర్మాణం నాలుగు స్థాయిల్లో ఉంటుంది. కేంద్ర సహకార బ్యాంకు ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల సహకార బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకుల ఆధ్వర్యంలో జిల్లా సహకార బ్యాంకులు విధులు నిర్వహిస్తాయి. జిల్లా సహకార బ్యాంకుల ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లోని గ్రామ ప్రాథమిక సహకార సంఘాలు పనిచేస్తాయి.

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఇండియన్ మ్యూజియం, కోల్‌కతాలో యంగ్ ప్రొఫెషనల్ పోస్టులు

కోల్‌కతాలోని ఇండియన్ మ్యూజియం ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో యంగ్ ప్రొఫెషనల్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03.
- **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్ (గ్రాఫిక్ డిజైన్)-01, యంగ్ ప్రొఫెషనల్ (వీడియోగ్రఫీ కమ్ వీడియో ఎడిటింగ్)-01, యంగ్ ప్రొఫెషనల్(సోషల్ మీడియా స్ట్రాటజిస్ట్)-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిప్లొమా/డిగ్రీ(జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్/మీడియా సైన్స్)లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు ఉద్యోగానుభవం ఉండాలి.
- **వయసు:** 40 ఏళ్లు మించకూడదు.
- **వేతనం:** నెలకు రూ.35,000.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును డైరెక్టర్, ఇండియన్ మ్యూజియం, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, కోల్‌కతా-700016 చిరునామకు పంపించాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 02.01.2026.
- **వెబ్‌సైట్:** https://indianmuseumkolkata.org

### ఏపీసీఆర్‌డీఏ, అమరావతిలో వివిధ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏపీసీఆర్‌డీఏ) ఒప్పంద ప్రాతిపదికన సర్వర్ అడ్మినిస్ట్రేటర్(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), ఐసీటీ ఎగ్జిక్యూటివ్(అప్లికేషన్ సపోర్ట్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
- **పోస్టుల వివరాలు:** సర్వర్ అడ్మినిస్ట్రేటర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్)-01, ఐసీటీ ఎగ్జిక్యూటివ్ (అప్లికేషన్ సపోర్ట్)-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ(ఇంజనీరింగ్)లో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 17.12.2025
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 30.12.2025
- **వెబ్‌సైట్:** https://crda.ap.gov.in

# Number of messages used per person?

BANK EXAMS

GENERAL ENGLISH

## MODEL QUESTIONS

***Directions (Q. 1-10):*** Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The number of people (1)/ who fail each year (2)/ is now in (3)/ single figure. (4)/ no error (5)
2. The experiments (1)/ were carried out (2)/ under simulation (3)/ examination conditions. (4)/ no error (5)
3. The game will be (1)/ broadcasted (2)/ simultaneously (3)/ on TV and radio. (4)/ no error (5)
4. He seemed sincere (1)/ enough when (2)/ he said he (3)/ wants to help. (4)/ no error (5)
5. My teaching style (1)/ is similar (2)/ to that of most (3)/ other teacher. (4)/ no error (5)
6. A report showing (1)/ the company's current situation shows (2)/ how people are influenced by (3)/ TV advertisements. (4)/ no error (5)
7. Market research has shown (1)/ us people want quality, (2)/ not just (3)/ low prices. (4)/ no error (5)
8. Candidates which are (1)/ shortlisted for interview (2)/ will be contacted by the end (3)/ of the week. (4)/ no error (5)
9. If I was asked (1)/ to work (2)/ on Sundays, (3)/ I should resign. (4)/ no error (5)
10. Though many companies know the fact (1)/ that it is quality not price that sells their products, (2)/ they also know the facts (3)/ that advertising sells. (4)/ no error (5)

***Directions (Q. 11-15):*** Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. In order that training should be ______ it must be planned ______.
    1) affected…thoroughly
    2) affective…periodically
    3) executed…properly
    4) effective…systematically
    5) complete…beforehand
12. Terrorist groups ______ responsibility for the shootings and bomb ______.
    1) charged…blasts
    2) levied…plants
    3) claimed…attacks
    4) withdraw…pits
    5) involved…calls
13. She is very ______ to other people's feelings.
    1) sensible
    2) sensibility
    3) sensation
    4) sensitive
    5) sensitize
14. Paying children too much ______ when they misbehave can be self ______.
    1) pampering…appealing
    2) negligence…destruction
    3) attention…defeating
    4) care…appease
    5) love…developing
15. Market researches often segment the population on the ______ of age and ______ class.
    1) grade…economy
    2) rate…affluent
    3) unit…security
    4) track…wealthy
    5) basis…social

***Directions (Q. 16-20):*** Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) If you knew the improved card deal is better than other cards you have, you may want to consider keeping it and cancelling the other card instead. Otherwise, cancel the card that you had decided to give up.

B) The first step in cancelling a card is to contact the card issuer. Some issuers let you cancel an account by phone. You may be transferred to a customer care officer who will try to convince you to keep the card.

C) Be sure to ask your issuer to record that the account was "closed at customer's request."

D) Make a note of the day and time you called and the person you talked to for your records. A written confirmation that an account has been closed should be sent to you from the card issuer.

E) Go ahead and listen. They may be willing to lower your interest rate, waive an annual fee or upgrade your card. Some issues have been known to offer plane tickets or travel vouchers to customers who want to cancel a card.

F) Keep this notice carefully for your records. If anything goes wrong with the account at a later date, you've got proof that you closed it.

16. What is the LAST sentence after rearrangement?
    1) A 2) B 3) C 4) E 5) F
17. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) F 5) E
18. What is the FIFTH sentence after rearrangement?
    1) A 2) C 3) D 4) E 5) F
19. What is the FIRST sentence after rearrangement?
    1) B 2) A 3) C 4) D 5) E
20. What is the FOURTH sentence after rearrangement?
    1) A 2) B 3) C 4) D 5) F

***Directions (Q. 21 - 25):*** Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark as (5) No correction required as your answer.

21. We are <u>concrete</u> seeking new ways of expanding our membership.
    1) evidence 2) fastly
    3) purposely 4) currently
    5) no correction required
22. Rumours that he <u>have flown</u> from the country were promptly scotched by his wife.
    1) had to flow2) had been flew
    3) had fled
    4) had been flowing
    5) no correction required
23. Coal is a natural resource, which constitutes approximately 85% of the total fossil fuel <u>reservation</u> in the world.
    1) reserves 2) reserved
    3) reserve 4) reserving
    5) no correction required
24. Even <u>among the native</u> users of English, plain and direct language is regarded as a virtue in communication.
    1) between a native
    2) between an native
    3) among a native
    4) among nativity
    5) no correction required
25. Professional person at the work place frequently <u>dealing in material</u> which he must understand and also remember for future use.
    1) dealt with material
    2) deal in material
    3) deals with materials
    4) deal among materials
    5) no correction required

***Directions (Q. 26 - 30):*** Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The first commercial SMS message was sent over the Vodafone GSM network in the United Kingdom on 3 December 1992, from Neil Papworth of Sema Group to Richard Jarvis of Vodafone. The text of the message was "Merry Christmas." The first SMS typed on a GSM phone is claimed to have been sent by Riku Pihkonen, an engineer student at Nokia in 1993.

Initial growth was slow, with customers in 1995 sending on an average only 0.4 messages per GSM customer per month. By the end of 2000, the average number of messages per user reached 35.

Short message services are developing very rapidly throughout the world. In 2000, just 17 billion SMS messages were sent; in 2001 the number was up to 250 billion and 500 billion SMS messages in 2004. At an average cost of USD 0.10 per message, this generates revenues in excess of $50 billion for mobile telephone operators and represents close to 100 text messages for every person in the world.

SMS is particularly popular in Europe, Asia - excluding Japan, Australia and New Zealand. Popularity has grown to a sufficient extent that the term texting has entered the common **lexicon**. In China, SMS is very popular, and has brought service providers significant profit; it is also a very influential and powerful tool in the Philippines, where the average user sends 10-12 text messages a day. The Philippines alone sends on the average 400 million text messages a day, more than the annual average SMS volume of countries in Europe, and even China. SMS is hugely popular in India, where youngsters often exchange lots of text messages, and companies provide alerts, infotainment, news, cricket scores, railway/airline booking, mobile billing and banking services on SMS. In India, metropolitan media outlets often take real-time polls and audience opinion through SMS, via reserved 4-digit numbers that redirect the information to the respective aforementioned outlets based on designated prefix codes.

26. The Asian country where SMS is not very popular is
    1) Philippines
    2) Japan
    3) Australia
    4) China
    5) Europe
27. The number of messages that an average user sends in the Philippines is
    1) more than the annual average SMS volume of countries in Europe, and even China
    2) more than the annual average SMS volume of countries in India, and even China
    3) more than the annual average SMS volume of countries in Europe, Australia and even China
    4) more than or equal to the annual average SMS volume of countries in Europe, and even China
    5) less than the annual average SMS volume of countries in Europe, and even China
28. Services provided by SMS to Indian users include
    1) emergency services
    2) fire services
    3) mobile billing
    4) 108 services
    5) counseling
29. Average number of messages used per person
    1) 10-12 messages a day
    2) 400 million text messages a day
    3) 100 text messages
    4) 500 messages
    5) 2000 messages per day
30. Lexicon means
    1) glossary
    2) glossy
    3) lustrous
    4) inventory
    5) catalog

### key

| | | | |
|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 2 | 4) 4 |
| 5) 4 | 6) 5 | 7) 2 | 8) 1 |
| 9) 1 | 10) 3 | 11) 4 | 12) 3 |
| 13) 4 | 14) 3 | 15) 5 | 16) 5 |
| 17) 5 | 18) 2 | 19) 1 | 20) 1 |
| 21) 4 | 22) 3 | 23) 3 | 24) 5 |
| 25) 3 | 26) 2 | 27) 1 | 28) 3 |
| 29) 1 | 30) 1 | | |